సమావేశము - I
వాల్యూం - I
నెం. 4

వెల : రూ. 53-50
16 డిశంబర్, 2023
శనివారం.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన ... 01

***

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(మొదటి సమావేశం – నాలుగవ రోజు)

శనివారం, డిశంబర్ 16, 2023

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER :- I have to acquaint the House that on 15th December, 2023, the Governor was pleased to address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

I have to announce to the House that amendments to the Motion of Thanks to the Address by Governor will be received by the Secretary to Legislature upto 11 A.M. today, the 16th December, 2023.

I am to announce to the House that Sri Kalvakuntla Chandrasekhar Rao, MLA has been unanimously elected as Leader of the Barath Rashtra Samithi Legislature Party as per the communication received by me from the Secretary General, Bharath Rashtra Samithi Party, Telangana. I recognize Bharath Rashtra Samithi Legislature Party as the Main Opposition Party since it is the 2nd largest party with the strength of 39 Members in the Third Telangana Legislative Assembly and its Leader Sri Kalvakuntla Chandrasekhar Rao, MLA is recognized as the Leader of Opposition in the Third Telangana Legislative Assembly.

MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS:

MR. SPEAKER:- Motion of thanks on the Address by the Hon'ble Governor. Now I request Dr. T. Ram Mohan Reddy to move the Motion.

DR. T. RAM MOHAN REDDY:- Speaker Sir, I beg to move:

"That an Address be presented to the Governor as follows:

"That the Members of Telangana Legislative Assembly assembled at this First Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of Third Telangana Legislative Assembly on 15.12.2023."

MR. SPEAKER:- Motion moved. Now I request Sri Vivek Venkat Swamy to second the Motion.

SRI VIVEK VENKAT SWAMY:- Speaker Sir, I second the Motion of Thanks on Address by the Governor as proposed by Dr. T. Ram Mohan Reddy.

MR. SPEAKER:- Motion moved. Discussion on the Governor's Address. Dr. T. Ram Mohan Reddy...

10.10 ఉ. **డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి)**:- అధ్యక్షా, మూడవ అసెంబ్లీ మొదటి సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ గారు, మరియు యు.పి.ఎ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీగారి చొరవ వల్లనే తెలంగాణ రాష్ట్రం కల సాకారం అయింది. వారికి మొట్టమొదటిసారిగా మన శాసనసభ అందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో అలుపెరగని పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి కృషి చేసినందుకు వారికి సంతోషంగా మేమంతా కూడా చప్పట్ల ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం అనేది తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్ష. తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛా వాతావరణం వస్తదని ఆశించినపుడు, ఇనుప కంచెలు, ఎక్కడికక్కడ దిగ్బంధాలు, అరెస్టులు చేసి ప్రజల సమస్యలను ముందుకు తీసుకువెళ్ళకుండా అడ్డుకున్నారు. మేమేదన్నా కార్యక్రమాలు చేయాలంటే కూడా ఉదయాన్నే మా ఇంటి ముందుకు పోలీసులు వచ్చి అరెస్టు చేసేవారు. ధర్నాచౌక్‌ను ఏర్పాటు చేస్తే అక్కడ కూడా ధర్నాలు చేయకుండా ఎన్నో ఇబ్బందులు కల్పించే పరిస్థితులు గతంలో ఉండేవి.

ప్రభుత్వం ఏర్పడినటువంటి 48 గంటలలోనే మన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. మహిళలు సమాజంలో సగభాగం అధ్యక్షా. వారికి ఎన్నో ఇబ్బందులు, కష్టాలు. కొన్ని చెప్పుకునేటువంటివి కొన్ని చెప్పుకోలేనివి., ఇంట్లో తల్లితండ్రులకు కూడా చెప్పుకోలేని సమస్యలు ఉంటాయి. వారు చదువుకోవాలనే ఆకాంక్ష ఉన్నా, ఉద్యోగాలు చేయాలనే ఆకాంక్ష ఉన్నా, అవి తీరాలంటే ఎన్నో రకాల ఇబ్బందులు ఉండేవి. అలాంటి వారికి ఒక మహిళా సాధికారికతను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 48 గంటలలోనే మహిళలందరికీ రాష్ట్రవ్యాప్తంగా బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఎక్కడికెళ్ళినా మహిళలందరూ జయహో కాంగ్రెస్ .. జయహో కాంగ్రెస్ అంటున్నారు. మహిళలు వారికొచ్చే తక్కువ జీతాలతో, తక్కువ వనరులతో, ఆదాయాలతో ఏ విధంగా జీవితాలను గడపాలనే ఆలోచనతో ఉన్న మహిళా సోదరీమణులకు ఈరోజు ఉచితంగా ప్రయాణం చేసి, వారి గమ్యస్థానాలకు చేరుకుని చదువుకోవడానికి, ఉద్యోగాలు చేసుకోవడానికి మా ప్రభుత్వం మూలంగా వారికొక అవకాశం ఏర్పడిందని తెలియజేస్తున్నాను. ఉచిత ఆర్.టి.సి ప్రయాణానికి ప్రభుత్వం ఏర్పాటు కాగానే రూ.374 కోట్లు విడుదలకు ఆర్థిక మంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు జి.ఓని విడుదల చేయడం జరిగిందని తెలియజేయడానికి చాలా సంతోషంగా ఉంది.

పేదవారి ఆరోగ్యం కోసం, వారి చికిత్స కొరకు తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకాన్ని గతంలో తీసుకువచ్చాము. కానీ ప్రస్తుతం ఏ ఆసుపత్రికి వెళ్ళినా సరే రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ కార్డులు చెల్లక, చికిత్సకు అడ్మిషన్లు కూడా ఇవ్వని పరిస్థితులు ఉండేవి. ఆసుపత్రులకు బిల్లులు చెల్లించలేక చాలా మంది ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. అలాంటి పేద ప్రజల చికిత్సను దృష్టిలో పెట్టుకుని మా రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే మా యొక్క ఆరు పథకాలలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని చేర్చి పేద ప్రజల గుండెలు ఆగొద్దని ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటలలోనే తెలంగాణ రాష్ట్రంలో

ఆరోగ్యశ్రీ పథకం అనుబంధంగా ఉన్న ప్రతి ఆసుపత్రిలో ఈ పథకం ద్వారా ఆరోగ్యశ్రీ డెస్క్‌ను ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఏ అవయవానికి సంబంధించిన చికిత్సనైనా ఉచితంగా అందించడానికి, పేద ప్రజల ప్రాణాలను కాపాడటానికి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడానికి సోనియాగాంధీ గారు, మల్లిఖార్జున ఖర్గే గారి సమక్షంలో హైదరాబాదులోని మహేశ్వరం నియోజకవర్గంలో తుక్కుగూడ దగ్గర కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డును మేము ఆవిష్కరించాము. మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. గతంలో భర్త చనిపోయిన వారికి, వికలాంగులకు మాత్రమే పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం ఉండేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా కర్ణాటక రాష్ట్రంలో మహిళలందరికీ పెన్షన్లు ఇచ్చే పథకాన్ని తీసుకువచ్చాము. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రతినెల రూ.2500/- ప్రతీ మహిళకు.. కోడళ్ళకు పెన్షన్లు ఇచ్చే విధానం గతంలో ఎక్కడా లేదు. ఒక కుటుంబం ముందుకు జరగాలంటే ఆ ఇంటి కోడలు పడే కష్టాలు చాలా ఉంటాయి. కుటుంబ పోషణ అనేది చాలా కష్టంగా ఉంటుంది. అలాంటి కోడళ్ళ గురించి మొట్టమొదట సారిగా మా సోనియాగాంధీ గారి నేతృత్వంలో రూ.2500/- ప్రతి ఇంటి కోడలికి ఇవ్వాలని నిర్ణయం చేశాము.

వృద్ధాప్య పెన్షన్లు గతంలో ఒక ఇంట్లో ఒకరికి రూ.2000/-ఇచ్చేవారు. ఇంట్లో ఒకరికి ఇస్తే ఇంకొకరికి ఇచ్చేవారు కాదు, ఆ రూ.2000/-లు కూడా ఎవరికీ సరిపోయేవి కాదు.. కానీ కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఇంట్లో ముసలివాళ్ళు ఎవరున్నా సరే వారికి రూ.4000/-లు పెన్షను ఇవ్వాలని నిర్ణయం చేశాము.

అధ్యక్షా, గ్యాస్ సిలిండర్ ధర ఈరోజు రూ.1150/- ఉంది. కుటుంబంలో ఎవరన్నా బంధువులు వస్తే, ఊర్లలో ఏవైనా బొడ్రాయి పండుగ లాంటి పండగలు ఉంటే బంధువులు వస్తారు. తమ్ముడు ఫోను చేసి అక్కామీ ఇంటికి బొడ్రాయి పండగకు వస్తున్నాను అంటే కూడా ఇంటికి ఆహ్వానించలేని పరిస్థితులు ఉండేవి. తమ్ముడు పిలిచినా కూడా ప్రయాణ ఖర్చులు పెట్టుకోలేక పోలేని పరిస్థితులు ఉండేవి. ఇంటికి ఎవరన్నా బంధువులు వస్తే భోజనము కూడా పెట్టలేనటువంటి పరిస్థితులు ఉండేవి. ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రూ.500/- లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని మేము ప్రకటించాము. కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లో మేము కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులో తెలిపిన ఈ ఆరు పథకాలను ఖచ్చితంగా అమలు పరుస్తామని సంతోషంగా తెలియజేస్తున్నాను.

ఇందిరమ్మ ఇళ్ళు - మహిళల కోసమే మేము పోరాటాలు చేశాము, మహిళల గురించే పథకాలను తయారు చేశాము. గతంలో రెండు బెడ్‌రూం ఇళ్ళు కడతామని చెప్పారు. మా పరిగి నియోజకవర్గంలో కానీ, వికారాబాద్ జిల్లాలో కానీ ఒక్క ఇల్లు కూడా గృహ ప్రవేశం జరగలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో నా నియోజకవర్గంలో 42 వేల ఇళ్ళు నిర్మాణం చేశారు. అప్పుడు ప్రభుత్వం కుల్కచర్ల మండలంలో బండవెల్కర్ల, ఇప్పపల్లి గ్రామాలలో సి.ఐ.డి విచారణ చేపించారు. పేదప్రజలకు మేము ఇళ్ళు కట్టిస్తే అది కూడా ఓర్వలేక తొమ్మిది సంవత్సరాలు వారు ఈ ప్రభుత్వంలో అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క ఇల్లు, నా నియోజకవర్గం కానీ, నా జిల్లాలో కానీ ఎక్కడా కూడా కట్టివ్వలేదు.

మేము 2004వ సంవత్సరంలో ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ళ కార్యక్రమం ఇప్పటికీ దగ్గర దగ్గర 20 ఏళ్ళు కావస్తుంది, అప్పుడు పుట్టిన పిల్లలకు ఇప్పుడు పెళ్ళిళ్ళు కూడా

అయిపోయాయి.. ఎక్కడకి వెళ్ళినా ఇందిరమ్మ ఇళ్ళు కట్టివ్వండని అడుగుతున్నారు. అందుకొరకు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఐదు లక్షలతో ఇళ్ళు లేని పేదప్రజలకు ఇళ్ళు కట్టిస్తామని, ఎన్.సి, ఎస్.టి వర్గాలకు ఇంకొక లక్ష అదనంగా కట్టిస్తామని, ఇంటి స్థలం లేనివాళ్ళు ఉంటే 150 గజాల ఇంటి స్థలం కూడా ఇస్తామని ప్రకటించారు.

గృహజ్యోతి – కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇంట్లో పిల్లలు చదువుకుంటూ ఉంటారు. లైన్‌మెన్లు ఎప్పుడు కరెంటు కట్ చేస్తారో తెలియని పరిస్థితి. తల్లితండ్రులు పిల్లల ముందు చులకనయ్యే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల చదువులు సాగాలని, గౌరవంగా కుటుంబం బ్రతకాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ పథకంలో 200 యూనిట్లవరకు దారిద్యరేఖ క్రింద ఉన్న, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రజలందరికీ మేము ఉచిత కరెంటు ఇవ్వబోతున్నామని తెలియజేస్తున్నాను.

యువ వికాసం – విద్యార్థులు చదువుకోవాలని గతంలో మేము ఫీజు రీయింబర్సుమెంటు పథకం తీసుకువచ్చాము. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో మేమే నేరుగాఆ నిధులను కళాశాలలకు చెల్లించేవాళ్ళం. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఫీజు రీయింబర్సుమెంటు పథకానికి కేటాయించిన వేల కోట్ల రూపాయలు కళాశాలలకు చెల్లించక ఆ కళాశాలలు మూతపడే విధంగా ఆ ప్రభుత్వం కృషి చేసింది అధ్యక్షా.

10.20 ఉ. మేము ఏం చేయబోతున్నామంటే, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ తరహాలో యువ వికాసం కార్యక్రమంలో భాగంగా విద్యా భరోసా కార్డులను ప్రవేశపెడతాము. ఆ కార్డు ద్వారా ప్రతి విద్యార్థికి మేము జమ చేస్తాము. అది పాఠశాల కావచ్చు, లేదా కళాశాల కావచ్చు ఏ చదువైనా కావచ్చు, ఐదు లక్షల రూపాయల వరకు ఆ విద్యార్థి నేరుగా ఆ కళాశాలలో ఫీజు చెల్లించే విధంగా అవకాశం కల్పిస్తామనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా ప్రతి మండల కేంద్రంలో గతంలో మేము ఒక మోడల్ స్కూల్ తెరిచాము. ఆనాడు కేంద్రంలో మన్మోహన్ సింగ్‌గారు ప్రధాన మంత్రిగా ఉన్నారు. ఇక్కడ ఆనాడు రాజశేఖర్ రెడ్డిగారు, రోశయ్యగారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రులుగా ఉన్నారు. అప్పుడు ప్రతి మండలంలో ఒక మోడల్ స్కూల్‌ను ఏర్పాటుచేసి, అందులో ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన చేసి, ఇంగ్లీషు మీడియంలో చదివిన అధ్యాపక బృందాన్ని కూడా నియామకం చేశాము. ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్లంలో చదువుకునే అవకాశం పిల్లలకు కల్పించాము. ఆడపిల్లలకు హాస్టల్ వసతి కూడా కల్పించడం జరిగింది. కాని అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడా కూడా ఇంగ్లీషు మీడియం మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టలేదు. వాళ్లు కేజీ టు పీజీ ఇస్తామని చెప్పినప్పటికీ, ఎక్కడా కూడా ప్రారంభం చేయలేదు. మేము అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలంలో ఏర్పాటు చేస్తామని మేము ఆరు గ్యారంటీల్లో చెప్పాము. తప్పకుండా వాటిని ఏర్పాటు చేస్తాము.

ఎందుకంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ రోజు ప్రతి విద్యార్థి కూడా he is a global student. అతను తెలంగాణలో పుట్టి ఉండొచ్చు. ఒక పరిగి మండలంలో పుట్టి ఉండొచ్చు. ఒక కుగ్రామంలో పుట్టి ఉండొచ్చు. అతను అమెరికాలో చదువుకుని, ఉద్యోగం చేసుకునే విధంగా అలాంటి అవకాశాలను మా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించబోతుందనే విషయాన్ని కూడా మీ అందరికీ తెలియజేస్తున్నాను. అలాగే

రైతు భరోసా పథకం అధ్యక్షా. ఎకరానికి యాడాదికి పదివేల రూపాయలిస్తున్నారు. కాని ఆ మొత్తం రైతులకు సరిపోవడం లేదు. ఎరువుల ధరలు పెరిగిపోయినాయి. క్రిమి సంహారక మందుల ధరలు కూడా పెరిగిపోయినాయి. కాబట్టి ఆ పదివేల రూపాయలకి బదులు పదిహేను వేల రూపాయలు ఎకరానికి ఇస్తామని మేము ప్రతి రైతుకి భరోసా కల్పిస్తున్నాము. రైతులు ఎవరూ కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దు, కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నాము.

అదే విధంగా భూమి లేని నిరుపేదలు ఉన్నారు. వాళ్లందరి గురించి కూడా మా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అధ్యక్షా. భార్యకు రూ.12వేలు, భర్తకు రూ.12 వేలు ఇస్తాము. మేము గతంలో ప్రారంభించిన జాతీయ ఉపాధి కార్యక్రమంలో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. వాళ్లకు కూడా మేము ఇందులో అవకాశం కల్పిస్తాము. భార్యాభర్తలకు కలిపి చెరి 12వేల రూపాయల చొప్పున మొత్తం రూ.24 వేలు, సంవత్సరానికి ఒక్కొక్క కుటుంబానికి, భూమిలేని నిరుపేదలకు మేము తప్పకుండా ఈ అవకాశం కల్పిస్తామనే విషయాన్ని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. అదే విధంగా వరంగల్‌లో రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీగారు చెప్పారు. అందులో ఏముందంటే రైతులకు రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రుణ మాఫీ చేస్తామని చెప్పాము. బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. అసలు లక్ష రూపాయల అప్పుకి, లక్ష రూపాయల వడ్డీ అయింది ఈరోజున. రైతులు మొత్తం రెండు లక్షల రూపాయలకి బాకీ పడుతున్నారు. వాళ్లను బ్యాంకు అధికారులు వేధిస్తున్నారు. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

రాహుల్ గాంధీగారు చెప్పారు – రైతులకి గిట్టుబాటు ధరలు నిర్ణయించడమే కాకుండా, ఎక్కడికక్కడ పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నాము. ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా, రైతుల నష్టాలను తగ్గించడానికి, పంట పెట్టుబడి వ్యయాన్ని తగ్గించాలని, మేము వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామని గతంలో చెప్పిన మాటకి కట్టుబడి ఉన్నాము. రైతుల పొలాల్లో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తారు. ఆ ఉపాధి హామీ కూలీలకు నేరుగా ప్రభుత్వం డబ్బులు చెల్లించే విధంగా మేము ఒక కార్యాచరణ పథకాన్ని ప్రారంభిస్తామని మా నాయకుడు రాహుల్ గాంధీగారు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే వడ్లు అమ్మడం గురించి చెప్పాలంటే ఒక రైతు 40, 50 క్వింటాళ్లు పండిస్తాడు. అందులోంచి ఐదు నుండి పది కిలోల వరకు తరుగు పేరు మీద, రైస్ మిల్లర్లు కావచ్చు, బిఆర్ఎస్ నాయకులు కావచ్చు, వాళ్లంతా కుమ్మక్కై వడ్లు జోకితే, ఈ తరుగు వల్ల రైతులకి ఎకరానికి పదివేల రూపాయల వరకు నష్టం వచ్చింది. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఆనాడు రాహుల్ గాంధీగారు ప్రతి రైతుకి కూడా మేము అండగా ఉంటామని చెప్పారు. దాని ప్రకారం మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఒక్కొక్క క్వింటాల్‌కి ఐదువందల రూపాయలు, అంటే 40 సంచులు పండించే ఒక రైతుకు 20 వేల రూపాయలు అధికంగా ఆదాయం వచ్చే విధంగా మేము బోనస్ ప్రకటిస్తున్నామనే విషయం మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా పాలకులకు ప్రజలకు మధ్య ఉన్న ఇనుప కంచెలు తొలగిపోవడం, అడ్డుగోడలు, అద్దాల మేడలు పటాపంచలై రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన మొదలైంది అధ్యక్షా. ఈ విషయం చెప్పడానికి నేను గర్విస్తున్నాను. గౌరవ

ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిగారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రభుత్వ దృక్పథం ఏ విధంగా ఉంటుందో కూడా స్పష్టంగా తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులే తప్ప, పాలకులు కాదని, పెత్తందారులు అంతకంటే కాదని సుస్పష్టంగా చెప్పారు. ఈ క్రమంలోనే ప్రజావాణి కార్యక్రమం మొదలైంది. యువకుల యొక్కప్రాణత్యాగాలు, విద్యార్థుల పోరాటాలు, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షతో ఏర్పడిన రాష్ట్రం మనది అధ్యక్షా. అమరుల ఆశయాలను, విద్యార్థుల పోరాటాలను, పౌర సమాజం ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని, పరిపాలన కొనసాగించమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థపై రాష్ట్రప్రభుత్వం దృష్టిసారించడం జరిగింది. అన్ని విభాగాల పైన శ్వేత పత్రం ప్రకటిస్తాము. ప్రజలకు అన్ని విషయాలూ చెబుతాము. ఎక్కడ లోపాలు ఉన్నాయో కనిపెట్టే పనిలో ఉన్నాము. కాళేశ్వరం ప్రాజెక్టులో, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయి. అవినీతి పై విచారణ చేస్తాము అధ్యక్షా.

అదే విధంగా ధరణి పోర్టల్‌ని అడ్డం పెట్టుకుని ఎన్నో అక్రమాలు చేశారు. సాయంత్రం వరకు భూములు నిషేధిత జాబితాలో ఉండేవి. సాయంత్రం ఎవరికైనా డబ్బులిచ్చి, అధికారులను మేనేజ్ చేస్తే రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ తొలగిపోయేది. మీరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు మీరు, మేము, మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కలిసి వికారాబాద్ కలెక్టరేట్ దగ్గర పెద్ద ఎత్తున దర్నా కార్యక్రమం చేశాము. ఆరోజే మనం కలెక్టర్‌గారికి స్పష్టంగా చెప్పాము. ఈ ప్రభుత్వం అవినీతితో చేస్తున్నది, మీరు ఈ విధంగా చేయడం పేద ప్రజల కడుపు కొట్టడం అని చెప్పాము. అందుకని ఈ ధరణిని తప్పకుండా రద్దు చేస్తాము. దాని స్థానంలో ప్రజలకు మంచిగా, సమగ్రసమాచారంతో, సరళీకృత విధానంతో భూమాత అనే పోర్టల్‌ను తీసుకువస్తాము. అదే విధంగా ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ల్యాండ్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాము. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పరిగిలో మేము చెప్పాము. ఆనాడు మేము ప్రభుత్వాన్ని అడిగాము మీరు క్యాలెండర్ విడుదల చేయండి, ఎప్పుడు ఎన్ని ఉద్యోగాలు ప్రకటన ఇస్తారు, కనీసం దాని మూలంగానైనా నిరుద్యోగ యువకులు ప్రిపేర్ అవుతారని అంటే, కనీసం ప్రకటించకపోతే, నేను నా నివాసంలోనే కోచింగ్ ఏర్పాటు చేశాను, పరిగిలో. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఎప్పుడూ జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు.

మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకముందే, అప్పుడు పీసిసి అధ్యక్షుడిగా ఉన్న మన ముఖ్యమంత్రిగారు స్పష్టంగా రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడు, ఏ ఉద్యోగాలు భర్తీ చేస్తాము అనేది మేము చాలా స్పష్టంగా ప్రకటన చేశాము. ఆరు నెలల్లోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాము, ఏడాది లోపలే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అదే విధంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని ప్రక్షాళన చేస్తాము. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తరహాలో మార్పులు చేసి, నిరుద్యోగ యువకులకు ఎక్కడా, ఎటువంటి ఇబ్బంది కాకుండా, మేము వారికి అండగా ఉంటాం అనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అలాగే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇస్తాము. మేము ఇచ్చిన మాటకి తప్పకుండా కట్టుబడి ఉంటాము. బిఆర్ఎస్ నాయకులు ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. 24 గంటల కరెంటు అనే విషయం

మేము మా మేనిఫెస్టోలో పెట్టాము. దానికి కట్టుబడి ఉన్నాము. ఆనాడు మన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు ఎం.పి.గా ఉండి, సబ్‌స్టేషన్లను సందర్శించి, అక్కడ లాగ్‌బుక్‌లను తనిఖీ చేసి, ఆ వివరాలను ప్రజలకు తెలియజేశారు. గత ప్రభుత్వం రైతులకు కరెంటుని 24 గంటలు కాదు, కేవలం 10, 12 గంటలు మాత్రమే ఇస్తున్న విషయాన్ని ప్రజలకు స్పష్టం చేశాము.

ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా, ఫార్మా సిటీ కొరకు మా రంగారెడ్డి జిల్లాలో రైతుల దగ్గర ఉన్న భూములను వారి ఇష్టానికి వ్యతిరేకంగా లాక్కుని, గుత్తాధిపత్యంతో కంపెనీలకు అలాట్‌మెంట్ చేసింది అధ్యక్షా. కాని మా ముఖ్యమంత్రిగారు పదవీ స్వీకారం చేయగానే దానిని రద్దు చేసిన విషయాన్ని నేను చాలా సంతోషంగా ఈ సభకు తెలియజేస్తున్నాను.

10.30 ఉ. లక్షలేని పంట రుణాలను మూడు లక్షల రూపాయల వరకు అందిస్తాము. అన్ని ప్రధాన పంటలకు సమగ్ర బీమా పథకాన్ని అందిస్తాము. ప్రజాభిప్రాయ సేకరణతో హైకోర్టు ఆదేశానుసారం ఫార్మాసిటీని రద్దు చేస్తాము. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవినీతి మరియు అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపిస్తాము. మెగా డిఎస్సీని ప్రకటిస్తూ ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను ఆరు నెలల్లోనే భర్తీ చేస్తాము. వార్షిక జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి పారదర్శకతతో నిర్ణీత కాలంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాము. ప్రతి విద్యార్థి, విద్యార్థినులకు ఉచిత ఇంటర్‌నెట్, వైఫై సౌకర్యం కల్పిస్తాము. విద్యారంగానికి బడ్జెట్‌లో ప్రస్తుత వాటా ఆరు శాతం నుంచి 15శాతం వరకు పెంచుతాము. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే మధ్యాహ్న భోజన కార్మికులకు నెల వారి వేతనాన్ని పది వేల రూపాయల వరకు పెంచుతాము. మూతబడిన దాదాపు ఆరు వేల పాఠశాలలన్నీ తిరిగి మెరుగైన నదుపాయాలతో పునఃప్రారంభిస్తాము. బాసర ట్రిపుల్ ఐటి తరహాలో మరో నాలుగు ట్రిపుల్ ఐటిలను ఏర్పాటు చేస్తాము. ఆరోగ్యశ్రీ పథకం పరిమితి పది లక్షల రూపాయలు మరియు ఈ పథకం మోకాలు సర్జరీకి కూడా వర్తింప చేస్తాము. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్‌ను ప్రవేశపెట్టి భూహక్కులు కోల్పోయిన రైతులందరికి న్యాయం చేస్తాము. భూసంస్కరణల ద్వారా పేదలకు పంపిణీ చేసిన దాదాపు 25లక్షల ఎకరాలపై పూర్తి స్థాయి భూహక్కులను కల్పిస్తాము. 73,74వ రాజ్యాంగ సవరణల ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలను బలోపేతం చేసి విధులు, నిధులు మరియు నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తాము. గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు గౌరవ వేతనం నెలకు రూ.15,00 ఇస్తాము. మాజీ సర్పంచ్, ఎంపిటిసి మరియు జెడ్‌పిటిసిల సభ్యులకు గౌరవ పెన్షన్ అందజేస్తాము.

ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షన్‌దారులందరికి పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను తక్షణమే చెల్లిస్తాము. ప్రస్తుతం ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ విధానాన్ని తీసుకొస్తాము. ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్‌టిసి సిబ్బందికి కొత్తపిఆర్‌సి ప్రకటించి ఆరు నెలల్లోపే సిఫార్సులను ఆమలు చేస్తాము. ఆర్‌టిసి సిబ్బందికి రెండు పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లిస్తాము. ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12,000లు ఆర్థిక సహాయం చేస్తాము. పెండింగ్‌లో ఉన్న అన్ని ట్రాఫిక్ చలాన్‌లను 50శాతం రాయితీతో one time settlement ద్వారా పరిష్కరిస్తాము. బెల్టుషాపులను పూర్తిగా రద్దు చేస్తాము. ఎస్సీ వర్గీకరణ అనంతరం మాదిగ, మాల ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా మూడు ఎస్సీ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తాము. బీసీలకు కుల గణన చేసి, జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లు కల్పిస్తాము.

సంచార జాతులకు విద్యా, ఉద్యోగ అవకాశాలల్లో 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తాము. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ పేరు మీద బీసీ భవన్‌ను ఏర్పాటు చేస్తాము. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ పేరు పెడతాము. అన్ని వెనుకబడిన కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి తగు నిధులు కేటాయిస్తాము. వెనుకబడిన తరగతులకు బీసీ సబ్‌ప్లాన్ అమలు చేస్తాము. ఈబీసీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాము. సరిపడిన నిధులతో మైనారిటీ సబ్‌ప్లాన్ తీసుకొస్తాము. నిరుపేద హిందు మరియు మైనారిటీ ఆడపడుచులకు వివాహ సమయంలో ఇచ్చే లక్ష రూపాయలతోపాటు ఇందిరమ్మ కానుకగా ఒక తులం బంగారం కూడా ఇస్తాము.

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల విధానాన్ని పునఃపరిశీలించి సరళీకృతం చేస్తాము. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితులల్లో అనుమతించదు. బీడీ కార్మికులకు జీవిత బీమా, వారిని ఇఎస్ఐ పరిధిలోకి తీసుకొస్తాము. ప్రమాదవశాత్తు చనిపోయే గీతకార్మికులకు పది లక్షల రూపాయల వరకు ఎక్స్‌గ్రేషియా పెంచుతాము. యాదవ, కుర్మలకు దూరీలు లేకుండా నేరుగా రెండు లక్షల గొర్రెల పెంపకం అందజేస్తాము. రాజస్తాన్ తరహాలో అసంఘటిత కార్మికులకు.. ఉదాహరణకు భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, స్విగ్గీ, జొమోటోలో పని చేసే వారికి సామాజిక భద్రత కల్పిస్తాము. స్వయం సహాయక బృందాలను పావలా వడ్డీతో ఉన్న రుణ పరిమితిని పది లక్షల రూపాయల వరకు పెంచుతాము. పుట్టిన ప్రతి బిడ్డకు ఆర్థిక సహాయంతో కూడిన బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరిస్తాము . 18సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందజేస్తాము. అందులో భాగంగానే 200యూనిట్లు ప్రతిపేద కుటుంబానికి ఉచితంగా ఇస్తున్నాము. అందులో 150యూనిట్లు సరిపోతాయి, మరొక్క 50యూనిట్లు మహిళలు చదువుకోవాలని, వాళ్ల యొక్క పనులు చేసుకోవాలని అందుకు మరో 50 యూనిట్లు ప్రత్యేకంగా కరెంటు ఉచితంగా ఇస్తున్నామని తెలియజేస్తున్నాము. అన్ని జిల్లా కేంద్రాలల్లో ఓల్డేజ్ హోమ్స్ ఏర్పాటు చేస్తాము.

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిస్కరిస్తాము. గతంలో ఉన్న రికార్డులను తీసుకుంటే జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలు .. బంజారాహిల్స్‌లో ఉన్న జర్నలిస్టు కాలనీ కానీ, జూబ్లిహిల్స్‌లో ఉన్న జర్నలిస్టు కాలనీ కానీ, గోపన్నపల్లిలో ఉన్న జర్నలిస్టు కాలనీలో కానీ, జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే మేము ఇండ్లను ఇవ్వడం జరిగిందనే విషయాన్ని మీకందరికి తెలియజేస్తున్నాము. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు ఇస్తామము. రాష్ట్రంలో ఉన్న ప్రజాపంపిణీ రేషన్ డీలర్లకు రూ5వేలు గౌరవ వేతనం ఇస్తాము. తెల్లరేషన్‌కార్డులపై ఇకనుంచి సన్నబియ్యం సరఫరా చేస్తాము. గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాము. మరణించిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తాము. దివ్యాంగుల నెలవారి పెన్షన్ ఇకనుంచి రూ.6వేలకు పెంచుతాము.

ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తాము. హోంగార్డుల వేతన సవరణతోపాటు వారి అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాము. నిరుద్యోగులకు ఉపాధి కల్పనగా ప్రత్యేక పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చి చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమలకు భారీ ప్రోత్సహకాలు అందజేస్తాము. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం

రూ.18వేలకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తీసుకొచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తాము. 50సంవత్సరాలు దాటిన జానపద కళాకారులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్‌ను చెల్లిస్తాము. ఉస్మానియా ఆసుపత్రిని హెరిటేజ్‌గా గుర్తించి పూర్తిస్థాయిలో ఆధునీకరించి పూర్వవైభవాన్ని తీసుకొస్తాము. బిఆర్ఎస్ ప్రభుత్వం 2014వసంవత్సరంలో అధికారంలోకి రాకముందే ఉస్మానియా ఆసుపత్రి దగ్గర ట్విన్ టవర్ ఆసుపత్రులు కడుతామన్నారు. ట్విన్ టవర్ ఆసుపత్రులు కడుతామని చెప్పినప్పుడు.. నేను హామీల కమిటీలో సభ్యుడిగా ఉన్నాను. అప్పుడు ఆ కమిటీలో నేను అక్కడున్న అధికారులను అడిగాను. ఎందుకు కట్టలేదంటే ఆ అధికారులు చెప్పిన విషయాలేమంటే అక్కడ డెంటల్ కళాశాల వాళ్లు అభ్యంతరం చెబుతున్నారంటే , నేనన్నాను మేమంతా సభ్యులమంతా కలిసి విజిట్ చేసి డెంటల్ కాలేజీ విద్యార్థులను ఒప్పిస్తామంటే, మళ్లీ వచ్చే మీటింగ్ కల్లా ..... అలా ఏమి లేదు సార్, ఆర్కిటెక్ట్‌కు డ్రాయింగ్ పంపించావు వస్తుందన్నారు. కానీ కట్టలేదు. గత ప్రభుత్వానికి కట్టాలన్న ఉద్దేశం లేదు. పేద ప్రజలకు సంబంధించిన ఆసుపత్రి ఉస్మానియా ఆసుపత్రి. అక్కడ ట్విన్ టవర్ కడుతామని చెప్పి వాళ్ల మేనిఫెస్టోలో పెట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి కరోనా సమయంలో పేద వాళ్లకు ఆసుపత్రులే కరువై వేలమంది చనిపోతుంటే గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎల్‌బినగర్, ఆరాంఘర్, మెహిదీపట్నం, బిహెచ్ఇఎల్ రూట్లల్లో కొత్త మెట్రో మార్గాలను నిర్మిస్తాము. గతంలో పాలన ఏ విధంగా ఉండేదంటే ఒక గజ్వేల్, సిద్ధిపేట,సిరిసిల్ల .. మా గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిగారు ప్రమాణస్వీకారం చేసిన రోజు అన్ని నియోజకవర్గాలకు సమానంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కానీ గతంలో ఏవైందంటే అభివృద్ధి అనేది కొన్ని నియోజకవర్గాలకే చేసి ఆ అభివృద్ధి ఏదో అన్ని నియోజకవర్గాలకు తెల్లారో మరునాడో జరుగుతాది అనే భావన కలిగే విధంగా పత్రికా మాధ్యమాల్లో, టీవీలల్లో ప్రచారం చేశారు. ఆ విధంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. నేను పరిగి నియోజకవర్గం, మన ముఖ్యమంత్రిగారు కొడంగల్ నియోజకవర్గం, మేము అపోజిషన్‌లో ఉండి ఒక రైల్వే లైన్‌ను మంజూరు చేయించుకున్నాము. వికారాబాద్ నుంచి నస్కల్ రైల్వేస్టేషన్, పరిగి రైల్వేస్టేషన్, దోంబా,దాదాపూర్ రైల్వేస్టేషన్, కోస్గి ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం, నారాయణ్‌పేట్ నుంచి మక్తల్ వరకు మేమందరం ఇదే శాసనసభలో మాట్లాడాము. కానీ గత ప్రభుత్వం మా రైల్వే స్టేషన్‌కు సంబంధించి ఇవ్వాల్సిన మార్జిన్ మనీ రూ.400కోట్లు కేంద్రమంత్రి మునియప్పగారు పరిగికి వచ్చి పరిగిలో మీటింగ్ పెట్టి రూ.400కోట్లు మంజూరు చేశారు. అప్పుడు మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో ..... మీరు అప్పుడు అందులో సభ్యులు, పరిగిలోనే ఒకరోజు ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్‌లోనే నిద్ర చేసి రూ.400కోట్లు విడుదల చేశారు. కానీ ఈ పథకాన్ని పక్కన పెట్టేశారు. సిద్ధిపేటకు మాత్రం రైల్వేస్టేషన్ మొన్ననే మూడు నెలల క్రింద మొదలుపెట్టుకున్నారు. మా ప్రాంతానికి తీరని అన్యాయం చేయడం జరిగింది. హైదరాబాద్ నుండి బీజాపూర్ వరకు వయా పరిగి కొడంగల్ నుంచి జాతీయ రహదారి పోవాలి. అప్పా జెంక్షన్ నుంచి మన్నెగూడ వరకు ఈ రోజు వరకు భూసేకరణ చేయలేదు, పనులు ప్రారంభించలేదు. నాలుగులైన్లు వేయాల్సిన కొడంగల్ నుంచి ఉన్న రోడ్డును మూడు లైన్లవరకే వేశారు. ఇవన్నీ మా ప్రాంతానికి మేము మంజూరు చేయించుకున్నవి. కేంద్రంలో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు మంజూరు చేయించుకున్న పథకాలను ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన

తర్వాత మా ప్రాంతానికి తీరని అన్యాయం చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు నేను అందరం కలిసి వికారాబాద్ బ్యాక్ గ్రౌండ్‌లో రాజశేఖర్‌రెడ్డిగారి దృష్టికి నేను సమస్యను తీసుకొచ్చి, ఈ ప్రాణహిత చేవెళ్లను చేవెళ్ల వరకే కాదు, పరిగి వరకు పొడిగించాలని ఆరోజు ప్రకటన వచ్చే విధంగా నేను కృషి చేశాను.

10.40 ఉ. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పరిగి, వికారాబాద్ ప్రాంతాలకు పొడిగిస్తున్నామని ముఖ్యమంత్రి గారు గ్రౌండ్‌లో ఆరోజు ప్రకటించారు. కాని రీడిజైన్‌లో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రూ.1100కోట్లకు ట్రాన్స్‌ట్రా ఇండియా అనే కంపెనీకి కాంట్రాక్టుకు ఇచ్చారు. రీడిజైన్ పేరుతో ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేశారు. గతంలో ఈ పాలకులు ఆదిలాబాద్ నుంచి సముద్రానికి వెళ్లే గోదావరి నీళ్లను కాలువల్లకు తీసుకువచ్చి చెలక పొలాలకు నీళ్లు తీసుకుందామంటే అడ్డుపడ్డారు. అదేవిధంగా రీడిజైన్ చేసి దాన్ని కొండపోచమ్మ రిజర్వాయర్ అని చెప్పి మన ప్రాంతానికి నీళ్లు రాకుండా చేశారు. మనం చాలాసార్లు చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి, చందిప్ప దగ్గర క్రేన్‌లలో వెళ్లి దిగి చూశాం. క్రేన్‌లలో వందల మీటర్ల లోతుకు వెళ్లి అక్కడ ఊట కారుతుంటే మిషన్ గన్‌లతో సొంచలు కొట్టుకుంటూ కార్మికులు పని చేశారు. ఆ విధంగా ట్యూబ్‌లైట్‌ల వెలుతురుతో జేసీబీలు, టిప్పర్‌లతో నడిపిస్తూ పని చేశారు. అట్లా నోటి దగ్గరకు వచ్చిన అన్నాన్ని రాకుండా కొట్టేశారు, ప్రాణహిత చేవెళ్లను రద్దు చేశారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి పరిగి వచ్చారు. పాలమూరు రంగారెడ్డి జూరాల నుంచి రావాలి. జూరాల మనకు 70,80 కిలోమీటర్ల దూరంలో ఉన్న జూరాలను రద్దు చేసి ఎక్కడో సుదూర ప్రాంతంలో ఉన్న శ్రీశైలం నుంచి అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం టెండర్ వేస్తే, అప్పుడు రంగారెడ్డి జిల్లాలో గాని, వికారాబాద్ జిల్లాలో గాని ఒక గడ్డపార దిగలేదు. మా పరిస్థితి ఎట్లయిపోయిందంటే న ఘర్ కా, న గాడీకా అంటారు కదా అధ్యక్షా, అట్లా అయిపోయింది. మేము సాధించుకున్న ప్రాణహిత చేవెళ్ల రీడిజైన్‌లో భాగంగా రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి జిల్లాకు జీ.ఓ.ను కిరణ్‌కుమార్ రెడ్డి గారే మొట్టమొదటి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. దానిని కూడా పక్కకు పెట్టి, మా దగ్గర ఎలాంటి పనులు ప్రారంభించ లేదు. చాలా బాధకరం. మా ప్రాంతంలో ఉన్న రైతులు పేద వ్యవసాయదారులు. అటువంటి మా ప్రాంతానికి నీళ్లు రాకుండా అడ్డుకున్నారు. ఈ విధంగా నీళ్ల విషయంలో అడ్డుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో భాగంగా ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారంగా వాళ్లకు రావలసిన వాటా వారి నివాస ప్రాంతాలకు ఇవ్వాలి. అక్కడ ఇండ్లు, రోడ్లు కట్టి ఇవ్వాలి, పాఠశాలలు ఏర్పాటు చేయాలి, తాగునీటి వసతి కల్పించాలి. స్వయం సహాయక పథకాలను ప్రకటించాం. కాని టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు తూట్లు పొడిచి, ఇతర పథకాలకు ఆ డబ్బును మార్చడం జరిగింది. అందువల్ల ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు చాలా బాధల్లో ఉన్నారు. ఎందుకంటే, మనం తీసుకొచ్చిన చట్టం అది. ఆరోజు మనందరం కలిసి పరిగిలో ఒక ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు నేల పైన పడుకొని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎవరికీ కూడా తక్కువ కాదు, భగవంతుడు మనందరికీ సమానమైన మేధస్సును ఇచ్చాడు. మనం గనుక కష్టపడి చదువుకుంటే ఏ విధంగానైతే భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశానికి రాజ్యాంగం రాశారో, గ్రామాలలో ఉండే పేదలు, ఎస్సీ, ఎస్టీలు ఆ విధంగా అభివృద్ధి చెందుతారని ఆనాడు ఎస్సీ, ఎస్టీ

సబ్‌ప్లాన్‌కి మనం చట్ట భద్రత కల్పించాం. కాని చట్ట భద్రత కల్పించిన దానికి గత పాలకులు తూట్లు పొడిచారు. కాబట్టి మళ్లీ తప్పకుండా మేము కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ని పునఃపరిశీలించి తీసుకువస్తామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎక్కడో ఉన్న జోగులాంబ జోన్ మనకు ఏ మాత్రం కూడా సంబంధం లేదు అధ్యక్షా. గత ప్రభుత్వం మన జోగులాంబ జోన్ ఏర్పాటు చేసి, ఉద్యోగాలు లేని ప్రాంతానికి మన వికారాబాద్ జిల్లాని ముడిపెట్టారు. అందువల్ల మన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు వచ్చే అవకాశముండదు. అప్పుడు జోగులాంబ జోన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటం చేస్తే, ప్రభుత్వం 6 నెలల తర్వాత మళ్లీ పునఃపరిశీలన చేసి వాళ్లిచ్చిన ఉత్తర్వులను మళ్లీ వాళ్లు విత్‌డ్రా చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున జిల్లా అధ్యక్షుడిగా నేను, అందరం కలిసి పోరాటం చేసి మళ్లీ వికారాబాద్ జిల్లాని చార్మినార్ జోన్‌కు తీసుకువచ్చాం. ఎందుకంటే, మనం హైదరాబాద్ రూరల్‌లో ఉన్నాం. గతంలో మా అన్న రవీందర్ రెడ్డి ఎయిర్‌ఫోర్స్‌లో పని చేస్తున్నప్పుడు, ఆయనకు నేను ఉత్తరం రాస్తుండేది. ఎయిర్‌ఫోర్స్‌లో పని చేసేటప్పుడు శివారెడ్డిపల్లి, పరిగి అలాగే హైదరాబాద్ జిల్లాలను రాస్తుంటే, అట్లాంటి హైదరాబాద్ జిల్లా వాస్తవ్యులను ఎక్కడో ఉన్న జోగులాంబ జోన్‌లో వేసి మా ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రాకుండా చేశారు. గండీడ్, మహబూబాబాద్ మండలాలు ఇప్పటికీ నా పరిగి నియోజకవర్గంలోని జోగులాంబ జోన్‌లో ఉన్నాయి. ఆ రెండు మండలాలు, అలాగే కొడంగల్ నియోజకవర్గంలోని కొన్ని మండలాలను తప్పకుండా మళ్లీ చార్మినార్ జోన్‌కు తీసుకురావాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే, చార్మినార్ జోన్‌లో ఉండటం వల్లనే 47 మంది ఎస్.ఐ.లు సెలక్ట్ అయ్యారనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా మీరు నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు) :- అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నేను అసెంబ్లీలో మాట్లాడుతున్నాను. నాకు కొద్దిగా తెలుగు మాట్లాడడం కష్టంగా ఉంటుంది. ఏవైనా లోపాలు ఉంటే క్షమించండి. ఇప్పుడే రామ్మోహన్ రెడ్డిగారు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించారు. గవర్నర్ గారి అడ్రస్‌లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ స్కీమ్‌ల గురించి వివరాలు ఇవ్వడం జరిగింది. వారు చెప్పినట్లు ఆనాడు యుపిఏ ప్రభుత్వం 2009 సంవత్సరంలో తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చిన ప్రకారంగానే సోనియా గాంధీ గారు 2014 సంవత్సరంలో ఇవ్వడం జరిగింది. ఆనాడు అన్ని వర్గాలు, కులాలు అందరూ కలిసి మాకు తెలంగాణ కావాలని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. అప్పుడు మేము కాంగ్రెస్ ఎంపిలుగా పార్లమెంటులో నినాదాలు, ధర్నాలు చేసినప్పుడు సోనియాగాంధీ గారు ఎప్పుడూ కూడా మమ్మల్ని విమర్శించ లేదు. ఎప్పుడూ కూడా ఎంకరేజ్ చేసేది. మీ అందరికీ తెలంగాణ రావాలనే ఆకాంక్ష ఉంది, తెలంగాణ రావాలని కొట్లాడుతున్నారు, కొట్లాడమని మాకు సోనియాగాంధీ గారు ఆదేశాలివ్వడం జరిగింది. ఆనాడు నేను, పొన్నం ప్రభాకర్‌గారు, రాజగోపాల్ రెడ్డి గారు, రాజయ్య గారు, జగన్నాథం గారు మేమందరం కూడా ఎంపిలుగా ఉన్నప్పుడు గులాంనబీ ఆజాద్ గారు మా మంత్రి ఇన్‌చార్జ్‌గా ఉండేది. వారికి తెలంగాణ

ఇస్తే ఎలా బాగుపడుతుంది, ఎలా అభివృద్ధి చెందుతుందో చాలా సార్లు ప్రజంటేషన్ మేము ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఇస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని చెబితే, రాహుల్ గాంధీ గారు, సోనియా గాంధీ గారు ఒక నిర్ణయం తీసుకొని మనకు తెలంగాణ ఇవ్వడం జరిగింది. మీకందరికీ తెలుసు, ఆరోజు పార్లమెంటులో గ్యాస్ అటాక్ జరిగినప్పుడు పొన్నం ప్రభాకర్ గారిని ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు తెలంగాణ వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని తెలంగాణ ప్రజలకు ఆశ ఉండేది. ఈ పది సంవత్సరాలు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు తెలంగాణ ప్రజల బతుకులు బాగు పడతాయి, మా భవిష్యత్తు బాగుంటుందని, మాకు ఉద్యోగాలు కల్పిస్తారని, నీళ్లు ఇస్తారని ఆశించారు. ఆనాటి ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏ విధంగానైతే ఆలోచించిందో, నిజం చెప్పాలంటే పది సంవత్సరాలలో ఈ మూడు అంశాల పైన చాలా లోపాలున్నాయి. ఇంతకుముందు రామ్మోహన్ రెడ్డి గారు చెప్పినట్లు, నీళ్ల విషయం గురించి నేను తర్వాత మాట్లాడుతాను. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టు చాలా పెద్ద ప్రాజెక్టు, దాని గురించి చాలా వివరాలు ఇచ్చే అవసరముంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఒక ఎంక్వైరీ పెట్టాలని ఆల్‌రెడీ ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆనాడు మా నాన్న వెంకటస్వామి గారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు గురించి కొట్లాడి శాంక్షన్ చేయించారు. రూ.33,000 కోట్లతో ఈ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఇంప్లిమెంట్ చేస్తే తెలంగాణ ప్రజలకు నీళ్లు వస్తాయి. అప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రూ.11,000కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి గ్రావిటితో వచ్చే ప్రాజెక్టును తీసుకువెళ్లి కాళేశ్వరంలో పెట్టడం, ఆ ప్రాజెక్టులో ఏదైతే 5 సంవత్సరాలలో 1200 టిఎంసిల నీళ్లు ప్రజలకు రావాలి, కాని దాంట్లో కేవలం 40, 50 టిఎంసిల నీళ్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తర్వాత సంవత్సరానికి రూ.10,000కోట్లు దాని మీద మిత్తి అవుతోంది. అంటే ఈ ప్రాజెక్టు వయబిలిటి ఉందా లేదా? ఆలోచన చేయలేదు. అప్పుడు మా చెన్నూరు, మంథని, మంచిర్యాల, పెద్దపల్లి ప్రాంతాల నియోజకవర్గంలో ఎప్పుడూ కూడా బ్యాక్‌వాటర్ నీళ్లు రాకపోయేది. కాని ఈ బ్యారేజీలు కట్టిన తరువాత ఈ బ్యాక్‌వాటర్ వలన సుమారు లక్ష ఎకరాలు మునిగిపోవడంతో పాటు మంచిర్యాల పట్టణంలోని ఇండ్లు కూడా మునిగిపోవడం జరిగింది.

10.50 ఉ. మా ముఖ్యమంత్రి గారు ఈ విషయమై విచారణకు ఆదేశించి ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మహారాష్ట్రతో ఒప్పందం జరిగిన ప్రాజెక్టు మీద ఎంక్వైరీ వేస్తూ రీడిజైనింగ్ చేస్తూ మార్చే అవసరం ఉందా లేదా అని, ఈ ప్రాజెక్టుకు ఇన్ని వేల కోట్లు ఖర్చు ఏ విధంగా అయిందని, ఈ ప్రాజెక్టు సమయంలో మన తెలంగాణ వారందరు ఈ ప్రాజెక్టు మన తెలంగాణ వారికి ఇస్తుందని అనుకున్నారు, కానీ ఈ ప్రాజెక్టు మొత్తం ఆంధ్ర కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఇవ్వడం వల్ల ఆంధ్రాకు చెందిన వారు లాభం పొంది ధనవంతులయ్యారు. మన తెలంగాణ కాంట్రాక్టర్లు ధనవంతులు కాలేదు.

ఇప్పడే గ్యారెంటీ స్కీము కింద 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెప్పడం జరిగింది. అతి త్వరలో ఈ స్కీం ఇంప్లీమెంట్ చేయాలని ఒక రివ్యూ మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ మీటింగ్‌లో ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయి, వాస్తవాలు బయటికి వచ్చాయి. పవర్ యుటిలిటీస్‌కి సంబంధించి 81 వేల కోట్ల రూపాయల ఋణంలో ఉంది. దానితోబాటు 50 వేల కోట్ల రూపాయల నష్టాలలో ఉంది. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం

పవర్ యుటిలిటీస్‌కు, పవర్ కార్పొరేషన్‌కు సరియైన పరిపాలన లేక కష్టకాలంలో ఉన్నాయి. కాబట్టి నేను నిన్న ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. సింగరేణి సంస్థలలో మా నాన్న గారు ఉన్నప్పుడు అప్పుడున్న 1150 మెగావాట్ల సింగరేణి పవర్ ప్లాంట్ స్థాపించడానికి మన్మోహన్ సింగ్ గారితో మాట్లాడి మా అన్నగారు వినోద్‌గారు, మా నాన్నగారు కొట్లాడి ఈ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది. దీంట్లో ఇంకా 800 మెగా వాట్ల పవర్ ప్లాంటు పెట్టే అవసరం ఉంది. అది పెట్టినప్పుడు ఈ 200 యూనిట్లు బీద ప్రజలకు ఉచిత కరెంట్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం ఏదైతే తీసుకుందో, దానికి ఉపయోగపడేలా ఈ సింగరేణి పవర్ ప్లాంట్ ఉపయోగపడుతుందని ఈ సభకు, సభా అధ్యక్షులకు విన్నవించుకుంటున్నాను. ప్రత్యేకంగా గత పది సంవత్సరాలు నియంతృత్వ పాలన ఉండేది. సభ్యులు చెప్పినట్లు రాష్ట్రంలో ఉద్యమం తలపెట్టినా వాళ్లను అరెస్టు చేయడం, ఉద్యమకారులను పోలీసు స్టేషన్లకు తరలించడం, ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచడం, తప్పుడు కేసులు బనాయించడం, అంటే ఈ నియంతృత్వ పాలన ఇటీవల ఎలక్షన్ క్యాంపెయిన్‌కు వెళ్లినప్పుడు చూశాను, అందరూ ఇదే చెబుతున్నారు. ఈ పోలీస్ వ్యవస్థను బీఆర్ఎస్ నాయకులు వాడుకున్నారు. ఇష్టం వచ్చినట్లు అక్రమ కేసులు పెట్టడం. ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి ప్రతి రోజు వేధించడం, ఇవన్నీ ప్రజలందరికీ నచ్చలేదు. ఈ నియంతృత్వ పాలన పోవాలనే మొన్న జరిగిన ఎన్నికలలో ప్రజలు స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి, మళ్లీ ఒక ప్రజాస్వామిక తెలంగాణ రావాలని ప్రజలందరూ ఆ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ప్రజలు ఏవిధంగానైతే ప్రజాస్వామిక తెలంగాణ ఉండాలని ఆశించారో అదే విధంగా ముఖ్యమంత్రిగారు ముందుకు పోతున్నారు, ప్రజావాణి కార్యక్రమంలో ఇది ప్రజల ప్రభుత్వం అని చెప్పి ప్రగతి భవన్‌కు ఉన్న ఇనుప కంచెను తొలగించి ప్రజలు ప్రవేశించడానికి ఏర్పాటు చేయడం జరిగింది.

(కొంత మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కౌశిక్ రెడ్డిగారూ, అప్పుడు మీరు కూడా కాంగ్రెస్‌లోనే ఉన్నారు, నిజంగా చెప్పండి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అలా ఉండేనా? ఎప్పుడూ లేదు.

ప్రజాస్వామిక తెలంగాణ రావడం జరిగింది, ప్రజలందరూ సంతోషిస్తున్నారు, ఇదే అంటున్నారు. ఎలాంటి ప్రభుత్వం అవసరమో, ప్రభుత్వం ప్రజలవైపు ఉండాలి, ఇలాంటి ప్రజా దర్బారులు జిల్లాలల్లో కూడా ప్రారంభించాలని ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచించారు. ప్రజల సమస్యలు ఏమున్నాయి? చాలా చోట్ల ప్రజల సమస్యలు పేరుకుపోయాయి, ధరణి పోర్టల్‌లో అవకతవకలు, ప్రజలకు మంచినీటి సౌకర్యం, మిషన్ భగీరథ గురించి చాలా గొప్పగా చెప్పుకున్నాము. అప్పుడు కాంగ్రెస్ హయాంలో RWS పథకం ద్వారా 70 శాతం వరకు మంచినీటి సౌకర్యం గతంలోనే కల్పించడం జరిగింది. కానీ, మిషన్ భగీరథ వలన చాలా చోట్ల చెన్నూరు, మంచిర్యాల, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాలలో నేను పర్యటించినప్పుడు మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా అని ఇదే అడిగాను. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది, మేము ఇంటింటికి నీళ్లు ఇవ్వకుంటే మేము మళ్లీ ఓట్లు అడగమని చెప్పారు. నీళ్లు ఇచ్చారా లేదా అని అడిగితే నిజంగా నేను ఆశ్చర్యపోయాను, చాలా చోట్ల, 90 శాతం, ఇతర జిల్లాలల్లో కూడా మిషన్ భగీరథ పథకం ఫెయిల్ అయింది. సుమారు రూ.60,000 కోట్లు ఖర్చు పెట్టారు, కానీ ఈ మిషన్ భగీరథ నీళ్లు ఏమయ్యాయి.? ప్రత్యేకంగా మొన్న జరిగిన ఎలక్షన్ క్యాంపెయిన్‌లో చెన్నూరు

నియోజకవర్గంలో చాలా గ్రామాలల్లో ఇదే పరిస్థితి, మాకు మంచి నీటి సౌకర్యంలేదని చెప్పారు. గతంలో రూ.60,000 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఈ రోజు సుమారు ఆరు లక్షల కోట్ల అప్పు చేశారంటే ఎక్కడ ఖర్చు పెట్టారు నిజంగా అర్థం కావడం లేదు. గ్రామాలలో పర్యటించినప్పుడు చూశాను అక్కడ మంచి నీటి సౌకర్యం సరిగ్గా లేదు, రోడ్లు సరిగ్గా లేవు, ప్రజలందరూ ఈ రెండు అంశాలపై ప్రశ్నిస్తున్నారు.

ఇక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంగతి అయితే వాళ్లకి మంచిగా తెలుసు, ఏ జిల్లాలోనూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టలేదు. ప్రజలందరూ ఇదే అడుగుతున్నారు, గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఏవైతే వచ్చాయో మళ్లీ మీరు వాటిని ప్రారంభిస్తే బాగుంటుందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ కార్డులు పెట్టింది, నిజంగా ఐదు లక్షలు ఇస్తారా అని చెప్పి చాలా మంది అడగడం జరిగింది. మేము ఇదే వారికి విశ్వాసం కలిగించాము. గతంలో కాంగ్రెస్ హయాంలో ఏవిధంగానైతే ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇచ్చారో మళ్లీ ఈసారి ఐదు లక్షల రూపాయల వరకు ద్వారా మీరు ఇండ్లను కట్టుకోడానికి మీకు సౌకర్యం కలిగిస్తాము, అంతేకాకుండా ఎవరికైతే ఇండ్ల స్థలాలు లేవో, భూమి లేదో వారందరికీ 250 చదరపు గజాల భూమిని ఇచ్చి, ఇండ్లు కట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. నిన్న ఒక రివ్యూ మీటింగ్ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు నేను విన్నాను. జిల్లాల్లో ఎక్కడైనా భూమి కొనుగోలు చేయాలనుకుంటే అక్కడ వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా వారికి సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది ఒక మంచి విషయం ఇవన్నీ చూసుకుంటే తెలంగాణ ప్రజలు ఏదైతే ఆశిస్తున్నారో, ఒక ప్రజాస్వామిక తెలంగాణ, ఒక ప్రజల తెలంగాణ ఇందిరమ్మ హయాంలో పరిపాలన ఏవిధంగా జరిగిందో అదే విధంగా ప్రజలందరూ ఆలోచిస్తున్నారు.

నాకు ఇంకో విషయం చెప్పాలని ఉంది, చాలా వరకు Public Sector Organizations కు సంబంధించి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇంతకు ముందు Power utilitiesలో రూ.80,000 కోట్లు అప్పు ఉంది, సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో కూడా రూ.56,000 కోట్ల అప్పు ఉంది, అంతేకాక రూ.11,000 కోట్లు అప్పు ఉంది. ఈ రాష్ట్రంలోనే అతి పెద్ద సంస్థ సింగరేణి, ఈ సంస్థకు రూ.38,000 కోట్ల టర్నోవర్ ఉంది. సింగరేణిలో తెలంగాణ వచ్చిన కొత్తలో 62,000 ఉద్యోగాలు ఉండే BIFR మా నాన్నగారు వెంకటస్వామిగారు కేంద్రంలో ఉండి కొట్లాడి సింగరేణి సంస్థను BIFR నుంచి తొలగించి సింగరేణి సంస్థను కాపాడి లక్ష ఉద్యోగాలు అప్పుడు ఆ రోజులలో మా నాన్న గారు వెంకట స్వామి గారు కాపాడడం జరిగింది. కానీ ఈ రోజు సింగరేణి సంస్థలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం 39,000 ఉద్యోగాలు ఉన్నాయి. ఇంటింటికి ఉద్యోగం ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది. కానీ సింగరేణి ఒక్క సంస్థలోనే 29,000 ఉద్యోగాలు భర్తరఫ్ చేయడం జరిగింది. కారుణ్య నియామకాలు అన్నారు. దాంట్లో కూడా చాలా అవకతవకలు ఉన్నాయి. సింగరేణి కార్మికులు నిజంగా ఇదే అనుకుంటున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మా భవిష్యత్తు బాగుంటుందని అనుకున్నాము కానీ, మా పరిస్థితి ఏమైంది అని చాలా మంది అనుకుంటున్నారు. అక్కడ కూడా రూ.27,000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బకాయి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ నుండి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదు. అంటే సజావుగా నడిచే పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో అన్నింటిని సరిగ్గా నడపకుండా

లోన్లల్లో, అప్పులలో ఉంచి గత ప్రభుత్వం అప్పుల రాష్ట్రం చేసింది. రేవంత్ రెడ్డిగారు ఆలోచించినట్లు ఒక వైట్ పేపర్ నిజంగా ప్రజలకు తెలియాలి. కానీ అప్పుడు కె. తారక రామారావుగారు ఇంతకు ముందు మీకు తెలియదా అని చెప్పారు కానీ ప్రజలు ఏదైతే అనుకుంటున్నారో..... ఇంత దురదృష్టకరమైన పరిస్థితి ఉంటుందని ఎవరూ ఆలోచించలేదు.

11.00 ఉ. దీంట్లో రాష్ట్రప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. ఎక్కడైతే అవకతవకలు జరిగాయో అక్కడ ఎంక్వైరీ పెట్టాలి, సరైన యాక్షన్ తీసుకోవాలి, చాలామంది 300 మంది రిటైర్డ్ ఆఫీసర్లను తిరిగి విధుల్లోకి చేస్తున్నారు. అసలు ఎందుకు ఉద్యోగాలు లేవు, ప్రజలందరూ కూడా ఉద్యోగాలు కల్పిస్తే బాగుంటుందని అంటున్నారు. కానీ ఇక్కడ అందరూ రిటైర్డ్ వాళ్లను, ఎవరైతే వాళ్లకు సంబంధించిన వాళ్లు ఉన్నారో వాళ్ల ఫైళ్లు క్లియర్ చేసుకోవడానికి రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను తీసుకొని అన్ని ఫైళ్లలో..... నిజంగా ఎంక్వైరీ చేస్తే చాలా విషయాలు బయటకు వస్తాయి. నాకు ఈ ప్రతిపాదనను బలపరచడానికి అవకాశం ఇచ్చిన మీకు, మా పార్టీ సభ్యులందరికీ కృతజ్ఞతలు చెబుతూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, ముందుగా మీకు మళ్లీ ఒకసారి అభినందనలు. అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. గవర్నర్ ప్రసంగంలో ఒక మాట అన్నారు. మేము నిర్మాణాత్మకమైన సూచనలను బేషజాలు లేకుండా స్వీకరిస్తాం, మా ప్రభుత్వం సాకల్యంగా అన్నీ చర్చించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ శాసన సభలో అధికార పక్షం 64 మంది సభ్యులు ఉంటే ప్రతిపక్షం నుంచి 39 మంది ఉన్నాము. మజ్లిస్ సభ్యులు ఏడుగురు ఉన్నారు, బీజేపీ సభ్యులు ఎనిమిది మంది ఉన్నారు అదే విధంగా సిపిఐ సభ్యుడు కూడా ఉన్నారు. తమరిని కోరుతున్నాను ,ఇది మొదటి రోజు, నేను శాసన సభ వ్యవహారాల మంత్రిగారిని కూడా కోరుతున్నాను. మా సభ్యులు కూడా ముగ్గురు, నలుగురు గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి, ఎందుకంటే నిర్మాణాత్మమైన సూచనలు చేయమని మీరే అన్నారు. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షంగా మేము ఉన్నాము, తప్పకుండా ముగ్గురు. నలుగురు సభ్యులము మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. మా తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చాలా మంది సభ్యులు మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నారు, దయచేసి వారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మేము నిన్న గవర్నర్ ప్రసంగం నుంచి ఆశించింది ఒకటి, కానీ అక్కడ నిన్న విన్నది ఒకటి. గవర్నర్ ప్రసంగం పూర్తిగా అసత్యాలు, అభూత కల్పనలు, తప్పులతడక అని చెప్పడానికి నేను బాధ పడుతున్నాను. ఇలాంటి గవర్నర్ ప్రసంగం వినడానికి ఒక సభ్యుడిగా సిగ్గుపడుతున్నాను. ఎందుకంటే ఇంత దారుణమైన అపసవ్యపు గవర్నర్ ప్రసంగం ఇదివరకు రాష్ట్ర శాసన సభ చరిత్రలో ఎన్నడూ కూడా విని ఉండము, ఒక్కమాటలో చెప్పాలంటే వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయల్దేరినట్లు, చేయాల్సిన దారుణం అంతా చేసి, ఘాతుకాలన్నీ చేసి చాలా అద్భుతమైన ఉపన్యాసం, కేవలం పది సంవత్సరాలు ప్రభుత్వం నడిపిన వాళ్లమీద నెపాన్ని నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే చేసిందో దీన్ని నేను పూర్తిస్థాయిలో తూర్పారపడుతున్నాను, తప్పపడుతున్నాను. గవర్నర్ గారి దారుణమైన ప్రసంగం చూసిన తరువాత కాంగ్రెస్ పరిపాలనలో రాబోయే ఐదేళ్లు ఎట్లా ఉండబోతుందో చాలా స్పష్టంగా నిన్న పూర్తి స్థాయిలో మాకు అర్థమయింది, రాష్ట్రప్రజలకు కూడా అర్థమయిందని అనుకుంటున్నాను. అయినప్పటికీ ప్రధాన ప్రతిపక్షంగా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాల్సిన బాధ్యత మా ముందు ఉంది కాబట్టి తప్పకుండా అవన్నీ చెబుతాను. మా జగిత్యాలకు సంబంధించి కవిగారు అలిశెట్టి ప్రభాకర్

గారు ఒక మాట అన్నారు. ఆయన కవితను కోట్ చేస్తున్నాను "ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందట ఇంక ఎవరినీ మోసగించనని, ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిందట తోటి జంతువులను సంహరించినందుకు" అట్లా ఉంది ఒక్క మాటలో చెప్పాలంటే గవర్నర్ గారి ప్రసంగం. అదే రకంగా అనిపించింది తప్ప అందులో అసత్యాలు, సత్యదూరమైన మాటలు తప్ప వాస్తవాలు మాత్రం ఒక్కటి కూడా లేవు. నిన్న చాలాసార్లు గత ప్రభుత్వం, గత ప్రభుత్వం అంటూ ప్రస్తావన చేశారు, అక్కడ ఉన్నా ఇక్కడ ఉన్నా ఎక్కడ ఉన్నా మేము ప్రజాపక్షమే, తప్పకుండా తెలంగాణకు ఎన్నటికీ స్వపక్షమే, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నటికీ విపక్షమే, తప్పకుండా ప్రజల తరఫున గొంతు విప్పుతాం. అందుకే గతంలోని వారి పరిపాలన ఎట్లా ఉందో ఒక్కసారి తప్పకుండా అద్దం చూపెట్టవలసిన బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా మా మీదనే ఉంది. 2014కు ముందు తెలంగాణ ఎట్లా ఉంది, ఘనత వహించిన వీరి ప్రభుత్వంలో ఎట్లా ఉండేది? పడావుబడ్డ భూములు, పాడుబడ్డ ఇండ్లు, ఆకలి కేకలు, ఆత్మహత్యలు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా మైకు ఇవ్వండి.

శ్రీ పాన్నం ప్రభాకర్:-అధ్యక్షా, అందుకే కదా తెలంగాణ తెచ్చుకున్నది. తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యం అయిందనే కదా, ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యం అయింది, వున పట్ల వివక్ష ఉందనే తెలంగాణ తెచ్చుకున్నాము. తెలంగాణ వచ్చిన తరువాత జరిగిన ప్రభుత్వ కార్యక్రమాల గురించి మాట్లాడుకుందాం. గతం గురించి గత ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందనే మీరు, మేము కొట్లాడింది, అందరం కొట్లాడింది దాని గురించే కదా, ఇప్పుడు దాని గురించి ఎందుకు? ఇవ్వాళ మాట్లాడితే తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందనేది మాట్లాడుదాం. తెలంగాణ ప్రభుత్వంలో ఏం జరిగిందో పైన పటారం లోన లొటారం, ఊపర్ శేర్వానీ అందర్ పరేశానీ తప్ప ఏం కనిపించడం లేదు. మొత్తం ప్రభుత్వం ఏమేమి చేసిందో చెప్పడానికి అనేక సందర్భాలు మా దగ్గర కూడా ఉన్నాయి. కానీ గౌరవ ప్రతిపక్ష సభ్యులుగా మాట్లాడండి కానీ, యాభై సంవత్సరాల క్రింది చరిత్ర.. మా తాత మీ తాతలు, తల మీద నిమ్మకాయలు పెడితే నడవదు. ఇప్పుడు తెలంగాణ వచ్చిన తరువాత ఏం జరిగిందో చెప్పమనండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- నడవదంటే ఏంటి సార్.

(మైక్ లేకుండా)

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ప్రభాకర్ అన్న మొదటిసారి శాసన సభకు వచ్చారు, మొదటిసారి మంత్రి అయ్యారు, కాబట్టి కొద్దిగా తొందర పడుతున్నారు, తొందర పడకండి, చరిత్ర చాలా ఉంది. తప్పకుండా మా తాత నేతులు తాగిండ్రు, మా మూతుల వాసన చూడుండ్రి అంటే కుదరదు. కేవలం క్రెడిట్ మాత్రమే తీసుకుంటాము, మేము నాగార్జున సాగర్ కట్టాము, శ్రీశైలం కట్టాము, కానీ మొత్తం అన్యాయం అంతా వేరే ఖాతాలో తోస్తామంటే కుదరదు. బరాబర్ చెబుతాము, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల తరఫున బరాబర్ కాంగ్రెస్ పార్టీ యొక్క ఏమేమి దురాగతాలు ఉన్నాయో అవన్నీ చెప్పవలసిన బాధ్యత మా మీద ఉన్నది, బరాబర్ చెబుతామని తెలియజేస్తున్నాను. పడావుబడ్డ భూములు, పాడుబడ్డ ఇండ్లు, ఆకలి కేకలు, ఆత్మహత్యలు, వలసలు, కరువులు, ఎన్‌కౌంటర్లు, కరెంట్ కోతలు, కటిక చీకట్లు, నెర్రలు వారిన నేలలు, నెత్తురు కారిన నేలలు ఇదే కదా ఆనాటి గొప్ప ఘనత వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం! ఆనాడు మీరు చూపెట్టిన అద్భుతాలు ఇవేకదా, ఒక్కమాటలో చెప్పాలంటే వీళ్ల పాలనలో తాగునీటికి దిక్కులేదు, సాగునీటికి దిక్కులేదు, కరెంట్ అనేది అడ్రసే లేదు, ఇది వీళ్ల పాలన, యాభై ఏండ్లు పరిపాలించి ఇక్కడ కూర్చున్న సభ్యులు ఆలోచించాలి. రాజగోపాల్ రెడ్డిగారు చేయెత్తుతున్నారు, నల్లగొండలో ఫ్లోరోసిస్ తప్ప వీరు ఏమిచ్చారు? నల్లగొండలో ఫ్లోరోసిస్‌తో లక్షన్నర మంది నడుములు వంకరపోతుంటే మునుగోడు నియోజకవర్గంలో ఒక్కసారి అన్నా ఒక్క కాంగ్రెస్ సభ్యుడు మాట్లాడారా అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సబ్జెక్టే మాట్లాడుతున్నాను, తరువాత సభ్యుడికి ఇష్టం వచ్చినంత సమయం ఇవ్వండి మాట్లాడనివ్వండి I am not yielding Sir. నల్లగొండలో ఫ్లోరైడ్ బాధలు, దేవరకొండలో పసిపిల్లల అమ్మకాలు, పాత బస్తీలో మైనారిటీ తీరని బాలికల వివాహాలు, మహబూబ్‌నగర్‌లో గంజి కేంద్రాలు, పాలమూరు నుంచి ప్రతి సంవత్సరం పద్నాలుగు లక్షల మంది వలసలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ప్రతి రోజు రెండు బస్సులు బొంబాయికి పోవుడు, కొడంగల్, నారాయణపేట, మక్తల్‌లో ప్రతి రోజుకు రెండు బస్సులు బొంబాయికి పోతుండేవి. అదే విధంగా ఆ బస్‌స్టాండుకు పోతే ఆ వలసలను చూసి సలసల కాగే కన్నీళ్లను కారుస్తూ భార్య, పిల్లల ఏడ్పులు. కాంగ్రెస్ పరిపాలన ఎంత గొప్ప పరిపాలన అంటే మహబూబ్‌నగర్‌లో యాభై ఎకరాలు ఉన్న రైతైనా ఆయనా గుంపు మేస్త్రీగా పని చేసే పరిస్థితి, హైదరాబాద్‌కు వచ్చి కూలీ చేసుకునే పరిస్థితి, ఇది వాస్తవం వారికి కూడా తెలుసు ఒక్క మాటలో చెప్పాలంటే....

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కేటిఆర్‌గారు ఒక్క నిమిషం, డెప్యూటీ సీఎంగారు మాట్లాడతారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, ప్రభుత్వం మారింది. ప్రజలు అత్యంత ప్రజాస్వామ్యయుతంగా తీర్పు ఇచ్చారు, మేము చాలా ఉదార హృదయంతో ప్రభుత్వం నుంచి చాలా స్పష్టంగా చెప్పాము, అత్యంత ప్రజాస్వామ్యయుతంగా సభను నడుపుకుందామ. ఉన్నటువంటి విషయాలపై లోతుగా చర్చిద్దాం, నిర్మాణాత్మమైన సూచనలు మీరు ఏమిచ్చినా తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాము. మొట్టమొదటి సమావేశం మొట్టమొదటి రోజు, వారు గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో కొంత పెద్ద మనసుతో ఈ ప్రభుత్వం చెప్పినటువంటి మాటలను స్వాగతిస్తున్నామనో, లేదా అదే రీతిలో మనం ముందుకు పోదామనో అలా చెప్పుకుంటూ సభను ముందుకు నడిపించే ప్రయత్నం చేయాలి కానీ మొదలు పెట్టడం మొదలు పెట్టడమే దాడి చేసినట్లు మొదలు పెడితే ప్రభుత్వానికి తప్పనిసరి పరిస్థితులలో మేము అనుకున్న ప్రజాస్వామ్యయుతంగా సభను నడపడంకంటే, మీకు సమాధానం చెప్పే క్రమంలో ఆ స్ఫూర్తి కూడా దెబ్బతినేటట్లుగా వారు మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు, దయచేసి మీరు ఏం చేశారు అనుకుంటున్నారో అది చెప్పండి, మేము ఏం చేయాలనుకుంటున్నారో కూడా చెప్పండి. దాని ద్వారా రాష్ట్రానికి ఏమైనా చేద్దామనే ఆలోచన ఉండాలి తప్ప మీరు ఉన్న సమయంలో గంజి సెంటర్లు ఉన్నాయి, మీరు ఉన్న సమయంలో అసలు నీళ్లే లేవు, నీళ్లు ఎక్కడ లేవు, ఎక్కడ లేవండి? RWS పథకం ద్వారా మొత్తం రాష్ట్రంలో 70 నుంచి 80 శాతం నీళ్లు ఇచ్చాము, మా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చెబుతాను. ప్రతి ఊరు, లెక్కలతో సహా చెబుతాను. చివరికి గోండు, గూడాలలో కూడా మీరు చెప్పిన RWS పథకం ద్వారా రూ.43,000 కోట్లు ఖర్చు పెట్టారు. ఎక్కడైనా ఒక్క గ్రామంలోనైనా నీళ్లు వస్తున్నాయా? ఇప్పటికీ కూడా ITDA నీళ్లే తాగుతున్నారు. ITDA పథకం ద్వారా వేసిన బోర్లు, బావుల నుంచి వచ్చే నీళ్లే తాగుతున్నామని చెబుతున్నారు. మళ్లీ అదేదో గొప్పగా చేసినట్లు చెబుతున్నారు, మీరు వచ్చిన తర్వాతనే నల్లగొండలో నీళ్లు వచ్చాయని చెబుతున్నారు, అంతకు ముందు నల్లగొండలో నీళ్లు లేవా? ఫ్లోరోసిస్ ఎరాడికేషన్ కాలేదా? మీరు వచ్చిన తర్వాత జరిగిందా? మీకంటే ముందే జరిగింది. మీరు కట్టిన RWS పథకం కింద సంస్థలను, ఆస్తులన్నింటినీ కూడా ధ్వంసం చేసి తాళాలు వేసి పనికిరాకుండా చేశారు. వాటిని లెక్కలతో సహా బయటకు తీసి రివ్యూ చేస్తాము. దయచేసి మీరు చెప్పండి, మీరు పదేండ్లు పాలనలో ఏం చేశారు, ప్రజలు తీర్పు ఇచ్చారు, ఈ తీర్పు ద్వారా రేపు పొద్దున భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని ఇంకా ఎంత ముందుకు తీసుకొని పోదాము, మీరేదైనా ఉంటే నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి మేము వినడానికి, అమలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. Thank you.

11.10 ఉ. **శ్రీ కె. తారక రామారావు** :- అధ్యక్షా, నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో ఏం చెప్పారో నేను దానికే సమాధానం చెబుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో పదేండ్లు విధ్వంసం జరిగిందని అన్నారు. వారు పదేండ్ల విధ్వంసం గురించి మాట్లాడితే మేం 55 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ చేసిన జీవన విధ్వంసం గురించి మాట్లాడాలా లేదా అని అడుగుతున్నాను. ఇందాక గౌరవ సభ్యులు రామ్మోహన్ రెడ్డిగారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి గారి పేరు తీసుకున్నారు. గత ముఖ్యమంత్రుల పేర్లు వారు తీసుకున్నారు. పొన్నం ప్రభాకర్ గారేమో ఆంధ్రప్రదేశ్ చరిత్ర గురించి మాట్లాడొద్దని అంటారు. రామ్మోహన్ రెడ్డిగారేమో గతంలో పని చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల పేర్లు తీసుకున్నప్పుడు మేం చరిత్ర చూపెట్టాలి, అద్దం చూపెట్టాలి. 55 ఏండ్లు పరిపాలించే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీకి కల్పించినప్పుడు సాగునీరు, తాగునీరు, కరెంటు అందించలేని అసమర్థులు వారి అసమర్థత గురించి చెబితే ఉలిక్కిపడేది ఎందుకండీ? ఇంకొక మాట కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మొదటి రోజు. మొదటి రోజే ఇంత ఉలిక్కి పడితే ఎలా? అప్పుడే ఒక్కొక్క మంత్రిగారు మేం మాట్లాడుతుంటే మధ్యలో లేచి ఉలిక్కిపడి మాట్లాడుతున్నారు. వారికి అంత భయమెందుకండీ? భట్టిగారు నిర్మాణాత్మకమైన సూచనలు చెయ్యాలని చెప్పారు. We welcome it. కానీ గవర్నర్ గారి ప్రసంగం నిర్మాణాత్మకంగా ఉండకపోతే ఎలా? వారు గవర్నర్ గారి ప్రసంగంలో వాస్తవాలు చెప్పి ఉంటే మేం కూడా వాస్తవాలు చెప్పేవాళ్లం. మా అధ్యక్షులు మాకు చెప్పిందేమంటే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి తొందర పడకండి, వారికి మూడు మాసాల సమయం ఇద్దాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగూ అట్టర్ ఫ్లాప్ అవుతుంది, కానీ మూడు మాసాల సమయం ఇద్దామన్నారు. ఎందుకంటే వారు చాలా చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ పరిపాలన గురించి ఒక్క మాటలో చెప్పాలంటే బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అనే విధంగా ప్రజలు వలసలు వెళ్లే దుస్థితి, రైతులేమో మొగుల్ల దిక్కు చూసే పరిస్థితి. ఇవ్వాళ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డిగారి సొంత జిల్లాలోనే ఇందిరమ్మ రాజ్యమంటే గంజి కేంద్రాలు, ఆకలి చావులు, ఎన్‌కౌంటర్లు తప్ప ఏముండేవి, వీరేదో ఇప్పుడు గొప్పగా చెబుతున్నారు. ఆ రోజుల్లో ప్రాజెక్టులు కట్టకున్నా, పైసలు ఆంధ్రకు తరలించుకుపోయినా మౌనంగా మంగళ హారతులు పట్టింది ఈ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కాదా అని అడుగుతున్నాను. ఆనాడు మేం రాజీనామాలు చేస్తుంటే, గొంతు చించుకుంటుంటే, పేగులు తెగేదాక కొట్లాడుతుంటే పదవుల కోసం పెదవులు మూసుకున్న వారు ఇవ్వాళ బాగా మాట్లాడుతున్నారు.

నేను ఇంకొక మాట చెబుతున్నాను. ఇదే శాసనసభలో తెలంగాణ అనే పదాన్ని నిషేధిస్తే ఒక్క కాంగ్రెస్ నాయకుడు మాట్లాడారా అని అడుగుతున్నాను. కిరణ్ కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే శాసనసభలో మా హరీష్‌రావు గారు లేచి మా తెలంగాణకు నిధులు కేటాయించరా అని అడిగితే ఒక్క రూపాయి కూడా తెలంగాణ ప్రాంతానికి ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకోపో అని అన్నప్పుడు ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడైనా మాట్లాడారా? అప్పుడు మాట్లాడకపోగా ఇవ్వాళ బాగా మాట్లాడుతున్నారు. పదవుల కోసం పెదవులు మూసిన చరిత్ర ఖచ్చితంగా తెలంగాణ కాంగ్రెస్ నాయకులదే అనడానికి అందులో రెండవ అభిప్రాయం కూడా లేదు.

మిస్టర్ స్పీకర్:- కేటీఆర్ గారూ, దయచేసి కంక్లూడ్ చేయండి.

SRI K. TARAKA RAMARAO :- I am not yielding Sir. మీరు మా డెస్క్‌కి రావాలి. మేం 39 మంది సభ్యులతో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నాము. మాటికొకసారి ఇంటర్‌ఫియర్ అవుతూ మమ్మల్ని అడ్డుకుంటే ఎలాగండీ?

మా పక్షానికి కూడా నలుగురు సభ్యులకు మాట్లాడే అవకాశమివ్వాలి. నేను మాట్లాడుతుంటే మాటి, మాటికి మధ్యలో ఇంటర్‌ఫియర్ అవుతే ఎలాగండీ? వారికి అంత భయమెందుకు, సమాధానం చెప్పలేరా అని అడుగుతున్నాను. సమాధానం చెప్పమనండి సార్.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నేను మిమ్మల్ని క్రిటిసైజ్ చేయడం లేదు, దయచేసి కూర్చోండి. I am trying to advise you. Please sit down. I am trying to advise you. గౌరవ శాసనసభ్యులు సీనియర్ శాసనసభ్యులు కాబట్టి వారికి సభా వ్యవహారాల గురించి బాగా తెలుసు. మనం గతంలో కూడా ఈ విషయాల గురించి చర్చించాము. కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన 55 ఏండ్లు ఏం చేశారని పదే పదే మాట్లాడుతున్నారు. నేను దీని గురించి ఏం చెబుతున్నానంటే ఆ 55 ఏండ్ల పరిపాలన కంటే బాగా పరిపాలన చేసుకోవచ్చనే ఉద్దేశంతోనే మనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. మనం 2014 నుంచే రిలేటివిటీ తీసుకుంటాము. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఈ రాష్ట్ర సకల జనులు సమ్మె చేస్తే ఇక్కడున్నటువంటి మంత్రులు పెద్ద రాష్ట్రానికి మంత్రులుగా ఉన్నప్పటికీ అవి లెక్కచేయకుండా పదవులకు రాజీనామాలు చేయాలని తీర్మానం చేసి రాజీనామాలు చేసి కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి శ్రీమతి సోనియాగాంధీ గారిని మేమందరం కలిసి, సభలో సరిపోయేంత బలం లేకపోయినప్పటికీ అప్పుడు సభలో ఉన్న వివిధ పార్టీల నాయకులను ఒప్పించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ ఆలోచన ఉన్నది కాబట్టే ఇచ్చింది. సంపదతో కూడిన రాష్ట్రాన్ని మీ టీఆర్ఎస్ పార్టీ చేతుల్లో పెడితే పదేండ్లు రాష్ట్రాన్ని బాగుపర్చకపోగా అయిదు లక్షల కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా మార్చిన మీరు అప్పుడు బాగలేదు, ఇప్పుడు బాగలేదని మాట్లాడుతున్నారు. గడచిన పదేండ్ల పాలనలో బాగుపర్చాల్సిన బాధ్యత మీ పార్టీదే. గతంలో కేసీఆర్ గారు కూడా అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. అందరం కలిసి తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాలన గురించి అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలి గాని మాట్లాడితే గత 55 ఏండ్ల పాలన అంటారు. పాత పరిపాలన అనుంటే రాష్ట్ర ఏర్పాటు గురించి వీరందరు ఎందుకు రాజీనామాలు చేస్తారు, పార్లమెంటులో వాళ్లెందుకు కొట్లాడుతున్నారు, పార్లమెంటులో వాళ్లు ఎందుకు పెప్పర్ స్ప్రే వదులుతారు, మిగతావారు ఎందుకు రాజీనామా చేస్తారు? అది బాగా లేదనే కదా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మీరెంత మంచి పరిపాలన అందించారనేది చెప్పాలి గాని అవి చెప్పరు.

మీ టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టుమని గోదావరిలో, కృష్ణాలో ఒక్క చుక్క నీళ్లు తెచ్చారా అంటే ఒక్క చుక్క నీళ్ల తేకపోగా లక్షల కోట్ల రూపాయలు వృధా చేశారు తప్ప ఒక్క ఎకరానికైనా అదనపు ఆయకట్టు ఇచ్చారా, ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా, ఒక్కరికైనా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారా? ఈ రాష్ట్రంలో ఒక్కరికైనా ఏమైనా చేశారా అంటే ఏమీ లేదు. మిగులు బడ్జెట్‌తో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని మీకు అప్పజెబితే పదేండ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేయడమే కాకుండా ప్రజలకు స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. కాబట్టి రాష్ట్రప్రజలకు స్వేచ్ఛ కల్పించే విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారని చెబుతున్నాము. కాబట్టి గడచిన పదేండ్ల గురించి మాట్లాడండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, భట్టి గారు కూడా ఇంత ఆవేశపడతారని నేను అనుకోలేదు. ఎందుకంటే వారికి వాస్తవాలు తెలిసి కూడా ఇంత ఆవేశపడి మాట్లాడితే ఎలా? గావు కేకలతో, పెడ బొబ్బలతో, గొంతు పెంచి అరిస్తే, గొంతు పెంచి దాడి చేస్తే, మంద బలంతో శాసిస్తామంటే వాస్తవాలు వాస్తవాలు కాకుండా పోవు. పాలమూరు జిల్లాలో గంజి కేంద్రాలు వాస్తవం. తెలంగాణలో నెత్తురు గారిన నేలలు వాస్తవం. నెర్రెలు బారిన నేలలు వాస్తవం. కరెంటు ఇవ్వని మాట వాస్తవం. 14 లక్షల మంది వలసలు వాస్తవం. ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు తార్కాణాలు, ఇది నేను చెప్పడం లేదు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు 2014 జూన్, 25నాడు కాంగ్రెస్ పరిపాలన గురించి ఇదే శాసనసభలో మాట్లాడిన రికార్డును నేను కోట్ చేస్తున్నాను. "నేను చదువుకోవడానికి హైదరాబాదులో ఉంటే నా తండ్రి గారు చనిపోతే నేను మా గ్రామానికి వెళ్లాను. పద్ధతి ప్రకారం దహన సంస్కారాలు అయిన తరువాత స్నానం చేసి ఇంటికి వెళ్లాలి. ఎండాకాలం వస్తే ఏ బావిలో అయితే గంటల తరబడి ఈత కొట్టామో ఆ బావి ఎండిపోయింది. బోరు దగ్గరికెళ్లి స్నానం చేద్దామంటే కూడా కరెంటు లేదు. నాకున్న పరిచయాలతో కరెంటు వేయిస్తే బోర్ల నుంచి నీళ్లు వస్తలేవు. స్నానం చేయాల్సిన సమయంలో నెత్తి మీద నీళ్లు చల్లుకొని ఇంటికొచ్చాము. తెలంగాణ ప్రాంతం నిర్లక్ష్యం కావడానికి కాంగ్రెస్ పాలకులు కారణం అనే విషయం ఇప్పుడు అర్థమైంది అని గౌరవ రేవంత్‌రెడ్డి గారు చెప్పారు".

(పాలకపక్షం సభ్యుల నుండి అంతరాయం)

11.20 ఉ. ఇవి నేను చెప్పిన మాటలు కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినవే. ఇవి దాచేస్తే దాగని సత్యాలు అధ్యక్షా. అధ్యక్షా, నిమిషానికి ఒకసారి అంతరాయం చేస్తే ఎట్లా అధ్యక్షా. ఇంత ఆవేశం ఎందుకు భట్టన్నా. భట్టన్నా తరువాత ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారు, మీకు ఎందుకు బాధ. భట్టి గారు, ఇంత బాధపడితే కష్టం. ఇందిరమ్మ పాలన గురించి రేవంత్ రెడ్డి గారు చెప్పిన మాట ఇది. రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు ఇంకా చాలా ఉన్నాయి, చెప్పమంటే చెబుతాను. This is not right Sir, you have to come to my rescue. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, మనం తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మాట్లాడుతున్నాం. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ వ్యవహారాలు కాదు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాదు ఇది. ఇది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర శాసనసభ. ఈ శాసనసభ జూన్ 2, 2014 నుండి ప్రారంభమయింది. 2014 నుండి ఈ రాష్ట్రంలో తీసుకున్న చర్యలు, జరిగిన ఖర్చులు, చేసిన అభివృద్ధి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు వాటిని గురించి మనం మాట్లాడుకోవాలి. గతం అంతా బాగాలేదనే కదా అందరు కలిసి కొట్లాడి ఏకగ్రీవంగా తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది. ఇంకా అది చూపించి వాళ్లతో పోటీ పడతానంటే, ఆయన కూడా వారితో పోటీ పడితే, ఆయన కూడా అటే పోవచ్చు, ఈడ ఎందుకు? తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, ఇందిరమ్మ పాలన 1984 వరకు ఉంది. ఇందిరమ్మ రాజ్యం తెచ్చాం, ఇందిరమ్మ పాలన తెచ్చాం అంటే, ఇందిరమ్మ పాలనను గుర్తు చేయాలి కదా సార్. ఇందిరమ్మ పాలనలో గంజి కేంద్రాలు ఉన్నది గుర్తు చేయాలి, ఇందిరమ్మ పాలనలో కరెంట్ లేనిది గుర్తు చేయాలి, ఇందిరమ్మ పాలనలోని నిర్బంధాలు గుర్తు చేయాలి, ఇందిరమ్మ పాలనలోని నియంతృత్వం గుర్తు చేయాలి, ఇందిరమ్మ పాలనలోని ఎమర్జెన్సీని గుర్తు చేయాలి. ఇందిరమ్మ పాలనలో ఆర్టికల్ 356ను ఎట్లా యూజ్ చేసి ప్రజాస్వామికంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను రద్దు చేశారో గుర్తు చేయాలి. ఇందిరమ్మ పాలనలో ముల్కి రూల్స్‌ను ఎట్లా తుంగలో తొక్కారో గుర్తు చేయాలి. ఇందిరమ్మ పాలనలో రాష్ట్ర ప్రభుత్వాలను ఎట్లా ఒక నియంతలాగా శాసించారో గుర్తు చేయాలి. ఇందిరమ్మ పాలనలో ఇంటింటికి తాగునీళ్లను ఎట్లా ఇవ్వలేదో గుర్తు చేయాలి. ఇందిరమ్మ పాలనలో గరీబీ హటావో అని నినాదం ఇచ్చి ఎట్లా మరచిపోయారో గుర్తు చేయాలి.

వారు రాజశేఖర్ రెడ్డి గారిని గుర్తు చేసుకున్నప్పుడు, కిరణ్ కుమార్ రెడ్డి గారిని గుర్తు చేసుకున్నప్పుడు తప్పకుండా

మేము కూడా అన్ని చెప్పాలి కదా సార్. పోతిరెడ్డిపాడుకు పాక్కతవ్వి నీళ్లు తీసుకుపోతుంటే, హారతి పట్టిన వారి సంగతి చెప్పాలి. హంద్రీ-నీవాకు హారతి పట్టినవారి సంగతి చెప్పాలి. తెలంగాణకు అన్యాయం చేసిన ప్రతి ఒక్కరి సంగతి చెప్పాలి. కేవలం సెలెక్టీవ్‌గా తలచుకుంటాం, ఇందిరమ్మ పేరు అవసరం వచ్చినప్పుడు తలచుకుంటాం, లేకపోతే తలచుకోం అంటే ఎట్లా ఉంటుంది అధ్యక్షా. కాబట్టి, తప్పకుండా చెప్పాలి. చరిత్ర అనేది దాస్తే దాగేది కాదు.

అధ్యక్షా, ప్రగతి భవన్‌కు పోయి అక్కడ కెసిఆర్ గారి పేరుమీద మట్టి పోయంగానే చరిత్ర మరుగున పడిపోదు. తప్పకుండా వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయి. వాస్తవం ఏమిటీ అంటే, యాభై ఏండ్ల గోస తరువాత కలిసి వచ్చే కాలానికి నడిచి వచ్చే కొడుకు కెసిఆర్ తెలంగాణకు. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలు తెంచిన కొడుకు కెసిఆర్ గారు. నిన్న గవర్నర్ గారు మాట్లాడారు. మార్పు మొదలైంది, నిర్బంధం పోయింది అని అన్నారు. నిజమే అధ్యక్షా, మార్పు మొదలైంది నిర్బంధం పోయింది. నిర్బంధం ఎప్పుడు పోయింది అధ్యక్షా, జూన్ 2, 2014 నాడు దాస్య శృంఖలాల నుండి... శ్రీశ్రీ గారు ఒక మాట చెప్పారు. బానిసకొక బానిసకొక బానిస అని చెప్పారు. దరిద్రం ఏమిటంటే, గతంలో మనల్ని పీడించిన వారు పోయారు. కానీ, వారి పేర్లు తలచుకున్న వారు ఇంకా అక్కడే ఉన్నారు. అది, బానిసకొక బానికొక బానిస అంటే.

అధ్యక్షా, ఈరోజు గత పదేళ్లు, గత పదేళ్లు అని మాట్లాడుతున్నారు. విద్యుత్ సంస్థల గురించి చెబుతాను, ఇంకా చాలా విషయాల గురించి చెబుతాను. మధ్యలో వారే ఒక 15 నిమిషాలు అంతరాయం కలిగించారు. మేము 39మంది ఉన్నాం, వారు 64మంది ఉన్నారు. మిడిసి పడుతున్నారు. అధ్యక్షా, తేడా ఎంత? 1.85శాతం ఓటు మాత్రమే. అధ్యక్షా, ఈరకమైన మిడిసిపాటు మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:- గౌరవ కేటిఆర్ గారు సబ్జెక్ట్ డీవియేషన్ కాకుండా....

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, నేనేమి డీవియేట్ కాలేదు. ఆయన చెప్పినదానికే చెబుతున్నాను. మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు అన్నదానికి చెబుతున్నాను, ఎక్కువ తేడా ఏమీ లేదు, మిడిసిపాటు వద్దని చెబుతున్నాను. అధ్యక్షా, నీళ్లు, నిధులు, నియామకాలు. ఇది మా ఉద్యమ నినాదం. అధ్యక్షా, వారు సమాధానం ఎట్లాగు చెబుతారు, అప్పుడు చెప్పమని చెప్పండి సార్.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి :- అధ్యక్షా, కొంతమంది ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అర్థం, అవగాహన కాదు. మనం ప్రయత్నం చేసినా కూడా వారు తెలుసుకునే ప్రయత్నం చేయరు. ప్రజాస్వామ్యంలో 49కి సున్నా విలువ ఉంటుంది. 51కి వంద శాతం విలువ ఉంటుంది. ఎందుకంటే, 51 శాతం ఓట్ల నెంబర్ ఉన్న వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. 49శాతం ఓట్లు ఉన్నవారు ప్రతిపక్షంలో కూర్చొని ప్రభుత్వం తీసుకునే పరిపాలనలోని నిర్ణయాలను, శాసనాలను సహేతుకంగా విశ్లేషించి సలహాలు, సూచనలు ఇస్తారు. వారు ఇచ్చిన సలహాలు, సూచనలను ఒకవేళ ప్రభుత్వం పెడచెవిన పెడితే నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తారు. అవసరమైనప్పుడు ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేస్తారు. ఆ స్పిరిట్‌ను తీసుకోవాలే తప్ప, వారు 64 మంది ఉన్నారు, మేము 39మంది ఉన్నాం. మేము అచ్చొచ్చిన ఆంబోతుల్లాగా ఉన్నాం, మేం పోడియంలోకి వచ్చి కుస్తీలు పడుతాం, కొడ్లాడుతాం అంటే.. ఈ రకమైన భాషవారి గౌరవానికి గానీ, ఈ సభను నడిపించుకోవడానికి గానీ సహకరించదు.

పదే, పదే గత పాలన గురించి, గత ప్రభుత్వాల గురించి మాట్లాడుతున్నారు. సరే వారు ఏం మాట్లాడుతున్నారో మొత్తం విన్నాక జవాబు ఇద్దామని అనుకున్నాను. కాకపోతే నా రిప్లై కోసం వారు తహతహలాడుతున్నారు. గత పాలనలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి అవకాశం ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సింగిల్ విండో డైరెక్టర్‌గా ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఇస్తే, కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడి ఓడిపోయిందే చంద్రశేఖర్ రావు గారు. గత పాలనలో ఎంపిగా గెలిపించిందే కాంగ్రెస్ పార్టీ. గత పాలనలో కేసీఆర్ గారికి పిప్పింగ్ మినిస్ట్రీ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. ఆ తరువాత కార్మిక శాఖ మంత్రిగా ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. అంతెందుకు ఇక్కడ సభ్యులు ఉన్నారు. వారు కూడా వారి కుటుంబ సభ్యులే. ఎమ్మెల్యే కాకుండానే మంత్రిని చేసి, తరువాత ఎమ్మెల్యేగా ఎన్నిక చేయడానికి సహకరించిందే కాంగ్రెస్ పార్టీ. ఈరోజు వారు ఏ పేరైతే వినవద్దని అనుకుంటున్నారో, ఆ రాజశేఖర్ రెడ్డి గారి మంత్రివర్గంలోనే గత ఆర్థిక శాఖా మంత్రివర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే గారు ఎమ్మెల్యే పదవి లేకుండా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వమే ఈ దేశానికి బలమైన నాయకత్వమని అందులో పనిచేశారు.

పోతిరెడ్డిపాడు పాక్క పెద్దది చేసినప్పుడు, కీర్తిశేషులు నాయిని నర్సింహారెడ్డి గారు కడప జిల్లా ఇంఛార్జ్ మినిస్టర్. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ విషయం మీద ఆరోజు కొట్లాడింది కీర్తిశేషులు పి.జనార్ధన్ రెడ్డి గారు. పోతిరెడ్డిపాడు పాక్క పెద్దది చేసినప్పుడు ఇక్కడ ఉన్నవారు ఎవ్వరూ ప్రాణ త్యాగం చేస్తామని కొట్లాడలేదు, ఎవరూ మాట్లాడలేదు. స్వంత పార్టీ, స్వంత ప్రభుత్వం ఉన్నా, తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలిగించవద్దు, కృష్ణా నదీ జలాల్లో మా వాటా మాకు ఉండాలి, మా వాటా ఎవరు తీసుకెళ్లినా మేము ఊర్కోమని కొట్లాడిందే ఆనాటి నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడారు తప్ప వీళ్లు కాదు. వీరందరు ఏ పాలకుల గురించి అయితే మాట్లాడుతున్నారో, ఆ పాలకులు, ఇప్పుడు మాట్లాడుతున్న పెద్దలు ఎట్లా ఎమ్మెల్యే అయ్యారు? వారి తండ్రిగారి గురువైన చంద్రబాబు నాయుడు గారి పార్టీతో పొత్తుపెట్టుకుంటే, ఆ పార్టీ మద్దతుతోని, ఆ పార్టీ కండువా కప్పుకొని, సిరిసిల్లలో కష్టపడి పనిచేసి నిర్మించుకున్న చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు, కె.కె. మహేందర్ రెడ్డి అక్కడ పార్టీని నిర్మించుకొని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడితే, ఎన్.ఆర్.ఐ. అంటే, Non Reliable Indian కింద మేనేజ్‌మెంట్ కోటాలో ఇక్కడకు వచ్చి, అక్కడ టికెట్ తీసుకొని ఆ కె.కె. మహేందర్ రెడ్డి గారికి అక్కడ అన్యాయం చేసి ఈరోజు ఇక్కడకు వచ్చారు. కాబట్టి, ఈరోజు గతం గురించి అంతగా చర్చించాలని ఉంటే, తమరు సమయం ఇవ్వండి, తప్పకుండా జూన్ 2, 2014 కంటే ముందు జరిగిన 55 సంవత్సరాల పరిపాలన మీద ఇక్కడ ఒకరోజు సంపూర్ణమైన చర్చ పెడదాము. ఈరోజు ఇక్కడ జరుగుతున్న చర్చ జూన్ 2, 2014 నుండి జరిగిన పరిపాలన, చేసిన విధ్వంసం, నాయకత్వంయొక్క వ్యవహారశైలి మీద మనం ఈరోజు మాట్లాడుకుంటున్నాము.

11.30 ఉ. గతంలో జరిగిన పరిపాలనలో ఇక్కడున్న చాలా మంది పాత్ర లేకపోవచ్చు కానీ అక్కడ వున్న చాలా మందికి గత పరిపాలనలో పాత్ర ఉంది. ప్రత్యక్షంగా మంత్రులుగా చేశారు. అక్కడున్న నాగేందర్ గారు, ఇటుప్రక్క ఉన్న శ్రీనివాస్‌యాదవ్ గారు, ఆ పక్కనున్న హరీష్‌రావు గారు కడియం శ్రీహరి గారు, ఆ ప్రక్కనున్న పోచారం శ్రీనివాసరెడ్డి గారు, గంగుల కమలాకర్ గారు అన్నీ పేర్లు మొత్తం లిస్టులు చదువుతాను. వీళ్ళందరూ కూడా..

ఈరోజు వారేదైతే పాపాలు జరిగాయి అని అంటున్నారో ఆ పాపాలల్లో సంపూర్ణ భాగస్వామ్యం వాళ్లదే ఉంటది. వరంగల్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లకు ఎవరు కారణం అధ్యక్షా? గవర్నరు ప్రసంగంలో కాంగ్రెసు పార్టీ మానిఫెస్టోని మొత్తం పొందు పరచారని ఈరోజు వారు మాట్లాడుతున్నారు. వాళ్ళు చాలా సీనియర్ మంత్రులుగా పనిచేశారు. గవర్నరు గారి ప్రసంగం పార్టీ ఎన్నికల మానిఫెస్టోను మంత్రివర్గంలో చర్చించి, మా ప్రభుత్వం యొక్క భవిష్యత్తు కార్యాచరణను మా మంత్రి వర్గం ఆమోదించిన తరువాతనే గవర్నరు గారు ప్రసంగిస్తారు. పరిపాలనలో అనుభవం ఉన్న వాళ్ళు, గతంలో ఈ రకమైన నిర్ణయాలు చేసిన వాళ్ళు కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకో లేకపోతే వాళ్ళ యజమానులను సంతోషపెట్టడానికో ఎందుకు మాట్లాడుతున్నారో మాకైతే తెలవదు.

నేను సభ్యులకు సూచనలు చేస్తూ చాలా విషయాలు ప్రస్తావించాను. తప్పకుండా సావధానంగా ఐదు సంవత్సరాల సమయం ఉంది. సంపూర్ణంగా ఎక్స్‌రే తీసినట్టుగా ఎక్కడెక్కడ ఏమేమి ఉన్నాయో అన్నిటినీ వివరిస్తాము. మా ఆర్థిక మంత్రి, డెప్యూటీ సిఎం గారు జరిగిన విధ్వంసం ఏంటి, ఆర్థిక నేరమేంటో అన్ని విషయాలు ఈ సభలోనే తమరి అనుమతితో చర్చకు పెట్టి వాటన్నిటిని విశ్లేషిద్దాము. దానికి మేము సిద్ధంగా ఉన్నాము కాబట్టి సంయమనం పాటించి ఈ రోజు గవర్నరు గారి ప్రసంగానికి సంబంధించిన.. మీకు మనసు ఉంటే, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచన ఉంటే అభినందిస్తూ మీరు ముందుకు రండి. లేదు మేము ఇట్లానే ఉంటామంటే పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవు. ఈ శాపనార్థాలు జీవితకాలం పెడుతూనే ఉంటారు. కాబట్టి దయచేసి ప్రతిపక్షానికి నేను సూచన చేస్తున్నాను. మేము పాలక పక్షంగా మా విజన్ డాక్యుమెంట్‌ని సభలో పెడుతున్నాము. మీరు సలహాలు సూచనలు ఇవ్వండి. సహేతుకమైన సలహాలు సూచనలకు ఎప్పుడూ మేము సిద్ధంగా ఉన్నాము. ఎందుకంటే ప్రతిపక్షాలను గౌరవించడమనే సాంప్రదాయం కాంగ్రెసు పార్టీకి మొదటి నుంచి ఉంది. ఇప్పుడు కూడా ఉంది ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తామని మీద్వారా వారికి తెలియజేయదలచుకున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట):- స్పీకర్ సార్, వారు మా పేరు తీసుకున్నారు. గౌరవనీయులు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ సభను.. ఈ సభను

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

కొద్దిగా ఓపిక ఉండాలి, చాలా విషయాలు మాట్లాడేది ఉంది. తొందరపడకండి రాజగోపాల్ గారు. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభను తప్పుదోవ పట్టించే విధంగా కొన్ని వ్యాఖ్యలు చేశారు. సభ యొక్క రికార్డులు సరిచేయాల్సిన అవసరం ఉంది కనుక నేను ఈ అవకాశం తీసుకున్నాను.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పైన మా నాయకులే కొట్లాడారు, ఆ రోజు రాజశేఖరరెడ్డి గారి క్యాబినెట్‌లో ఉన్న మంత్రులు మాట్లాడలేదు అని మాట్లాడారు. దానిమీద వీలైతే ఒకరోజు చర్చ పెట్టండి. సభ రికార్డులు తీసి బయట పెట్టండి. వీడియో ఫుటేజీ కూడా సభలో ఉంటుంది కాబట్టి అన్ని విషయాలు కూడా బయటపెడితే దానిమీద నేను చర్చకు సిద్ధం. But I want to set the record straight. ఆరోజు రాజశేఖరరెడ్డి గారి క్యాబినెట్ నుంచి మేము ఆరుగురు మంత్రులం 14 నెలలకే రాజీనామా చేశాము. మేము రాజీనామా చేసినపుడు ఆరు కారణాలు చెప్పాము. అందులో మొట్టమొదటి కారణం

.. అక్రమంగా పోతెరెడ్డిపాడు ప్రాజెక్టుకు బొక్కకొట్టి మాకు దక్కాల్సిన కృష్ణా నదీజలాలను రాయలసీమకు తరలించుకుపోతున్నందుకు నిరసనగా ఈ కేబినెట్ నుంచి మేము వైదొలుగుతున్నాము. తెలంగాణను నుంచి పులిచింతల ప్రాజెక్టు కట్టి ఆంధ్రాకు నీళ్ళు మళ్ళించే పులిచింతల ప్రాజెక్టును ఆపకపోవడం వల్ల ఈ కేబినెట్ నుంచి వైదొలుగుతున్నాము. 610 జిఓ అమలుచేయడంలో నిర్లక్ష్యం కారణంగా మా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు దక్కే విషయంలో మాట తప్పుతున్నందుకు నిరసనగా ఈ కేబినెట్ నుంచి మేము వైదొలుగుతున్నాము. నక్సలైట్లతో చర్చల పేరిట చర్చలు జరిపి ఎన్‌కౌంటర్లు చేస్తున్నారు, ఫేక్ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి కనుక మేము రాజీనామా చేస్తున్నాము. ఇట్లా ఆరు కారణాలను ఇదే సభలో చెప్పాము. బయట కూడా చెప్పి మేము ఆరోజు రాజీనామా చేశామనే విషయాన్ని సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇదే సభలో అదే పోడియం దగ్గర.. మీరు రికార్డులు తీయండి నా చేతుల్లో ప్ల కార్డులు నేను, మా పద్మారావు గౌడ్, ఇతర శాసన సభ సభ్యులు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును ఆపాలని మేము, అక్కడ నుంచి కీర్తి శేషులు పిజెఆర్ గారు ఒక్కరు కాంగ్రెసు పార్టీ నుంచి ఇక్కడ వచ్చి కొట్లాడారు. ఆయన ఒక్కడే వచ్చారు. ఆరోజు మంత్రులుగా ఉన్న చాలా మంది పెదవులు మూసుకుని కూర్చున్నారు తప్ప ఆరోజు మాతో గొంతు కలిపింది ఒకే ఒక్కడు పిజెఆర్ గారు. ఆ పిజెఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా ఈరోజు మాతోనే ఉన్నారు.

రెండవ విషయం I would like to clarify నేను చర్చలోకి పోవడం లేదు. పోతే చాలా చెప్పాలి, కానీ just I am trying to give the clarification. ఇది ముఖ్యమంత్రిగారు చెప్పిన పోతిరెడ్డిపాడు విషయం. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, నేను శాసన సభ్యుడిగా ఎన్నిక కాకుండానే నన్ను మంత్రిగా చేసిన ఘనత కాంగ్రెసు పార్టీది అని వారు మాట్లాడారు. అసలు ఆ కాంగ్రెసు పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీది. ఆరోజు చంద్రబాబునాయుడు గారి తెలుగుదేశం పార్టీ హయాంలో మీరు ఓడిపోయి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా పూర్తిగా దిగజారిపోయినటువంటి కాంగ్రెసు పార్టీకి జీవం పోసింది కేసీఆర్ గారు, టిఆర్ఎస్ పార్టీ. నేను ఆరోజు ప్రణబ్‌ముఖర్జీ గారితో హిమాచల్ భవన్‌లో చర్చలు జరిగినపుడు కీర్తిశేషులు వెంకటస్వామి గారు, గౌరవనీయులు మాజీఎం.పి సురేందర్ రెడ్డి గారు, కేసీఆర్ గారు ఆలె నరేందర్‌గారు ఆ చర్చల్లో ఉన్నారు. కేసీఆర్ గారు ఆరోజు మాట్లాడుతూ ఆ అలెయన్స్ చర్చలు జరిగినపుడు తప్పకుండా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తాము, దేశంలో కూడా అధికారంలోకి వస్తది అని కేసీఆర్ గారు అంటే, ఆ రోజు ప్రణబ్ ముఖర్జీ గారు అన్న మాట I was part of the discussion. చంద్రశేఖర్ గారూ! మీరన్నట్టు నిజంగా కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే మీరు నా ఇంట్లో కూర్చుని తెలంగాణ రాష్ట్రం తీసుకునిపో., నిజంగా అధికారంలోకి వస్తుందా అని ఆయన అన్నారు. ఆరోజు మేము పొత్తు పెట్టుకోవడం వల్లనే ఆరోజు కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది తప్ప మీరేదో గెలిస్తే మాకు పదవులు ఇచ్చారు కాదు. మేము కాంగ్రెసు పార్టీకి భిక్ష పెట్టాము. మేము కాంగ్రెసుపార్టీని అధికారంలోకి తేవడానికి ఆరోజు సహకరించామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, కేసీఆర్ గురించి కూడా వారు మాట్లాడారు.

(స్పీచ్ ఇస్తున్నారని కాంగ్రెస్ సభ్యుల కామెంట్స్)

just I am trying to set right the records. నేను స్పీచ్ ఇవ్వడం లేదు, స్పీచ్ ఇచ్చినపుడు ఇంకా చాలా విషయాలు చెపుతా. కేవలం రికార్డులు సరిచేసే ప్రయత్నం చేస్తున్నాను. వారేమి మాట్లాడారంటే కేసీఆర్ గారిని ఎం.పి చేశామని మాట్లాడుతున్నారు. కేసీఆర్ గారి గురించి ఒక్కటే విషయం చెప్పి ముగిస్తాను, కేసీఆర్ గారు ఆరోజు కాంగ్రెసు పార్టీతో పొత్తుపెట్టుకున్నప్పుడు ఒక్కనిమిషం అధ్యక్షా, వన్ మినిట్, ఓన్లీ వన్ మినట్. Only I am trying to set right the record. నేను స్పీచ్ ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు, మీరు సీనియర్ శాసన సభ్యులు కాబట్టి ..

శ్రీ టి. హరీష్ రావు:- ఒక్కటే నిమిషం అధ్యక్షా. I take only one minute. ఆరోజు నిజంగానే కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సోనియాగాంధీగారి అధ్యక్షతన యుపిఏ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో సోనియా గాంధీ గారు కేంద్ర మంత్రివర్గంలో కేసీఆర్ గారిని చేరమన్నప్పుడు కేసీఆర్ గారు ఒక మాట చెప్పారు. కామన్ మినిమం ప్రోగ్రాంలో తెలంగాణ అంశం పెడితేనే నేను కేబినెట్‌లో చేరతా, నేను పదవుల కోసం రాలేదు తెలంగాణ కోసం ఢిల్లీకి వచ్చానని కేసీఆర్ గారు చెప్పారు. ఆరోజు కామన్ మినిమం ప్రోగ్రాంలో పెట్టి ఉభయ సభలను రాష్ట్రపతిగారు ఉద్దేశించిన సభలో తెలంగాణ రాష్ట్రఏర్పాటును సంప్రదింపుల ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పించింది కేసీఆర్ గారు. ఆరోజు పిప్పింగ్ పోర్టుఫోలియో ఇస్తే. ...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, నేను గౌరవ మాజీ మంత్రిగారికి.. ఎందుకంటే వారు కూడా శాసనసభ వ్యవహారాలకు సంబంధించిన మంత్రిగా పనిచేశారు కాబట్టి.. ఈ డిస్కషన్‌కు సంబంధించి ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఈ విధమైన లఘు చర్చకు మీరు అనుమతిస్తే రేపుగానీ ఎల్లుండి గానీ పెట్టుకుందాము. ఈ విధంగా మీరందరికీ అవకాశం ఇస్తే సమయం సరిపోదు, నేను గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను, గవర్నరు ప్రసంగంపై ధన్యవాద తీర్మానం విషయంలో స్పష్టంగా మీరు చెప్పే అనేక అంశాల విషయంలో 50 సంవత్సరాల చరిత్ర గురించి, మీరు పది సంవత్సరాల కాలంపాటూ నేను దాంట్లో ఐదు సంవత్సరాలు ఉన్నాను., అదే చెపుతూ వచ్చారు ప్రజలందరూ వింటూ వచ్చారు. ఆఖరుకు తీర్పు ఏ విధంగా ఇచ్చారో ఇప్పటికైనా మీరు దయచేసి రియలైజ్ కావాలని కోరుతున్నాను. ఇందిరమ్మ రాజ్యం రావాలి.

11.40 ఉ. అందరూ కూడా అవగాహన ఉన్న వ్యక్తులే. అయినాగాని ఇందిరమ్మ రాజ్యంలోనే సామాజిక న్యాయం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవారికి న్యాయం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలోనే భూములు, పోడు భూములు వచ్చాయి. ఈరోజు అలాంటి ప్రభుత్వం మరొక్కసారి రావాలనే ఆలోచనతో ప్రజలు తీర్పు ఇచ్చారు కనుక, ఆ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మీరు మంచి ఆలోచనతో, నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి, సలహాలు ఇవ్వండి. We will try to accept it. ఇంతకుముందు పెద్దలు హరీష్‌రావుగారు చెప్పారు. మేము చేయబట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని. మేము 91 మందిమి ఉన్నాము. మీరున్నది ఎంతమంది? మీరు ఎన్ని సీట్లకు పోటీ చేసి, ఎన్ని గెలిచారు? దాని తదుపరి జరిగిన ఎన్నికల్లో ఎంతమంది నిలబడ్డారు, ఎంతమంది గెలిచారు? ఇవన్నీ బేరీజు వేసుకోవడానికి మరొక చర్చ పెట్టండి అధ్యక్షా. దయచేసి నేను గౌరవ సభ్యులందరినీ కూడా కోరుతున్నాను. ఈరోజు

గవర్నర్‌గారి ప్రసంగం గురించి మాట్లాడదాము. వారి పేరు తీశారని వారు, వీరి పేరు తీశారని వీరు మాట్లాడుతామంటారు. దయచేసి నేను గౌరవ శాసన సభాపతిగారిని కోరుతున్నాను. ధన్యవాద తీర్మానంపై గౌరవ సభ్యులు మాట్లాడితే సభ అర్థవంతంగా ముందుకు సాగే విధంగా మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, నేను మాట్లాడాలని అనుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ సభను తప్పుదోవ పట్టించే విధంగా ఆయన మాట్లాడినప్పుడు, సభ యొక్క రికార్డులను రెక్టిఫై చేయడం నా బాధ్యత. నేనేదో ప్రశ్నకు సమాధానం చెప్పాలనో, విమర్శ చేయాలనో నేను మాట్లాడే ప్రయత్నం చేయడం లేదు. వారు మాట్లాడినారు కనుక, దాని గురించి క్లారిఫై చేయడం మా బాధ్యత. ఆరోజు కామన్ మినిమం ప్రోగ్రాంలో కేసీఆర్‌గారు పెట్టించడమే కాదు, వారికి ఫిప్పింగ్ పోర్ట్‌ఫోలియో అడగకుండానే ఇచ్చారు. ఆరోజు డిఎంకే పార్టీవాళ్లు మాకు ఫిప్పింగ్ శాఖను ఇవ్వకపోతే మేము యుపిఏ నుండి బయటకు పోతామంటే, నేను మంత్రి పదవి కోసం ఢిల్లీ రాలేదు, నాకు ఈ పోర్ట్‌ఫోలియో అవసరం లేదు, వారికే ఇచ్చేయండి, నేను వచ్చింది తెలంగాణ కోసమే నని, ఫిప్పింగ్ పోర్ట్‌ఫోలియోను స్వచ్ఛందంగా వదలుకున్న చరిత్ర కేసీఆర్‌గారిది, టిఆర్ఎస్ పార్టీది అధ్యక్షా. ఈరోజు రేవంత్ రెడ్డిగారు మాట్లాడుతూ మేమేదో పదవులు ఇచ్చామన్నారు. పదవులను గడ్డిపోచల్లాగా త్యజించిన చరిత్ర ఈ దేశంలో ఎవరికన్నా ఉందంటే అది కేసీఆర్‌కు, టిఆర్ఎస్ పార్టీకి ఉంది. త్యాగాల పునాదుల మీద తెలంగాణ తెచ్చిన చరిత్ర టిఆర్ఎస్‌కి ఉంది అధ్యక్షా. అనవసరంగా మేమేదో పదవులను ఇచ్చినమని, మేమేదో పదవుల కోసం పాకులాడినమని అనే విధంగా వారు మాట్లాడొద్దు. ఆ విషయానికి వస్తే రేవంత్‌రెడ్డిగారు ఎబివిపిలో ప్రారంభించి, టిఆర్ఎస్‌లో పనిచేశారు, తెలుగుదేశంలోకి వెళ్లారు, కాంగ్రెస్‌లోకి పోయారు, మరి రేపు ఏడుంటడో? పార్టీలు మారిన చరిత్రలు మీకున్నయి. కాని మాకు అట్లాంటిదేం లేదు.

మా శ్రీధర్‌బాబుగారు లేచి, నన్ను గెలికే ప్రయత్నం చేశారు. లేకపోతే నేను ఆయన గురించి మాట్లాడే అవసరం లేదు. ఆరోజు ఇదే శాసనసభలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మీ తెలంగాణకు, మీకు ఒక్క రూపాయి ఇవ్వనన్న నాడు, పేగులు తెగేదాకా కొట్లాడిందెవరు, పెదవులు మూసిందెవరు అనేది ఈ రాష్ట్ర ప్రజలకు గుర్తుంది అధ్యక్షా. ఆరోజు ఉన్నవాళ్లు నేడు కూడా ఇక్కడ చాలామంది ఉన్నారు. ఆరోజు మేము పేగులు తెగేదాకా పోడియంలోకి పోయి, కొట్లాడినాము. ఆరోజు మీరు పెదవులు మూసుకుని ఉన్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. మాకు ఓపిక ఉంది. దయచేసి మా మీద విమర్శలు మానండి. ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు, అధికారం ఇచ్చారు. మీరు ప్రజలకిచ్చిన ఆ గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో దానిమీద దృష్టి పెట్టే ప్రయత్నం చేయండి. దానికి ప్రతిపక్షంగా, నిర్మాణాత్మకంగా మేము సహకరిస్తాం, సూచనలిస్తాం. కాని ఎంతసేపూ మీరు మా మీద నెపాలు నెట్టి, మా మీద బురద చల్లే ప్రయత్నం మాని, ప్రజలకు మీరు ఇచ్చిన హామీల మీద, పరిపాలన మీద దృష్టి పెట్టండని మీ ద్వారా వారికి హితవు పలుకుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ పదవిలోకి వచ్చిన తరువాతనైనా కొద్దిగా మర్యాదకరంగా మాట్లాడతారని అనుకున్నాము. కాని కొన్ని ఊహించలేము. కొంతమందికి అది సాధ్యం కాదు. తెలంగాణ తెచ్చిన నాయకుడిని పట్టుకుని కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఏకవచనంతో మాట్లాడతారు. తెలంగాణాను వ్యతిరేకించిన వాళ్లనేమో గారు అని మాట్లాడినప్పుడే అర్థమైంది అధ్యక్షా వారి సంస్కారం ఏందో, వారి పరిజ్ఞానమేంటో అర్థమైంది. అచ్చోసిన ఆంబోతు.. ఒక

ముఖ్యమంత్రి మాట్లాడిన మాట. ఎవరు అధ్యక్షా అచ్చోసిన ఆంబోతు? చీమలు పెట్టిన పుట్టలో దూరిన పాము. అధ్యక్షా, కాంగ్రెస్ అనే పార్టీలో పాపం మా భట్టన్న, మా శ్రీధరన్న, మా దామోదరన్న, మా ప్రభాకరన్న, అదే విధంగా మా ఉత్తమన్న, మా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డన్న..... వీళ్లందరూ కలిసి పెట్టిన పార్టీలో ఇవ్వాళ దూరి, ముఖ్యమంత్రి పదవి తీసుకున్న ఆయన చీమలు పెట్టిన పుట్టలో పాముల గురించి మాట్లాడితే చాలా ఛండాలంగా ఉంటుంది. ఎన్నారైలు అంటే నాన్-రిలయబుల్ ఇండియన్స్ అన్నారు. ఎవరు అధ్యక్షా ఎన్నారైలకు టిక్కెట్లు అమ్ముకున్నది? ఇది ఎవరికి తెలియదు?

(అంతరాయం)

శ్రీ సి. దామోదర రాజనర్సింహ :- అధ్యక్షా, నేను ఎక్కువ మాట్లాడను. రెండే విషయాలు చెబుతాను. నా పేరేగాని, భట్టిగారి పేరేగాని వారు ప్రస్తావించారు. వీరందరినీ కాదని రేవంత్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయినారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉంది అధ్యక్షా. చరిత్ర ఏందంటే పార్టీకి మెజారిటీ ఉన్నప్పుడు మేము ఎప్పుడూ కూడా హై కమాండ్‌కి అప్పచెబుతాము. వారు ఒక నిర్ణయం తీసుకుంటే దానికి మేము శిరసావహిస్తాము.

శ్రీ కె. తారక రామారావు :- మేము చెప్పింది అదే అధ్యక్షా. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదు, ఢిల్లీ నామినేట్ చేసిన ముఖ్యమంత్రి అని చెబుతున్నాము.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ :- ఈ సంప్రదాయం అనేది కొత్తది కాదు అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రజలకి కూడా తెలుసు. కాంగ్రెస్‌లో ఈ సిస్టం ఉన్నది. ఈ ఆనవాయితీ ఉన్నది. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఈ ఆనవాయితీ పాటిస్తుంది. ప్రతి శాసన సభ్యుడు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలను గౌరవిస్తారు. వారి నిర్ణయాన్ని మేము గౌరవిస్తామని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, ఇక్కడ్నుంచి నేను ఒక్కడిని మాట్లాడుతుంటే, అటునుంచి ముఖ్యమంత్రిగారితో సహా ఐదుగురు మంత్రులు అంతరాయం కలిగిస్తున్నారు. ఇదేం పద్ధతి? సభను మీరు నడపాలి. We have utmost respect for you. స్పీకర్‌గారూ, మీరంటే మాకు చాలా రెస్పెక్ట్ ఉంది. The Opposition in a Democracy has its say. And the Government has its way. మేము మాట్లాడిన తరువాత వారికి పుష్కలంగా మైకు ఇవ్వండి, గంటలు గంటలు మాట్లాడమనండి, నేను వద్దనడం లేదు. కాని ఈ రకంగా ఒక వ్యక్తి మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారితో సహా ఐదుగురు మంత్రులు లేచి, ప్రభాకర్‌గారు, దామోదర్‌గారు, శ్రీధర్‌బాబుగారు, భట్టిగారు, ముఖ్యమంత్రిగారు అందరూ మాట్లాడుతుంటే.....

మిస్టర్ స్పీకర్ :- గౌరవ కేటీఆర్‌గారికి నా సూచన. మీరు గవర్నర్‌గారి ప్రసంగం గురించి మాట్లాడండి. డీవియేషన్ రాకుండా మాట్లాడండి.

శ్రీ కె. తారక రామారావు:- సార్, ఎన్ఆర్ఐలు నాన్ రిలయబుల్ ఇండియన్స్ అన్నారు. మరి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు గమనించాలి. కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవం, ఎన్నారైల పట్ల ఉన్న ప్రేమ, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్న ప్రేమ గమనించాలని నేను కోరుతున్నాను. ఎన్నారైలు ఎవరు అధ్యక్షా? వందకోట్ల మంది భారతీయులను కాదని, అధ్యక్షులను చేసుకుంది ఎవరు అధ్యక్షా? బయట దేశం వాళ్లని తెచ్చి, అధ్యక్షులను చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నారైల గురించి వారు మాట్లాడితే ఎలా అధ్యక్షా? ఏది ఏమైనప్పటికీ ఒక్కటి వాస్తవం. గత పదేళ్లలో పాలమూరులో వలసలు బందైనాయి. 14 రాష్ట్రాల నుండి కూలీలు వచ్చి, ఇవ్వాళ తెలంగాణలో నాట్లు వేస్తున్న విషయం వాస్తవం కాదా? నల్లగొండలో మీరు ఫ్లోరైడ్

బండ గుండె మీద పెట్టి పోతే, ఆ ఫ్లోరైడ్ బండను దించింది కేసీఆర్ కాదా? ఆ విషపు నీళ్ల పీడ విరగడ చేసింది కేసీఆర్ కాదా? తెలంగాణాను ఫ్లోరోసిస్ రహిత రాష్ట్రంగా పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది వాస్తవం కాదా? సాలెల మగ్గాలకి మంచిరోజులు తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? నేతన్నల ఆత్మహత్యలతో సిరిసిల్లను మీరు ఉరిసిల్లగా చేస్తే, దాన్ని మళ్లీ మేము సిరిశాలగా చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? కునారిల్లిపోయిన కులవృత్తులకు కొత్త ఊపిరులు ఊదింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? కాలే కడుపుతో, అర్థాకలితో ఎవ్వరూ పడుకోవద్దని చెప్పి, మానవీయ కోణంలో ఆలోచించి సంక్షేమంలో స్వర్ణయుగం సృష్టించింది, ఆసరాగా నిలబడింది కేసీఆర్ ప్రభుత్వం కాదా?

11.50 ఉ. రెండు వందల రూపాయల పెన్షన్‌ను, రెండు వేల రూపాయలు చేసింది కేసీఆర్ గారి ప్రభుత్వం కాదా? నిన్న గ్రామీణాభివృద్ధి గురించి మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ప్రాపగాండకు ఎక్కువ పెద్దపీట వేసిందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో యాభై ఏండ్లల్లో ఒక్క గంగదేవిపల్లె గురించి, ఒక అంకాపూర్ గురించి చూపెట్టేవాళ్లు. అది కూడా ఆ గ్రామస్తులు చేసుకున్నారు. వాళ్లు చేసింది ఏమి లేదు. కానీ మా పదేండ్ల హయాంలో గర్వంగా చెబుతున్నాను, మూడు శాతం కంటే తక్కువ జనాభా ఉన్న తెలంగాణ జాతీయ పంచాయతీ అవార్డులలో ముప్పై శాతం అవార్డులు గెలుచుకునే విధంగా ప్రభుత్వాన్ని నడిపాము. పల్లె ప్రగతిని చేసి చూపెట్టాము కావాలంటే చూసుకోవచ్చు. ఏ పల్లెకు వెళ్లినా ట్రాక్టర్లు, ట్యాంకర్లు , ట్రాలీలు, ఏ పల్లెకు వెళ్లినా డంపింగ్ యార్డ్‌లు , ఏ పల్లెకు వెళ్లినా ఇంటిముందుకే నీళ్లు, బ్రహ్మాండంగా చెట్లు ఉంటున్నాయి, ఇవన్ని వాస్తవాలు కాదా? పదేండ్ల తర్వాత నేడు మీరు ఎంజాయ్ చేయండి. సర్పంచులకు ఇది ఇస్తాం, మాజీలకు అది ఇస్తాం, బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ, బండి ఫ్రీ అని ఓట్ల కోసం చాలా చెప్పారు సంతోషం, చేయండి మేము వద్దనడం లేదు. నిర్మాణాత్మకమైన సూచనలు చేయమన్నారు. తప్పకుండా చేయండి. మీ మేనిఫెస్టోలోని ప్రతి హామీని నిలబెట్టుకోండి. We welcome it, we will support you. తప్పకుండా సపోర్ట్ చేస్తాము. గత పదేండ్లల్లో రక్తాన్ని రంగరించాము. మెదళ్లను కరిగించాము. ప్రాణం పెట్టి పని చేశాము కాబట్టే నేడు ఒక్కొక్క రంగంలోనే భారతదేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉన్నది.

ఐ.టి రంగంలో నిన్న వారు చెప్పారు, దానిని బట్టే వారి అవగాహన పరిజ్ఞానం ఎంత ఉందనే విషయాన్ని చెప్పవచ్చు. నిన్న గవర్నర్ ప్రసంగంలో ఏమి చెప్పారంటే ఐటిఐఆర్ వచ్చి ఉంటే ఏదో జరిగి ఉండేది. అసలు ఐటిఐఆర్ అంటే అక్కడ కూర్చొన్న వాళ్లల్లో ఒక్కరికన్నా తెలుసా? అసలు అది ఏంటో తెలియదు. Information Technology Investment Region ప్రపోజల్‌లో 2013వ సంవత్సరంలో ఆనాడు యుపిఏ ప్రభుత్వం పెట్టినప్పుడు అందులో ఏమి చెప్పారు? ఐటిఐఆర్ కనుక వస్తే 2035వ సంవత్సరం కల్లా అంటే ఇంకా పన్నెండేళ్ల తరువాత మనం అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఆ రోజు ఇంకా తెలంగాణ అనే మాట 2013లో లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా మనం రెండు లక్షల తొమ్మిది వేల కోట్ల ఎగుమతులకు చేరుకుంటాము 2035వ కల్లా అని ఐటిఐఆర్ ప్రపోజల్‌లో చెప్పారు. కానీ గత మా ప్రభుత్వ పని తీరు వల్ల, మా గౌరవ పెద్దలు కేసీఆర్‌గారి పనితీరు వల్ల 2022-23వ సంవత్సరానికే రెండు లక్షల నలభై ఒక్క వేల కోట్లకు ఐటి ఎగుమతులను చేర్చింది. ఐటిఐఆర్ లేకున్నా కేంద్రంలో ఉన్న బీజేపి మోకాళ్లు అడ్డం పెట్టినా 2035 టార్గెట్‌ను ఐటిఐఆర్ ఇవ్వకపోయినా సాధించిన ఘనత మా

ప్రభుత్వానిది, మా నాయకుడు కేసీఆర్‌గారిది అనే మాట నేను గుర్తు చేస్తున్నాను. విచిత్రమేమంటే నేను వాస్తవాలు చెబుతుంటే వాళ్లకు బాధ అవుతుంది. అభ్యుదయం అంటే అర్థం తెలియని వాళ్లు నేడు అవాస్తవాలు చెబుతుంటే మేము చూస్తూ కూర్చోవాలా? నిజాలు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉన్నది.

నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలో వారు చెప్పారు. రెండు గ్యారంటీలు ఆల్‌రెడీ అమలు చేశామన్నారు. (సంబంధిత ఫోటోను సభలో చూపిస్తూ) ఇవి వాళ్లు ఇచ్చిన ఆరు గ్యారంటీలు. ఇక్కడ కూర్చున్న ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారు. ఉపముఖ్యమంత్రిగారు కూడా సంతకం పెట్టారు. ఆరు గ్యారంటీలలో రెండు అమలయి పోయాయన్నారు. మహాలక్ష్మీ పథకంలో ఏమి చెప్పారు? ప్రతినెల మహిళలకు రూ.2,500లు, రూ.500లకే సిలిండరు, ఉచిత బస్సు ప్రయాణం, అదే విధంగా చేయూత అని మరో పథకం ఉన్నది. రూ.4,000లు నెలవారి పెన్షను, అదేవిధంగా రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు చేశామని బయట ఏమో పోస్టర్లు వేసుకున్నారు. ఏమి చేశారు? మహాలక్ష్మీ పథకంలో ఉచిత బస్సు ప్రయాణం అనేది మూడవ వంతు చేశామన్నారు, ఆ మూడో వంతు కూడా మొత్తం చేయలేదు. సూపర్ లగ్జరీ కూడా ఫ్రీ అని గ్యారంటీ కార్డుల మీద ఇచ్చినప్పుడు చెప్పారు. ఇచ్చింది మాత్రం ఈ రోజు పల్లె వెలుగు, సిటీ బస్సులు, ఆర్డినరీ బస్సులు, ఎక్స్‌ప్రెస్ బస్సులు తప్ప, లగ్జరీ లేదు, గరుడ బస్సు లేదు. రాష్ట్రంలోని మహిళందరి తరపున, ఎవరైతే మీకు ఓటు వేశారో వారందరి తరపున, ఓటు వేయని వారి తరపున కూడా నేను అడుగుతున్నాను. రూ.2,500మహిళలకు ఇచ్చే కార్యక్రమం, మహాలక్ష్మీ కార్యక్రమం కోసం కోటిన్నర మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారు వారి ఖాతాల్లో రూ.2,500లు ఎప్పటినుంచి పడుతాయి అని. వంద రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. మీకు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. డిసెంబర్,07 మొదలయింది, మార్చి 17నాటికి వంద రోజులు నిండుతుంది, ఆ వంద రోజుల్లోపల కోటిన్నర మంది మహిళల ఖాతాల్లో రూ.2,500వేస్తారా వేయరా? కొంభై లక్షల తెల్ల కార్డులు ఉన్నాయి.కొంభై లక్షల తెల్ల కార్డులకు సిలిండర్ ఇస్తారా ఇవ్వరా అనేది చూస్తాము. ఇస్తే స్వాగతిస్తాము. తప్పకుండా ఇస్తే we welcome it ఇవ్వాలనే కోరుతున్నాము. తప్పకుండా ఇవ్వాలని కోరుతున్నాము. చేయూత క్రింద చెప్పారు, నెలకు రూ.4,000లు ఇస్తామన్నారు. డిసెంబర్, 09 నుంచే మొదలు పెడతామని స్వయంగా రేవంత్ రెడ్డిగారే చెప్పారు. నేను వారిని ఇంకా రేవంత్ రెడ్డిగారు అని అంటున్నాను. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అనే ఏకవచనంతో ఆయన మాట్లాడినా, నేను రేవంత్‌రెడ్డిగారు అనే అంటాను. ఎందుకంటే మాకు ఆ సంస్కారం ఉన్నది. ఎందుకంటే ముఖ్యమంత్రి అనే పదవి వ్యక్తిది కాదు. నేను అందుకే అంటున్నాను. సంస్కారమనేది స్వతహాగా రావాలి. నేర్పితే రాదు. ఇంకోమాట చెబుతున్నాను. రెండు గ్యారెంటీలు, పది లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీకి అని అన్నారు. ఇక్కడే హరీష్‌రావుగారు ఉన్నారు. హరీష్‌రావుగారు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడే పది లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీ మేము అమలు చేసి సంవత్సరం దాటిపోయింది. అది వారికి తెలియదు. తెలీదన్న విషయం తెలీదు, తెలుసుకునే ప్రయత్నం చేయరు. అవగాహన లేదు, అనుభవం లేదు. ఇంక నడుస్తా ఉన్నది, ఢిల్లీ నుంచి నామినేట్ అయి వస్తే అట్లే ఉంటుంది. రెండు గ్యారెంటీలు అమలు చేశామన్నది అచ్చు తప్పు. రెండు గ్యారెంటీలల్లో మీరు అమలు చేసింది పావులా

వంతు కూడా కాదు. ఇది ప్రజలను మభ్యపెట్టడమే, బుకాయించడమే తప్ప మరొకటి కాదు.

ప్రజావాణి ప్రారంభించామన్నారు. ప్రజావాణి కొత్తగా ప్రారంభించేముంది? ఎప్పటి నుంచో ఉన్నది ప్రతి సోమవారం కలెక్టర్ ఆఫీసులో నడుస్తూనే ఉన్నది. మీరు ప్రారంభించిందేమున్నది.? ఇనుపకంచెలు తీసేశామన్నారు. ఇనుపకంచెలు ఎవరేశారని నేను అడుగుతున్నాను. 2012వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నాయకత్వంలో వేశారు. వాళ్లు వేసిన కంచెలను వాళ్లే తీసి, ఆ ఇల్లు భట్టన్నకు అప్పజెప్పి .. ఇప్పుడు అక్కడ ముఖ్యమంత్రి ఉండడం లేదు కాబట్టి సహజంగా అక్కడ సెక్యూరిటీ అవసరం లేదని సెక్యూరిటీని తీసివేసి దానికి మేము ఏదో గోడలు బద్దలు కొట్టాము, కంచెలు తీసేశాము అంటే ఈ బిల్డప్‌లు ప్రజలు నమ్మరు. 2012లో వాళ్లే కంచెలు వేసి 2023లో వాళ్లే తీసి ఏదో చేశామంటే ప్రజలు అంత పిచ్చివాళ్లు కాదు, అన్నీ గమనిస్తున్నారు. నేను ఒకటే అంటున్నాను. వారు ఎన్ని మాటలు చెప్పారంటే (సంబంధిత ఫోటోను సభలో చూపిస్తూ) మా భట్టి అన్న గ్యారెంటీ ఇవ్వడమే కాకుండా గ్యారెంటీ మీద అఫిడవిట్ ఇచ్చారు. వంద రూపాయలు బాండ్ పేపర్ మీద మొత్తం మధిర నియోజకవర్గంలో మా భట్టన్న మొత్తం అఫిడవిట్ ఇచ్చుకుంటూ తిరిగారు. ప్రజలు నమ్ముతారో, నమ్మరో అని చెప్పి అఫిడవిట్ ఇచ్చారు. No problem తప్పకుండా వారు చేయాలనే కోరుతున్నాము. చేస్తే పూర్తిగా సహకరిస్తామని తెలియజేస్తున్నాము.

వాళ్ల నాయకుడు రాహుల్‌గాంధీగారు చెప్పారు. మొట్టమొదటి కేబినెట్‌లోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత తెస్తాము. మెగా డీఎస్సీ మొట్టమొదటి కేబినేట్‌లోనే ఇస్తాం. ఆరు నెలల్లో డిఎస్సీ పూర్తి చేస్తాం, రిక్రూట్‌మెంట్ చేస్తావున్నారు. ఇప్పటికీ మూడు కేబినెట్‌లు అయినట్టున్నాయి. మరి మొదటి కేబినేట్ ఎక్కడికి పోయిందో, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అనేది ఎక్కడికి పోయిందో చెప్పాలి (సంబంధిత ఫోటోను సభలో చూపిస్తూ).

ఆదిలాబాద్‌లో రాహుల్‌గాంధీగారు చెప్పారు. ఈ విషయం నేను చెప్పడం లేదు హిందుస్తాన్ టైమ్స్ రాసింది. 24గంటల్లోనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని రాహుల్‌గాంధీగారు చెప్పిన మాట నిలబెట్టాలని నేను కోరుతున్నాను. 24గంటలు కాకపోయినా 24రోజుల్లోనైనా నిలబెట్టండని నేను కోరుతున్నాను. కౌలు రైతులకు బీమా, రుణాలు అని వారు చెప్పారు. కౌలు రైతులు రాష్ట్రంలో ఎదురుచూస్తున్నారు. రుణాలు ఇవ్వమని కోరుతున్నారు. (సంబంధిత ఫోటోను సభలో చూపిస్తూ) ఇది రేవంత్ రెడ్డిగారు చెప్పారు. కేసీఆర్ ఉంటే ఐదు వేల రూపాయలే వస్తాయి. కేసీఆర్ ఓడిపోతే పదిహేను వేల రూపాయలు వస్తాయని డిసెంబర్, 09 నాడు స్వయంగా రేవంత్‌రెడ్డిగారు చెప్పారు. ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నారు. ఈరోజుకి డిసెంబర్,09 దాటిపోయినట్టుంది. డిసెంబర్,16 వచ్చింది, పదిహేను వేల రూపాయలు ఎక్కడికిపోయాయని రైతులు అడుగుతున్నారు. రేవంత్‌రెడ్డిగారూ, మీరు సమాధానం చెప్పేటప్పుడు చెప్పాలని కోరుతున్నాను. వారు చెప్పారు. బీసీలకు లక్ష కోట్లు, బీసీలకు సబ్‌ప్లాన్ తెస్తాము, బీసీలకు ఎంబిసి మంత్రిత్వ శాఖ తెస్తాము. బీసీలకు మేము బ్రహ్మాండంగా లక్ష కోట్లు కేటాయిస్తాం, సబ్‌ప్లాన్ తెస్తామన్నారు. నిలబెట్టుకోండి. తప్పకుండా వెల్‌కమ్ చెబుతాము, స్వాగతిస్తాము. బీసి డిక్లరేషన్‌లో Most Backward Classes కి స్పెషల్ మినిస్ట్రీ పెడతామన్నారు. ఇప్పటిదాక కదలిక ఉన్నట్లు లేదు. వారికి నేను గుర్తు

చేస్తున్నాను. రాష్ట్రంలోని బలహీనవర్గాలు చూస్తున్నాయి. సమాధానం చెప్పేటప్పుడు చెప్పాలని నేను కోరుతున్నాను.

మైనారిటీలకు సబ్‌ప్లాన్ అన్నారు. బడ్జెట్ సెషన్‌లో అయినా తీసుకొనిరండి. తప్పకుండా మైనారిటీలకు, బీసీలకు సబ్‌ప్లాన్ తేవాలి. తేకపోతే తప్పకుండా ప్రధాన ప్రతిపక్షంగా మైనారిటీల తరఫున, బీసీల తరఫున గొంతు విప్పుతామని నేను తెలియజేస్తున్నాను. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1200ఇస్తాం, బోర్డు ఏర్పాటు చేస్తామని రాహుల్‌గాంధీగారు చెప్పారు. ఏడు లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఇస్తామన్నారు. తప్పకుండా నిలబెట్టుకోవాలని నేను కోరుతున్నాను. రాష్ట్రంలోని తమ్ముళ్లు ఎదురుచూస్తున్నారు. మొదటి కేబినెట్‌లో మెగా డిఎస్సీ అన్నారు. అతిలేదు, గతిలేదు. అదేవిధంగా జాబ్ కేలండర్ అని అన్నారు. టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన అని అన్నారు. దాని మీద కూడా తప్పకుండా చెప్పాలి. ఇంకా చెప్పారు. మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఆ ఉద్యోగాల వివరాలు ప్రకటించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అది కూడా తప్పకుండా చేయాలని నేను కోరుతున్నాను. మా సోదరుడు వివేక్‌గారు కూడా మాట్లాడారు. చెన్నూరులో 40వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. చెన్నూరు ప్రజలు ఆశగా మా వివేక్ అన్న చెప్పిన మాట గురించి చూస్తున్నారు. తప్పకుండా 40వేల ఉద్యోగాలు ఇవ్వాలని నేను కోరుతున్నాను.

12.00 మ. ఇంకా చాలా చెప్పారు. ఇట్లా హామీలు ఒకటి, రెండు కాదు అధ్యక్షా చాలా చాలా చెప్పారు. We are welcoming it. మీరు తప్పకుండా నిలబెట్టుకోండి. తప్పకుండా బ్రహ్మాండంగా పని చేయండి. మేము చేసిన దానికంటే ఎక్కువగా పని చేయండి, ఎక్కువ పేరు సంపాదించుకోండి. 64 కాకపోతే ప్రజలు ఇంకా మీకు ఎక్కువ ఆశీర్వాదమిస్తారు. తప్పకుండా చేసుకోండి, మాకు అభ్యంతరం లేదు.

అధ్యక్షా, ఇంకొక్క మాట. గవర్నర్ ప్రసంగంలో చెప్పారు, మాకు చాలా విచిత్రమనిపించింది. అమరుల త్యాగాలు, బలిదానాలు.. ఎవరు అధ్యక్షా, ఎవరి వల్ల చనిపోయారు ఈ అమరులు? యాదిరెడ్డి అనే తమ్ముడు ఢిల్లీకి పోయి ఎవరు పేరు రాసిపెట్టి చనిపోయాడు? ఇక్కడ ఉన్న వాళ్లకు వినబడటం లేదు మా ఆర్తనాదాలు అని చెప్పి, ఢిల్లీకి పోయి రాసి చనిపోయిన మాట వాస్తవం కాదా? తెలంగాణ ఉద్యమాన్ని అణగ తొక్కింది ఎవరు? 1952 సంవత్సరంలో 7 మందిని చంపింది ఎవరు? 1969 సంవత్సరంలో 371 మందిని చంపింది ఎవరు? 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు వందల మంది ప్రాణాలను తీసింది ఎవరు? శ్రీకాంతాచారి గాని, యాదిరెడ్డి గాని, యాదయ్య గాని వారి మరణాలకు కారణమెవరు? బలి దేవత ఎవరు? ఇవన్నీ కూడా ప్రజలకు తెలుసు. తప్పకుండా సరైన సమయంలో, సరైన నిర్ణయం ప్రజలు తీసుకుంటారు. బలి దేవత అన్నది ఎవరో కూడా ప్రజలకు తెలుసు. కావాలంటే రికార్డు ప్లే చేయమంటే కూడా చేస్తాను. బలి దేవత ఎవరు, బలి దేవత అన్నది ఎవరు, ఇవన్నీ కూడా ప్రజల ముందు ఉన్నాయి. తప్పకుండా చెబుతాం.

అధ్యక్షా, పౌర హక్కుల గురించి మాట్లాడారు. నియంతృత్వం, నిర్బంధం, ఇక అది joke of the millennium. కాంగ్రెస్ పార్టీ నియంతృత్వం, నిర్బంధం గురించి మాట్లాడటం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం జరిగింది. ఎన్‌కౌంటర్ల పేరిట వందల మందిని కాల్చి చంపింది ఎవరు అధ్యక్షా? ఎమర్జెన్సీ పెట్టింది ఎవరు? తెలంగాణలో

నెత్తురు కారిచ్చింది ఎవరు? పౌర హక్కులు ఖననం చేసింది ఎవరు? మీ హయాంలోనే కదా, గ్రీన్ టైగర్లు, బ్లాక్ కోబ్రాలు, నయీం ముఠాలు విచ్చల విడిగా తిరిగినప్పుడు పెంచింది ఎవరు అధ్యక్షా వీళ్లు కాదా? ఇవ్వాళ పౌర హక్కుల గురించి మాట్లాడుతున్నారు. పౌర హక్కుల గురించి మా సీతక్కగారికి తెలుసు. ఆనాడు చర్చల కోసం నక్సలైట్లను పిలిచి కాల్చి చంపింది ఎవరు, వీళ్లు కాదా? అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, ఇవ్వాళ అధికారంలోకి వచ్చి వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు బయలుదేరినట్లు చాలా నీతివంతమైన మాటలు మాట్లాడుతామంటే కుదరదు. చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు, చించేస్తే చినిగి పోదు. ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి.

అధ్యక్షా ఒక్క మాట, విద్యుత్తు రంగం గురించి చాలా చెప్పారు. విద్యుత్తు రంగం మీద వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది. ఇవ్వాళ శ్వేత పత్రాలు అంటున్నారు. వీళ్లు కొత్తగా ప్రచురించేది ఏమి లేదు, ఆల్‌రెడీ మేమే ప్రచురించాం. శ్వేత పత్రాలు ఒకటి కాదు కోకొల్లలు. శాఖల వారీగా పది సంవత్సరాలు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖల శ్వేత పత్రాలు మేము ప్రచురించాం. కావాలంటే పంపిస్తాం. అదే అధికారులు, అదే ఐఏఎస్ అధికారులు కొత్తగా వచ్చిన వాళ్లు ఎవరూ లేరు. వాళ్లే ఉన్నారు, వాళ్లే ఇస్తారు, గదే లెక్క, మీరు తిమ్మిని బమ్మిని చేస్తామన్నా, మసి పూసి మారేడు కాయ చేస్తామన్నా మార్చగలిగింది ఏమి లేదు. ఆల్‌రెడీ శ్వేత పత్రాలున్నాయి. కొత్తగా ప్రచురించేది ఏమి లేదు. వాళ్లు కొత్తగా సాధించేది కూడా ఏమి లేదు.

ఆనాడు కాంగ్రెస్ పరిపాలనలో విద్యుత్తు రంగం ఎట్లా ఉండేది? కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు, ఎక్కడికక్కడ మొత్తం లో ఓల్టేజ్ సమస్యలు. అర్ధరాత్రి దొంగలు పడే సమయంలో వచ్చే కరెంటు కోసం బాయి దగ్గరికి వెళ్లి పడుకునే పరిస్థితులు ఉండేవి. ఇందాక రేవంత్‌రెడ్డి గారు మాట్లాడింది నేను చెప్పాను. ఆఖరికి ఎవరైన చనిపోతే నెత్తి మీద నీళ్లు చల్లుకుందామంటే నీళ్లు లేని పరిస్థితి. ఇది నేను చెబుతున్న మాట కాదు, ఈనాడు పేపర్లో రాసిన వార్త. 2009 సంవత్సరం నుంచి 2013 సంవత్సరం మధ్యలో నాలుగేండ్లలోనే 8,198 మంది రైతులు కరెంటు షాక్‌లతో చనిపోయారు. ఇది బలవన్మరణాలు కాదు, ఆత్మహత్యలు కాదు. కేవలం కరెంటు షాక్‌తో చనిపోయిన రైతులే 8,198. ఇక వాళ్ల 55 ఏళ్ల చరిత్ర తీస్తే చక్కర్ వచ్చి పడతారు, నేను చెప్పా అది. నేను దాని జోలికి కూడా పోను. చెప్పాలంటే చాలా ఉన్నాయి అధ్యక్షా. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు. గతంలో హుజూరాబాద్‌లో అక్కడ భిక్షపతి అనే ఒక రైతు పాము కాటు వల్ల చనిపోతే మాజీ స్పీకర్ మా మధుసూదనాచారి గారు, కేసీఆర్ గారు స్వయంగా అక్కడికి పోయి ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆదుకున్న పరిస్థితి. ఏముండేఅధ్యక్షా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పర్ఫార్మెన్స్..పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్ హాలిడేలు. రైతులకు ఏనాడు 5, 6 గంటలకు మించి కరెంటు ఇవ్వలేదు. ఎప్పటికప్పుడు మూతపడ్డవేల కార్ఖానాలు. ఇక రాస్తే రామాయణమంతా, చెబితే మహాభారతమంతా అన్నట్లు. సబ్‌స్టేషన్‌ల ముంగట ధర్నాలు, ఎక్కడికక్కడే ఎండిపోయిన వరి చేనులు, మొక్కజొన్న కంకులతో రైతుల రాస్తారోకోలు. ఆనాడు విద్యుత్తు శాఖ మంత్రిగా, ఆర్థిక శాఖ మంత్రిగా కొణిజేటి రోశయ్య గారు ఉండేది. రోశయ్యగారు ఒకసారి స్వయంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఏమనీ.. నేను గనుక సంవత్సరంన్నర లోపల విద్యుత్తు వ్యవస్థను సక్కగా చేయకపోతే ఇదే శాసన సభలో ఉరేసుకుంటానన్నారు. పెద్దలు తుమ్మల

నాగేశ్వరరావు గారు వారందరికీ కూడా గుర్తుండాలి. ఆరోజు రోశయ్య గారు ఉరితాడు బ్యాగులో పెట్టుకొని తెచ్చుకున్నారు. నా వల్ల కాలేదు, ఇక ఉరేసుకుంటానికి నేను రెడీగా ఉన్నానని చెప్పి ఇదే శాసనసభకి ఉరితాడు కూడా తెచ్చుకున్నారు. అది వీళ్ల పర్ఫార్మెన్స్! అధ్యక్షా, విద్యుత్తు సంస్థల లెక్కలు చెప్పారు. తప్పకుండా ఆ లెక్కలు చెప్పాలి. అప్పులపాలు చేశామన్నారు.

(మైక్ కట్)

మిస్టర్ స్పీకర్ :- స్వర్గీయ రోశయ్య గారు ఈ భూమి మీదనే లేరు కాబట్టి ఆయన పేరు తీసుకోవలసిన అవసరం లేదు. ఎవరైన బతికి ఉన్నా వారు ఉంటే, వారి పేరు తీసుకోండి.

శ్రీ కె. తారక రామారావు :- తప్పకుండా సార్. స్వర్గీయ రోశయ్య గారి గురించి నేనేమైన తప్పుగా మాట్లాడి ఉంటే మీరు చర్య తీసుకోవచ్చు, అది మీ డెసిషన్ సార్. వారు విద్యుత్తు సంస్థల అప్పుల లెక్క చెప్పారు, నేను ఆస్తుల లెక్క చెబుతాను. రూ.81,516కోట్ల అప్పు చేసి పోయారని అన్నారు. కాని కేసీఆర్ గారి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సృష్టించిన ఆస్తుల గురించి చెప్పలేదు. ఉద్దేశపూర్వకంగా బదనాం చేయడానికి, బట్ట కాల్చి మీద వేయడానికి, అప్పుల సాకు చెప్పి 6 గ్యారంటీలు ఎగ్గొట్టేటందుకు, ఒక ఉపోద్ఘాతాన్ని రూపొందించి, ఇగో అప్పుల పాలై పోయింది, దివాలా తీసిందని చెప్పి తప్పించుకుంటానికి తప్ప ఇంకొకటి కాదు అధ్యక్షా. ఇంకొక మాటలో చెప్పాలంటే 2014 సంవత్సరంలో వీళ్లు అప్పజెప్పి పోయిన విద్యుత్ శాఖ అతి భయంకరమైన శాఖ టి.ఎస్. ట్రాన్స్‌కో. అత్యంత దురవస్థలో మాకు అప్పజెప్పి పోయారు. అప్పజెప్పి పోయినప్పుడు ఏంది అధ్యక్షా పరిస్థితి? ఆరోజు తెలంగాణ ఏర్పడినప్పుడు 2,700 మెగావాట్ల కరెంటు లోటు, రూ.22,423కోట్ల అప్పులు వారు అప్పజెప్పారు. అప్పులు రూ.22,423కోట్లు, లోటు 2,700 మెగావాట్లు. ట్రాన్స్‌కో ఆస్తుల గురించి వాళ్లు లెక్కలు చెప్పారు, నేను ఆస్తులు చెబుతున్నాను. 2014 సంవత్సరంలో వాళ్లు అప్పజెప్పి పోయిన ట్రాన్స్‌కో ఆస్తులు రూ.7,461కోట్లు. ఈరోజు ట్రాన్స్‌కో ఆస్తులు మళ్లీ తిరిగి మేము వాళ్లకు అప్పజెప్పినప్పుడు రూ.24,476కోట్లు. 2014 సంవత్సరంలో టి.ఎస్. జెన్‌కో ఆస్తులు రూ.19,607కోట్లు ఉంటే, ఈరోజు రూ.53,963కోట్లు ఉంది. ఆరోజు వీళ్లు మాకు అప్పజెప్పి పోయిననాడు ఎన్‌పిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ డిస్కంల ఆస్తులు చాలా తక్కువ ఉండేవి. ఈరోజు ఆస్తులు చూస్తే, రూ.59,132కోట్లు. రూ.81,000 కోట్ల అప్పులన్నారు. కాని మా ప్రభుత్వం ఆస్తులను సృష్టించింది. మొత్తంగా కలిపితే రూ.1,37,571కోట్లు. ఇది వాస్తవం అధ్యక్షా. ఆస్తులు మాత్రం చూపెట్టకుండా అప్పులు మాత్రమే చూపెట్టి తిమ్మిని బమ్మి చేసి, బుకాయించి ఏదో చేస్తాం, జాదూగర్ చేస్తామంటే కుదరదు. మొత్తం డిస్టర్బే చేశారు, I am just getting started. మొత్తం ముఖ్యమంత్రి గారిని డిస్టర్బ్ చేశారని ఐదుగురు మంత్రులు మాకు మాట్లాడే అవకాశమివ్వలేదు. ఇంకొకటి, నేను సబ్జెక్టే మాట్లాడుతున్నాను. ఒక్కటి కూడా నేను అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడటం లేదు, సబ్జెక్ట్ తప్ప ఇంకో మాట మాట్లాడటం లేదు. అవకాశమివ్వండి. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే వారు వెల్కమ్ చెబుతానన్నారు, అందుకు చెబుతున్నాను అధ్యక్షా.

4,000 మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు దామరచర్ల మండలం, మిర్యాలగూడలో పెట్టినాం, అది రేపో మాపో కమిషన్ అవుతుంది. తప్పకుండా దానిని కూడా పూర్తి స్థాయిలో నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1,080

మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును కూడా నిర్మించాం. 800 మెగావాట్ల కెటిపిఎస్ ప్లాంట్లు పూర్తి స్థాయిలో నిర్మాణం చేశాం. తప్పకుండా దానిని కూడా వారు పూర్తిగా సవ్యంగా ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను. ఇంకా విద్యుత్తు రంగానికి వస్తే, నేను ఒక మాట అడుగుతున్నాను. ఉదయ్ స్కీమ్‌లో చేరినాం. డిస్కంలు లాస్‌లో ఉన్నాయి, ఉదయ్ అనే స్కీమ్ తెస్తున్నాం, ఆ డిస్కంలకు ఉన్న అప్పులను మీరు స్టేట్ బ్యాలెన్స్‌షీట్ మెయిన్ బడ్జెట్‌లో తీసుకోమని కేంద్ర ప్రభుత్వం ఆనాడు మమ్మల్ని అడిగింది. ఆనాడు మీరు వదిలి పెట్టి పోయిన రూ.11,000కోట్ల అప్పులు డిస్కంలకు ఉంటే, వాటిని తీసుకోవడమే కాకుండా రూ.9,000కోట్లు చెల్లించిన ఘనత కేసీఆర్ గారి ప్రభుత్వానిదనే మాట వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక మాట అధ్యక్షా, ఇక్కడ విద్యుత్తు శాఖ మంత్రి గారు లేరనుకుంటాను, భట్టి గారి దగ్గర ఉన్నట్లుంది. భట్టన్న కూడా వినాలి. విద్యుత్తు సంస్థలు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలకు ఒక ప్రత్యేకత ఉంటుంది. Self hypothecation ఉంటుంది. Self hypothecation అంటే ఏంది అధ్యక్షా, అంటే PFC ద్వారానో REC ద్వారానో ఒక అప్పు తీసుకువచ్చి ఆస్తుల నిర్మాణం జరుగుతా ఉంది, కాబట్టి ఒకవేళ అప్పు కట్టకపోతే ఆ విద్యుత్తు కేంద్రాన్ని పూర్తిగా ఓనర్‌షిప్ తీసుకొని, అమ్మివేసి కావాలంటే అప్పును పూడ్చుకునే శక్తి ఉంటుంది. ఆస్తి సృష్టిస్తే అప్పు కట్టడానికి పరపతి ఉంటుందనే ఉద్దేశ్యంతో దానిని self hypothecation అంటారు. అక్కడ గవర్నమెంటు ఇచ్చేది కేవలం గ్యారంటీ మాత్రమే భట్టన్న, మీరే ఫైనాన్స్ మినిస్టర్ కూడా. కాబట్టి దానినేదో రూ.81,000కోట్ల అప్పు అని చెప్పి, ఇవ్వాళ ఆ గృహ జ్యోతి అనే కార్యక్రమం నుంచి మీరు ఏదో ఎగ్గొట్టానికి, తప్పుకునే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు కనబడుతుంది తప్ప, ఇంకొకటి కాదు. దయచేసి రాష్ట్రంలోని మధ్య తరగతి కుటుంబాలలోని మహిళలకు 200 యూనిట్లు ఫ్రీగా ఇస్తామని చెప్పారు. ఆ మాట నిలబెట్టుకోండి. అప్పుల కంటే ఆస్తులే ఎక్కువగా ఉన్నాయి. రూ.1,37,571కోట్ల ఆస్తులు సృష్టించి మీకు అప్పజెప్పాం, సవ్యంగా నడపండని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

12.10 మ. విద్యుత్తు ప్లాంట్లు కట్టడం తప్పా అధ్యక్షా, రెండువేల ఏడువందల మెగావాట్లతో మీరు మాకు అప్పజెప్పితే వాటిని ఈ రోజు పెంచి బ్రహ్మాండంగా పందొమ్మిదివేల మెగావాట్లకు పెంచడం మేము చేసిన తప్పా? ఏడువేల ఏడువందల మెగావాట్ల నుండి పందొమ్మిది వేల మెగావాట్ల సామర్థ్యానికి పెంచడం తప్పా? రాబోయే రోజులలో మీ ప్రభుత్వమే ఎంజాయ్ చేస్తది కదా? ఇరవై ఐదువేల మెగావాట్ల కెపాసిటికి పెరగబోతుంది. రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం ఎంత పెరిగినా మీరే కదా రేపు ప్రభుత్వాన్ని నడుపబోయేది, మీ ప్రభుత్వానికే కదా వెసులుబాటు ఉంటుంది. గవర్నమెంటు అనేది పర్మినెంటు ఇన్‌స్టిట్యూషన్ కాబట్టి ఆ విషయంలో బేషజాలు అవసరం లేదు. మీరు కొంత చేశారు మేము ఇంకా బాగా కొంత చేశాము. ఏడు వేల ఏడువందల మెగావాట్ల నుండి ఇరవై ఐదు వేల మెగావాట్ల సామర్థ్యానికి పెంచినందుకు మీరు అభినందించండి, గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి గారిని, చంద్రబాబునాయుడు గారిని స్వయంగా మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు లేచి మరీ అభినందించారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు బాగా పనిచేశారు, మేము కూడా ప్రయత్నం చేస్తాం అని చెప్పారు తప్ప, ఎవరూ ఏమి చేయలేదని చెప్పలేదు. మేము రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన

విద్యుత్తు ఇవ్వడాన్ని, విద్యుత్తు సంస్థలను నడపడం ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాము, మేము అధికారంలోకి వచ్చిన సమయంలో నార్త్ సౌత్ కారిడార్ లేదు. పక్క రాష్ట్రం పిపిఏలను రద్దు చేసుకుంది, లోయర్ సీలేరు ప్లాంటు గుంజుకున్నరు, విభజన చట్టం ప్రకారం ఇవ్వడానికి ఒప్పుకోలేదు. ఇవన్నీ ఉన్నా మేము చేసిన కృషి వల్ల తలసరి విద్యుత్తు వినియోగంలో ఆనాడు 2014 సంవత్సరంలో 1196 యూనిట్లు ఉంటే, ఈ రోజు 2349 యూనిట్లు per capita consumption of power చూస్తే నెంబర్ వన్ తెలంగాణ. విద్యుత్తు వినియోగం అనేది వున రాష్ట్ర డెవలప్‌మెంట్‌కు కొలమానమనేది కూడా ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాము. ఆనాడు రాష్ట్రపీక్ డిమాండు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 5661 మెగావాట్లు ఉన్నది. మేము ఈ రోజు దిగిపోయేనాటికి 15,497 మెగావాట్లకు పీక్ డిమాండు పెరిగింది. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పటికంటే తెలంగాణ రాష్ట్రంలో పీక్ డిమాండు పెరిగింది. వ్యవసాయ మోటర్ కనెక్షన్‌లు వ్యవసాయ స్థిరీకరణ చేశాము, చెరువులు బాగు చేశాము, భూగర్భజలాలు పెంచినాము కాబట్టి రైతులు వ్యవసాయంలో పండుగ చేసుకుంటున్నరు. వారు ఉన్నప్పుడు 19లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉంటే, మా ప్రభుత్వంలో అవి 28 లక్షల పంపుసెట్లు అయినవి. ఒక్క రైతులకు24 గంటలు ఉచితంగా విద్యుత్తు ఇవ్వడానికిమేము సంవత్సరానికి పది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. పదేండ్లలో దాదాపు పన్నెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థను మెరుగు పరచడానికి అస్తవ్యస్తంగా ఉన్న డిస్ట్రిబ్యూషన్‌ను చక్కగా చేయడానికిమేము చేసిన ఖర్చు 98,267కోట్ల రూపాయలు, మాటలతో, ఊకదంపుడు ఉపన్యాసంతో ఎటుపడితే అటు గావు కేకలతో మాట్లాడి విద్యుత్తు సంస్థను సరిచేయలేము. పెట్టుబడి పెట్టాలి, పెట్టుబడి పెడితే దాన్ని పెట్టుబడిగా చూడాలి కానీ అప్పు అని మాట్లాడటం శుద్ధ తప్పు.

అధ్యక్షా, నేను ఇంకొక లెక్క చెప్పాలి, వారు మాకు అప్పజెప్పిపోయిన 400కెవి సబ్‌స్టేషన్‌లు తెలంగాణలో ఆరు కానీ, ఈ రోజు ఇరవై ఎనిమిది. మేము 2014వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టినప్పుడు 220కెవి సబ్‌స్టేషన్లు 50, మరో పదేళ్లలో మా ప్రభుత్వం కట్టింది 53 ఇప్పుడు మొత్తం కలిపి 103, 220 కెవి సబ్‌స్టేషన్లు, 132 కెవి సబ్‌స్టేషన్లు నాడు 176 ఉంటే, నేడు 252 సబ్‌స్టేషన్లు, 33కెవి సబ్ స్టేషన్లు ఆనాడు 2138, ఈ రోజు 3221. 2014లో హైటెన్షన్ వైర్లు తీసుకుంటే 16,379 కిలో మీటర్లు, ఈ రోజు మేము అధికారంలో నుంచి దిగిపోయేనాటికి 28,446 కిలో మీటర్లు, లోటెన్షన్ వైర్లు ఆనాడు నాలుగు లక్షలా నలభైతొమ్మిది వేల కిలో మీటర్లు ఉంటే, మేము దిగిపోయేనాటికి ఆరు లక్షల యాభై రెండువేల కోట్ల రూపాయల పనులు మేము చేశామా లేదా? మేం చేసిన పనులు తెలంగాణకు శాశ్వతంగా దక్కుతాయా లేదా అనేది మీరే ఆలోచించాలి, చూసే ప్రజలే ఆలోచించాలి. రైతు పొలం ఎండి పోకూడదు అనే ఒక కమిట్‌మెంట్‌తో మా కేసిఆర్ గారు పడ్డ తపన. ఓపెన్ మార్కెట్లో రెండు వేల ఏడు వందల మెగావాట్ల లోడ్‌తో ప్రారంభమయ్యింది మా ప్రయాణం. ఎందుకంటే ఓపెన్ మార్కెట్‌కు పోయాము, ఎంత ఖర్చయినా ఖర్చుకు వెరవకుండా రైతు పొలం ఎండనీయకుండా పదేండ్లు పరిపాలన నడిపాం, ఒక్క సంవత్సరం కూడా క్రాప్ హాలిడే ఇవ్వకుండా నడిపిన ఘనత గౌరవ పెద్దలు కేసిఆర్ గారికే దక్కుతుంది.

విదేశీ బొగ్గు దిగుమతితో ఎన్‌టిపిసి లాంటి ఇతర సంస్థల కరెంటు రేట్లు విపరీతంగా పెరిగినాయి, పెరిగిన తరువాత కూడా అదనంగా మామీద భారం మోపారు.

పన్నెండువేల ఏడువందల పద్దెనిమిది కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీలు మా మీద వేయబోతే ఆ ట్రూఅప్ చార్జీలు కూడా రైతుల మీద వినియోగదారుల మీద, మహిళల మీద, ప్రజల మీద పడనీయకుండా మొత్తం కూడా భరించింది ఆనాడు తెలంగాణ ప్రభుత్వం. పన్నెండువేల ఏడువందల పద్దెనిమిది కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోసింది. ఇవ్వాళ అప్పుల గురించి మాత్రమే చెప్పి, ఆస్తుల గురించి చెప్పమని తప్పించుకుంటే కుదరదు. నేను ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మాకు దృఢమైన చిత్త శుద్ధి ఉంది, మేము మోటార్లకు మీటర్లు పెట్టము అని తెగేసి చెప్పాము. అదనంగా ఇరవై,ముప్పై వేల కోట్ల రూపాయల నష్టం వస్తున్నా గాని తెగేసి చెప్పాం. రైతులకు అన్యాయం చేయమని చెప్పి అండగా నిలబడ్డాము. మరి ఈ ప్రభుత్వం మా మాట మీద నిలబడుతదా లేక మోటార్లకు మీటర్లు పెడతరా తెగేసి చెప్పాలని నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతూ రైతుల పక్షాన ప్రశ్నిస్తున్నాను.

ఉచిత విద్యుత్తు ఊడకొట్టే పన్నాగాన్ని ప్రతిఘటించాము, విద్యుత్తు విషయంలో కొత్తగా వచ్చిన ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నాను మూడు గంటల కరెంటు, టెన్ హెచ్‌పి మోటారు ద్వారా కరెంటు ఇలాంటి మాటలు వినకూడదని అనుకుంటున్నాను, వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహాలకు, ఇరవైనాలుగు గంటల కరెంటు ఉండాలని, పరిశ్రమలకు పవర్ హాలిడే ఇచ్చే దుస్థితి రావద్దని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాంగ్రేస్ పార్టీ వారే పిలుపునిచ్చారు మేము వచ్చేస్తున్నాం, మేం వచ్చేస్తున్నాం కరెంటు బిల్లులు కట్టకండని అన్నారు. మరి ప్రజలు కరెంటు బిల్లులు కట్టబోవడం లేదు కాబట్టి మీరు గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక వ్యవసాయం విషయానికొస్తే, ఆనాడు ఎక్కడ చూసినా ఎండిన చెరువులు, ప్రాజెక్టులు కట్టలేదు, రకరకాల అవస్థలు ఉన్న విషయం మీకు తెలుసు. ఒక్కొక్క ప్రాజెక్టు ఎస్సారెస్పీ కాని మా నియోజకవర్గం అప్పర్‌మానేరు పన్నెండేండ్లకొకసారి నీళ్లు నిండేది, కూడవెల్లి వాగులో, మంజీరా నదిలో నీళ్లు వచ్చేవి కాదు. ఆనాడు ప్రాజెక్టుల విషయం పెద్దగా పట్టించుకున్నదే లేదు. నేను ఎక్కువ మాట్లాడితే ఎక్కువ మాట్లాడిన అంటారు కాబట్టి వాటి జోలికి నేను పోదల్చుకోలేదు. ఆనాడు కాంగ్రెస్ పరిపాలన హయాంలో రైతులు వ్యవసాయంలో వారు ఎదుర్కొన్న పరిస్థితులను బట్టి వారి ఇంటి పేరు మారిపోయిన సందర్భలున్నాయి. నల్లగొండ జిల్లాలో ముషంపల్లి అని ఒక ఊరు ఉంటుంది, ఆ ఊర్లో రాంరెడ్డి అని ఒక రైతు ఆయన భూమిలో బోర్లు పడక యాభైనాలుగు బోర్లు వేయడం జరిగింది. దానితో ఆయన వ్యవసాయం బొక్కబోర్ల పడ్డది. బోర్ల రాంరెడ్డి ఆయన ఇంటి పేరుగా రావడం జరిగింది. చుక్క నీరు రాని పరిస్థితులు ఇది ఆనాటి పరిస్థితి. అదే విధంగా 2009-2010 సంవత్సరంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శ్రీధర్‌బాబు గారు మంత్రిగా ఉన్న సమయంలో వెంకటాపురం అనే గ్రామం ఎల్లారెడ్డి పేట మండలంలో ములిగె ఎల్లయ్య అనే దళిత రైతు ఎరువుల కోసం లైన్లో నిలబడి సొమ్మసిల్లి మూర్ఛవచ్చి మరణించిన పరిస్థితులున్నవి. నేనేమీ వక్రీకరిస్తలేను, వేరే ఏమి చెప్పడం లేదు, శ్రీధర్‌బాబు గారు మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన వాస్తవాలు చెబుతున్నాను, ఇలా ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన వాస్తవాలు, వారి పరిపాలనకు, మా పరిపాలనకు మధ్య తేడా ఏంటంటే ఒక సంవత్సరం క్రిందట మా సురభి వాణీదేవి గారి ఎమ్మెల్సీ ఎన్నికలలో మేము ప్రచారం చేస్తుంటే, ఒక రోజు కాలేజి యాజమాన్యాలతో మీటింగు పెట్టినపుడు మేము బాగా పని చేస్తున్నామని ప్రచారం చేస్తూ

మాకు ఓటు వేయండని పొద్దున పూట బ్రేక్‌ఫాస్టు మీటింగు పెట్టాము. అయితే అక్కడ వారందరు గంభీరంగా ఉంటే నాకు డౌట్ వచ్చింది వీరందరు మాకు ఓటు వేస్తారా లేదా అని. అక్కడ ఒక పెద్ద మనిషి దగ్గరికి పోయి.., మీరందరూ ఇంత సీరియస్‌గా ఉన్నారు మాకు ఓటు వేస్తరా లేదా అని అడిగితే దానికి ఆయన ఒక్క నిమిషం నాకు మైకు ఇస్తారా అని అడిగితే తీసుకోమని మైకు ఇచ్చాను. ఆ పెద్ద మనిషి పేరు కృష్ణారెడ్డి గారు, ఐతవోలు గ్రామం, పూర్వపు మహబుబ్‌నగర్ జిల్లా, ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లా. ఆయన మాట్లాడుతూ ..నా పేరు కృష్ణారెడ్డి నేను మహబుబ్‌నగర్‌లో SVS మెడికల్ కాలేజీలు నడుపుతాను. ఒకప్పుడు ఏమయ్యా! కృష్ణారెడ్డి నీ చేను ఎక్కడ ఉందంటే చెరువు కింద ఉందని చెప్పేవాడిని, కానీ కేసిఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత .. నాచేను చెరువు క్రింద లేదు, నా చేను కిందకే చెరువు వచ్చిందని ఆ కృష్ణారెడ్డి గారు చెప్పారు. నేను చెప్పేదేమీ అతిశయోక్తి కాదు, కావాలంటే మీరు కూడా కృష్ణారెడ్డి గారిని పిలిచి మాట్లాడవచ్చు.

ఈ రోజు తెలంగాణలో పుట్ల కొద్ది పంటలు, ఎక్కడ చూసినా ధాన్యం గుట్టలు, రాష్ట్రంలో ఏ రోడ్డుకు పోయినా ధాన్యం కుప్పలు కనపడుతున్నవి, కల్లం నిండా గింజలు ఉన్నవి. ఇది ప్రధాన ప్రతిపక్షం నుంచి నా మొదటి స్పీచ్, నేను రైతుల గురించి సబ్జెక్టు మాట్లాడుతున్నాను, నేను వివర్శలు కూడా చేయకుండా రైతుల విషయం మాట్లాడుతున్నాను తప్ప ఎక్కడా విమర్శలకు పోవడం లేదు. రైతు కల్లం నిండా గింజలున్నవి, పళ్లెం నిండా మెతుకులున్నవి, ఇవ్వాళ తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారింది. అన్నమో రామచంద్రా అని ఏడ్చిన ఈ తెలంగాణ ఈ రోజు దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగింది.

12.20 మ. 2014వ సంవత్సరంలో మొత్తం పౌర సరఫరాల శాఖ ద్వారా వానాకాలం, యాసంగి రెండూ కలిపి 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. గత సంవత్సరం అంటే 2022-23లో గతంలో మా ప్రభుత్వం హయాంలో, సుమారు పదేండ్లు మేము తీసుకున్న చర్యల ఫలితంగా ఒక కోటీ ముప్పై లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించే స్థాయికి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎదిగింది. తొమ్మిదేండ్లలో రైతుల నుంచి ఒక లక్షా ముప్పై వేల కోట్లు విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేశాము. పంటల విస్తీర్ణాన్ని కోటి ముప్పై ఒక్క లక్షల ఎకరాల నుంచి, రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎకరాలకు చేర్చింది కెసిఆర్‌గారి ప్రభుత్వం. ఎలా సాధ్యమైంది ఇది? కడుపునిండా కరెంటు, రెండు పంటలకు పెట్టుబడి, ముప్పై ఒక్క వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, మిషన్ కాకతీయ ఇంకా ఇలా చెప్పాలంటే చాలా ఉన్నాయి. కొత్త గోడౌన్లు, కొత్తగా ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. నేను అనేది ఒక్కటే, మీరు మాట ఇచ్చారు, రైతు భరోసా అన్నారు, డిశంబర్ తొమ్మిదివ తారీఖునాడే రూ.15,000/- వేస్తాము, నాలుగు రోజులు ఆగితే రూ.10,000/- కాదు, రూ.15,000/- పడతాయి అన్నారు, కెసిఆర్ ఓడిపోతే రూ.15,000/- వస్తాయన్నారు రైతులు ఎదురు చూస్తున్నారు, వేయాలని కోరుతున్నారు.

రెండు లక్షల రుణ మాఫీ గురించి కూడా చెప్పారు. ఏక కాలంలో సింగిల్ స్ట్రోక్‌తో చేస్తామన్నారు. 24 గంటలు అన్నారు, కనీసం 24 రోజులలో చేయమని చెప్పి రాష్ట్రంలోని లక్షలాది రైతుల తరపున కోరుతున్నాను. అప్పు లేకపోతే అర్జెంటుగా బ్యాంకుకు వెళ్లండి, రెండు లక్షల వరకు లోన్ తెచ్చుకోండి స్వయంగా ముఖ్యమంత్రిగారు, ఆనాటి పిసిసి అధ్యక్షుడు వారే పిలుపునిచ్చారు, ఆయన పిలుపు అందుకొని స్ఫూర్తి తీసుకొని వెంటనే రెండు లక్షల రుణ మాఫీ జరుగుతుందని రైతులు లోన్లు తెచ్చుకుని ఎదురు చూస్తున్నారు. రైతు బీమా పెట్టాము, ఇంకా చాలా కార్యక్రమాలు చేశాము. మీరు కౌలు రైతులకు కూడా బీమా

అన్నారు తప్పకుండా చేయండి, we welcome it.

ఇంకా ఒక్క మాట చెబుతున్నాను. వ్యవసాయం విషయానికి వస్తే.. నాకు బాధ ఎక్కడ అనిపించింది అంటే గవర్నర్‌గారి ప్రసంగంలో పౌర సరఫరాల శాఖ గురించి కూడా అసత్యాలు చెప్పారు, సత్యదూరమైన విషయాలు చెప్పారు. రూ.56,000 కోట్ల అప్పులు ఉన్నాయని చెప్పారు. మంత్రిగారు ఇక్కడ లేరు కానీ ఇది శుద్ధ సత్యదూరమైన మాట. పౌరసరఫరాల శాఖ యొక్క విధి ఏంటి? రైతుల దగ్గర ధాన్యం కొనాలి, FCI కి మిల్లింగ్ చేసి అమ్మాలి, ఈ రోజు పరిస్థితి ఏంటో నేను కూడా లెక్కలు తీసుకున్నాను, పౌరసరఫరాల శాఖ దగ్గర ప్రస్తుతం స్టాకు విలువ దాదాపు రూ.30,000 కోట్లు, Receivables అంటే కేంద్రానికి మనం ఇచ్చిన ధాన్యానికి విరుద్ధంగా మనకు రావాల్సిన డబ్బులు దాదాపు రూ.17,000 కోట్లు ఉన్నాయి. అంటే రెండూ కలిపితే రూ.47,000 కోట్లు ఉన్నాయి. రూ.47,000 కోట్ల రూపాయలు మీ దగ్గర స్టాకు, Receivables రూపంలో మీ దగ్గర ఉన్నాయి. కానీ మీరు ఏం చేస్తున్నారు, వాటిని చూపెట్టకుండా (Receivables), స్టాకు యొక్క మార్కెట్ వాల్యూ చెప్పకుండా రూ.56,000 కోట్ల అప్పులు అని చెబుతున్నారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కి కూడా అప్పులు ఎక్కడ ఉంటాయి? రైతు దగ్గర మనం పంట కొంటాము, కొన్న తరువాత వాళ్లకు పైసలివ్వాలి, మనం మిల్లింగ్ చేసి మళ్లీ FCI కి ఇవ్వాలి. FCI నుంచి డబ్బులు వచ్చే వరకు సుమారు నాలుగైదు నెలలవుతుంది. అప్పుడప్పుడు ఆరు నుంచి ఏడు నెలల సమయం కూడా పట్టవచ్చు. ఆ interim periodలో రైతుకు మనమే డబ్బులు ఇస్తాము కాబట్టి ఆ వడ్డీ ఏదైతే అవుతుందో దాని మీద వచ్చిన దానిని కూడా అప్పు కింద చూపెట్టే ప్రయత్నం చేశారు. అంటే ఏడు, ఎనిమిది వేల కోట్లు లేదా తొమ్మిది వేల కోట్లు ఉంటే అది కూడా వడ్డీ భారం రైతు మీద పడకూడదు అన్న ఉద్దేశంతో, రైతుకు సకాలంలో డబ్బులు అందిచాలన్న లక్ష్యంతో మేము చేసిన ప్రయత్నాన్ని అభినందించకపోగా ఇవ్వాళ ఈ రకంగా బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం ఏదైతే చేస్తున్నారో అది కరెక్ట్ కాదు.

మరో మాట అప్పుల గురించి చెప్పారు. ఇంకో మాట అన్నారు, ఇంత దారుణమైన మాట అనడం చాలా బాధాకరం. దారుణమైన ప్రసంగం అని ఎందుకు అన్నానంటే ..... రాష్ట్రం దివాళా తీసిందని ఎంత మాట అన్నారు. దివాళా తీసింది రాష్ట్రం కాదు, దివాళా తీసింది మీ రాజకీయ ప్రసంగం, దివాళా కోరు ప్రసంగం. ఎందుకు అంటున్నానంటే It is a politically and intellectually bankrupt speech, నేను ఒక్క మాట చెబుతాను. ఇది ఎట్లా ఉందంటే తెలంగాణలో ఒక సామెత ఉంటది "గుమ్మి నిండా వడ్లు ఉండాలె, గూటమల్లె పిల్లలుండాలె" గుమ్మినిండా వడ్లు అట్లే భద్రంగా ఉండాలి, పిల్లలు మాత్రం గూటాలెక్క తయారు కావాలె అంటే అవుతుందా? గుమ్మిలో కొంత వడ్లు తీస్తే కదా పిల్లలకు కొంత పెట్టేది. అందుకే అంటున్నాను, ఇవ్వాళ తెలంగాణ తన ఆర్థిక పరపతిని వినియోగించుకొని బ్రహ్మాండంగా భవిష్యత్తు మీద పెట్టుబడి పెట్టింది, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ చేసింది, మేము ఇవ్వాళ చేసిన ప్రయత్నం వల్ల ఏం జరిగింది? బ్రహ్మాండంగా ఒకటి, రెండు కాదు కేంద్ర ప్రభుత్వ సంస్థలే చెబుతున్నాయి. Telangana per capita income is highest in the country, స్వయంగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియానే ఏ రాష్ట్రంలో లేని పర్‌క్యాపిటా తలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నదని చెబుతోంది. అప్పు అని అంటున్నారు, మేము అప్పు చేసి దేనిమీద పెట్టాము, అప్పు అంటారు కానీ ఆస్తుల గురించి చెప్పరు, నెట్‌వర్త్ చూడరు, నెట్‌వర్త్ గురించి చెప్పరు. అప్పు చేసి మీలాగ పప్పు, బెల్లాలు పంచలేదు.

(సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

కాళేశ్వరం గురించి కూడా చెబుతాను సార్, తొందర ఎందుకు పడుతున్నారు. బరాబర్ చెబుతాను. రాజగోపాల్...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కేటిఆర్‌గారు దాదాపు 60 నిమిషాల నుంచి సుదీర్ఘంగా ప్రసంగిస్తున్నారు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నా దగ్గర మొత్తం వివరాలు ఉన్నాయి. ఈ రోజు మా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు రామ్మోహన్ రెడ్డిగారు 35 నిమిషాలు,

వివేక్‌గారు 15 నిమిషాలు మాట్లాడారు. ఇప్పటివరకు కేటిఆర్‌గారు 57 నిమిషాలు అంటే మా సభ్యుల కంటే ఎక్కువ సమయం స్పీకర్‌గారు మీకు కేటాయించడం జరిగింది. నేను స్పీకర్‌గారిని కోరుతున్నాను. Interruption is only for 22 Minutes. Interruption time తీసే మాట్లాడుతున్నాను. I would like to request Hon'ble Member to conclude. Sir, there are other Members to take part in this discussion. I would once again request the Hon'ble Member to conclude.

మిస్టర్ స్పీకర్:- గౌరవ కేటిఆర్‌గారూ, ఒక Announcement ఉంది.

ANNOUNCEMENT

MR.SPEAKER :- I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the First Session:

1. Sri Revuri Prakash Reddy
2. Sri Balu Naik Nenavath
3. Sri Kausar Mohiuddin
4. Sri Kunamneni Sambasiva Rao

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ, నేను 55 నిమిషాలు మాట్లాడానని అన్నారు. 50 నిమిషాలు అధికారపార్టీ సభ్యులే మాట్లాడారు, ఐదుగురు మంత్రులు సుమారు 50 నిమిషాలు మాట్లాడారు, నేను కేవలం ఐదు, పది నిమిషాలే మాట్లాడాను. అయినా మేము గతంలో ప్రతిపక్షంలో ఆరుగురు శాసన సభ్యులుంటే, భట్టి అన్న, శ్రీధర్ అన్న ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరుగురు ఉంటే కూడా మా భట్టన్న అప్పుడు గంటన్నర మాట్లాడారు. ఆయన ఆరోజు బ్రహ్మాండంగా అద్భుతంగా ప్రసంగించారు కాబట్టే ఈ రోజు అధికారంలోకి వచ్చారు. మీరు ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారు కానీ కాలేదు. కానీ, మీరు ఆ రోజు అద్భుతంగా మాట్లాడారు, మీ performance బాగుండే, అందుకే మీరు అధికారంలోకి వచ్చారు. నేను అనేది ఒక్కటే, శ్రీధర్‌బాబు గారిని కూడా నేను కోరుతున్నాను. మీరు శాసన సభ వ్యవహారాల మంత్రిగా ఉన్నారు, ఇప్పుడు సమయం కేవలం 12.30 అవుతోంది. మనం ప్రజల సబ్జెక్ట్ మాట్లాడుతున్నాము. ఇంతకన్నా పెద్ద సబ్జెక్ట్ ఏం ఉంటది? కావాలంటే రాత్రి 12.30 వరకు సభ నిర్వహించండి, మేము ఇక్కడే ఉంటాము. కౌన్సిల్ రేపు కూడా నిర్వహించండి, మేము సభను రాత్రి ఒంటి గంటవరకు నిర్వహించలేదా? శ్రీధర్ బాబుగారు మీరు లేరా? మీరు బేజారు అయి వెళ్లిపోయారు కానీ మేము సభను కొనసాగించాము.

నేను ఒక్కటే అంటున్నాను. విద్యుత్ విషయంలో, అప్పుల విషయంలో వారు మాట్లాడే మాటలు... అప్పుల విషయంలో ఒక్క మాట చెప్పాలి, ఇక్కడ 57 మంది కొత్త సభ్యులు ఉన్నారు. They need to understand this. ఎందుకంటే సభ్యుల నుంచి ఒక విన్నపము, కొత్త సభ్యుల తరపున నేను కోరుతున్నాను. నేను కూడా కొత్తగా సభ్యుడిని అయినప్పుడు నిజంగా ఏం చేయాలనే అవగాహన ఉండదు. కొత్తగా సభ్యులు అయినప్పుడు.. నిజంగా ఎమ్మెల్యే ఏం చేయాలని అనే అవగాహన ఉండదు, ఏం చేయాలి ఎంత వరకు చేయాలి, కొద్ది రోజులు తెలియదు. స్పీకర్‌గారూ, శాసన సభ వ్యవహారాల మంత్రిగారూ, Three, four days orientation Programme పెట్టండి. కొత్తవాళ్లలో మీ సభ్యులు ఉన్నారు, మా సభ్యులు ఉన్నారు. కొత్త వాళ్లు చాలా మంది ఉన్నారు, సీనియర్లు కొంతమందితో చెప్పించండి, వాళ్లకు కూడా లాభం జరుగుతుంది, సభ కూడా మంచిగా నడుస్తుంది. కాబట్టి దయచేసి ఆ దిశగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అప్పులను ఎన్నడూ వేరుగా చూడడం తప్పు. అప్పులు, ఆస్తులు జనరల్‌గా ఎక్కడైనా ఎట్లా చూస్తారంటే డెట్ - జీడిపి కలిపి చూస్తారు. అప్పు ఎంత ఉంది, జిడిపి పరిమాణం ఎంత ఉంది. ఇవ్వాళ రేషియో గనుక మీరు

చూసినట్లైతే రెండు, మూడు ఉదాహరణలు చెబుతాను. ప్రపంచంలోనే అగ్ర రాజ్యం అమెరికా మనందరికీ తెలుసు, అమెరికా యొక్క డెట్ టు జిడిపి రేషియో 123%, Japan is the second largest economy in the world. జపాన్ యొక్క డెట్ టు జిడిపి రేషియో 215%, భారత ప్రభుత్వం యొక్క డెట్ టు జిడిపి రేషియో 57%, తెలంగాణ యొక్క డెట్ టు జిఎస్‌డిపి యొక్క రేషియో 27.8% . I humbly request all of you, దయచేసి మనం రాజకీయంగా ఎన్ని మాటలైనా అనుకోవచ్చు కానీ నేను చెప్పేది నా సొంత కవిత్వం కాదు, this is the latest R.B.I. report. I am happy to furnish it to all the Hon'ble Members. మీరు నిన్నకాక మొన్న రిలీజ్ చేశారు, highest GSDP in the country ఐదు లక్షల ఐదు వేల కోట్ల నుంచి పదమూడు లక్షల ఇరవై ఏడు వేల కోట్లకు పెరిగిందని గొప్పగా మా భట్టి అన్న తరువాత మా ముఖ్యమంత్రిగారి ఫోటో నిన్న కాక మొన్ననే రిలీజ్ చేశారు. Performance మాది, ఫోటోలు వాళ్లవి పరవాలేదు, ఏం ఇబ్బంది లేదు కానీ, నెంబర్ నెంబరే కదా... ఇంకో మాట లయబులిటీస్ చూసుకుంటే, అప్పు చూసుకుంటే కింది నుంచి దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. 28 రాష్ట్రాల్లో అప్పులలో తెలంగాణ ఎక్కడ ఉంది అంటే 24వ ర్యాంకులో ఉంది. ఆర్థిక మంత్రిగారు ఇక్కడే ఉన్నారు, నేను తప్పు చెబితే వారు సరిచేయవచ్చు RBI రిపోర్టు వారికి కూడా పంపిస్తాను స్పీకర్‌గారి ద్వారా. దయచేసి చూడాలని నేను కోరుతున్నాను. ఇవ్వాళ లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు రాష్ట్రం అప్పుల పాలైపోయింది, అప్పుల పాలైపోయింది మాట్లాడుతున్నారు, ఇది కరెక్ట్ కాదు. అదే అధికారులు, కొత్త అధికారులేమీ లేరు. అదే IAS అధికారులు నిన్నటివరకు మాతో పని చేసిన వాళ్లు రామకృష్ణారావు గారు, శ్రీదేవి గారు, రొనాల్డ్ రాస్‌గారు , వాళ్లకు కూడా అదే చెబుతారు. కొత్తది ఏమీ చెప్పరు.

వడ్డీల భారం కూడా తీసుకుంటే వడ్డీల చెల్లింపు కూడా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రానిది చాలా తక్కువ. అర్థవంతమైన అప్పు కాబట్టే Debt Sustainability Indicators కూడా కీలకం కాబట్టే, RBI కూడా అన్ని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితుల మీద విశ్లేషణ చేసింది. ఇది RBI రిపోర్టు I would like to request the Hon'ble Finance Minister, Deputy Chief Minster garu to pay attention to this. State Owned Tax Revenues, అంటే రాష్ట్రం కేంద్ర మీద ఆధారపడకుండా సొంత పరపతి ద్వారా సంపాదించుకునే డబ్బులను SOTR (State Owned Tax Revenues) అంటారు. State Owned Tax Revenues 2015-16 సంవత్సరంలో 76.4% ఉండే మీరు అప్పచెప్పిపోయినాడు.. కానీ మేము సరిగ్గా నడిపాము కాబట్టి కొవిడ్ తరువాత కూడా భారతదేశంలో ఇవ్వాళ Second highest in the entire country 84.2%తో, State Owned Tax Revenue లో భారతదేశంలో రెండవ స్థానంలో తెలంగాణ ఉన్నది. కేవలం డెట్ ఇది మాత్రమే కాదు, తెలంగాణ ఎన్ని విజయాలు సాధించింది అంటే బహుముఖ పేదరికాన్ని తగ్గించే దాంట్లో భారతదేశంలో అత్యంత ప్రభావవంతగా పని చేసింది తెలంగాణ. రాజకీయాల కోసం మమ్మల్ని విమర్శించాలంటే చేయండి కానీ, రాష్ట్రాన్ని దయచేసి అభాసుపాలు చేయకండని గౌరవ అధికార పార్టీ సభ్యులను, అధికారంలో ఉన్న మంత్రులను కోరుతున్నాను.

రైతుల ఆత్మహత్యలు, ఇది నేను చెబుతున్న మాట కాదు, NCRB (National Crime Records Bureau) చెబుతున్నది. రైతుల ఆత్మహత్యలు ఇవ్వాళ దాదాపుగా సున్నా అయింది ఎక్కడ అంటే ఇక్కడ తెలంగాణ రాష్ట్రం అని స్వయంగా NCRB చెబుతోంది, నేను చెబుతున్నది కాదు. మీరు నిరుద్యోగుల గురించి బాగా మాట్లాడారు, నిరుద్యోగుల ఆత్మహత్యలలో ఇవ్వాళ Lowest ఎక్కడ ఉంది అంటే తెలంగాణలో 2020వ సంవత్సరంలో, 23 మంది ఆత్మహత్య చేసుకున్నారు, 2022లో 28 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇంకొకటి చూస్తే ఆరుగురు మాత్రమే.....

12.30 మ. అప్పుల విషయాని కొస్తే ఆర్‌బిఐ చెప్పిన లెక్కలే ప్రామాణికం. ఇంకొకటి ఈ ప్రభుత్వం శ్వేత పత్రాల గురించి చెబుతున్నారు. నేను ఏమంటున్నానంటే ప్రతి

సంవత్సరం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్టును ప్రతి సంవత్సరం ఇదే సభలో భట్టిగారు, శ్రీధర్‌బాబు గారు ఉన్నారు, వారికే ఇచ్చాము. అవి శ్వేత పత్రాలు కావా అని అడుగుతున్నాను. కొత్త శ్వేత పత్రాలు ఎక్కడికెళ్లి వస్తాయి, ఎక్కడి నుంచి కొత్తగా కనిపెడతారు? ప్రతి సంవత్సరం డిస్కంల రిపోర్టులు ఇచ్చాము, ప్రతి సంస్థ, ప్రతి కార్పోరేషన్‌కు సంబంధించిన రిపోర్టులను ప్రతి సంవత్సరం ఇదే సభలో టేబుల్ చేయడం జరిగింది. కాదంటే Legislative Affairs Minister should tell us. ఇదేదీ జరగనట్లు మేమేదో దాచి పెట్టినట్లు, వారేదో వెలికితీసి బయట పెడుతున్నట్లు చేస్తున్నారు గాని కొండను తవ్వి ఎలుకను కూడా పట్టడానికి అవకాశముండదు.

మిస్టర్ స్పీకర్ :- కెటిఆర్ గారూ, కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, కంక్లూడ్ చేస్తున్నాను. I am strictly speaking on the subject. ప్రజల తరపున ప్రతిపక్షాలు మాట్లాడితే వినే ఓపిక, సహనం ఉండాలి, మేం కూడా 39 మంది సభ్యులం ఉన్నాము. మొత్తంగా చూస్తే ప్రతిపక్షంలో 54 మంది ఉంటే, అధికారపక్షం నుంచి 65 మంది ఉన్నారు. కాబట్టి దయచేసి ఓపిక ఉండాలి, వినాలి. మేం కేంద్రం గ్రాంట్ల మీద కూడా ఆధారపడలేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఎలాగూ నిధులు ఇవ్వదని తెలుసు. జిఎస్‌టి పరిహారం కూడా అత్యంత తక్కువ తీసుకున్న రాష్ట్రం ఏదంటే అది తెలంగాణ రాష్ట్రం. సొంత వన్నుల ఆదాయంలో మన రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నది. Capital expenditure highest in the Country అస్సెట్ క్రియేషన్‌లో ఖర్చు పెట్టేది తెలంగాణ రాష్ట్రం. ఆర్థిక వనరులను సమీకరించుకునే వెసులుబాటు ఉన్నప్పుడు తప్పకుండా వినియోగించుకోవాలి, వినియోగించుకోకపోతే తప్పు అవుతుంది.

మిస్టర్ స్పీకర్ :- రామారావు గారూ, కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కె. తారక రామారావు:- Sir, I am concluding. ఇంత అసహనం ఎందుకండీ. You have to come to our rescue. మేం సబ్జెక్టు గురించే మాట్లాడుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :- మీరు సబ్జెక్టే మాట్లాడుతున్నారు గానీ మీకిచ్చిన సమయం కూడా అయిపోయింది.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, మేం 39 మంది సభ్యులం ఉన్నాము. నేను ఒక్క సభ్యుడినే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- అందుకే మీకు చాలా సమయం ఇచ్చాము.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే అయిదుగురు మంత్రులు డిస్టర్బ్ చేశారు. ఇదేం పద్ధతండీ.

మిస్టర్ స్పీకర్ :- ఆ డిస్టర్బెన్ సబ్జెక్టు ఏదో దానిని కూడా త్వరగా పూర్తి చెయ్యండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, మీ ఇష్టం, సభలో మమ్మల్ని కూర్చోమని అంటే కూర్చుంటాం, మానేయమంటే మానేస్తాం, సభ నుండి వెళ్లిపోమని అంటే వెళ్లిపోతాము.

మిస్టర్ స్పీకర్ :- కేటిఆర్ గారూ, త్వరగా పూర్తి చెయ్యండి.

SRI K.TARAKAA RAMA RAO :- Investment into Productive Sector is not debt. అదే విధంగా అస్సెట్స్ మేం ఏమేం క్రియేట్ చేశామంటే మీరు కూర్చున్న కొత్త సచివాలయాన్ని కట్టించింది కేసీఆర్ గారు. మీరు పేరు మార్చిన ప్రగతి భవన్‌ను కట్టించింది కేసీఆర్ గారు. ప్రతి జిల్లాలో కొలువుదీరిన కలెక్టరేట్లు కట్టించింది కేసీఆర్ గారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లు, కేబుల్ బ్రిడ్జీలు, కొత్త రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు హైదరాబాదులో మీరు తిరుగుతున్నవన్నీ తరగని ఆస్తులు మీకోసం, ప్రజల కోసం ఇచ్చిన ఆస్తులు. యాదాద్రి ఆలయం నుంచి మొదలు పెడితే అంబేద్కర్ సచివాలయం వరకు మొత్తం కట్టించిందే కేసీఆర్ గారి ప్రభుత్వం. అదే విధంగా రాష్ట్రంలో 33 జిల్లాలుంటే... ఉత్తమన్న నవ్వుతున్నారు .. ఎందుకంటే వారు మంత్రిగా ఉన్నప్పుడు సూర్యాపేటలో మెడికల్ కళాశాల లేదు. ఇప్పుడు సూర్యాపేటలో, నల్గొండలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల కేసీఆర్ గారి ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. వికారాబాద్‌ను జిల్లా చేసింది కేసీఆర్ గారి ప్రభుత్వం. నేను చెబుతున్నవన్నీ వాస్తవాలు, ప్రజలు వింటున్నారు.

మా ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికి నల్లా ద్వారా నీళ్లు ఇచ్చింది. దాని కోసం అప్పు చేశాము, దానిని తప్పు అంటారా లేదంటే భవిష్యత్తు మీద పెట్టుబడి అంటారా? కరువును శాశ్వతంగా తరిమికొట్టే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టించాము, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కట్టించాము, దాని కోసం అప్పు చేశాం, రాష్ట్రప్రజల కోసం చేశాం కాబట్టి అది అప్పు అంటారా లేదంటే పెట్టుబడి అంటారా అనేది ప్రజలు ఆలోచించాలి. కొత్తగా మెడికల్ కళాశాలలు, కొత్తగా హాస్పటళ్లు, అదే విధంగా హైదరాబాదులో టిమ్స్ కట్టించాము, ఇవన్నీ అప్పు చేసి ప్రజలకు శాశ్వత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం మంచిదా, తప్పా అనే విషయం ప్రజలు ఆలోచించాలి. 24 గంటల కరెంటు సరఫరా అందించడానికి కరెంటు వెలుగుల కోసం, వెలుగు జిలుగుల తెలంగాణ ఉండాలనే ఉద్దేశంతో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు కట్టడానికి అప్పు చేశాం అంటే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెట్టుబడి పెట్టాం తప్ప ఇంకొకటి కాదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది, కేంద్రంలో కూడా వాళ్లకు పార్లమెంటు సభ్యులున్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మాత్రం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది. We will also work with you. We will come to your rescue, మీతో కలిసి పనిచేస్తాం, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తన అప్పులను నియంత్రించుకోవడం చేతగాక.....

మిస్టర్ స్పీకర్ :- కేటిఆర్ గారూ, మిగతా వారికి అవకాశం రావాలి కదా త్వరగా కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, నేను వారికి అనుకూలంగానే మాట్లాడుతున్నాను. కేంద్ర ప్రభుత్వం మీద కత్తి కడితే వారికి ఇబ్బంది అవుతుందని చెబుతున్నాను. We will come to their rescue. భట్టి అన్న మీ కోసమే చెబుతున్నాను. మీకు ఆ విషయం ఇంకా తెలియదు. కొత్తగా వచ్చిన కొంత మంది శాసనసభ్యులు తొందరపాటులో ఉన్నారు. చెప్పాలంటే ఇంకా చాలా ఉన్నది. నేను రెండు, మూడు విషయాలు చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తాను.

అదే విధంగా హెల్త్ గురించి మాట్లాడారు. ఇదే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని రాసింది వీరి హయాంలో కాదా? తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన పది సంవత్సరాలలో ఏం అభివృద్ధి చేశామంటే తలసరి ఆరోగ్య బడ్జెట్ ఆనాడు 925 కోట్ల రూపాయలుంటే మేం దానిని 3 వేల532 కోట్ల రూపాయలు చేశాము. ఆసుపత్రి పడకలు ఆనాడు 15వేలు ఉంటే మా ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని 34వేలకు పెంచాము. ఆక్సీజన్ పడకలు 1400 ఉంటే మొత్తం వంద శాతం బెడ్స్‌కు పూర్తి స్థాయిలో ఆక్సీజన్ అందజేశాము. 2014 వరకు మన తెలంగాణలో గవర్నమెంటు సెక్టార్‌లో మొత్తం అయిదు మెడికల్ కళాశాలలే ఉండేవి. కానీ ఈరోజు మొత్తం 33 జిల్లాలలో 33 మెడికల్ కళాశాలలను ఇచ్చిన ఘనత కేసీఆర్ గారి ప్రభుత్వానిదా కాదా అనేది ఒక్కసారి గుండెమీద చేయి వేసుకొని ఆలోచించాలి. గతంలో నర్సింగ్ కళాశాలలు అయిదు ఉండేవి. ఇప్పుడు అవి 26కు చేరాయి.

మిస్టర్ స్పీకర్ :- కేటిఆర్ గారూ, త్వరగా కంక్లూడ్ చెయ్యండి.

SRI K. TARAKA RAMARAO :- Sir, I am concluding. MBBS సీట్లు 2వేల 850 ఉండేవి. ఈ సభలో పదిహేను, పదహారు మంది డాక్టర్లు ఉన్నారు. మా ప్రభుత్వం ఆ సంఖ్యను 8వేల515కు తీసుకెళ్లాము. పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు 1183 ఉంటే, దానిని 2,890కి తీసుకెళ్లాము. అదే విధంగా ప్రభుత్వ MBBS సీట్లు 850 ఉంటే, 3,690కి చేర్చాము. దానివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పిల్లలకు ఇవ్వాళ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో అడ్మిషన్‌లు దొరికే పరిస్థితి వచ్చింది. నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో ఈ కాంగ్రెస్ పాలకులు మాకు వదిలిపెట్టిన ర్యాంకు 11వ స్థానం. కానీ ఈరోజు Telangana rank is No.3 in the Country after Kerala and Tamil Nadu. ఇది వాస్తవమా కాదా అనేది తెలియాలంటే నీతి ఆయోగ్ రిపోర్టు తెప్పించుకొని చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కేటిఆర్ గారూ, త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. తారక రామారావు :- గతంలో డయాలసిస్ పేషంట్లను కాంగ్రెస్ నాయకులు ఎన్నడూ పట్టించుకోలేదు, పెన్షన్‌లు ఇవ్వలేదు, ట్రీట్‌మెంటు కూడా ఇప్పించలేదు. ఆనాడు డయాలసిస్ కేంద్రాలు రాష్ట్రంలో మూడు మాత్రమే ఉండేవి. ఇప్పుడు వాటిని 103కి పెంచాము. "అమ్మ ఒడి" వాహనాలు సున్నా. మా ప్రభుత్వం వాటిని 300 చేసింది. గతంలో బస్తీ దవాఖానాలు సున్నా. మా ప్రభుత్వం 370 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. వరంగల్‌లో 24 అంతస్తులను 1100 కోట్ల రూపాయలతో Telangana's largest hospital is in Warangal, దానిని మా దామన్న ప్రస్తుత ఆరోగ్య శాఖ మంత్రిగారు వెళ్లి ప్రారంభించాలని నేను కోరుతున్నాను. అదే విధంగా జిల్లాకొకమెడికల్ కళాశాల, నిమ్స్ విస్తరణ, టిమ్స్ హాస్పటళ్లు, 370 బస్తీ దవాఖానాలు, మహిళల కోసం ప్రత్యేకంగా ఉన్నాయి.

ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలకు సంబంధించి చెప్పాలంటే.. దేవరకొండలో ఒకనాటి పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పటి పరిస్థితి ఏంటి ? ఒకనాడు పసిపిల్లల అమ్మకాలు అని పత్రికలలో చదివేది. ఇవ్వాళ మాతా, శిశు మరణాలు తగ్గాయి, ఇవి ఎలా తగ్గాయంటే ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలను ప్రోత్సహించడం వల్ల తగ్గాయి. 2014లో శిశు మరణాలు వెయ్యికి 39 ఉంటే, ఈరోజు 19 అయ్యాయి. 2014లో ప్రసూతి మరణాలు 91 ఉంటే, ఈరోజు 40 అయ్యాయి. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు బ్రహ్మాండంగా పెరిగాయి. ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి కాని, నేను నా ప్రసంగాన్ని ముగించే ముందు ఈ ప్రభుత్వానికి చెప్పేదేమంటే ఈ ప్రభుత్వం కూడా మా ప్రభుత్వం మాదిరిగా ప్రగతిశీలమైన అభ్యుదయమైన ఆలోచనలతో ముందుకొస్తే తప్పనిసరిగా నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా తప్పకుండా వెల్‌కం చెబుతాం. కానీ తిరోగమనమైన నిర్ణయాలు తీసుకుంటే మాత్రం ప్రజల పక్షాన నిలదీస్తాం. మేము హైదరాబాద్ ఫార్మా సిటీని కట్టాలి అని ఆలోచించాం, అది హైదరాబాదుకున్న ఒక ప్రత్యేకత. ఎందుకంటే లక్షలాది మందికి ఇవ్వాళ ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తి చేసే నగరం హైదరాబాదు. వ్యాక్సిన్‌లకు ప్రపంచంలోనే రాజధాని హైదరాబాదు. ఇలాంటి హైదరాబాదులో మొత్తం కన్‌సాలిడేట్ చేసే ఒక సూపర్ పవర్‌గా హైదరాబాదును ఇంటర్నేషనల్ ఇంపార్టెన్స్ ఉన్న ప్రాజెక్టు. నేను నిన్ననే పత్రికలలో చూశాను. ముఖ్యమంత్రి గారు రివ్యూ చేశారు, క్యాన్సిల్ చేశారు. కానీ ఆ రివ్యూలో పరిశ్రమల మంత్రి లేరు, పరిశ్రమల కార్యదర్శి లేరు. ఈ పద్ధతి రాష్ట్రానికి మంచిది కాదు. కేవలం మా మీద కక్షతో ఒక మంచి ప్రాజెక్టును రాష్ట్రానికి దూరం చెయ్యకండి.

మిస్టర్ స్పీకర్ :- కేటిఆర్ గారూ, మీకు ఎంత సమయం ఇచ్చినా కంక్లూడ్ చెయ్యడం లేదు. మీకు మూడు సార్లు సమయం ఇచ్చాను.

శ్రీ కె. తారక రామారావు :- జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత ఉన్న హైదరాబాదు ఫార్మాసిటీ ను రద్దు చేసే ముందు ఒకసారి పునరాలోచించాలని నేను కోరుతున్నాను.

12.40 మ. అధ్యక్షా, కట్టడం నిలబెట్టడమే మాకు తెలిసిన పని. పడగొట్టడం, కూలగొట్టడం మా పని కాదు, మేము చేయము. అధికారంలో నిర్మాణాత్మకంగా పని చేశాం, ప్రతిపక్షంలో చేస్తాం. వారి మేనిఫెస్టో వారు మరచిపోయినా, మేము మరచిపోము. ప్రజల తరఫున ప్రశ్నిస్తాం. ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కొరకు తప్పకుండా నిలబడతాము. మాది తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం నిలబడే ఏకైక పార్టీ. ప్రజా కవి కాళోజి చెప్పారు సార్.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- కేటిఆర్ గారు ముగించండి. ఇన్నిసార్లు సమయమిచ్చినా ముగించకపోతే ఎలా? ముగించండి.

శ్రీ కె. తారక రామారావు :- తెలంగాణనే ఆశగా, శ్వాశగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ప్రతిక్షణం పరితపించే పార్టీ మాది. పరాధీన వదిలించిన వాళ్లం. పరాయి పెత్తనాన్ని సహించబోము. ఢిల్లీ నుండో,

కర్ణాటక నుండో రిమోట్స్‌తో కంట్రోల్ చేయాలని చూస్తే ఊరుకోబోము.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- ఇంత సమయమిచ్చినా మీరు రాజకీయ ప్రసంగం చేస్తున్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు... ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, వారు దాశరథి గారిని ఉటంకించారు. నేను ప్రజాకవి కాళోజి గారు చెప్పిన మాట చెబుతున్నాను. " ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే, మోసం చేస్తే ప్రాంతం పాలిమేరల వరకు తరిమికొడతాం. ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతం లోపలే పాతిపెడతాం". ఇదే కమిట్‌మెంట్‌తో పని చేస్తాం. జై తెలంగాణ, జై కేసీఆర్!

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్) :- అధ్యక్షా, సభాపతి గారికి శుభాకాంక్షలు తెలిపే అవకాశం మొన్న మాకు కలగలేదు. ఇప్పుడు వారు ఛైర్‌మీద కూడా లేరు. అయినా వారికినేను మీద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వారు మంచి మనిషి, స్నేహశీలి. గతంలో మాతో పనిచేసిన వ్యక్తిగా భారతీయ జనతా పార్టీ తరఫున వారికి నేను హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అదేమాదిరిగా గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో లేరు. బహుశా ఛాంబర్‌లో చూస్తున్నారేమో, వారికి కూడా భారతీయ జనతా పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వారు ప్రమాణ స్వీకారం చేశాక మేము ఊర్లో లేని కారణంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం కలుగలేదు.

అధ్యక్షా, నిన్న గవర్నర్ గారు చదివినటువంటి ప్రసంగాన్ని చూస్తే, కేవలం కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టో చదివినట్లుగానే ఉన్నది. హామీలు ఇస్తున్నట్లుగా చదివారు గానీ, వాటి ఇంప్లిమెంటేషన్ గానీ, కార్యాచరణ గానీ ఏమీ చెప్పకపోవడం కొంచెం బాధాకరంగా కూడా ఉంది. కార్యాచరణ చెప్పి ఉంటే బాగుండేదని మేము భావిస్తున్నాం. మ్యానిఫెస్టోకి చట్టబద్ధత లేకుంటే ఆ మ్యానిపెస్టోకి విలువ ఉండదు. చట్టబద్ధత కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు సంతకం చేశారు. అధికారులు బహుశా కసరత్తు చేస్తున్నారేమో తెలియదు. కానీ, ఎంతసేపు 6 గ్యారంటీల విషయమే మాట్లాడుతున్నారు గానీ, మిగిలిన 406 హామీల గురించి ఈ ప్రభుత్వం మాట్లాడటం లేదు. 420 హామీలకు ఒక 8 హామీలు మాత్రమే తక్కువగా ఉన్నాయి. వారిచ్చిన మొత్తం హామీలకు చట్టబద్ధత ఎప్పుడు తీసుకువస్తారో తెలియడం లేదు. కాబట్టి, 412 హామీలకు ఈ సభలోనే చట్టబద్ధత తీసుకువస్తే బాగుంటుందని భావిస్తున్నాం.

ప్రజావాణి పరిష్కారవేదికకావాలి గానీ, కేవలం పబ్లిసిటీ కొరకేకాదని మేము తెలియజేస్తున్నాము. ప్రజావాణి పేరుమీద కేవలం పబ్లిసిటీ చేసుకోవాలని ప్రయత్నం చేస్తే, భారతీయ జనతా పార్టీ తరఫున ఊరుకునే సమస్యే లేదు. ప్రజలు తమ కష్టాలు, బాధలు, ఆవేదనలు చెప్పుకునేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఆర్భాటంగా ప్రారంభిస్తున్నామని చెప్పుకునేటువంటి ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో ప్రజా దర్బార్‌ని ప్రతిరోజు నడిపిస్తారని చెప్పుకున్నారు. ప్రతిరోజు నడిపిస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం వారానికి రెండు రోజులు మాత్రమే ప్రజా దర్బార్ అని మళ్లీ మాట మార్చారు.

ఈరోజు వారానికి రెండు రోజులన్న ప్రజావాణిని రేపు ముఖ్యమంత్రి గారి కొత్త క్యాంప్ కార్యాలయంలో వేరుగా పెడతారా? ఇదే ప్రజావాణిని వారు నడిపిస్తారా? ఇదే ప్రజావాణి నడిపిస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు, వారి మంత్రివర్యులు కూర్చోని అర్జీలు తీసుకుంటారా? అధికారులతో కలిసి కూర్చోని వెంటనే పరిష్కారం చేస్తారా? అనే దానిపై స్పష్టత ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని

కోరుతున్నాను. ఇప్పుడు రూపొందించిన ప్రజావాణి అనే కార్యక్రమం వారం రోజుల స్థానంలో రెండు రోజులు మాత్రమే ఏర్పాటు చేయడం అనేది నిజంగా ప్రజల్ని తప్పుదోవ పట్టించడంగానే వేమము భావిస్తున్నాం. మా శాసనసభ్యులందరు నియోజకవర్గాల్లో ప్రతిరోజు ప్రజా దర్బార్‌లో ఉంటారని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ, అవేవీ ఇప్పటికీ కూడా ఎక్కడా ప్రారంభమైన దాఖలాలు కనిపించడం లేదు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- మహేశ్వర్ రెడ్డి గారు, గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, దాని మీదనే మాట్లాడుతున్నాను. ప్రగతి భవన్ ప్రజా భవన్‌గా మారింది గానీ ప్రజలకు వినియోగంలోకి మాత్రం రాలేదు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ప్రగతి భవన్‌ను ఆసుపత్రిగా మారుస్తామని, స్టడీ సర్కిల్‌గా మార్చి అక్కడినుండి ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను ప్రొడ్యూస్ చేస్తామని, భారత దేశానికి వన్నె తెచ్చేటువంటి విద్యావంతులను ప్రొడ్యూస్ చేస్తామని ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వారు, ఆరోజు పీసిసి ప్రెసిడెంట్ హోదాలో ఉన్నప్పుడు చెప్పడం జరిగింది. ప్రగతి భవన్‌గా ఉన్నటువంటి భవనాన్ని ఒక పక్క ప్రజా దర్బార్‌గా మార్చారు. మరోపక్క ఉప ముఖ్యమంత్రి గారి రెసిడెన్స్‌గా చేశారు. కానీ, ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి ఆసుపత్రి గానీ, స్టడీ సర్కిల్ గానీ ఎక్కడా కనిపించడం లేదు. దాని విషయంలో కూడా స్పష్టత కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అదే మాదిరిగా కేసిఆర్ ప్రభుత్వం చేసినటువంటి అప్పుల కుప్పల గురించి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పించడం జరిగింది. వాటికి తోడు మీరు ఇంకా అదనంగా అప్పులు చేయాలనా? లేదంటే ఈ అప్పుల కుప్పలను చూపించి మీరిచ్చిన హామీలను తప్పించుకోవాలని చూస్తే ప్రజలు ఊరుకునే సమస్యే ఉండదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రాష్ట్రం ఐదు లక్షల కోట్లు అప్పుల్లో ఉందని పదే, పదే చెబుతోంది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గణనీయంగా ఉందా, అప్పుల్లో ఉందా అనేది ప్రజలకు, మనందరికీ తెలిసిన సంగతే. కానీ, దానిని అడ్డం పెట్టుకొని హామీలను విస్మరిస్తే మాత్రం భారతీయ జనతా పార్టీ తరఫున ఊరుకునే సమస్యే లేదని తెలియజేస్తున్నాను. ఎన్నో అలవి కాని ఉచిత హామీలిచ్చినా కాంగ్రెస్ పార్టీకి వచ్చింది కేవలం బొటాబొటి మెజారిటీ మాత్రమే. మ్యాజిక్ ఫిగర్‌కి కేవలం నాలుగు స్థానాలు మాత్రమే ఎక్కువగా వచ్చాయి. ఇన్ని రకాల హామీలిచ్చినా ప్రజలు మాత్రం వారికి పెద్ద పట్టం కట్టలేదు, కేవలం మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరి స్థానాలు మాత్రమే ఇచ్చారు. ఎన్ని హామీలిచ్చినప్పటికీ స్వయంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిగారు కూడా ఒక స్థానంలో ఓడిపోయారంటే, ఓడిపోయిన వ్యక్తి ముఖ్యమంత్రి అయిన సంఘటనలు గతంలో ఈ రాష్ట్రంలో ఎక్కడా లేవు. ప్రజలు ఒకవైపు పట్టం కడుతూనే, మరోవైపు వాత పెట్టారని తెలియజేస్తున్నాను. కాబట్టి, గమనించాల్సిందిగా నేను కోరుతున్నాను. రేవంత్ రెడ్డి గారు నిజంగా అదృష్టవంతుడు. ఒక స్థానంలో ఓడిపోయినా కూడా ఈరోజు ముఖ్యమంత్రి అయ్యారు. కాబట్టి, వారిచ్చిన హామీలు నెరవేరుస్తారన్న నమ్మకం మాకు కొంతవరకు ఉన్నది. పాలనా అనుభవం ముఖ్యమంత్రి గారికి లేకపోయినా, వారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్స్ ఉన్నారు. తప్పకుండా వారి సలహాలు, సూచనలు తీసుకుంటారని నేను భావిస్తున్నాను. వారికి అనుభవం లేకపోయినా సీనియర్

మంత్రులంతా వారికి అండగా ఉంటారు. కాబట్టి, వారి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్తారని మేము భావిస్తున్నాము. వారు ఐపిఎస్ అధికారో కాదు, లేక వారి మంత్రులు కానిస్టేబుల్లో, హోంగార్డులో కాదు. వారందరు కూడా.....

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- మహేశ్వర్ రెడ్డి గారు, మీరు సబ్జెక్ట్‌లోకి వెళ్లండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, నేను సబ్జెక్టే మాట్లాడుతున్నాను. నేను డీవియేట్ కావడం లేదు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- లేదు, ముఖ్యమంత్రి గారి గురించి, మిగతా విషయాలు బయటకు వెళ్లి మాట్లాడండి. మీరు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, నేను సబ్జెక్టే మాట్లాడుతున్నాను. ఈరోజు ముఖ్యమంత్రి గారు అందరి సలహాలు, సూచనలు తీసుకొని వారు ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తారని మేము భావిస్తున్నాం.

12.50 మ. ఖచ్చితంగా గతంలో ఉన్నటువంటి దూకుడుని తగ్గించుకుని సమయస్ఫూర్తితో ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపించి ఈ రాష్ట్రాన్ని కాపాడతారనే విశ్వాసాన్ని మేము వ్యక్తపరుస్తున్నాము. కొత్త అప్పుల ద్వారా ఈ రాష్ట్రంలో పన్నుల భారాన్ని పెంచొద్దని, పన్నులు పెంచకుండానే హామీలు నెరవేర్చాలని మేము కోరుతున్నాము. దాదాపు 42 పేజీలలో ఉన్న 412 హామీలు నెరవేర్చడానికి ఖచ్చితంగా మీరు ముందుకు రావాలని, భారతీయ జనతా పార్టీ కన్‌స్ట్రక్టివ్‌గా మీరు చేసే మంచి పనులకు ఎప్పుడూ మీ వెంట ఉంటుంది, లేని పక్షంలో నిలదీస్తామని చెప్పి సభా ముఖంగా తెలియజేస్తున్నా.

అధ్యక్షా, ఆర్థిక పరిస్థితి పైన శ్వేత పత్రాన్ని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము. ఇందులో కాంగ్రెస్ కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలకు ఎన్ని నిధులు అవసరముంటాయో చెప్పవలసిందిగా, శ్వేత పత్రాన్ని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఎన్ని నిధులు కావాలి, వాటిని ఏ రకంగా సమకూరుస్తారో, ఏ మార్గాల ద్వారా నిధులను తీసుకువస్తారో ప్రజలకు, సభకు తెలియజేయవలసిన అవసరముంది. ఈ విషయాలను మేము బడ్జెట్ సమావేశాలలో ఖచ్చితంగా మాట్లాడతాం. మొన్ననే ప్రభుత్వం ఏర్పాటు అయింది. మీకు కనీసం 100 రోజులైనా సమయం ఇవ్వాలని మేము నిర్ణయించుకున్నాం. కాబట్టి ఇపుడు ఈ అంశాలలో లోతుగా వెళ్ళకుండా రాబోయే బడ్జెట్ సమావేశాలలో మేము మాట్లాడతాం.

ఉచితాలు రాష్ట్రాన్ని ఇంకా అప్పుల్లోకి నెట్టే ప్రమాదం ఉంది. చేపలను ఇవ్వడం కాదు, చేపలను పట్టడం నేర్పించాలి. వారికి కావలసినటువంటి ఉపాధి కల్పించడానికి మార్గాలు చూడాలి తప్ప ఈ రకమైన ఉచితాల వల్ల పెద్దగా ఉపయోగముండదని మేము తెలియజేస్తున్నాము. ఇలాంటి హామీలు ఎట్టి పరిస్థితులల్లో సాధ్యం కాదు. ఇప్పుడున్నటువంటి బడ్జెట్‌తో ఈ హామీలను నెరవేర్చడం సాధ్యం కాదు. మాతోపాటూ ఎంతోమంది మేధావులు, విశ్లేషకులు చెప్పినప్పటికీ కూడ అవేమీ పట్టనట్టుగా, మీరు కేవలం అధికారంలోకి రావాలనే ఆకాంక్షతో మాత్రమే ఇష్టానుసారంగా హామీలు ఇచ్చినట్టు కనపడుతుంది. ఈ హామీలు ఎంతవరకు పూర్తి చేస్తారో అని ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, గతంలో ఈ రాష్ట్రం బాగుండాలి, అందరికీ ఇళ్ళు, ఉద్యోగాలు రావాలి, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నదీజలాలన్నీ కూడా ఈ రాష్ట్రానికి పారాలి, పంటలు బాగా పండాలని మనందరం అనుకున్నాము. మేము ఈరోజు ఇచ్చినటువంటి హామీలు కూడా ఈ రాష్ట్రంలో

ఉన్న నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఉపాధినివ్వాలనే. ఇళ్ళు లేని ప్రతీ పేదవాడికీ ఇల్లు ఇవ్వాలని, లేకపోతే కనీసం ఇంటి స్థలమైనా ఇవ్వాలని, ఆర్థికంగా మహిళలందరూ తలెత్తుకుని ఆత్మగౌరవంతో బ్రతకడానికి కొంత ఆర్థిక సహాయాన్ని వారికి ప్రతినెలా అందించాలని. ఇవన్నీ కూడా తెలంగాణ ప్రజల అభ్యున్నతికోసం మేము ప్రకటించినవి, కమిట్‌మెంట్‌తో మేము ఇచ్చినటువంటి హామీలు. ఈ హామీలన్నీ నెరవేరడం కోసం మేమొక్కరమే కాదు, ఈ సభలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కోరుకోవాలి, దానికి కావలసినటువంటి సహాయసహకారాలు అందించాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి కూడ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, తెలంగాణ రాష్ట్ర యువతీయువకుల కోసం, తెలంగాణలో ఉన్నటువంటి ఇళ్ళులేని పేదవారికోసం కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించి ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం మీరు కూడా సహకరించాలని, మీ ప్రయత్నాన్ని కొనసాగించాలని కోరుతూ ఆ దిశలో మీరు ఏమేమి చేయగలరో సభకి చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ దానం నాగేందర్:- సార్, భట్టి గారు మాట్లాడిన దానిమీద చిన్న క్లారిఫికేషన్ కావాలి.

మిస్టర్ స్పీకర్:- నాగేందర్ గారు, వారి సబ్జెక్టు వారు మాట్లాడుతున్నారు, మీరు మధ్యలో వస్తే ఎట్లా? మీరు కూర్చోండి, తరువాత మాట్లాడుదురుగాని. నాగేందర్ గారు, కూర్చోండి, మీకు సమయం ఇచ్చినపుడు మాట్లాడుదురు., కూర్చోండి ప్లీజ్. మహేశ్వర్ రెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడే పెద్దలు ఉపముఖ్యమంత్రి భట్టి గారు మాట్లాడుతూ వారిచ్చిన 412 హామీలలో కేవలం రెండు, మూడు అంశాలను మాత్రమే ప్రస్తావిస్తున్నారు. అసలైన అంశాలను ప్రస్తావించడం లేదు. బడ్జెట్‌కు భారమైనటువంటి అంశాలు.. మొన్ననే మీరిచ్చినటువంటి హామీలలో రైతుబంధు 10,000 రూపాయలను ఇస్తామని, కేవలం 5000 రూపాయలను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అవి ఇస్తారా? ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల తరువాత మిగిలినవి ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం మేము విన్నాము. 5000 రూపాయలు ఇచ్చారు, మిగిలిన 5000 రూపాయలు ఎప్పటివరకు ఇస్తారో, అవి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఏరకంగా నిధులు సమకూర్చుకుంటారు? ఏ రకంగా నిధులు జమ చేసి ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తారు? ఏ విధంగా మీరు పేర్కొన్న 412 హామీలను నెరవేరుస్తారో శ్వేత పత్రాన్ని ఇవ్వాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

నిన్న గవర్నరుగారి ప్రసంగంలో తెలంగాణ రాష్ట్రం కేవలం సోనియాగాంధీగారి వల్లనే వచ్చిందని అంటున్నారు. అధ్యక్షా, మీకు తెలుసు. ఆరోజు భారతీయ జనతా పార్టీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదు. ఆ విషయంలో సుష్మాస్వరాజ్‌గారిని మర్చిపోవడం, ఆ రోజు రాజ్యసభలో బిజెపి ఇచ్చిన సహకారాన్ని కూడా మర్చిపోవడం చాలా బాధాకరంగా ఉంది. ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ లేకుంటే ఈ తెలంగాణ సాధ్యమయ్యేది కాదు. అలాంటి సుష్మాస్వరాజ్ గారిని, బిజెపిని పూర్తిగా విస్మరించడం నిజంగా బాధాకరంగా ఉంది. ఈ క్రెడిట్ ఏ సోనియా గాంధీగారిదో, కేసీఆర్ గారిదో కాదు. సకల జనుల సమ్మె వల్ల, ప్రజలు కోరుకోవడం వల్ల తెలంగాణ రాష్ట్రం సాధ్యమయిందని మరొక్కసారి తెలియజేస్తున్నాను. ఆరోజు రాజకీయ అనివార్యత వల్లనే తెలంగాణ సాధ్యమయింది. ఇప్పుడే గౌరవ సభ్యులు కేటీఆర్ గారు మాట్లాడుతూ, పదేపదే మెడికల్

కళాశాలలు వారివేనని చెప్పుకుంటున్నారు. మెడికల్ కళాశాలకు పర్మిషను ఇచ్చింది కేంద్రప్రభుత్వం. మెడికల్ కళాశాలలకు నిధులు కేటాయించింది కేంద్రప్రభుత్వం., అంతే కాకుండా ఇప్పటివరకు మాట్లాడిన కేటిఆర్ గారు .. మీకు కేంద్రంలో ఏదైన అవసరం వస్తే రెస్క్యూకి వస్తామంటున్నారు, వారి రెస్క్యూ మనకి అవసరం ఉందో లేదో ప్రభుత్వం వారు తెలుసుకోవాలి.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు కేటిఆర్‌గారు మాట్లాడుతూ, మేము 54 మంది ఉన్నామని మిగాతా వారిని కూడా కలుపుకుని చెపుతున్నారు. బిజెపి శాసన సభ్యులు సుష్మాస్వరాజ్ గారి గురించి అడుగుతున్నారు, కానీ నరేంద్రమోదీగారు తెలంగాణ సమాజాన్ని అవమానపరిచే విధంగా తలుపులేసి దొంగతనంగా తెలంగాణ తెచ్చుకున్నారనే మాట అనేక సందర్భాలలో మాట్లాడారు. దానికి పార్లమెంటులో ఉన్న బిజెపి తెలంగాణ సభ్యులు సిగ్గుపడాలి. తెలంగాణ తల్లిని చంపి బిడ్డను తెచ్చుకున్నారని చెప్పిండు. తెలంగాణని బిజెపి అవమానపరిచినట్టు ఇంకెవరూ అవమానపరచలేదు. అటువంటి పార్టీ ఈరోజు ఈమాట మాట్లాడితే ఎట్లా?

1.00 మ. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి** :- అధ్యక్షా, వారు ఇంత ఘోరంగా మాట్లాడుతున్నారు. ఆరోజు భారతీయ జనతా పార్టీ లేకుంటే ఈరోజు తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేదా? తెలంగాణ రాష్ట్రం సాధ్యమయిన తరువాత ఆరోజు ఇచ్చిన సందర్భాన్ని గుర్తుచేసి ఉండొచ్చు. తలుపులు మూసి ఇచ్చిన సందర్భం అది. అన్ని పార్టీల వాళ్లు సపోర్ట్ చేయడానికి జరిగిన ఆ సందర్భాన్ని గుర్తుచేయడానికి మాత్రమే వారు అలా మాట్లాడి ఉంటారు. మరి వీరేమో వారి రెస్క్యూకి వస్తామంటే ఇద్దరి మధ్యలో ఒప్పందమేమిటో తెలియదు. దానిమీద స్పందించడానికి ముందుకు రావడం లేదుగాని, ఈ అంశంలో ఎందుకు వస్తున్నారు?

శ్రీ పొన్నం ప్రభాకర్:- 54 అని వాళ్లు చెబుతున్నారు, బీజేపి, ఎంఐఎంని కలుపుకుని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర్ రెడ్డిగారూ, మీరు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- నేను మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసే శ్వేత పత్రంలో కేంద్రం గత పది సంవత్సరాల నుండి అభివృద్ధి కోసంగాని, సంక్షేమం కోసం గాని ఎన్ని నిధులు మంజూరు చేసిందో, ఎంత ఖర్చు చేశారో వివరాలు అందులో పొందుపరిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా గురించి నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా అసంపూర్ణ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెప్ మ్యానిఫెస్టో అభయహస్తం పేజీ నెం. 8, ఆ తరువాత 4వ చాప్టర్‌లో 3వ అంశమైన సాగునీటి ప్రాజెక్టులు పేజీ నెం.20లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదాకై కృషి చేస్తామన్నారు. అదే విషయం గవర్నర్‌గారి ప్రసంగంలోనూ చెప్పించారు. అంటే జాతీయ హోదా రాకపోతే ఈ ప్రాజెక్టుని ముందుకి తీసుకుపోయే ఉద్దేశం మీకుందా, లేదా అనేది స్పష్టత లేదు. ముందుకు తీసుకుపోయే ఉద్దేశం లేదు కాబట్టే ఒక లింకు పెట్టినారు మీరు.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మేము మ్యానిఫెస్టోలో పెట్టిన అంశం గురించి గౌరవ సభ్యులు శ్రీ మహేశ్వర్‌రెడ్డిగారు మాట్లాడారు. వారిని నేను కోరేది ఏమిటంటే వారు ముందు నిలబడి, ఈ ప్రాజెక్టుకి జాతీయ హోదాని ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అక్కడ మీ పార్టీ ప్రభుత్వంలో ఉంది. మా ప్రధాన ప్రతిపక్షాన్ని కూడా

కోరుతాము. మేమందరం వస్తాము. మీరు జాతీయ హోదాను ఇప్పియ్యండి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకి సంబంధించిన ఈ అంశం గురించి నేను బీజేపి పార్టీని, మహేశ్వర్ రెడ్డిగారిని కూడా కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ఇన్ని సార్లు ఇంటరప్షన్ కరెక్ట్ కాదు అధ్యక్షా. సిఎం రేవంత్‌రెడ్డిగారి స్వంత జిల్లా అయినటువంటి పాలమూరు.....

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, మన శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుగారు పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా తీసుకురావడానికి బీజేపి వాళ్ల సహకారం అడిగారు. దాన్ని మేము కూడా స్వాగతిస్తున్నాము. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనందరం ఈ శాసనసభ ద్వారా ఒక ఏకగ్రీవ తీర్మానం చేస్తూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పించాలని ఒక ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికిపంపిద్దాం. శ్రీధర్‌బాబుగారు ఈ విషయంలో ముందుకు రావాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ఇప్పుడు వారు రెస్క్యూకి వచ్చారు. దీన్ని బట్టి చాలా స్పష్టంగా తెలుస్తున్నది వాళ్ల రిలేషన్‌షిప్ ఏందో. నేను ఒకటే అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లా పాలమూరు. అలాంటి స్వంత జిల్లాలో జాతీయ హోదా ఏ రకంగా వస్తుందో ఎంపిగా ఉన్న రేవంత్‌రెడ్డిగారికి, ఇరిగేషన్ మంత్రిగా ఉన్నటువంటి మా ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి బాగా తెలుసు. జాతీయ హోదాకి ఏమి కావాలి, దానికి ఉండే ప్రాసీజర్ ఏమిటి, దాని నార్మ్స్ ఏమిటి అవన్నీ కూడా వారికి తెలుసు.

మిస్టర్ స్పీకర్:- మీరు సబ్జెక్ట్‌కి సంబంధించి మాట్లాడండి. డీవియేట్ కాకండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- నేను గవర్నర్‌గారి ప్రసంగం గురించే మాట్లాడుతున్నాను. ఒక జాతీయ హోదా రావాలంటే దానికున్న నార్మ్స్ ఏమిటి, దానికున్న ప్రాసీజర్ ఏమిటో ఎంపీగా ఉన్న ముఖ్యమంత్రిగారికి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి తెలుసు. వారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. మరి వారికి తెలవదా ఆ ప్రాసీజర్ ఏందో? దాన్ని కేవలం మా మీద పెట్టి, ఎట్లా తప్పించుకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లుందే తప్ప, నిజంగా మీరొక ప్రణాళిక ఏర్పాటు చేసుకుని, ఏ విధంగా పూర్తి చేస్తారనేది చెప్పడం లేదు. ఇది చాలా శోచనీయం, ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లా అనే విషయం తెలియజేస్తున్నాను.

కేసీఆర్‌గారి సర్కార్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగ భృతిని విస్మరించాలనే ఆలోచన ఉందా, మరి ఎందుకు దాని గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పలేదు అని అడుగుతున్నాను. దాదాపుగా 30 లక్షల మంది నిరుద్యోగులు మీరిచ్చిన హామీకి ప్రతి నెలా నాలుగు వేల రూపాయలు వస్తాయని వాళ్లందరూ కూడా ఈరోజు ఎదురుచూస్తున్నారు. మీరు దానిని ఎగ్గొట్టే ఆలోచన చేస్తున్నట్లుంది. మీకు ఓటేసిన ప్రజలు, నిరుద్యోగ యువత మిమ్మల్ని నమ్ముకుని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. దాని కొరకు ప్రతి నెలా 1400 కోట్ల రూపాయలు కావలసి ఉంటుంది. అంటే దాదాపుగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం అదనంగా నిధులు సమకూర్చుకోవలసిన అవసరం ఉంటుంది. ఇది మీరు హామీ ఇచ్చేముందు ఆలోచించి చేశారా? ఆలోచన చేయకుండా, కేవలం అధికారంలోకి రావడం కొరకే ఈ హామీ ఇచ్చారనే సంగతి చెప్పాలని కోరుతున్నాను.

అలాగే ఈ నెల 9వ తారీఖు లోపు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. 9వ తారీఖు అయిపోయింది. మరి ఎప్పటిలోగా రుణ మాఫీ చేస్తారు? ఇప్పటికే మాట తప్పారు. మొన్ననే ప్రభుత్వంలోకి వచ్చారు కాబట్టి మేము లోతుగా ప్రశ్నించడం లేదు. కాని కచ్చితంగా రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసేంత వరకు మేము మీ వెంట పడతాం, ప్రజా గొంతుకై దీని మీద మాట్లాడతామని తెలియజేస్తున్నాను. మహిళలకు ప్రతి నెల 2,500 రూపాయలు ఇస్తామన్నారు. ఇంకా దానిమీద పూర్తి వివరణ రాకపోవడం శోచనీయం అని తెలియజేస్తున్నాను. ఎంతో ఉత్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారు. కేవలం 64 మంది సభ్యులతో మీరు అధికారం తెచ్చుకున్నారు. ప్రజలు మీకు టూ థర్డ్ మెజారిటీ ఇవ్వలేదు. ఎన్ని పెద్ద హామీలు ఇచ్చినా, నెరవేర్చలేని హామీలిచ్చినా మీకు ప్రజలు కట్టబెట్టింది కేవలం 64 సీట్లు మాత్రమే. నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. ప్రజలు మీమీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకండి. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో మీకు అధికారం కట్టబెట్టారు. మీరు ఇచ్చిన 412 హామీలను నెరవేర్చాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారత్ మాతాకీ జై.

1.10 మ. MR. PANEL SPEAKER :- Sri Akbaruddin Owaisi.....

SRI AKBARUDDIN OWAISI (CHANDRA YANGUTTA):- Hon'ble Panel Speaker Sir, at the outset, I welcome the new Government that has assumed the office after the Assembly Elections. We respect the people's mandate, and as it is their will, that has prevailed in the Assembly Elections. The Congress Party has secured the people's confidence on the basis of the promises that the Party has made by its please-all manifesto. I would like to point out here that our Party MIM will play the role of constructive opposition in the State. We will voice the aspirations and grievances of the people, offer our advice and suggestions and also point out the acts of omissions and commissions of the Government.

محترم پینل اسپیکر صاحب! اس کے ساتھ ہی ساتھ میں یہ کہتے ہوئے اپنی بات کو آگے بڑھاؤں گا اور میں یہ بات ایوان کی توجہ میں لانا چاہتا ہوں اور اس ایوان کے ذریعہ عوام کو بھی اس بات پر متوجہ کرتا ہوں کہ ریاست تلنگانہ کے مسلمانوں نے ان کو بھی جتایا ہے اور اُن کو بھی جتایا ہے لیکن نہ انہوں نے اور نہ انہوں نے ایک بھی مسلمان کو جتایا بلکہ مسلمانوں کی نمائندگی کرنے والی جماعت کو ختم کرنے کے منصوبے اور سازشیں جاری گئیں اور اس کے لئے کوششیں کی گئیں لیکن وہ سازشیں، منصوبے اور وہ خواب چکنا چور ہو گئے۔ ہم جہاں تھے وہیں ہیں اور وہیں رہیں گے، ہم میں کوئی کمی نہیں آئی۔ کبھی یہ لوگ ایوان میں اس طرف سے اُس طرف آتے ہیں اور کبھی وہ لوگ یہاں سے وہاں آتے ہیں، لیکن ہم جہاں تھے وہیں ہیں اور وہیں رہیں گے اور پوری بے باکی، دیانتداری، ایمانداری اور اخلاص کے ساتھ مسلمانوں کی نمائندگی کرتے رہیں گے۔ ہم یہ بات اس لئے کہہ رہے ہیں کہ مسلمان ہندوستان میں دوسرے درجہ کا شہری نہیں ہے۔ دستور ہند میں مسلمان کو بھی برابر کا حق دیا گیا ہے۔ ہماری تاریخ ہے کہ اس ایوان میں کھڑے رہ کر ہم نے مسلمانوں، پچھڑے ہوئے طبقات دلت، یتیز اور ایس ٹیز کے حقوق کے لئے جدوجہد کی ہے اور آگے بھی کرتے رہیں گے۔ ہم امید کرتے ہیں کہ کانگریس کی حکومت پرانے شہر کو نظر انداز نہیں کرے گی۔ ہم امید کرتے ہیں کہ پرانے شہر کی ترقی نئے شہر کے برابر ہوگی۔ ہم امید کرتے ہیں کہ آئی ٹی اور دس جن کی ہم نے پرانے شہر کے لئے منظوری حاصل کی تھی، وہ کام جاری رہے گا۔ پرانے شہر میں موسی ندی میں جہاں سیوریج کا پانی ہے، ہم یہ امید کرتے ہیں کہ اس کو صاف کرتے ہوئے موسی ندی کو خوبصورت بنایا جائے گا اور پرانے شہر میں ترقی آئے گی۔ ہم امید کرتے ہیں کہ برسہا برس سے چار مینار پیدل زون پراجیکٹ جو کچھوے کی طرح آگے بڑھ رہا ہے، آپ اس کو تیزی کے ساتھ مکمل کریں گے۔ ہم امید اور توقع کرتے ہیں کہ آپ پرانے شہر کو نئے شہر کے برابر ترقی دیں گے۔ ہم امید کرتے ہیں کہ آپ اپنے وعدوں کو پورا کریں گے اور ہم ضرور ایک مضبوط اور constructive opposition کا رول ادا کرتے رہیں گے۔ آپ اقلیتوں کے مسائل جیسے MTF, RTF اور ریزیڈنشیل اسکالرشپ وغیرہ کی بہت ساری رقومات ادا کی جانی ہیں، ہم یہ توقع کریں گے کہ آپ ان کو بھی clear کریں گے اور اقلیتی اور مسلم طلبہ کے اسکالرشپس جاری نہ ہونے کی وجہ سے دھرنا دیئے جا رہے ہیں، آپ ان کو دور کریں گے۔ ہم امید کرتے ہیں کہ انیس الغربا کی عمارت جو تعمیر ہوئی ہے، اس عمارت میں سرگرمیوں کا آغاز کریں گے، یتیم بچوں کو وہاں رکھیں گے اور ان کو موقع دیں گے۔ ہم امید کرتے ہیں کہ آپ

اس کے ساتھ ہی ساتھ میں آپ سے یہ بات بھی کہوں گا کہ آپ نے اپنے منشور میں اتنے وعدے اور اعلانات کئے، لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ منشور میں اردو کا ذکر نہیں تھا۔ بی آر ایس حکومت اور کے سی آر صاحب نے ریاست تلنگانہ میں اردو کو دوسری سرکاری زبان کا موقف دیا۔ اس کے لئے میں ان کا شکریہ ادا کرتا ہوں، لیکن اردو کے ساتھ جیسا انصاف ہونا تھا ویسا نہیں ہوا۔ میں امید کرتا ہوں کہ آپ اردو کے ساتھ انصاف کریں گے، اردو کو اس کا جائز حق دیں گے اور اردو بولنے والوں کے ساتھ انصاف کریں گے۔ آپ نے اپنے منشور میں یہ بھی کہا کہ آپ ڈی ایس سی کا انعقاد کریں گے۔ راج شیکھر ریڈی صاحب کے دور سے ہم بار بار بولتے آئے ہیں۔ میں راج شیکھر ریڈی صاحب کو ہر وقت یاد کرتا ہوں کیونکہ وہ ایک ہمدرد شخص تھے۔ اگر کوئی کہتا ہے کہ ہم کانگریس کے قریب تھے تو میں یہ کہنا چاہتا ہوں کہ ہم کانگریس کے قریب راج شیکھر ریڈی صاحب کی وجہ سے تھے، ان کے اخلاص کی وجہ سے تھے، ان کی محبت کی وجہ سے تھے اور ان کے ہمارے مسائل کو حل کرنے کی وجہ سے تھے۔ ہم بے شک راج شیکھر ریڈی صاحب کے قریب تھے اور وہ ہمارے کام کرتے تھے۔ آج ہم آپ سے مطالبہ اور درخواست کرتے ہیں کہ آپ اردو کے ساتھ انصاف کیجئے۔ آپ جب ڈی ایس سی منعقد کرتے ہیں اور اردو کی خالی جائیدادوں کو پُر کرتے ہیں تو اس میں ایس جی ٹیز، ایس اے ٹیز اور پی ٹیز رہتے ہیں جن کو اردو نہیں آتی، لیکن قانون یہ کہتا ہے کہ آپ ایس جی ٹیز، ایس اے ٹیز اور پی ٹیز کو دو عہدے دیں۔ آپ کو چاہئے کہ آپ دو مرتبہ اس کا نوٹیفکیشن دیں۔ دو مرتبہ نوٹیفکیشن دینے کے بعد ایس جی ٹیز، ایس اے ٹیز اور پی ٹیز کے اردو کے جتنے عہدے un-filled ہیں، وہ open ہو جاتے ہیں۔ یہ بہت اہم چیز ہے۔ میں امید کر رہا تھا کہ آپ کی think tank آپ کو بولے گی اور کہے گی کہ اردو کے ساتھ انصاف کرنے کے لئے منشور میں اردو کے عہدوں کو de-reserve کرنے کی بات کو شامل کیا جائے، لیکن یہ کام نہیں ہوا۔ میں امید کرتا ہوں کہ آپ یہ کام کریں گے۔ جب اردو دوسری سرکاری زبان ہے تو جتنے بھی مسابقتی امتحانات ہوتے ہیں اور جتنے بھی departmental promotions کے امتحانات ہوتے ہیں، ان کو اردو میں بھی منعقد کرنا چاہئے۔ یہ ضروری ہے۔ یہ کام نہیں ہو رہا ہے۔ ایسے ہی آپ کے جتنے recruitment کے امتحانات ہیں، ان امتحانات کو اردو میں بھی منعقد کیجئے۔ یہ بھی ضروری ہے۔ میں امید کرتا ہوں کہ آپ میری ان باتوں پر توجہ دیں گے۔

میں آگے بڑھتے ہوئے آپ سے یہ بات بھی کہوں گا کہ۔۔۔

1.20 మ. It was in 2004, on the eve of Assembly polls, the Congress party had entered into a poll alliance with TRS after promising Telangana State. More than five years later, in the 2nd term of the UPA Government at the Centre and the Congress Government in the State, the Central Government has made an announcement on December 9th 2009 on the process of forming Telangana Statehood plunging United AP into turmoil. Ultimately the Congress Working Committee decided to

ایک مسلم وفد کو بلا کر، ان کے ساتھ بیٹھ کر اور ان سے بات کر کے جس طرح دوسری ریاستوں میں مدرسہ بورڈ ہے، آپ ان کو اعتماد میں لے کر اور ان سے بات چیت کر کے اسی طریقہ سے مدرسہ بورڈ کے ذریعہ آپ ان کی مدد کریں گے۔ پجاریوں کو جو پیسہ دیا جا رہا ہے، ہم یہ بھی امید کرتے ہیں کہ آپ 17,000 ائمہ اور موذنین کو بھی ان پجاریوں کے برابر پیسہ دیں گے۔ آپ کے منشور میں آپ نے کہا کہ آپ ان کو 12,000/- روپئے دیں گے، لیکن میں کہوں گا کہ حکومت کا کوئی مذہب نہیں ہوتا۔ جب پجاریوں کو آپ 25,000/- روپئے دے رہے ہیں، تو حکومت کی ذمہ داری ہے کہ وہ مسلم ائمہ اور موذنین کو بھی انہیں کے برابر دیں۔ میں امید کرتا ہوں کہ شادی مبارک اسکیم کو جسے مجلس کی نمائندگی پر گرین چینل میں ڈالا گیا تھا، آپ اس کو گرین چینل میں جاری رکھیں گے اور شادی مبارک کی جتنی بھی زیر التواء درخواستیں ہیں، ان کو clear کریں گے۔ مسلمانوں کو ایک لاکھ روپئے کا قرض دینے کا جو وعدہ کیا گیا تھا، الیکشن کوڈ کی وجہ سے اس کو روک دیا گیا تھا، میں امید کرتا ہوں کہ جتنی بھی منظوریاں ہوئی ہیں، نئی حکومت ان کے رقومات کو فوراً جاری کرے گی۔ خواتین کو سلائی مشینس کی جو منظوری ہوئی تھی، الیکشن کوڈ کی وجہ سے ان کو روک دیا گیا تھا، میں امید کرتا ہوں کہ آپ ان کو بھی جاری کریں گے۔ اوقافی جائیدادوں کے تحفظ کے لئے سی پی ڈی اتھارٹی کا اعلان کیا گیا تھا، میں امید کرتا ہوں کہ آپ اس کی رپورٹ کو فیل کریں گے۔ میں امید کرتا ہوں کہ کانگریس کی حکومت اوقافی جائیدادوں کا تحفظ کرے گی۔ 70 برس کی اس تاریخ میں مسلمانوں کی اوقافی جائیدادوں کو تباہ و برباد کیا گیا۔ ان کو left and right لوٹا گیا چاہے وہ تلگو دیشم کی حکومت ہو، چاہے وہ کانگریس کی حکومت ہو یا بی آر ایس کی حکومت ہو۔ حکومت میں آنے سے پہلے تو اوقافی جائیدادوں کے تحفظ کے لئے بڑی ہمدردی کا اظہار کرتے ہیں، لیکن اقتدار میں آنے کے بعد ان کی روش کچھ اور ہوتی ہے، اور اسی روش کی نتیجہ ہے کہ حسین شاہ وقف کی 1,800 ایکڑ اراضی آج ہمارے پاس نہیں ہے۔ آج میں امید کرتا ہوں کہ آپ اس کو فیل کریں گے۔ پولیس کی custody میں آلیر میں جو encounter ہوا، پولیس نے encounter کر کے ان معصوموں کو مار دیا تھا، ہمارے مطالبہ پر ایک انکوائری کمیٹی بنائی گئی تھی، میں امید کرتا ہوں کہ آپ اس رپورٹ کو فیل کریں گے اور ان قاتلوں کو سزا دیں گے، جنہوں نے police custody میں ان معصوموں کو گولی مار کر ہلاک کر دیا تھا۔ میں امید کرتا ہوں کہ حکومت مساجد اور عاشور خانوں کا تحفظ کرے گی۔ آج باتیں تو بہت کی جاتی ہیں، لیکن ہم کو انصاف سے محروم رکھا جاتا ہے۔ میں آپ کے ذریعہ یہ بات ضرور کہنا چاہتا ہوں کہ مجلس اتحاد المسلمین اسمبلی کے ہر سیشن میں اپنی آواز کو بلند کرتی ہے، اپنے حق کو حاصل کرتی ہے اور ہم جدوجہد کرتے ہیں۔ پرانے شہر میں سڑکوں کی توسیع کے لئے منظوریاں ہوئی ہیں، لیکن سڑکوں کی توسیع نہیں ہوئی۔ بوجاگیہ میں ہاؤزنگ کے لئے بار بار مطالبہ کیا گیا، لیکن وہ کام نہیں ہوا۔ میں آپ سے یہ بھی کہوں گا کہ مجلس اتحاد المسلمین اور میں نے ایوان اسمبلی میں اس مسئلہ کو بار بار اٹھایا اور اس وقت کے سی ایم کے سی آر صاحب نے لال دروازہ کی مندر کے لئے 20 کروڑ روپئے منظور کئے تھے، لیکن آج تک بھی اس مندر کے کام کا آغاز نہیں ہوا۔ ممنٹس تو بہت ہوئیں، لیکن وہ کام نہیں ہوا۔ اسی طرح چارمینار پیدل راہرو پراجیکٹ کے تحت باکرس کے لئے سالار جنگ میوزیم کے پاس پرکس بنانے کا اعلان کیا گیا، لیکن وہ کام بھی ابھی تک زیر التواء ہے۔ ایسے ہی پارکنگ لاٹس کا کام بھی زیر التواء ہے۔ میں نئی حکومت کے سربراہ اور چیف منسٹر ریونتھ ریڈی صاحب سے مطالبہ کروں گا کہ آپ پرانے شہر کے اور شہر حیدرآباد کے سارے ایم ایل ایز کی ایک میٹنگ بلائیے۔ ہم اپنے سارے مسائل کو آپ کے سامنے رکھیں گے۔ آپ ایک کے بعد ایک مسائل کو حل کرتے ہوئے آگے بڑھیں گے تو ہم آپ کے ممنون و مشکور رہیں گے۔

2.30 మ. ఇప్పుడు చేయాల్సిందేమిటి? వాళ్లు అంతా బాగానే చేశారు. నాకు తెలిసి ఏ ప్రభుత్వం కూడా అనేక సంవత్సరాలుగా కొనసాగలేదు. ఎంత మంచి ప్రభుత్వమైనా మీరు తీసుకోండి. ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వం కొనసాగలేదు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొనసాగలేదు. పశ్చిమ బెంగాల్‌లో ఉన్న కమ్యూనిస్టు ప్రభుత్వం కొనసాగలేదు. మీరు ఏ రాష్ట్రాన్నైనా తీసుకోండి. You take any State, no party continued for several years. One or two terms or three terms, if not four terms ఎవరైనా సరే ఏదో సందర్భంలో ప్రజలకు వారిపైన anti-incumbency వస్తుంది. లేకపోతే ప్రజల యాంబిషన్స్ పూర్తి కాలేదనే భావంతో వస్తుంది. ప్రజలు ఓడిస్తారు. కాబట్టి ఓడిపోవడమనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో అది కూడా మనం స్పోర్టివ్‌గా తీసుకోవాలి. ఓడిపోయాము కాబట్టి వీళ్లు ఎంత కాలం ఉంటారో చూస్తాము, ఇది ఎంత కాలం ఉంటుందో చూస్తాము, మీరు సంవత్సరం కూడా ఉండలేరు. ఇటువంటి భాష ఎవరు వాడినా కూడా తప్పు అని నేను భావిస్తున్నాను. ఎవరైనా ఒకరిద్దరు అత్యుత్సాహంతో మాట్లాడినా కూడా..... ఈ మధ్య పత్రికలల్లో చూస్తున్నాము. అంటే ఏమి చేస్తారు? ఒక సంవత్సరం కూడా ప్రభుత్వం ఉండడంటే అర్థమేమిటి? అంటే

ఎమ్మెల్యేల కొనుగోలు మొదలుపెడుతారా? ఎవరినైనా మళ్లీ అటో ఇటో బేరసారాలు మొదలుపెడతారా? అది ప్రజాస్వామ్యానికి పన్నె తీసుకొనిరాదు. అటువంటి పదాలు వాడకూడదు. ఎందువల్ల అంటే మహామహులకే ఓటమి తప్పలేదు. చంద్రబాబునాయుడు గారు ఓడిపోయారు, ఇప్పుడు మన కేసీఆర్‌గారు ఓడిపోయారు. ఇప్పుడున్న ప్రభుత్వం బాగా చేస్తే ఉంటారు, లేకపోతే people are the ultimate judges వాళ్లు ఏమి నిర్ణయం చేస్తారో దానికి మనం కట్టుబడి ఉండాలి. కానీ మన తెలంగాణ సంస్కృతిని, తెలంగాణ ప్రజలల్లో ఉన్న నీతి, నిజాయితీలను పక్కదారి పట్టించే విధంగా గత పదేండ్లల్లో అనేక కొనుగోళ్లు, అమ్మకాలు విపరీత స్థాయిలో జరిగాయి. రాజకీయ నాయకులు , ఎమ్మెల్యేలను మనం చూస్తే ఎంత మందిని కొన్నారు, ఎంత మంది అమ్ముడు పోయారో..... నిజంగా వాళ్లకు చిత్తశుద్ధితో పలానా పార్టీ బాగా ఉంటుంది, మేము అందులో చేరుతున్నామన్నా కూడా anti defection law ఉంటుంది. ఆ anti defection law ని కూడా కవర్ చేసుకుంటూ ఎంత మంది అమ్ముడు పోయారో మనం చూశాము. అమ్ముడు పోయిన ఒక్కరు కూడా ఈసారి తిరిగి అసెంబ్లీలోకి రాలేదు. అంటే ప్రజలు అమాయకంగా లేరు. ప్రజలు తేలిగ్గా లేరు. నిన్నగాకమొన్న జరిగిన ఎన్నికల్లో మనం చూశాము. వ్యక్తులను కొనేస్తున్నారు. సర్పంచులను కొంటున్నారు. ఎంపిటిసీలను కొంటున్నారు. ఒకరు కొనడం, మళ్లీ ఇంకొంత డబ్బులిచ్చి మరొకరు కొంటున్నారు. ఈ కల్చర్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎలా వచ్చింది? చివరికి భారతదేశంలో నాకు తెలిసి తెలంగాణలో ఉన్న ..... ఒకనాడు తెలంగాణ అంటే పౌరుషాల గడ్డ, పోరాటాల గడ్డ, బానిసత్వం లేదా స్వేచ్ఛ లేనటువంటి తనానికి వ్యతిరేకంగా నిలబడినటువంటిది. కాబట్టి ప్రజాస్వామ్య వ్యతిరేక కల్చర్‌ను ఎవ్వరు కూడా డెవలప్ చేయకూడదనేది నేను కోరుతున్నాను. ఆ సందర్భం ఎందుకు చెబుతున్నానంటే జరిగిన తప్పులు జరిగాయి. ఇక నుంచి జరగవద్దు. మీకు ఒక ఉదాహరణ చెబుతాను. 2011లో కేరళలో ఎల్‌డిఎఫ్ 0.09 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయింది. కేవలం నలుగురు సభ్యులే యుడిఎఫ్‌కి ఎక్కువగా ఉన్నారు. కానీ ఎల్‌డిఎఫ్ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. మీరు నిశ్చింతగా పరిపాలన చేసుకోండి. మేము ఎటువంటి అస్థిరత కల్పించము, మీ ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బందులు కల్పించమని స్టేట్‌మెంట్ ఇచ్చింది. అంటే కమ్యూనిస్టు నాయకత్వంలో ఉన్న ఎల్‌డిఎఫ్ ప్రకటన చేసి ఐదేండ్లు కూడా సహకరించింది. ఆ పద్ధతుల్లో మనం ఒకరికొకరు సహకరించుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా కొత్త ప్రభుత్వం కొన్నింటిని పాత వాటి నుంచి అనుభవాలు తీసుకోవాలి. (బిఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) మీకేమి కోపం రావద్దు, ఎందుకంటే మేము కూడా మీతో సహచర్యం కొంత కాలం చేశాము. కోపం రావాల్సిన పని లేదు. ఎందుకు ఫెయిల్ అయ్యారనేది మీరు ఆత్మ విమర్శ ఎలాగైనా చేసుకుంటారు. సహజంగా రెండుసార్లు అధికారంలో పని చేశారు. వాళ్లు ఎందుకు ఫెయిల్ అయ్యారని ఆలోచించి (కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి) మీరు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ తప్పులు జరగకుండా చూసుకోవాలి. ఆ తప్పులను చూడాలంటే నేను కొన్ని పాయింట్స్ రాశాను. ఒకటి మొదటి తప్పు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం. కొనుగోలు చేయండి లేకపోతే ఏ పేరుతోనైనా ..... (బిఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) ఇప్పుడు మీరు నాకు సమాధానం చెప్పకండి. మీరు మళ్లీ మాట్లాడండి. I take back my word. కానీ ప్రజలు అలా అనుకుంటున్నారు. పార్టీలు మారారు, ఏదైనా కానివ్వండి, తప్పు జరిగింది. దానితో ప్రజల్లో బాగా నెగిటివ్ వచ్చింది.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

రెండవది స్వేచ్ఛ. ప్రజాస్వామ్యమంటే స్వేచ్ఛ, అదేవిధంగా సమానత్వం, వాక్ స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం ఇవన్నింటితో కూడినది ప్రజాస్వామ్యం. బిఆర్ఎస్పార్టీ వారు ఉద్యమ పార్టీగా అధికారంలోకి వచ్చారు. ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కేసీఆర్గారి రోల్ అద్వితీయమైనది. Though we supported that movement, నేను కూడా అప్పుడు ఎమ్మెల్యేగా ఉండి కేసీఆర్గారిని ఖమ్మంకి తీసుకొని వచ్చినప్పుడు I was the lone MLA who went there, consoled him and who tried to bring him from the Hospital to the street. ఆ విధంగా నేను ప్రయత్నం చేశాను. ఆయన్ని జైలులో పెడితే నేను వెళ్లాను. నేను 500కిలోమీటర్లు పాదయాత్ర చేశాను. అప్పుడు తెలంగాణ రాష్ట్ర సమితి ఖమ్మంలో లేదు. ఏడు రోజులు indefinite hunger strike చేశాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- జైలులో పెట్టలేదు.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- నాకు తెలుసు ప్రభాకర్గారు, మొదట ఖమ్మం జైలులోకి తీసుకొచ్చి ఆ తర్వాత ఆసుపత్రికి తీసుకొచ్చారు. జైలులో ఒకరోజు ఉంచి ఆ మరుసటి రోజు అక్కడి నుంచి ఆసుపత్రికి తీసుకొచ్చారు. నేను, పువ్వాడ గారు మేమిద్దం వెళ్లాము. అయితే అటువంటి ఆయన పాత్రను మేము ఎప్పుడు కూడా..... కాకపోతే ఎవ్వరు చేయలేని పద్ధతుల్లో ఆయన ఉద్యమాన్ని జాగ్రత్తగా నడిపారు. ఆ తర్వాత జరిగిన, గడిచిన పదేండ్ల కాలంలో ఎవరెవరు ఎన్నెన్నిసార్లు జైలుకు వెళ్లారు, ఎవరెవరు, ఎన్నెన్నిసార్లు హౌస్ అరెస్టులయ్యారనేది మనం ఒకసారి గమనంలోకి తీసుకోవాలి.

SRI G. JAGADEESH REDDY:- (without mike):- Why don't you take emergency period..

శ్రీ కూనంనేని సాంబశివరావు :- ఆ తప్పులే మళ్లీ మీరు చేస్తారా? ఎమర్జెన్సీ.....

మిస్టర్ స్పీకర్ :- సాంబశివరావు గారూ.....

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, నేను మీతోనే మాట్లాడుతున్నాను. I will straightly talk to you Sir. ఎమర్జెన్సీలో తప్పులు చేస్తే ఆ తప్పులు మనం చేయాలా? అప్పుడు ఏమి తప్పులు చేశారో ఆ తప్పులు మనం చేస్తామా? కాంగ్రెస్ పార్టీ గతంలో కొన్ని తప్పులు చేసింది అందుకే కదా వారు కూడా అందులోంచి తిరగబడి ఆ తప్పులు సరిదిద్దుకోవడానికే సోనియాగాంధీగారు తెలంగాణ ఇవ్వడానికి సంసిద్ధురాలయ్యారు. ఆ తప్పులంటే ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కొన్ని తప్పులున్నాయి. కొన్ని మంచి పనులు కూడా ఉన్నాయి. మనం అవి చెయ్యవద్దు కాదా? ఇప్పుడు నేను ఏమి చెబుతున్నానంటే, అవి ప్రస్తుత ప్రభుత్వం చేయవద్దని చెప్పడానికి సూచనలుగా, సలహాలుగా నేను చెబుతున్నాను. వారు అంగీకరించకపోతే నేను ఏమి చేయలేను. నేను వ్యక్తిగతంగా ఏమి మాట్లాడం లేదు. కోదండరామ్గారిని ఎన్నిసార్లు అరెస్ట్ చేశారో చెప్పండి? ఇదే రేవంత్రెడ్డిగారిని ఎన్నిసార్లు హౌస్ అరెస్ట్ చేశారో చెప్పండి. మేము వారికి సపోర్ట్ ఉన్నప్పటికీ కూడా ఏ ప్రాంతానికైనా ఎవరైనా మంత్రి వస్తుంటే మమ్మల్నందరిని కూడా ఎన్నిసార్లు అరెస్ట్ చేశారు? మేము మంచి ఉద్దేశంతో ఇది మంచి పద్ధతి కాదని చెప్పాము. ఇలా చేసుకుంటూ పోతే ప్రజలకు బంగారం పెట్టు, బంగారంతో కూడిన లేకపోతే పంచభక్ష్య పరమాన్నాలు పెట్టు, హంసతూలికా తల్పాలను ఏర్పాటు చేసినా, మీరు ఎంత చేసినా, స్వేచ్ఛ లేని మానవ జీవితాన్ని ఎవ్వరు అంగీకరించరు. తెలంగాణలో అసలే అంగీకరించరు. తెలంగాణ అస్థిత్వం, ఆవిర్భావం మొత్తం అటువంటి తిరుగుబాటులోనుంచే వచ్చిందని నేను మీకు మనవి చేస్తున్నాను. 1945 నుంచి 1952వరకు జరిగిన ఆనాటి

ఉద్యమం కూడా ఆ విధంగా తిరుగుబాటు ద్వారానే వచ్చింది. అయినా కూడా పాతవన్నీ మరచిపోయి మరలా మనం ఈ అధికారం శాశ్వతమనుకొని ఎవ్వరూ కూడా అలా తప్పు చేయకుండా జాగ్రత్త తీసుకోమని నేను మీకు మనవి చేస్తున్నాను.

2.40 మ. ఎందుకంటే, రేవంత్‌రెడ్డి గారిని హౌస్ అరెస్ట్ చేసినప్పుడు లోపలే ఉన్నారు, ప్రభాకర్ గారు లోపలే ఉన్నారు, మేమందరం కూడా లోపలే ఉన్నాం. ఇలాంటి పరిస్థితి రాకుండా స్వచ్ఛమైన వాయువులతో కూడిన, సమానత్వంతో కూడిన స్వేచ్ఛ తెలంగాణ మనకు కావాలి. మీ హామీలు కొన్ని ఫెయిల్ అయినా సరే వాళ్లకి ventilate చేయాలి, వాళ్లతో మాట్లాడాలి. మాట్లాడి, ఇదిగో ఇవి మేము చేస్తామని చెప్పాం కాని చేయలేక పోయాం, ఈ ఇబ్బందులున్నాయి, మరల చేస్తామని ప్రజలతో మాట్లాడాలి కదా. అలా మాట్లాడకుండా మనకు మనమే స్వీయ నిర్బంధం పెట్టుకొని, మనమెక్కడో కూర్చుని ఉండి, ప్రజలు ఒక చోట ఉంటే ఇవ్వాళ ఎందుకు మార్పు వచ్చింది? ఇంకా మీరు ఏమి ఇవ్వలేదు, ఏమి ఇవ్వలేకపోయినా సరే రెండు, మూడు రోజులలో ప్రజల్లో ఒక ఆనందమైన భావనలు వచ్చేశాయి. ఏదో పంజరంలో నుంచి బయటకు వచ్చినట్లుగా భావనలొచ్చాయి. ఇది ఎంతకాలం ఉంటుందో, ఉండాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వాలకు ఉన్న సహజమైన స్వభావం రాజ్య స్వభావం. రాజ్య స్వభావమేందంటే అల్టిమేట్‌గా పోలీసుల మీద, నిర్బంధాల మీద ఆధారపడతారు, జైళ్ల మీద ఆధారపడతారు. ప్రశ్నించే వాడిని లోపల వేస్తారు. ఇంకా ఎక్కువగా ప్రశ్నిస్తే ఉపా(UAPA) లాంటి చట్టాలు పెడతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చట్టాలు పెట్టకూడదని తెలిసి కూడా మనమే ఉద్యమాలు చేస్తాం, మనమే ఆందోళనలు చేస్తాం, అధికార పక్షంలోకి వచ్చిన తర్వాత అవన్నీ మరచిపోతాం. దయచేసి అటువంటి వాటి జోలికి వెళ్లొద్దని నేను ఇవన్నీ కూడా చెబుతున్నాను.

అదేవిధంగా ఆ రోజులలో ధర్నాలు లేవు, అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేదు, ఆందోళనలు చేసే అవకాశాలు లేవు, సమ్మెలు చేస్తే ఉద్యోగాల నుంచి తీసేశారు. ఒక్కొక్క సమ్మె తీసుకోండి, చిన్న చిన్న వాళ్లు, ఎస్సీ, ఎస్టీలు, పంచాయతీలలో పనిచేసే వాళ్లు, మున్సిపాలిటీలలో పనిచేసే వాళ్లు సమ్మె చేసేది. వాళ్లు సమ్మె చేస్తున్నారని మీరు సమ్మె చేస్తారా? సమ్మె అనేది బ్రిటీషు వాడు మనకు ఇచ్చిన చట్టం. బ్రిటీషు వారి కాలంలోనే సమ్మెలు చేస్తే వాళ్లు తీసేశారు. అది కరెక్టు కాదని నేను చెబుతున్నాను. మేము అప్పుడు చెప్పాం, ఇప్పుడు చెబుతున్నాం, రేపైనా చెబుతాం. మీకైనా చెబుతాం, ఎవరికైనా చెబుతాం అది మా బాధ్యత. ఇవ్వాళ కాంగ్రెస్ పాత్రులో నేను గెలిచినా సరే, ఇటువంటి ఇబ్బందులు వచ్చినప్పుడు ఖచ్చితంగా చెబుతాం. చెప్పడం మీకు మంచిదే, ఎవరికైనా మంచిదే. అందువల్ల మీరు తప్పుగా తీసుకోవద్దని నేను కోరుతున్నాను. ఇవ్వాళ జరిగిందేదో మీరే ఒకసారి చూసుకోండి. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉపా లాంటి చట్టాలు మనం ఇక్కడ ఎందుకు పెట్టాలి? ఎన్ని ఆర్గనైజేషన్స్ మీద బ్యాన్ పెట్టారో చెప్పండి? పౌర హక్కుల పైన బ్యాన్ పెడతారు. అది కేంద్ర ప్రభుత్వ చట్టం. దానిని అమలు చేయవలసింది మనం. ఒకవేళ దానిని అమలు చేయకూడదని అనుకుంటే చేయకూడదు. I know the law. Central Government decided to put any case against any person; it is the discretion of the State Government to follow up or not. ఇది మీ పరిధిలో ఉంది. ఎన్నింటిని బ్యాన్ చేస్తారండి? 26 ఆర్గనైజేషన్స్ బ్యాన్ చేశారు. వాటి గురించి నేను మాట్లాడొద్దా?

ఏమీ చేయొద్దా? తీసేయాలి. ఉపా చట్టం మీద వాళ్లు కూడా ఫైట్ చేయాలి. నేను ఇటు చెబుతాను, అటు చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సాంబశివరావు గారూ, ఇటువైపు చూసి చెప్పండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, అల్టిమేట్‌గా మీ వైపే చూస్తాను. వీళ్లు డైవర్ట్ చేస్తున్నారు. నేను అనేది ఏమిటంటే, కేంద్రంలో draconian laws ఏవైనా ఉన్నా సరే, అమలు చేయడం, చేయకపోవడమనేది మన prerogative అది. మన పరిధిలో ఉండాలి. జాగ్రత్తగా ఉండమని మీ అందరికీ కూడా నేను మనవి చేస్తున్నాను. అలాగేకేసీఆర్ గారిని చూస్తే బాధేస్తుంది. ఎందుకంటే, ఆయన చాలా విజన్ ఉన్న నాయకుడు. అందులో తప్పు లేదు. ఏదైనా సరే, తలుచుకుంటే చేయగలుగుతాడు, వద్దనుకుంటే చేయకుండా ఉండగలుగుతాడు. అంత తెలివి కలిగిన వాళ్లు అన్నీ వాగ్దానాలు ఎందుకు చేశారు? ఎందుకు చేయాలి, ఇప్పుడు మీకు వచ్చిన ప్రాబ్లమ్ ఏంటి? అక్బరుద్దీన్ గారు, I do not think that you have asked during the rule of K. Chandrashekar Rao, when he promised about seven guarantees i.e., three acres for every Dalit family, three acres for every Girijan family and two bed room for everyone and to give job to every person from one household.

(మైక్ కట్)

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, సిపిఐ వాళ్లు కాంగ్రెస్ పార్టీకి మిత్ర పక్షమైతే సంతోషం. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మీరు మాట్లాడండి,మేము కాదనం. ఎందుకంటే, మీరు కలిసే పోటీ చేశారు తప్పులేదు. కాని ప్రతి ఇంటికి ఉద్యోగమిస్తామని ఎక్కడైన చెప్పామా? మా మేనిఫెస్టోలో ఉందా? I challenge.ప్రతి ఇంటికి ఉద్యోగమిస్తామని స్పీచ్‌లో గాని, మేనిఫెస్టోలో గాని మేము ఎక్కడైన చెప్పి ఉంటే చూపించండి? I am ready for the challenge. నేను ఎందుకు అంటున్నానంటే అనవసరంగా ఇట్లా స్వీపింగ్ రిమార్క్స్ గతంలోనే ఎన్నిక సమయంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు బయట చేశారంటే సరే, రాజకీయాల కోసం మాట్లాడి ఉండవచ్చు. కాని సభలో అనుభవజ్ఞులైన గౌరవ సాంబశివరావు గారు అట్లా మాట్లాడటం కరెక్టు కాదు. మీరు గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడండి కాని అక్బరుద్దీన్ ఓవైసి గారిని ప్రశ్నించడం, ఇంకొకరిని ప్రశ్నించడం సరైనది కాదు. You please speak on the Governor's speech. అంతే తప్ప, ఇంకొకరిని ప్రశ్నించడం, స్వీపింగ్ రిమార్క్స్ చేయడం, మేము చెప్పని దానిని చెప్పినట్లుగా మాట్లాడటమనేది మీ వయసుకు, మీ అనుభవాలకు తగినది కాదు.

SRI AKBARUDDIN OWAISI:- My learned friend has just now asked me a question, whether I have raised the issue about land to be given. Hon'ble my dear friend is not present here, Sri Sridhar Babu and Sri Batti Vikramarka but Seethakka is here. They have witnessed I had raised this issue not only in this House I have also spoken in the Public Accounts Committee where I was the Chairman of that Committee in that also we have raised the same question and replies were given I have documental evidence I have told and I am repeating once again that we have played a constructive role and we will continue playing a constructive opposition role.

SRI KUNAMNENI SAMBASIVA RAO:- I have no such doubt because you will always be in the constructive side but I just wanted to

know whether you have raised or not. All these things are related to the Governor's speech only. గవర్నర్ స్పీచ్‌కి సంబంధించి అన్నీ వచ్చాయి. ఇంకా చెప్పాలంటే..... (మైక్ కట్)

(గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారి నుండి అంతరాయం)

అదే మీకు వచ్చిన ప్రాబ్లం, అందుకే మా వాయిస్‌ను కూడా అణిచివేయండి. నేను ఏమి చెబుతున్నానో మీరు వినిపించుకోక పోతే ఎలా?

మిస్టర్ స్పీకర్ :- సాంబశివరావు గారూ, ప్లీజ్ మీరు ఛైర్‌ను చూసి మాట్లాడండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, నేను ఏమి చెబుతున్నానో వాళ్లు అర్థం చేసుకోవడం లేదు.

(గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారి నుండి అంతరాయం)

మమ్మల్ని మీరు ఏమి చేయలేరండి. బయటికి పంపిస్తారు. పంపించండి. మాట్లాడనీయకుండా వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాం. మీకు, నాకు ఘర్షణ కాదు కదా, మీరు అర్థం చేసుకోకుండా మాట్లాడితే ఎలా?

మిస్టర్ స్పీకర్ :- కంక్లూడ్ చేయండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, ఇటువంటి హామీలు సహజంగా ప్రతి గవర్నమెంటు కూడా చేస్తూ ఉంటుంది. దాన్ని ఎలా అమలు చేయాలో నేను చెబుతూ ఉంటే.....

(గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారి నుండి అంతరాయం)

మీరు మమ్మల్ని బెదిరించలేరండి. హరీష్‌రావు గారూ, మమ్మల్ని బెదిరించకండి ప్లీజ్. ఒక వ్యక్తి మాట్లాడుతుంటే అరుస్తారా? బెదిరిస్తారా? ఇది సభ మర్యాదా? మీరు చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్ :- కంక్లూడ్ చేయండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- నేను మాట్లాడేటప్పుడు నన్ను మాట్లాడనియ్యాలి. వాళ్లదేమైనా ఉంటే తర్వాత మాట్లాడొచ్చు. (మైక్ కట్)

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడిన తర్వాత ప్రతిపక్షాలు ఏదైన మాట్లాడదలచుకుంటే మాట్లాడాలి. ప్రతిసారి గౌరవ సభ్యుడిని మాట్లాడనియ్యకుండా ఆపుతా ఉంటే ఎట్లా సార్? ఇది పద్ధతి కాదు. వారు ఏమి చెబుతారో చెప్పనీయండి. మిగతా సభ్యులు మాట్లాడేటప్పుడు మౌనంగా ఉన్నారు కదా.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, వాళ్లు అప్పుడు కూడా చాలా వాగ్దానాలు చేశారు. సరే, పబ్లిక్ మీటింగ్స్‌లో చెప్పి ఉండొచ్చు, అవి మేనిఫెస్టోలో లేకపోవచ్చు. కాని మూడు ఎకరాలు అనేది ఉంది కదా, డబుల్ బెడ్రూమ్ అనేది ఉంది కదా, దళిత బంధు అనేది ఉంది కదా?

(అంతరాయం)

2.50 మ. గవర్నమెంటుగా చేసినటువంటి వాగ్దానాలు అమలు చేయాలని చెప్పే క్రమంలో నేను చెబుతుంటే ప్రధాన ప్రతిపక్షం వారు అంత ఆవేశపడితే ఎలాగండీ? గత ప్రభుత్వం దళితబంధు పథకాన్ని వారి మేనిఫెస్టోలో పెట్టకపోయినా వారు నిర్వహించి ప్రతి మీటింగులో దళితబంధు పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. బి.సి.బంధు గురించి కూడా అన్ని సమావేశాలలో చెప్పారు. ఇక్కడ మేనిఫెస్టోలో ఉన్నదా లేదా అనేది ముఖ్యం కాదు, అసలు మేం ఆ పథకాల గురించి చెప్పనే చెప్పలేదని అంటే దానిని నేనేం చెయ్యలేను.

మిస్టర్ స్పీకర్ :- సాంబశివరావు గారూ, దయచేసి కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు :- అధ్యక్షా, నన్ను ఇప్పటివరకు సబ్జెక్టే చెప్పనివ్వలేదు. నేనొక మంచి సదుద్దేశంతో సభను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, ప్రభుత్వాలు ఎలా ఉండాలి అనేవి నేను చెబుతుంటే ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నన్ను డిస్టర్బ్ చేస్తున్నారు. నేను చెప్పినవి అక్బరుద్దీన్ ఓవైసీ గారు విని నేను చెప్పిన దానికి ఓకె అని చెప్పారు. నన్ను కాంగ్రెస్‌తో స్నేహం అని టీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు, ఎవరితో స్నేహమైనా నేను ముందు చెప్పినట్లుగా సభలో కూర్చున్నప్పుడు నేనొక శాసనసభ్యుడిగానే మాట్లాడతాను, సబ్జెక్టు పరంగానే మాట్లాడతాను తప్ప నేను కాంగ్రెస్ పార్టీతో స్నేహం పెట్టుకున్నానని టీఆర్ఎస్ పార్టీ గురించి విమర్శలు చేశానా అని అడుగుతున్నాను. నేను విధానపరంగా మాట్లాడుతున్నాను కాబట్టి దయచేసి ప్రధాన ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

మన తెలంగాణ రాష్ట్రం సౌభాగ్యవైన, సంపన్నవంతమైన రాష్ట్రం. ఎందుకంటే మనం పర్ క్యాపిటాలో నెంబర్ వన్, ఎస్‌జిడిపిలో నెంబర్ వన్, వీటితోబాటు ఇంకా అనేక అంశాలలో మన తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉన్నది. కానీ నా అనుమానం ఏమిటంటే గత ప్రభుత్వం ప్రతి నెలా ఒకటవ తారీఖునాడు ఉద్యోగులకు జీతాలు ఎందుకు ఇవ్వలేకపోయారనేది నాకు తెలియాలి. డబ్బులు ఎటు పోయినయి? రెండవది విద్యార్థులకు చెల్లించాల్సిన 7,800 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు, అవి ఎందుకు ఇవ్వలేకపోయారనేది నాకు తెలియాలి. అదే విధంగా గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు ఎందుకు ఇవ్వలేకపోయారనేది నాకు తెలియాలి. ఇజిఎస్ కింద వచ్చిన నిధులను ఎందుకు డైవర్షన్ చేశారనేది నాకు తెలియాలి. అటువంటి పనులు ఏ ప్రభుత్వం కూడా చేయొద్దని నేను చెబుతున్నాను. గత ప్రభుత్వం మంచి పరిపాలనను ప్రజలకు అందించినప్పటికీ ఇలాంటి కొన్ని తప్పులు చేయడం వలన వాళ్లు అధికారం కోల్పోయారు. అలాంటి తప్పులు ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని చేయొద్దని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సాంబశివరావు గారూ, దయచేసి కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, మా మాజీ మిత్రులు, ప్రస్తుత మిత్రులు, భవిష్యత్తు మిత్రులు నన్ను అసలు ఇప్పటివరకు సబ్జెక్టే మాట్లాడనివ్వలేదు. సింగరేణీ సంస్థకు సంబంధించి దాదాపు నలభై, యాభై వేల కోట్ల రూపాయలు డైవర్ట్ చేసి ఎక్కడెక్కడో ఉపయోగించారనేది సభ దృష్టికి తీసుకొస్తున్నాను ఇప్పుడు మేం కోరేదేమంటే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగు కార్మికుల వ్యవస్థ లేకుండా చేస్తామని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినందున దయచేసి దానిపైన ఆలోచన చేసి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. సింగరేణి సిఎండి గారితో మాట్లాడితే వేతనాలు పెరుగుతున్నాయి కాబట్టి అవుట్‌సోర్సింగు విధానాన్ని పెడుతున్నామని చెప్పినట్లుగా నాకు తెలిసింది. వేతనాలు పెరుగుతున్నాయని కోర్ మెటీరియల్‌ను తీయడానికి ఎప్పుడు కూడా ప్రైవేటు వాళ్లను పెట్టకూడదు. ఇవ్వాళ కేవలం లాభాల కోసం సింగరేణి సంస్థను ఆ విధంగా చేయకూడదు. సింగరేణిలో ఒకనాడు లక్షా ముప్పై వేల మంది కార్మికులు , తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు అరవై వేల మంది కార్మికులు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య ముప్పై వేల మందికే పడిపోయింది. మొత్తం సదరన్ స్టేట్స్‌లోనే ఏదైనా గొప్ప ప్రాజెక్టు ఉన్నదా అంటే మొదటగా మనం సింగరేణి అని చెప్పుకోవచ్చు. దానిని పరిరక్షించుకోవడానికి ఈ కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నాను.

అలాగే ఆశా వర్కర్స్, ఏఎన్ఎమ్, హమాలీలు మరియు ఆటో డ్రైవర్లు వంటి వాళ్ల బాధలు కూడా ఈ ప్రభుత్వం విని వాళ్లసమస్యలను పరిష్కరించాలి. నిరుద్యోగులకు సంబంధించి ఇవ్వాళ నోటిఫికేషన్ వస్తోంది, సంవత్సరం క్రితం ఇచ్చిన నోటిఫికేషన్ కాకుండా ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి

వాళ్లకు కూడా అవకాశమివ్వాలని నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిరుద్యోగ భృతికి సంబంధించి కూడా ఆలోచన చేసి ఉద్యోగాలు దొరకని వారికి కొంత సహాయం అందించాలని నేను కోరుతున్నాను. ఆగిపోయిన పెన్షన్‌లు, రేషన్ కార్డులను తక్షణం ప్రారంభించాలని నేను కోరుతున్నాను.

అలాగే వైద్యానికి సంబంధించి ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో డయాలసిస్ సెంటర్లు లేవు. కాబట్టి ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో డయాలసిస్ సెంటర్ ఉండే విధంగా ప్లాన్ చేయాలని కోరుతున్నాను. రైతుబంధుకు సంబంధించి కౌలు రైతులను కూడా ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. రైతులకు ఎలాంటి బెనిఫిట్స్ వస్తున్నాయో అవన్నీ కౌలు రైతులకు కూడా ఇవ్వాలి. అంతే కాకుండా ధరణి పోర్టల్‌లో అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఐటి హబ్ గాని లేదంటే ఒక ఇండస్ట్రియల్ పార్కు గాని ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. ఎందుకంటే హైదరాబాదు నగరంలో సెంట్రలైజ్డ్‌గా అభివృద్ధి జరుగుతున్నది, ఇది జిల్లాలకు కూడా కొంచెం ఎక్స్‌టెండ్ అయితే బాగుంటుంది. కాబట్టి డీ సెంట్రలైజ్డ్ డెవలప్‌మెంటు ఉంటే బాగుంటుంది కాబట్టి ఆ రకమైన చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను.

ఉద్యోగులకు ఏ విధంగా నెలసరి పెన్షన్ వస్తున్నదో అదేవిధంగా అసంఘటిత రంగంలో పని చేసే వారికి నెలసరి పెన్షన్ ఇవ్వడానికి సిస్టం ఒకటి ఉన్నది. మాకు అవకాశమిస్తే ఒకసారి మీరు, మేము కలిసి కూర్చొని ప్రతి అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరికి కూడా రెండువేల రూపాయలు, మూడువేల రూపాయల పెన్షన్ కాకుండా వాళ్ల పనికి తగిన పెన్షన్ వచ్చే పద్ధతుల్లో ప్లాన్ చేసుకుంటే చరిత్రలో మిగిలిపోతారని భావిస్తున్నాను.

చివరగా, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి .. దక్షిణ తెలంగాణ పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. అందులో భాగంగా మా ఖమ్మం జిల్లాకు సంబంధించి సీతారామ ప్రాజెక్టు. దానికి 2005లో అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు మనం 2023లో ఉన్నాము. పద్దెనిమిది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికి కూడా అది పూర్తి అయ్యేటట్లు కనబడటం లేదు. ఈ మధ్య కాలంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు, భట్టిగారు, శ్రీధర్‌బాబు గారు, శ్రీనివాస్‌రెడ్డి గారు, రాజగోపాల్‌రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు అందరు కలిసి సమీక్ష ఏర్పాటు చేయగా నేను కూడా ఆ సమీక్షా సమావేశానికి వెళ్లాను. దాంట్లో వారు చెప్పిందేమంటే ఒక్కొక్క ప్రాజెక్టుకు ఇంకా 24 మాసాల నుంచి 30 మాసాల సమయం పడుతుందని చెబుతున్నారు. అంటే ఇంకొక అయిదు సంవత్సరాలు అయినా అది పూర్తి కాదు. అందువల్ల మధ్యలో ఆగిపోయిన ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో దశలవారీగా వాటిని పూర్తి చేసుకుంటూ సాగునీరు అందిస్తే కొంతమేరకైనా ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే నెట్టెంపాడు, జూరాల, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులు కొద్దిగా ఖర్చు పెడితే పూర్తి అవుతాయి. కాబట్టి వాటిపైన కూడా శ్రద్ధ పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER :- Now, Tea Break for 15 minutes.

(Then the House adjourned at 3.00 P.M for Tea break)

3.40 సా. (THE HOUSE RE-ASSEMBLED AT 3.44 P.M., WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

MR.SPEAKER:- Discussion is over. Reply by the Hon'ble Chief Minister to the Motion of Thanks on the Address by Her Excellency the Governor.....

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి గారు, తీర్మానాన్ని బలపరిచిన శ్రీ వివేక్ వెంకట స్వామి గారు

మరియు ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ నుంచి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారు, భారతీయ జనతా పార్టీ తరఫున శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, ఎంఐఎమ్ పార్టీ తరఫున అక్బరుద్దీన్ ఓవైసీ గారు, భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున కూనంనేని సాంబశివరావు గారు మాట్లాడుతూ, వారి వారి అభిప్రాయాలను సభ ముందు పెట్టడం జరిగింది. అందుకు వీరందరికీ నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర మూడవ శాసన సభ సమావేశాలను ఒక మంచి సాంప్రదాయంతో, ఆదర్శవంతమైన పరిపాలన అందించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఈ శాసన సభ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నాడు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజలను ఏకోన్ముఖం చేసి ఉద్యమ స్ఫూర్తిని విద్యార్థులలో, నిరుద్యోగ యువకులలో, ఉద్యమకారులలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన కుటుంబాలకు స్ఫూర్తినిచ్చిన అందెశ్రీ గారి కవిత్వంతో ప్రారంభిస్తే తెలంగాణ ప్రజలందరికీ కూడా ఈ ఉద్యమ స్ఫూర్తితో పరిపాలన అందించాలనుకున్న కాంగ్రెస్ పార్టీ విధానాలు తెలుస్తాయని భావిస్తూ ..

"ఏందిరా ఏందిరా తెలంగాణం
ఎలా మూగబోయింది జనగానం
ఏందిరా ఏందిరా తెలంగాణం
యములపాలవుతోంది మాగాణం
రాష్ట్రం వస్తే కుక్కలా కాపలా ఉంటనంటివి
మక్కువతో పలికిన మాటలేమాయే

అధికారం వచ్చి అహంకారంతో పొంకనాలకు పోయి రంకెలేసుడేంది"

అందెశ్రీగారు తెలంగాణలో జరుగుతున్న పరిణామాల మీద ఒక స్పష్టమైన భాషను, భావాన్ని ఈ తెలంగాణ సమాజానికి ఇచ్చిండ్రు. ఈ రోజు వారి యొక్క ఆలోచనను ఈ శాసన సభ ద్వారా తెలంగాణ ప్రజలకు గుర్తు చేస్తూ ఈ శాసన సభలో జరుగుతున్న చర్చలు, తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలిచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని, మనం ఇక్కడ చర్చలు జరపడంగానీ, పార్టీ నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్న ఆలోచనతో, ఈ తెలంగాణ ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు. ఈ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుతో మొన్నటి వరకు ఉన్న పాలకులకు ప్రజల యొక్క ఆలోచన, ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి శాసన సభ ప్రతిపక్ష నాయకుడిగా ఇతరులకు ఎవరికైనా అవకాశం వస్తుందోమేనని నేను ఆశించాను, తెలంగాణ సమాజం కూడా ఆశించింది. కానీ,

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇవ్వాళ శాసన సభ ప్రతిపక్ష నాయకుడిగా శాసన సభ్యులందరూ కలిసి ఎన్నుకున్న తరువాత కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పును గౌరవించాలన్న ఆలోచన ఆ పక్షాన లేదు. రెండవది.. కనీసం శాసన సభలో ప్రసంగం అయినా ప్రజల యొక్క సమస్యలను ప్రస్తావించడానికైనా అనుభవజ్ఞులైన చాలా మంది శాసన సభ్యులు, గతంలో చాలా సంవత్సరాలుగా మంత్రులుగా పని చేసిన అనుభవం ఉండి, ఉప ముఖ్యమంత్రులుగా పని చేసిన అనుభవం ఉన్న వాళ్లైనా చర్చను ఒక మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పడానికి ప్రారంభిస్తారేమోనని మేము అనుకున్నాము. అయినా కూడా తెలంగాణ ప్రజల్ని నిరాశపరిచారు. ఇక్కడ కూడా ఆ కుటుంబానికి తప్ప అర్హులెవ్వరికీ అవకాశం లేదు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అర్హులకు ఇక్కడ స్థానమే లేదు అని చెప్పి చర్చను ప్రారంభించడం ద్వారా ఆ పార్టీ కుటుంబ పాలనకే పరిమితమవుతోంది. ప్రజాస్వామిక విలువలకు.....

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

3.50 సా. **శ్రీ డి. శ్రీధర్ బాబు :-** అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులను నేను రిక్వెస్ట్ చేస్తున్నదేమిటంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడే వారి ప్రసంగాన్ని మొదలు

పెట్టారు కాబట్టి ప్రతిపక్ష సభ్యులు కూడా ఓపికతో వినండి. మీనింగ్‌ఫుల్ డిబేటే జరిపిద్దాం, ఈ టీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇంకా మేం కూడా ప్రతిపక్షంలోనే ఉన్నామని అనుకుంటే ఇబ్బంది అవుతుంది. కాబట్టి దయచేసి ప్రతిపక్ష సభ్యులు సభా సమయాన్ని వృధా చేయొద్దని వారందరిని కోరుతున్నాను. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో కూడా రిప్లై ఇచ్చేది ఉన్నందున దయచేసి సభ్యులందరినీ సహకరించమని కోరుతున్నాను.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిః- అధ్యక్షా, ప్రజా జీవితంలో ఉన్నప్పుడు అడుగుతం, కడుగుతమని చెప్పి శ్రీశ్రీ గారు ఎప్పుడో చెప్పారు. ఈరోజు మా కుటుంబం, మా పార్టీ, మా ఇష్టం అనే నియంతృత్వ పోకడలను సూచిస్తుంది. ఎందుకంటే నిరంకుశత్వమనేది ఎక్కువ కాలం చెల్లదు, నిలబడదు. ప్రజలు నిటారుగా నిలబడి ఈ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చామని నిఖార్సైన తరువాత కూడా వాళ్లలో మార్పు రాలేదు కాబట్టి.....

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

గతంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీని మొన్న జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించకపోతే వారిని ప్రజలు బయటికి పంపిస్తారు కాబట్టి వాళ్లలో మార్పు రాకపోతే వాళ్లను ఎక్కడికి పంపించాలనేది ప్రజలకు తెలుసు గనుక నాకేం అభ్యంతరం లేదు, అది వారి పార్టీ ఇష్టం. అదే విధంగా ప్రగతి భవన్‌కు సంబంధించి అక్కడున్న ఇనుప కంచెలను పగులగొట్టి, గడీలను బద్దలు కొట్టి ప్రజలు అక్కడికొచ్చి ప్రజావాణి వినిపిస్తుంటే విని భరించలేని ఈ టీఆర్ఎస్ పార్టీ, ఈ కుటుంబం.. ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించే కాంగ్రెస్ పార్టీ ప్రగతి భవన్ గేట్ల ముందు ఉన్న ఇనుప కంచెలను బద్దలు కొట్టించింది. ప్రజలకు ప్రవేశమే లేదు, తెలంగాణ ప్రజల యొక్క చమట వాసన మేం చూడము, ఇది నిషేధిత ప్రాంతమని నిషేధించిన ఆ ప్రగతి భవన్ ముందున్న ఇనుప కంచెలను ఎల్బీ స్టేడియంలో మా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేస్తున్న ఒంటి గంటా నాలుగు నిమిషాలకు ఆ ఇనుప కంచెలను కూడా బద్దలు కొట్టి తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు ప్రవేశం కల్పించింది మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

ఈ ప్రధాన ప్రతిపక్షానికి గతాన్ని గుర్తు చేయదల్చుకున్నాను. ఆనాడు హోం మంత్రిగా ఉన్న మహమూద్ అలీ గారు ప్రగతి భవన్‌కు ముఖ్యమంత్రి గారిని కలవడానికి వెళితే, ఒక హోంగార్డు వచ్చి మీకు లోపలికి అనుమతి లేదు, మిమ్మల్ని లోపలికి రానివ్వమని చెప్పి వారిని అవమానించి హోం మంత్రిని వెనక్కి తిప్పి పంపించిన సంఘటన చరిత్ర పుటలలో నిక్షిప్తమై ఉన్నది. ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి/ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ గారు ముఖ్యమంత్రి గారిని కలవడానికి ప్రగతి భవన్‌కి వెళితే అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది మీకు లోపలికి ప్రవేశం లేదు, మిమ్మల్ని నిషేధించాము, నీకు ఆ అర్హత లేదు, మీకు ఆ స్థాయి లేదు అని వారిని ఆ ప్రగతి భవన్‌లోకి ప్రవేశం లేదని, తన సహచర మంత్రిని అవమానించిన సంగతిని ఆ మంత్రే స్వయంగా కన్నీళ్లు పెట్టి వారి ఆవేదనను, దుఃఖాన్ని లోపల అదిమిపెట్టుకున్న విషయాన్ని వివరించినప్పుడు తెలంగాణ సమాజమంతా దీనిని గమనించింది. ఇదే కాదు, ప్రజా యుద్ధ నౌక గద్దరన్న 50 సంవత్సరాలు సుదీర్ఘంగా ఈ తెలంగాణ ప్రజల పక్షాన గళం విప్పి, గజ్జ కట్టి భుజాన గొంగళి వేసుకొని తండాలలో, గూడాలలో,మారుమూల పల్లెల్లో ఈ దేశంలోనే వంద కోట్ల ప్రజలను ప్రభావితం చేయగల్గిన గద్దరన్న ఆనాటి ముఖ్యమంత్రి గారిని కలవడానికి ప్రగతి భవన్ గేట్ల ముందు ఎర్రటెండలో మండుతుంటే, అక్కడ గంటలకొద్ది నిలబడితే ఈ తెలంగాణ యుద్ధ నౌక ఈ తెలంగాణ పోరాటానికి తెలంగాణ ప్రజల యొక్క ఆత్మ గౌరవమైన గద్దరన్నకే ప్రవేశం లేని ప్రగతి భవన్‌లో మా ప్రభుత్వం ఆ గేట్లను బద్దలు కొట్టడం జరిగింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఎప్పుడు కలవాలన్నా, ఎక్కడికి వెళ్లాలన్నా వీలుగా ఉండటానికే ఆ ప్రగతి భవన్ ఇనుప కంచెలను బద్దలు కొట్టించిన ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం, ప్రజా

ప్రభుత్వం. కాబట్టి ఆనాడు ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకు ప్రవేశం లేదు, ముఖ్యమంత్రిని కలవాలంటే తెలంగాణను సాధించిన, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన గద్దరన్నకు ప్రవేశం లేదు. కానీ ఈనాడు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనారిటీలు, మహిళలు ఎవరైనా అక్కడికి వెళ్లి మాకు ఈ సమస్య ఉన్నదని అంటే మా ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉన్నదని ఈ తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన ప్రజా ప్రభుత్వం, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఈరోజు అధికారంలో ఉన్నది. నిజంగానే ఈ ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో పోవాలని అనుకుంటే, నిర్బంధాలతో పరిపాలన సాగించాలని అనుకుంటే ఇక్కడ అంతసేపు వారు ఎవరు మాట్లాడినా సంయమనంతో ఇక్కడ వింటూ కూర్చునేవాళ్లం కాదు.

2014లో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన చర్చలలో మేమందరం సభ్యులుగా సభలో మాట్లాడినప్పుడు గత ప్రభుత్వం మార్షల్స్‌ను పెట్టి గొర్రెలను ఈడ్చినట్లు ఈడ్చి బజారున పడేసి ప్రజాస్వామ్యాన్ని ఇక్కడనే ఖూనీ చేసిన వాళ్లు ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్నారు. వాళ్ల మాదిరిగా మేం కాదు. ఇదే కాదు, గవర్నర్ గారి ప్రసంగంలో ఆనాడు ప్రజలకు వాళ్లు ఇచ్చిన హామీలు మా మంత్రివర్గం తీర్మానం ద్వారా గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టలేదని, పెడితే బాగుంటుందని, చర్చించడానికి నిలబడ్డ ఆనాటి నా సహచర శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారిని, సంపత్ కుమార్ గార్ల యొక్క శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసి నిరంకుశ, నియంతృత్వ పోకడలతో నిర్ణయాలు తీసుకున్నవాళ్లు. శాసనసభలో గవర్నర్ రంగరాజన్ గారు ఇక్కడ ఉన్నప్పుడు ఆనాడు శాసనసభ్యులు చేసిన గందరగోళంలో కనీసం పది శాతమైనా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, సంపత్ కుమార్ గారు చెయ్యలేదు. వారు కూర్చున్న సీట్ల నుంచే లేచి నిలబడి నిరసన తెలిపినందుకు నిరంకుశత్వంగా ఇద్దరి శాసనసభ్యుల సభ్యత్వాలను రద్దు చేసిన చీకటి రోజులు ఇక్కడే జరిగాయి. ఈ సంఘటనలను చరిత్ర మర్చిపోదు. ఈ సంఘటన తెలంగాణ శాసనసభ చరిత్రలో శాశ్వతంగా ఉంటుందనే విషయాన్ని కూడా మా మిత్రులకు నేను గుర్తు చేయదల్చుకున్నాను.

4.00 సా. అధ్యక్షా, ఈరోజు ఎన్నికల సమయంలో మేము ఏమేమి హామీలిచ్చామో, ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే మొట్టమొదటి మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి అందులో ఆరు గ్యారంటీలకు మంత్రివర్గంలో చట్టబద్ధత కల్పించి.....

శ్రీ కె. తారక రామారావు :- (మైకు లేకుండా) ఎక్కడ అది...

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, మేనేజ్‌మెంట్ కోటాలో వస్తే ఇదే సమస్య. అధ్యక్షా, మేనేజ్‌మెంట్ కోటాలో వస్తే ఈ ప్రాబ్లమ్స్ ఉంటాయి. మేనేజ్‌మెంట్ కోటాలో వస్తే ఈ ప్రాబ్లమ్ ఉంటుంది.

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, మంత్రివర్గంలో పాలసీలను ఆమోదించుకొని చట్టసభలో చట్టాలు చేస్తారు, మంత్రివర్గంలో చట్టాలు చేయరు. చట్టాలు ఎక్కడ చేస్తారు? శాసనసభలో చేస్తారు. కాబట్టి, మంత్రివర్గంలో తీసుకున్న విధాన నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించి చట్టం చేసేదే ఈ శాసనసభ. అందుకే రాబోయే పని దినాలలో మేము ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ఏ రకంగా చట్టం చేయాలో ఈ సభలోనే చట్టాన్ని ప్రవేశపెట్టి, మేమే నాలుగు గోడల మధ్య మా మంత్రివర్గమే కాదు, ప్రతిపక్షంలో ఉన్న వాళ్లను, మా సహచర పక్షంగా ఉన్న సిపిఐని, సమస్యలను పరిష్కరించడంలో సహకరించే ఎంఐఎం సూచనలు కూడా తీసుకొని పరిపాలన నిర్ణయాలను ఏ విధంగా చేయాలో చట్టబద్ధత కల్పించే చట్టాన్ని ఈ సభ ద్వారా చేస్తాం. ఇందులో ఉన్న తేడాను మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన వారు గమనించాలని కోరుతున్నాను.

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అదేవిధంగా ఉద్యమాలు చేసి ప్రభుత్వంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపామని చెప్పారు కదా. ఉద్యమాల నుండి వచ్చిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, ఉద్యమ సందర్భంగా, ఉద్యమం కోసం ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రయత్నం చేసి, కృషిచేసి అమరులైన కుటుంబాలకు తొమ్మిదిన్నర సంవత్సరాల్లో, ఇప్పుడు వారు ఎవరినైతే ప్రస్తావించారో, యాదిరెడ్డి కావచ్చు, శ్రీకాంతాచారి కావచ్చు, ఇశాన్ రెడ్డి కావచ్చు, కానిస్టేబుల్ కిష్టయ్య కావచ్చు, యాదయ్య కావచ్చు, ఇలా వందలాది మంది బిడ్డలకు చెందిన వాళ్ల కుటుంబ సభ్యులను ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఏ ఒక్క రోజైనా ప్రగతి భవన్‌కు ఆహ్వానించి మీ కుటుంబం, మీ బిడ్డల త్యాగాలతో తెలంగాణ సాధించాం, ఈ తెలంగాణలో అత్యున్నతమైన గౌరవం, మర్యాద మీకు ఉంటుంది. మీరు నా కుటుంబ సభ్యుల కంటే ఎక్కువ, నీ కుటుంబంలో నీ బిడ్డను కోల్పోయావు, నీ కుటుంబానికి నేను పెద్ద కొడుకుని అవుతానని చెప్పి ఆనాటి ముఖ్యమంత్రి బుక్కెడు బువ్వ శంకరమ్మకు పెట్టాడా? యాదయ్య కుటుంబానికి పెట్టాడా? యాదిరెడ్డి కుటుంబానికి పెట్టాడా? కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి పెట్టాడా? వారి గురించి పట్టించుకోలేదు. కానీ, ఈ కుటుంబంలో ఉన్న వారిలో కొడుకుకు మంత్రి పదవి ఇచ్చాడు, అల్లుడికి మంత్రి పదవి ఇచ్చాడు, కన్న కూతురు ఓడిపోతే, ప్రజలు తిరస్కరిస్తే వెంబడే శాసన పరిషత్తు పదవి ఇచ్చాడు. సొంత కుటుంబ సభ్యుల మీద ఇంత పేగు బంధం ఉంది అని, ఇంత అవ్యాజ్యమైన ప్రేమను ప్రకటించినప్పుడు, తెలంగాణ ఉద్యమకారులు ఆలోచిస్తూ ఏందీ ఇది, ఈ తెలంగాణ మా త్యాగాల పునాదుల మీద ఏర్పడింది కదా, మాకు కనీస గౌరవ మర్యాద లేదా? పార్టీ ఫిరాయించినోళ్లు కండువ మార్వంగానే మంత్రులను చేసిన వారు, తెలంగాణ కోసం త్యాగం చేసిన వాళ్లకు కనీసం ఆ సభలో అయినా, ఈ సభలో అయినా, రాజ్య సభలో అయినా ఏదైనా ఇచ్చారా?

కోనా సమయంలో బ్లాక్ మార్కెట్‌లో కోనా మందు రెండు వేల రూపాయలు ఉన్న దానిని, యాభై వేల రూపాయలకు అమ్ముకొని రూ.424కోట్ల నల్లధనం ఒకే దగ్గర దొరికినోళ్లకు రాజ్యసభ సీటును అమ్ముకొన్న చరిత్ర వారిది. అట్లాంటోళ్లను వారు రాజ్యసభ సభ్యులుగా చేసి ఈరోజు వచ్చి వారు మా టికెట్ల గురించి మాట్లాడుడు! అంటే ఈరోజు ఎలాంటి వారికి టికెట్లు ఇచ్చారు, ఎవర్ని కుటుంబ సభ్యులుగా వారు చూశారో ఒకసారి ఆలోచన చేయాలి అధ్యక్షా.

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అదేవిధంగా ఆనాడు నళిని అనే తెలంగాణ ఉద్యమకారురాలు డిఎస్‌పిగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం డిఎస్‌పి ఉద్యోగానికి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఆ నళినిని పిలిచి ఈ రాష్ట్రం కోసం, తెలంగాణ సాధన కోసం, గ్రూప్ వన్ అధికారిగా ఉండి నీ డిఎస్‌పి ఉద్యోగానికి రాజీనామా చేశావు. ఈ తెలంగాణ రాష్ట్రంలో సగౌరవంగా నీ ఉద్యోగాన్ని నీకు ఇస్తున్నాం, మళ్లీ తిరిగి ఉద్యోగాన్ని చేపట్టమని ఈ ప్రభుత్వం మాట్లాడిందా అధ్యక్షా? తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన నళినికి మాత్రం ఎలాంటి న్యాయం జరగలేదు. నిజమాబాద్ ప్రజలు కూతురిని ఎంపిగా ఓడగొడితే, వెంబడే శాసన పరిషత్తు పదవి ఇచ్చి తన కుటుంబాన్ని కాపాడుకున్న పార్టీ ఆ పార్టీ అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అనే నినాదాలు)

ఆ విషయాన్ని ప్రక్కన పెడితే, తెలంగాణ ఉద్యమంలో లక్షలాదిమంది విద్యార్థులు, ఉద్యమకారుల మీద కేసులు

చూసుకుంటే, వారిమీద నమోదైన కేసులు, పది సంవత్సరాలైనా ఇప్పటి వరకు కూడా, ఆ తెలంగాణ ఉద్యమకారుల పైన నమోదైన కేసులు తొలగించాలన్న ఆలోచన ఎప్పుడైనా చేశారా అధ్యక్షా? నేను ఈరోజు మీద్వారా తెలంగాణ ప్రజలకు చెప్పదలచుకున్నది ఏమంటే, జూన్ 2, 2014 నాటికి అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు వరకు గౌరవనీయులైన మాజీ ముఖ్యమంత్రులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు, వారి కుటుంబ సభ్యుల మీద ఉన్న ఉద్యమ కేసులు ఎన్ని? తెలంగాణలోని లక్షలాది విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, ఉద్యమకారుల మీద ఉన్న కేసులు ఎన్ని? ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, వారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాళ్ల మీద తీసివేసిన కేసులెన్ని? తీసుకున్న ప్రత్యేక కార్యాచరణ ఏమిటి? తెలంగాణ బిడ్డల మీద ఉన్న ఉద్యమ కేసులను తొలగించినవి ఎన్ని? వాటిమీద ఎప్పుడైనా ఆనాటి ముఖ్యమంత్రి గారు సమీక్ష చేసి ఈ కేసులు వాళ్లమీద ఉంటే భవిష్యత్తులో వారి ఉద్యోగాలకు ఇబ్బంది అవుతుంది, లేదా తెలంగాణ రాష్ట్ర సాధనలో వాళ్ల మీద పెట్టిన కేసులను తొలగించాలని ఏరోజైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సమీక్షించి, ఈ శాసనసభలో చర్చించి, అవసరమైతే ఈ శాసనసభ ఏకగ్రీవంగా నిర్ణయం చేసి ఉంటే ఏవిధంగా ముందుకు వెళ్తుండేనో ఈరోజు మనం చర్చించుకునే వారిమి.

శ్రీ టి హరీష్ రావు (మైకు లేకుండా) :- సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, I am not yielding, ఈరోజు వాళ్లకు ఒక నీతి, వీరికి ఒక నీతి ఏమిటి అధ్యక్షా. అదేవిధంగా పదే, పదే మాది ఉద్యమ పార్టీ అని చెప్పుకునే పార్టీ వారిది, ఉద్యమాల నుండే మేము ఎదిగినమని చెప్పుకునే పార్టీ, ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పుకునే పార్టీ వారిది. ఉద్యమాలకు వేదికైన ధర్నా చౌక్‌ను తొలగించి, ఈరోజు తెలంగాణలో నిర్బంధాలే కొనసాగుతాయి, నిర్బంధాల మధ్యనే తెలంగాణ పరిపాలన సాగుతుందని ధర్నా చౌక్‌ను ఎత్తివేశారు కదా అధ్యక్షా.

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

తెలంగాణ ప్రజలకు ఏ ఆదర్శాన్ని చెప్పదలచుకున్నారు? తెలంగాణ ప్రజలు ధర్నా చేసుకోవడానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ ధర్నా చౌక్ ఏర్పాటు చేస్తే ఈరోజు ఆ ధర్నాచౌక్‌ను ఎత్తివేసిన దుర్నీతి ఆ పార్టీది. కాబట్టి, ఈరోజు మేము ధర్నా చౌక్‌ను పునరుద్ధరిస్తే, ప్రజల పక్షాన ధర్నా చౌక్‌ను పునరుద్ధరించి ప్రజలకు హక్కులు ఇవ్వదలచుకుంటే అభినందించాల్సింది పోయింది. అదేవిధంగా నేను ఒక సూచన చేస్తున్నాను. ఈరోజు ఈ ప్రజా హక్కుల కోసం, ప్రజల యొక్క అభివృద్ధి కోసం ధర్నాచౌక్‌ను మళ్లీ తిరిగి ప్రారంభించాం.

ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టాలంటే ఇక్కడ అడ్డుకోవడం కాదు. ఇక్కడ ప్రజలకు చేయదలచుకున్న మంచిపై చర్చ జరగకుండా ఇక్కడ అడ్డుపడడం కాదు. కల్వకుంట్ల తారక రామారావు గారు మేము ఓపెన్ చేసిన ధర్నా చౌక్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తే తెలంగాణ సమాజానికి కూడా ఒక మంచి సందేశాన్ని ఇచ్చినట్లు ఉంటుంది.

4.10 సా. అందుకే వాళ్ళని అక్కడ ధర్నా చేసుకోమని చెపుతున్నాము. అదేవిధంగా ఈరోజు చాలా మంది మిత్రులు, పాపం వాళ్ళు అక్కడ ఉన్నారని నిల్చోని మాట్లాడుతున్నారు కానీ వారేం మాట్లాడారు అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- కొంచెం కోఆపరేట్ చేయండి ప్లీజ్. లీడర్ ఆఫ్ ద హౌస్ మాట్లాడేటప్పుడు ..

శ్రీ కె.తారక రామారావు :- స్పీకర్ సార్, మీరు మా రెస్క్యూకి రావాలి. స్పీకర్ సార్..

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- సార్, చాలా మంది కొత్తగా ఎన్నికైన సభ్యులు నన్ను కలిసి.. అన్నా! ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మాకు స్వేచ్ఛ వచ్చింది. మేము స్వేచ్ఛగా మా ఫోన్లలో మాట్లాడుకోగలుగుతున్నాము. అంతకు ముందు ప్రభుత్వంలో మేము ఫేస్‌టైంలోనో ఇతర యాప్స్‌లల్లో మాట్లాడుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఈరోజు వాళ్ళు మాకు స్వేచ్ఛ వచ్చిందని చెపుతున్నారు. కాబట్టి వారు ఈ విషయాలను అన్నిటినీ పరిగణనలోనికి తీసుకుంటే వాళ్లకి ఏమి జరిగిందో, మార్పు ఏమి వచ్చిందో కూడా వారికి అర్థం అవుతుంది.

(అంతరాయం)

రైతుల గురించి, పదేపదే గత రాష్ట్రప్రభుత్వం.. రైతు ప్రభుత్వం, రైతును రాజును చేస్తామని మాట్లాడుతుంటది. ఈరోజు నేను కొన్ని వాస్తవిక విషయాలను మీ ముందుకు తీసుకురాదలచుకున్నాను. అధ్యక్షా, రాష్ట్రంలో రైతుల ఆదాయం పెరిగింది, రైతుల ఆత్మహత్యలు, వలసలు తగ్గాయి, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తున్నాము, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా కోటి ఎకరాలకు నీళ్ళు ఇచ్చామని పదేపదే ఆనాటి ప్రభుత్వం ఈనాటి వరకు ఒకే అంశాన్ని ప్రస్తావిస్తున్నది. ఈరోజు దేశంలో ఉన్న రాష్ట్రాలలో రైతుల ఆదాయం గురించి మనం చర్చించినపుడు రైతు ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలో ఉన్న రాష్ట్రాలలో 25వ స్థానంలో ఉంది. ఇది నేను చెప్పడం లేదు. రాజ్య సభలో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రైతుల యొక్క ఆదాయాన్ని లెక్కించినపుడు తెలంగాణ రాష్ట్రంలో ఉండే రైతు యొక్క ఆదాయం 9,403 రూపాయలు. ఇది దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో 25వ స్థానం. అత్యధికంగా రైతు ఆదాయం ఉన్న రాష్ట్రం మేఘాలయ. ఆదాయం 29,349 రూపాయలు. అంటే రైతు ఆదాయంలో 25వ స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని ఆనాటి పాలకులు .. ఈ రాష్ట్రంలో రైతులు బాగున్నారు, బాగుపడ్డారు అని ఏ రకంగా చెపుతారో ఈరోజు వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. వాళ్ళు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఎన్.సి.ఆర్.బి లెక్కల ప్రకారం రైతు ఆత్మహత్యలలో ఈ పది సంవత్సరాలలో దేశంలోనే మొదటి లేదా రెండవ స్థానాల్లో తెలంగాణ రాష్ట్రం ఉంది. దాదాపు 8000 వేలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎన్.సి.ఆర్.బి లెక్కలు చెపుతున్నాయి. రాష్ట్రప్రభుత్వమే రైతు బీమా పథకం తెచ్చామని గొప్పగా చెప్పుకున్నారు. అధ్యక్షా, రైతు బీమా పథకంలో ..

(అంతరాయం)

నేను చెప్పకముందే ఎందుకు లేస్తున్నారు. ఎందుకు ఆ ఉలికిపాటు? రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు బీమా పథకానికి సంబంధించిన నివేదిక – 2018 ఆగస్టు నెలలో ప్రారంభించిన రైతు బీమా పథకంలో అర్హులెవరో తెలుసా అధ్యక్షా. 18 సంవత్సరాలు నిండిన వాళ్ళు 60 సంవత్సరాలు లోపు ఉన్నవారు. ఎంతమంది రైతులు చచ్చిపోయారో తెలుసా అధ్యక్షా, నెంబర్ ఆఫ్ డెత్స్ 1,21,965. 2018 నుంచి 2023 ఆగస్టు నెల వరకు 1,21,000 మంది రైతులు చనిపోయారు. ఏ వయస్సు ఉన్న వాళ్ళు 18 సంవత్సరాలు పైబడిన వాళ్ళు 60 సంవత్సరాలు లోపు ఉన్న వాళ్ళు. అంటే

ఇవి గత ప్రభుత్వం చేసిన హత్యలు కావా అని నేనడుగుతున్నాను. ఇదా రైతు ప్రభుత్వం? 8000 పై చిలుకు రైతు ఆత్మహత్యలు జరిగాయని ఎన్.సి.ఆర్.బి నివేదిక

(అంతరాయం)

ఈ రకమైన ప్రభుత్వం రైతు ప్రభుత్వమా? గత ప్రభుత్వ హయాములో లక్షల మంది చనిపోతుంటే .. రైతు ఎందుకు చనిపోతాడు అధ్యక్షా, రైతు బ్రతికి ఉండటానికి ప్రభుత్వం సహకరించాలి. రైతు బ్రతికి ఉండటానికి ఏ రకంగా ఆదుకోవాలో ప్రణాళికలుండాలి. రైతు వేసిన విత్తనాలకు ఎరువులకు, పంటకు రైతు బీమా పథకం పెడితే, అకాల వర్షాలతో, కరువు కాటకాలతో, చీడ పురుగులతోనో పంట నష్టం జరిగితే రైతు పెట్టిన పెట్టుబడి తెచ్చిన అప్పులు కట్టుకోవడానికి రైతు బీమా పథకం ఉండి, ఆ నష్టపోయిన పంటకు రైతు పంటల బీమా పథకాన్ని పెట్టి ఉంటే రైతులు చచ్చిపోయి ఉండేవాళ్ళు కాదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుని ఉండేవాళ్ళు కాదు. కానీ ఆనాటి ప్రభుత్వంలో రైతుకు రాష్ట్రప్రభుత్వం నుంచి సహాయం అందాలంటే రైతు చనిపోతే తప్ప ఐదు లక్షల రూపాయలు ఇవ్వమని రైతు చావుకు ఐదులక్షలు వెలకట్టిన గత ప్రభుత్వంలో ఉన్నవాళ్లు సిగ్గులేకుండా ఇంకా మాట్లాడుతుందంటే ఏమి అర్థం చేసుకోవాలి?

(అంతరాయం)

అధ్యక్షా, ఎప్పుడైనా రైతు పెట్టుబడికి రాష్ట్ర ప్రభుత్వం భరోసానివ్వాలి. రైతు పంటలకు బీమా పథకం ఉండాలి. రైతు బ్రతకడానికి ప్రభుత్వం నుంచి హామీ ఉండాలి తప్ప చనిపోయిన తరువాత ఏమి ఇచ్చినా ఆ కుటుంబంలో చనిపోయిన వ్యక్తి తిరిగి వస్తాడా అని నేను అడుగుతున్నాను. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు పసుపు పోయింది, చెరకు పోయింది, కందులు పోయాయి, మిరప పోయింది పత్తిపోయింది, సోయాబీన్ పోయింది. తెలంగాణ రాష్ట్రంలో భూమి యొక్క నైసర్గిక స్వరూపం ప్రకారం ఎన్నో రకాల ప్రత్యామ్నాయమైన పంటలు పండించడానికి సారవంతమైన భూములు ఉన్నాయి. ఈ సారవంతమైన భూములల్లో వివిధ రకాల పంటలు పండించడానికి అవకాశం ఉన్నా ప్రభుత్వ సహకారం లేకపోవడం వల్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఈరోజు చెరకు, సోయాబీన్, మొక్కజొన్న, పసుపు ఇలాంటి పంటలన్నీ పోయి కేవలం వరి పండించే పరిస్థితి వచ్చింది.

ఒకనాడు కేసీఆర్ వరి పంట అద్భుతం అన్నాడు, చివరికి వడ్లు కొనుగోలు చేయక, కొనుగోలు కేంద్రాలు తెరవక కల్లాల మీద రైతులు చచ్చిపోతుంటే రైతులను ఆదుకోమని ప్రతిపక్షాలుగా మేమందరం .. ముఖ్యంగా మా మిత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, మేము కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ కల్లాల్లోకి కాంగ్రెస్ అని, వరి దీక్ష అని, రైతులను ఆదుకోమని ప్రభుత్వం మీద ఒత్తిడితీసుకువచ్చి ఈప్రభుత్వం మెడలు వంచడానికి ప్రయత్నం చేసినపుడు ముఖ్యమంత్రిగారు ఆనాడు ఏమన్నారు? వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అన్నారు. ఈరోజు అక్కడ కూర్చున్న వాళ్ళను నేను మీద్వారా అడుగుతున్నాను. ఆనాడు చెరకు, పత్తి, మిర్చి, పసుపు, కందులు, మినుములు పండించకుండా, ఆ రైతులకు సహకారం అందించకుండా ఆ రైతులందరినీ వరి పండించడానికి మళ్ళించి వరి పండించినపుడు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని చెప్పిన ఈ ప్రభుత్వం, ఈ పార్టీ ఈ నాయకుడు రైతులందరినీ వరి వేసుకోవద్దని చెప్పి ఈ ప్రబుద్ధుడు మాత్రం ఫామ్ హౌస్‌లో 150 ఎకరాలల్లో వరి పండించాడు అధ్యక్షా. ఆ వివరాలు అన్నిటినీ బయట పెట్టి ప్రజలకు ప్రత్యక్షంగా చూపించడానికి అక్కడకు వెళితే

పోలీసులను పెట్టి నిర్భంధించి అరెస్టులు చేయించారు. అది వాళ్ళ నిర్బంధ, నిరంకుశ పాలన. వాళ్ళు రైతులందరినీ వరి వేసుకోవద్దు, వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని చెప్పి వాళ్ళ ఫామ్ లో మాత్రం 150 ఎకరాలల్లో వరి పండించడం ద్వారా ఈ తెలంగాణ రైతాంగానికి గత ప్రభుత్వం ఏ సందేశాన్ని ఇవ్వదలచుకున్నది? ఈరోజు ఏమొహం పెట్టుకుని ఇక్కడకు వచ్చి కొత్తగా వచ్చిన మా ప్రభుత్వాన్ని ఏమీ చేయలేదని అప్పుడే నిలదీస్తున్నారో మీరొక్క సారి ఆలోచన చేయాలి అధ్యక్షా.

కేంద్ర ప్రభుత్వం ఆ నాడు కనీస మద్దతు ధర వరికి రూ.1960/- ఉన్నప్పుడు రైతుల నుంచి దళారులు కావచ్చు, మిల్లర్లు కావచ్చు లేకపోతే ప్రభుత్వంలో ఉన్న పెద్దల యొక్క కుమ్మక్కుతో రూ.1400/-లకు 1500/- లకే క్వింటాళు కొంటున్నప్పుడు ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ క్రింద, పి.డి యాక్టు పెట్టి బొక్కలో వేయాల్సిన దళారులను, వాళ్ల అంటకాగి రూ.1400/- రూ.1500/-లకు వరి అమ్ముకుంటున్న రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే నాటి ప్రభుత్వం ఆనాడు ఏమి చేసిందో మీరు ఆలోచన చేయండి అధ్యక్షా.

4.20 సా. క్వింటాలుకి పది కిలోల చొప్పున తరుగు, తాలు తీశారు అధ్యక్షా. ఈ విధంగా దళారులు రైతులను దోచుకున్నారు. పేద రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర రాలేదు. కాని ఫాం హౌస్‌లో పండించిన వడ్లకు క్వింటాలుకు రూ.4250 వరకు వాళ్లు అమ్మినారా, లేదా? అక్కడ ఫాం హౌస్‌లో పండించిన వడ్లు బంగారమా? ఎవరిచ్చారో లెక్కలు చెప్పమంటే చెబుతా. ఎవరిచ్చారో, వారికి కలిగిన లబ్ధి ఏమిటో మీరు విచారణకు సిద్ధంగా ఉంటే , ఇవ్వాళ నేను విచారణకు ఆదేశిస్తా అధ్యక్షా. మీరు ఫాం హౌస్‌లో పండించిన వడ్లు రూ.4250కి ప్రైవేటు కంపెనీల మెడ మీద కత్తి పెట్టి మీరు మీ వడ్లు తాలు, తౌడుతో పండించిన వాటికేమో రూ.4250 చొప్పున గిట్టుబాటు ధర ఇస్తారా, నా తెలంగాణ రైతాంగం కష్టపడి పండించిన పంటకు మాత్రం రూ.1400, 1500 ఇస్తారా? ఇదేనా మీరు రైతులకిచ్చే సందేశం అని నేను అడుగుతున్నాను. ఇదేనా మీరు రైతుల్ని ఆదుకున్నది? ఇందుకేనా మీరు రైతుని రాజుని చేశామని చెబుతున్నది?

(అంతరాయం)

అదే విధంగా అధ్యక్షా, ఒకవేళ బిఆర్ఎస్ పార్టీ వాళ్లు తమ ఫాంహౌస్‌లో పండించిన వడ్లని రూ.4250కి అమ్మలేదు అని అంటే నేను విచారణకు ఆదేశిస్తా, వాళ్లు ఒప్పుకుంటారేమో అడగండి అధ్యక్షా. అలాగే విద్యుత్తు వినియోగం గురించి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం సాధించిందని పదేపదే వాళ్ల ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ వచ్చింది. చెప్పేటోడు చెవిటోడైనా, వినేటోడికి ఇంతనైనా ఉండాలని వాళ్లు ఎంతైనా చెప్పొచ్చు. విద్యుత్తు తలసరి వినియోగంలో తెలంగాణకి మొదటి స్థానం లేదు అధ్యక్షా. పచ్చి అబద్ధాలు చెప్పి, బతకాలని చూస్తున్నారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన పార్టీ, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన పార్టీ, అబద్ధాల పునాదుల మీదనే అధికారంలోకి వచ్చిన పార్టీ ఈరోజు ప్రతిపక్షంలో కూడా మళ్లీ అబద్ధాలనే నమ్ముకుని, అబద్ధాల ప్రాతిపదికనే ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు అధ్యక్షా. వాస్తవంగా కేంద్ర విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలోని Central Electricity Authority వారి వార్షిక నివేదిక - 2023 ప్రకారం తెలంగాణ రాష్ట్రం తలసరి విద్యుత్తు వినియోగంలో పదవ స్థానంలో ఉంది. మొదటి స్థానానికి, పదవ స్థానానికి ఎంత తేడా ఉంది అధ్యక్షా? మొట్టమొదటి స్థానంలో దాద్రానగర్ అండ్ హవేలి 12,250 యూనిట్ల విద్యుత్తు తలసరి వినియోగంతో మొదటి స్థానంలో ఉంటే, డయ్యూ డామన్ 5914 యూనిట్ల తలసరి

విద్యుత్తు వినియోగంతో రెండవ స్థానంలో ఉంది. రాష్ట్రాలను తీసుకుంటే గోవా, పంజాబ్, ఒడిషా, గుజరాత్, ఛత్తీస్‌ఘడ్, హర్యానా, పుదుచ్చేరి తరువాత తెలంగాణ రాష్ట్రం ఉంది అధ్యక్షా. తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో లేదు, వాళ్లు అబద్ధాలు చెప్పినట్లుగా. తలసరి విద్యుత్తు వినియోగంలో పదవ స్థానంలో ఉంది. ఇప్పటికైనా అబద్ధాలు చెప్పడం మానాల్సిందిగా ఆ పక్ష సభ్యులకి చెబుతున్నా.

అదే విధంగా వాళ్లు మేము నీళ్లిచ్చాం, నీళ్లిచ్చాం అని చెప్పుకుంటున్నారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తే కాలువల ద్వారా నీళ్లు పారితే ఎక్కడైనా పంపుసెట్లు పెరుగుతాయా అధ్యక్షా, మీరు చెప్పండి?కాలువల ద్వారా మన పొలాలకి నీళ్లు రాష్ట్ర ప్రభుత్వం అందించి ఉంటే, కోటి ఎకరాలకి కాలువల ద్వారా నీళ్లు వచ్చి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు దాదాపుగా, వారి లెక్కల ప్రకారం 19 లక్షల పంపు సెట్లతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, ఇవ్వాళ 29 లక్షల పంపు సెట్లకి తెలంగాణ పెరిగిందంటే, కాలువల ద్వారా నీళ్లిచ్చినము, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినము, కాళేశ్వరంతో కోటి ఎకరాలకు నీళ్లిచ్చినము అని వాళ్లు చెబుతున్న, కల్పిస్తున్న ప్రచారము శుద్ధ అబద్ధమన్న సంగతి మీ ద్వారా ఈరోజు తెలంగాణ ప్రజలకు చెప్పదలచుకున్నా అధ్యక్షా. మీరు ఎక్కడినుండి వచ్చారో, నేను ఎక్కడినుండైతే వచ్చానో మన కొడంగల్,తాండూర్, వికారాబాద్, పరిగి, చేవెళ్ల వరకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తిచేసి, మన ప్రాంతానికి చివరి ఎకరానికి నీళ్లు ఇచ్చి ఉంటే, బోరు మోటర్ల మీద, కాలిపోయే మోటర్ల మీద, పేలిపోయే ట్రాన్‌ఫార్మర్ల మీద ఈ ప్రభుత్వం చెప్పే అబద్ధాల మీద మన ప్రాంత ప్రజలు బ్రతకాల్సిన అవసరం ఉండెనా అధ్యక్షా?

ఆనాడు కృష్ణానది జలాలు, గోదావరి నది జలాల మీద చర్చ జరిగినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో, సమైక్య పాలనలో తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష సాగుతున్నది, నా ప్రాంతం మీద దాడి జరుగుతున్నది, నా ప్రాంతానికి రావలసిన నీళ్లు రావడం లేదు, మా నీళ్లు మాకు కావాలి అని ఆనాడు తెలంగాణ ప్రజలందరూ కొట్లాడినారు. ఆనాడు కారణం ఉంది కొట్లాడడానికి. ఎందుకంటే పాలకులు మన వాళ్లు కాదు, వడ్డించే వాడు మన వాడు కాడు. వివక్ష చూపించి ఉండొచ్చు, మనకి అన్యాయం జరిగి ఉండొచ్చు. ఆనాడు పోరాటం జరిగి ఉండొచ్చు.

ఈరోజు నేను అడుగుతున్నా– జూన్ 2,2014 నుండి ఈనాటి వరకు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి ఈ తెలంగాణ బిడ్డగా ఈ వివక్ష ఎందుకు? ఎందుకు నా వికారాబాద్, నా కొడంగల్, నా చేవెళ్ల ప్రాంతానికి ఆనాడు నిర్మించి, పదివేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రాణహిత చేవెళ్లలో, చేవెళ్ల ఎందుకు ఎగిరిపోయింది? ఇవ్వాళ్టికి అదే ఎడారిగా ఈ కృష్ణానది జలాలు అందక ఎందుకు మనం వలసలు పోతున్నాము? ఈ వివక్షకి కారణం నీళ్లు కాదా అధ్యక్షా? లక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇవ్వాళ తెలంగాణలో ఎవరు బాగైనారు? నేటి కరువు పరిస్థితి ఎందుకు వచ్చింది? పది సంవత్సరాలలో ఆనాడు వివక్షతతో ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కల్వకుర్తి, బీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, ప్రాణహిత చేవెళ్ల నుండి మొదలుపెడితే, దేవాదుల, శ్రీరాం సాగర్, ఇందిరా సాగర్‌లో కూడా వివక్ష చూపారు. ఆనాడు సాగునీటి ప్రాజెక్టుల మీద మాట్లాడుకున్న మనం ఈ పది సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులు నూటికి నూరు శాతం పూర్తి ఎందుకు కాలేదు? ప్రాణహిత చేవెళ్లలో, చేవెళ్ల ప్రాంతానికి నీళ్లు ఎందుకు రాలేదు అని మీ ద్వారా వాళ్లని నిలదీస్తున్నా అధ్యక్షా.

ఎందుకు నా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వివక్షకు లోనైంది? ఎందుకు నేటికీ నా పాలమూరు ఎడారిగా మారింది? ఎందుకు నా పాలమూరు నుండి వలసలు పోతూనే ఉన్నాయి? వలసలకి పోయే బతుకులు అలాగే ఎందుకున్నాయి? ఆ పాలమూరు బిడ్డలు కరీంనగర్ నుండి పారిపోయి ఈ ప్రాంతానికి వలస వస్తే, గుండెల్లో పెట్టుకుని చూసుకుని, భుజాలమీద మోసి, పార్లమెంటుకి మేము పంపిస్తే, పాలమూరులో ఊరు లేకపోయినా, పార్లమెంటులో నోరు లేకపోయినా మేము ఎం.పి.గా గెలిపించి మిమ్మల్ని పంపిస్తే మీరు రాష్ట్రం వచ్చి, ముఖ్యమంత్రి అయినాక నూటికి నూరు శాతం గుండెల్లో పెట్టుకుని చూసుకోవలసిన బాధ్యత ఆనాటి ముఖ్యమంత్రిగారికి లేకుండెనా? మా పాలమూరు బిడ్డలు చేసిన నేరమేంది? మీకు ఓట్లేసి గెలిపించడమేనా? ఆర్డిఎస్ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎందుకు ఇప్పటికీ ఆలంపూర్ ప్రాంతంలో మీరు టెంకాయలు కొట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదు అని నేను అడుగుతున్నా అధ్యక్షా. ఎందుకీ వివక్ష? అని నేను అడుగుతున్నా. మేము ఎం.పి.గా గెలిపించకపోయి ఉంటే, ఆ పాలమూరు జిల్లా ప్రజలు మీకు ఓటు వేయకపోయి ఉంటే మీ రాజకీయ భవిష్యత్తు ఎక్కడ ఉందేది ఇవ్వాళ ఇన్ని గొప్పలు చెప్పుకునే అవకాశం ఎక్కడుండేది? అని నేను అడుగుతున్నా అధ్యక్షా. వివక్షత వల్ల ఈరోజు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా సాధించలేదు. రాష్ట్రనిధులతో పూర్తి చేయలేదు. అందుకే ఈరోజు ప్రతిపక్షంలో ఉన్న మీకు మొట్టమొదట పాలమూరు జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి ఈ సభలో ప్రసంగాన్ని ప్రారంభించి ఉంటే నిజంగానే పాలమూరు ప్రజలు మిమ్మల్ని క్షమించి ఉండేవాళ్లేమో. 2009-10లో కృష్ణానది పొంగి, వరదలు వచ్చి ఆలంపూర్ ప్రాంతం కొట్టుకుపోయినప్పుడు ఆ ప్రాంత ప్రజలకు మహబూబ్ నగర్ ఎం. పి.గా శాసన సభ ప్రతిపక్ష నాయకుడిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారు ఒక మాటిచ్చారు. ఈ ప్రాంతం నిండా మునిగిపోయింది. మీ ఇండ్లన్నీ కొట్టుకుపోయినయి. మీకు ప్రభుత్వ ఇండ్లు ఇప్పిస్తా. ఇప్పించలేకపోతే బంజరాహిల్స్ నందినగర్‌లో ఉన్న నా ఇల్లు అమ్మి మీకు ఇళ్లు కట్టిస్తా అన్నారు. మేము ఆయన్ని ఇల్లు అమ్మి, ప్రజలకు ఇండ్లు కట్టించమని అడగడం లేదు అధ్యక్షా. కాని ప్రభుత్వం వచ్చి, పదేళ్లలో నువ్వు కట్టిస్తానన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఆ ఆలంపూర్ ప్రాంతంలో పేదలకు కట్టించి ఉంటే ఈరోజు నీకు ఇక్కడ నిలబడి మాట్లాడే అధికారము, అవకాశము ఉంటుండె. ఇవ్వాళ ఆ ఆలంపూర్ ప్రాంతంలో కనీసం ఆ ఇళ్లయినా కట్టించని పరిస్థితి దాపురించింది.

అదే విధంగా మా పొన్నం ప్రభాకర్‌గారికి తెలుసు. మిడ్‌మానేర్ ముంపు బాధితులు కొన్ని సంవత్సరాలుగా వారు పోరాటం చేస్తున్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన చంద్రశేఖర్‌రావు గారు మిడ్ మానేర్ ప్రాంత పర్యటనకు వెళ్లారు.

4.30 సా. అక్కడికి వెళ్లి నేను మీ ఊరు అల్లుడిని, మీరు మిడ్‌మానేరులో ముంపు బాధితులు, మీ అల్లుడు ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు, మీకందరికి న్యాయం చేస్తాను, మీకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇస్తాను,మీకు ఇండ్లు కట్టిస్తానని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆనాడు చంద్రశేఖర్‌రావుగారు అక్కడికి వెళ్లి మాట ఇచ్చారు. నేను ఈ రోజు మిమ్మల్ని అడుగుతున్నాను. ఈరోజు వరకు వాళ్లు మళ్లీ అదే వంటా వార్పు చేస్తున్నారు. అదే రాస్తా రోకోలు చేస్తున్నారు, అదే ధర్నాలు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో లాఠీ ఛార్జీలు చేసిన పోలీసులు, వాళ్ల మీద లాఠీ ఛార్జీలు చేస్తున్నారు. మా మంత్రి పొన్నం ప్రభాకర్‌గారు ప్రతి నెలా నిరసన కార్యక్రమాన్ని చేస్తూ ఇప్పటివరకు నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్నట్లుగా ఆ మిడ్‌మానేరు ముంపు బాధితులకు

పదేండ్లైనా న్యాయం జరగలేదు. ఇది న్యాయమా? ఇదేనా ఈ రైతులను ఆదుకునేది అని నేను అడుగుతున్నాను.

అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో ఇండ్లు కోల్పోయిన పేదవాళ్లకు ఇండ్ల పట్టాలు ఇస్తారు. ఆ ఇండ్ల పట్టాలు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ 250గజాల ఇండ్ల పట్టాను పేదోడి క్రింద పట్టా తీసుకున్నారు. వారి సోదరీమణి..నేను పేరు ప్రస్తావించదలచుకోలేదు. ఎప్పుడో పెళ్లి అయిపోయి అత్తగారింటికి వెళ్లిపోయినా వారి సోదరీమణికి కూడా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల పట్టాలు ఇచ్చింది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పేదలకు, అత్యంత నిరుపేదలకు ఇవ్వాల్సిన ఈ ప్యాకేజ్‌లో ముఖ్యమంత్రిగారి కుటుంబమే నిబంధనలు ఉల్లంఘించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో ఇండ్ల పట్టాలు కూడా తీసుకున్నారంటే.. ఇంకా కూడా అక్కడ నిలబడి మమ్మల్ని దోషులుగా నిలబెట్టడానికి, ఉమ్మడి రాష్ట్రంలో సమైక్య పాలనలో జరిగిన తప్పిదాల గురించి ప్రస్తావించి మమ్మల్ని నిలదీయాలన్న ఆలోచన చేయడమన్నది ఏ మేరకు సమంజసమనేది మీరొక్కసారి ఆలోచన చేయండి. అందుకే నేను అనేది, ఒక్కసారి ఈ సభలో మాట్లాడాలంటే ఆత్మపరిశీలన చేసుకోండి. గుండెల మీద చెయ్యి పెట్టుకొని మేము మాట్లాడుతున్నదాంట్లో న్యాయం ఉందా? మేము మాట్లాడుతున్నది ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు ఇంకా మమ్మల్ని ఇక్కడికైనా ఉంచారు, ఇది కూడా ఉండాలా లేదా అనేది నేడు వారు ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గురించి ఇందిరమ్మ రాజ్యం గురించి, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదా అదా అని వారు మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటే రైతు రుణమాఫీ, ఇందిరమ్మ రాజ్యం అంటే ..

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. Leader of the House మాట్లాడుతున్నప్పుడు అంతరాయం కలిగించకండీ. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

గౌరవ సభ్యులు కౌశిక్‌రెడ్డి గారూ, మీరు నూతన సభ్యులు కాబట్టి Leader of the House మాట్లాడుతున్నప్పుడు అంతరాయం చేయవద్దు. మీకు మాట్లాడటానికి అవకాశం వస్తుంది.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, వాళ్లు వినాల్సిందే, వాళ్లకు ఇదే శిక్ష, వాళ్లనెవ్వరిని బయటకు పంపను. ఎవ్వరిని బయటకు పంపను, పంపవద్దని దయచేసి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్లను ఇక్కడ కూర్చోబెట్టి కఠోరమైన నిజాలు వాళ్లు వినడం ద్వారా వాళ్లల్లో పరివర్తన తీసుకొని రావాలన్నది ప్రభుత్వం యొక్క ఆలోచన. కాబట్టి వారినెవ్వరిని కూడా సభలో నుంచి బయటకు పంపించవద్దు. అందుకే ఈ రోజు ఇందిరమ్మ రాజ్యం గురించి పదేపదే వారు మాట్లాడుతున్నారు. yes, సోనియమ్మ నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాము. కచ్చితంగా ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అంటే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము. భూమి లేని దళితులు, గిరిజనులకు అసైన్‌మెంట్ భూములిస్తాము. పోడుభూముల పట్టాలిస్తాము. పేదలు చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తాము. వైద్యం అందించలేని నిరుపేదలకు ప్రాణాలు పోతుంటే కుటుంబ సభ్యులుగా ఆదరించి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తాము. ఇందిరమ్మ రాజ్యమంటే మైనారిటీలకు సచార్ కమిటీ నివేదిక ప్రకారం దళితులతో

మైనారిటీలకు సచార్ కమిటీ నివేదిక ప్రకారం దళితులతో సమానంగా వాళ్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారంటే మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇస్తాము. ఇందిరమ్మ రాజ్యమంటే ఈ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి హక్కులను కాపాడుతాము. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మహాలక్ష్మీ పథకం ద్వారా రూ.2,500లు వాళ్ల ఖాతాల్లో వేస్తాము. రూ.500లకే సిలిండరు వాళ్లకు ఇస్తాము. అదేవిధంగా ఇందిరమ్మ రాజ్యంలో వాళ్లకు ఉచితంగా బస్సులో ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పిస్తాము. ఇంకా చాలా విషయాలు ఇందిరమ్మ రాజ్యం గురించి చెప్పాల్సినవి ఉన్నాయి. అవి చివర్లో చెబుతాను.

నేడు కేటీఆర్‌గారు మాట్లాడుతూ, గవర్నర్‌గారి ప్రసంగం వినేటప్పుడు నాకు సిగ్గు అయింది వినడానికి అని అన్నారు. నిజంగానే వారు సిగ్గుపడాలి. ఎందుకంటే నిజంగానే చాలా విషయాలు మేము అందులో ప్రస్తావించి ఉంటే వారు సిగ్గుపడి తలదించుకునేవారు. మేము ఎందుకంటే ఇప్పుడే ఎందుకు అన్ని నిజాలు, కోరమైన సత్యాలను మొదటిసభలోనే ఎందుకు, ఇంకా సుదీర్ఘంగా చర్చ జరగాలి. ఈ చర్చల ద్వారా ప్రజలకు తెలియాలని కొన్ని విషయాలు గవర్నరు గారి ప్రసంగంలో పొందుపరచలేదు. కాకపోతే వారు ప్రస్తావించారు కాబట్టి నాకు చెప్పక తప్పదు. ఈ రోజే ప్రస్తావించేటట్లు నన్ను వారు కంపెల్ చేశారు. నేను ఒక్కమాట మీ ద్వారా వారికి అడగదలచుకున్నాను. ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీలో వాళ్ల పాత్ర లేదా? లక్షలాది, వేలాది లారీలల్లో ఇసుక దోపిడీకి పాల్పడుతుంటే సొంత నియోజకవర్గంలో నేరెళ్లలో ఇసుక దోపిడీకి పాల్పడుతుంటే, ఇసుక లారీలు దళితుల మీద ఎక్కించి తొక్కి చంపుతుంటే, ఆ దళితులు నిరసన తెలిపినందుకు ఇసుక దోపిడీలో నేరెళ్లలో నిరసన తెలిపిన దళితులను పోలీసులను పెట్టి నిర్బంధించి పోలీసు స్టేషన్‌లో పెట్టి కరెంటు షాక్‌లు పెట్టి సంసారానికే పనికి రాకుండా హింసించినందుకు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన లోక్‌సభస్పీకర్‌గా మీరా కుమారిగారిని మా మిత్రుడు పొన్నం ప్రభాకర్‌గారు ఆ దళితులను పరామర్శించడానికి వస్తే.. పోలీసులను పెట్టి అడ్డుకొని వారిని అవమానించినందుకు సిగ్గుతో తల వంచుకోవాల్సిందే.

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అదే విధంగా ఈ రాష్ట్రంలో రైతులకు రైతు రాజ్యమని చెప్పిన ఈ ప్రభుత్వం నిజంగానే రైతు రాజ్యమైతే ఖమ్మంలో గిట్టుబాటు ధర కోసం నిరసన తెలిపినందుకు అక్కడి రైతులను అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకొని వెళ్లేటప్పుడు అంతర్జాతీయ తీవ్రవాదుల లాగా, నేరగాళ్ల లాగ బేడీలు వేసి నడిపించిన చరిత్ర.. కనీసం ఆ తల్లిదండ్రులు జైళ్లో ఉంటే, చంటి పిల్లలను సంకలో పెట్టుకొని ఒక ఆడబిడ్డ తన భర్తను కలవడానికి వస్తే పోలీసులు అడ్డుకున్నారు. గిట్టుబాటు ధర అడిగిన రైతులను బేడీలు వేసినందుకు ఆనాటి ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలని నేను చెప్పదలచుకున్నాను.

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అదే విధంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్.....

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులు దయచేసి సభ మర్యాదను కాపాడండి. మీకు అవకాశం ఇస్తాను మాట్లాడండి.

(ఈ దశలో కొంత మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యుల వెల్‌లోకి వచ్చి అంతరాయం కలిగించారు.)

మీరు వెల్‌లోకి రాకండి. మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను మాట్లాడండి. సభ గౌరవాన్ని కాపాడండి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, చాలా రోజులు చర్చలు ఉన్నాయి. సభ ఈ రోజుతోనే ... ఈ సభ మీ అనుమతితో .....

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులు మీ సీట్లల్లో మీరు కూర్చుంటే మీకు అవకాశాన్ని నేను కల్పిస్తాను. గౌరవ సభ్యులు సభ మర్యాదను కాపాడండి. మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, ఈ సభను, చర్చలను మీ అనుమతితో ఇంకా కొంత కాలం కొనసాగిద్దాము. అప్పుడు వాళ్లు ఏమేమి కావాలో, ఏమేమి అడగదలచుకున్నారో ఏమేమి చెప్పదలచుకున్నారో అవన్నీ విందాము. వారి ప్రభుత్వంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించలేక పదవ తరగతి ప్రశ్నాపత్రాలు ..

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మీకు అవకాశం ఇస్తాను. సభ మర్యాదను కాపాడండి. గౌరవ సభ్యులు మీ సీట్లల్లోకి మీరు వెళ్లండి.

4.40 సా. **శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి** :- స్పీకర్ సార్, పజాస్వామ్యంలో వాళ్లు ఏమి చెప్పదలచుకున్నారో, ఒకవేళ మీరు అవకాశం ఇవ్వదలచుకుంటే, నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ కె. తారక రామారావు :- స్పీకర్ సార్, నేను నిజంగానే సిగ్గు పడుతున్నాను. ఎందుకంటే, పంట బీమాకు, రైతు బీమాకు తేడా తెలియని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నందుకు నేను నిజంగానే సిగ్గు పడుతున్నాను. పంట బీమాకు, రైతు బీమాకు తేడా తెలియని వ్యక్తి మీ గొప్ప నాయకుడు, గొప్ప ముఖ్యమంత్రి. నేను ఒక్కటే మాట అంటున్నాను. వారు పర్సనల్‌గా, చాలా దారుణాతి దారుణంగా ఒక ముఖ్యమంత్రి లాగ కాకుండా ఏదో పిసిసి అధ్యక్ష పదవుల్లో అక్కడ గాంధీభవన్‌లో కూర్చుని ఒక ప్రెస్‌మీట్‌లో మాట్లాడినట్లు స్వీపింగ్ రిమార్క్స్... అధ్యక్షా ఇవ్వాళ ఆయన ఒక గౌరవమైన, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

చెప్పాలి, ఆయనకు గుర్తు లేదు, గుర్తు చేయాలి. నేను ఏమంటున్నానంటే అధ్యక్షా, నేరెళ్లలో ఏదో జరిగింది, శ్యాండ్ మాఫియా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. 2004 నుంచి 2014 వరకు శ్యాండ్ మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో రాష్ట్రానికి సమకూరిన ఆదాయం ముప్పై మొమ్మిదిన్నర కోట్ల రూపాయలు. అంటే సంవత్సరానికి రూ.4 కోట్ల ఆదాయం కూడా రాలేదు. అదే 2014 నుంచి 2023 వరకు ఈ రాష్ట్రానికి శ్యాండ్ మీద వచ్చిన ఆదాయం రూ.5,000 కోట్ల పైచిలుకు అధ్యక్షా. నాలుగు కోట్ల రూపాయలు కూడా ఆదాయం లేని నాడు శ్యాండ్ మాఫియా ఎవరిది సార్? కాంగ్రెస్ పార్టీదా, కాంగ్రెస్ పార్టీ నాయకుల జేబులు నిండినయా, ఎవరి జేబులు నిండినయండీ? ఆనాడు శ్యాండ్ ఆదాయం ఎక్కడికి పోయింది? ఇంకొకటి అధ్యక్షా, నేరెళ్లలో ఎవరో తొక్కిచ్చారు, ఎక్కిచ్చారని ఇదే పాత చింతకాయ పచ్చడి లాంటి మాటలు స్వయంగా ఈరోజు కాదు అధ్యక్షా, వాళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చెప్పారు. ఇది 2018 సంవత్సరానికి ముందు చెప్పారు, తర్వాత చెప్పారు. ఆయన చెప్పిన నేరెళ్లలో కూడా మా పార్టీ అభ్యర్థిగా నాకే మెజారిటీ ఇచ్చి, ప్రజలు మరొక్కసారి బ్రహ్మాండంగా గెలిపించి వాపసు పంపారు. ఒక్క మాట అధ్యక్షా, నేరెళ్లలో ఏదైనా తప్పు జరిగి ఉంటే...

(మైక్ కట్)

(అంతరాయం)

స్వీపింగ్ రిమార్క్స్, నోటికి ఎంత వస్తే అంత మాట్లాడటం... నేను ఒకటే మాట అంటున్నాను అధ్యక్షా. ఇవ్వాళ అధికారం వారి చేతుల్లో ఉంది. ఏ విచారణ చేసుకుంటారో, చేసుకోమనండి, మాకు అభ్యంతరం లేదు. కాని ఇష్టం వచ్చినట్లు స్వీపింగ్ రిమార్క్స్, జనరలైజేషన్ చేసుకోవడం, నోటికి వచ్చినట్లు మాట్లాడటం, ఇదొక ముఖ్యమంత్రి పదవి స్థాయిలో ఉండే వ్యక్తికి తగదు. పంట బీమాకు, రైతు బీమాకు తేడా తెలియని వ్యక్తి అక్కడ కూర్చోవడం వల్ల నిజంగా ఈ రాష్ట్రప్రజలు సిగ్గుతో తల దించుకుంటున్నారు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు అవకాశమివ్వాలి. వాళ్లు ఏదైనా వివరణ ఇచ్చుకునే అవకాశమివ్వాలనే ఉద్దేశ్యంతో మైక్ ఇచ్చాము. మైక్ ఇవ్వమని మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాం, పెద్దమనసు చేసుకొని మీరు వారికి ఇచ్చారు. దాని ద్వారా ప్రజలకు ఏమైనా ఉపయోగ పడేది గాని, నేను మాట్లాడిన అంశాలలో ఏమైనా తప్పులు ఉండి, వాటిని ప్రస్తావించి ఉంటే బాగుండేది. డెఫినెట్‌గా వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కాని వారు మళ్లీ ఏమి మాట్లాడుతున్నారు, మళ్లీ అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఎందుకంటే, అక్కడేదో మేనేజ్‌మెంట్ కోటాలో నేను కూర్చుందామని అనుకుంటే, ప్రజల నుంచి వచ్చినాయన కూర్చున్నాడు కాబట్టి నేను చూసి ఓర్వలేక పోతున్నా అనే కుళ్లు కనిపిస్తోంది తప్ప దాంట్లో ఏమైనా ఉందా అధ్యక్షా? సరే, ఏదేమైనా గత ప్రభుత్వం ఎంత గొప్పలు చెప్పుకున్నా, కొన్ని వాస్తవాలను ప్రజలు కూడా గమనిస్తున్నారు. ఆ సమయంలో మరి గుర్తుందో లేదో, ఇప్పుడు గుర్తు చేయదలచుకున్నాను. పదవ తరగతి ప్రశ్నా పత్రాలు వాట్సాప్‌లలో తిరుగుతూ, పదవ తరగతి పరీక్షలే నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం ఆనాడు ఉండె. 12వ తరగతి అంటే ఇంటర్మీడియెట్ ప్రశ్నా పత్రాలు సక్కగా దిద్ది ఫలితాలు ప్రకటించ లేక ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు, ఆనాడు మంత్రి వర్గంలో ఉన్న కీలకమైన వ్యక్తి యొక్క మిత్రులకు ఆ కాంట్రాక్టు కట్టబెట్టడంతో CGG నుంచి తప్పించి, అనుభవం లేని వాళ్లకు, మిత్రులకు కట్టబెట్టడంతో అందులో జరిగిన ఫలితాల అవతవకల వల్ల పాతిక మంది నూనూగు మీసాల యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ చావులకు ఆనాటి ప్రభుత్వం కారణం కాదా? ఇవి ప్రభుత్వ హత్యలు కాదా?

ఇవి పక్కన పెడితే, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురించి మీకు తెలుసు. ఎంత ప్రతిష్టాత్మకమైన సంస్థ, ఎంత బాధ్యతగా పరీక్షలు నిర్వహించాలి, ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి? ఈ వ్యవహారాలన్నింటిని నిర్వహించే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు నిర్వహించిన ప్రశ్నా పత్రాలు చివరికి జిరాక్స్ సెంటర్‌లలో ఎక్కడబడితే అక్కడ, అగ్గువ, సగ్గువకు ఎట్లా బడితే అట్లా అమ్ముకునే పరిస్థితి వచ్చింది. ఇది మేము చెప్పింది కాదు. పంపకాలలో పంచాయతీ వచ్చి, వాళ్లే ఫిర్యాదులు చేసుకుని ఈ ప్రభుత్వమే గొప్పగా మేము కనిపెట్టామన్నారు. ఈ ప్రభుత్వమేమన్నది, ఇది ప్రతిపక్షాలు కనిపెట్టింది కాదు, ప్రతిపక్షాలు చెప్పింది కాదు మేమే గుర్తించినాం, మేమే ప్రశ్నా పత్రాలు అమ్ముతుంటే పట్టుకున్నాం, మేమే కేసులు పెట్టినామన్నారు. సంతోషం. మీరే అమ్ముకున్నారు, మీరే గుర్తించారు, మీరే పట్టుకున్నారు, మీరే కేసు పెట్టారు. కాని బాధ్యులెవరిని చేశారు? ఎవరిని బలి చేశారు? ఈరోజు బాధ్యులైన అందులో ఉండే సభ్యుల నియామకం విషయంలో, చైర్మన్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ఏంది? నిజంగానే ఈ ప్రభుత్వం బాధ్యతతో ఉంటే 30 లక్షల మంది నిరుద్యోగ యువకులు ఈరోజు ఉద్యోగ

ఉపాధి అవకాశాల కోసం 10 సంవత్సరాల నుంచి చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలల్లనో, లేకపోతే దిల్‌సుఖ్‌నగర్‌లోనో, గౌలి గూడలోనో, లేదా అమీర్‌పేట్ చౌరస్తాలోనో, కూకట్‌పల్లి చౌరస్తాలోనో, అశోక్‌నగర్ చౌరస్తాలోనో కోచింగ్ సెంటర్లలో లక్షలాది మంది విద్యార్థులు ఈరోజు ఉద్యోగఉపాధి అవకాశాల కోసం పోటీ పరీక్షల కోసం ఎందుకు చదువుతారు? గ్రామాలలో ఉన్న తల్లిదండ్రులు వారి పిల్లల కోసం రూపాయి, రూపాయి కూడబెట్టి ఈరోజు ఇక్కడ చదివిస్తే 10 సంవత్సరాలలో ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోగా, బాధ్యతా రహితంగా నిర్వహించడం వల్ల, ఆ ప్రశ్నా పత్రాలు లీకై బజారులలో పల్లీ బఠాణీలకు అమ్ముకుంటూ ఉంటే, దానికి సంబంధించిన చర్యలు తీసుకొని, బోర్డును రద్దు చేసి, కొత్త బోర్డును బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఈ పార్టీ, ఈ ప్రభుత్వం ఆనాడు ఆ చర్యలు చేపట్టలేదు.

ఎన్నికలు వచ్చినప్పుడు కొంత మంది విద్యార్థులను పిలుచుకొని, కూర్చొని మాట్లాడి మంత్రి గారు చెబుతారు.. అవును తప్పు జరిగింది, మళ్లా మూడవసారి అవకాశమిస్తే మిమ్మల్ని నిండా ముంచుతామని వాళ్లకు మాటలు చెబుతున్నారు. తప్పు జరిగిందని మీరు గుర్తించినప్పుడు, మీ పాత్ర అందులో లేనప్పుడు పాత్రులైన, బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకోవడానికి, మీరు ఆ పరీక్షలను నిర్వహించిన వారి మీద, బోర్డులో నియమించిన సభ్యులకు అర్హత లేదు అని కోర్టు కూడా ప్రభుత్వానికి సూచన చేసినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఎందుకు తీసుకోలేదు? దీనికి కారణం మీరు కాదా? ఇలాంటి పదవ తరగతి పరీక్షలు నిర్వహించలేని వాళ్లు, 12వ తరగతి పరీక్షల పేపర్లు దిద్దలేనోళ్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టలేనోళ్లు ఖచ్చితంగా సిగ్గుతో తల వంచుకోవలసిందే. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి తీరవలసిందే.

ఇంకొక మాట చెప్పదలచుకున్నాను. స్కూల్ ఎడ్యుకేషన్ విషయంలో మీరు ఇచ్చిన రిపోర్టులో National Telangana achievement survey ranking is 31 అధ్యక్షా. అంటే ఇక క్రింద ఏదీ లేదు. అసలు National achievement సర్వే స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి ఉన్న ర్యాంకు 31. రాష్ట్రాలే కాదు, యూనియన్ టెరిటరీలకంటే కూడా అధ్వాన్నంగా తెలంగాణ రాష్ట్రవిద్య ఉందంటే, తప్పకుండా వాళ్లు తల వంచుకోవలసిందే, సిగ్గు పడాల్సిందే. అదేవిధంగా పదే పదే గతంలో మీరు ఇది మాట్లాడారు, అది మాట్లాడారని, గతంలో మీరు తెలంగాణకు వ్యతిరేకంగా లేకపోతే తెలంగాణ ప్రజలు అడిగినప్పుడు ఇవ్వలేదు, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలే ఇదంతా, ఇక్కడున్న వాళ్లే కారణం, మీరు బాధ్యత వహించాలని అంటున్నారు. నేను ఒక మాట మీద్వారా చెప్పదలచుకున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో, సమైక్య పాలనలో 16 సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న వాళ్లు ఎవరూ ఈ ప్రాంతానికి సంబంధించి న్యాయం చేయలేదు, ఇక న్యాయం జరుగదు అన్న ఆలోచన వచ్చి తెలంగాణ ప్రజలందరూ తెలంగాణ జేఏసీ క్రింద కోదండరామ్ గారి నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమై ఒకే బాటలో నడిచారు. అది మిలియన్ మార్చ్ కావచ్చు, సకల జనుల సమ్మె కావచ్చు. అనేక రూపాలలో ఉద్యమాలను నిర్వహించడం ద్వారా ఆనాడు సహకరించని పార్టీలను కూడా కాంగ్రెస్ పార్టీ మాట్లాడి, లోక్‌సభలో యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారి నాయకత్వంలో మన్మోహన్‌సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ

రాష్ట్రాన్ని మేము ఏర్పాటు చేసిన మాట వాస్తవం కాదా? ఈ తెలంగాణ రాష్ట్రం ఉక్కు సంకల్పంతో 2004 సంవత్సరంలో శ్రీమతి సోనియాగాంధీ గారు కరీంనగర్ గడ్డ మీద నుంచి ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలిగా తెలంగాణకు ఆనాడు ఇచ్చిన గ్యారంటీని, ఎన్ని కష్టాలు, ఎన్ని నష్టాలు, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలబెట్టుకున్న నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ గారు. ఇది నేను కాదు, వాళ్ల నాయకుడు ఇక్కడే నిలబడి చెప్పిండు. ఇవ్వాళ వారికి గుర్తు లేకపోతే ఎట్లా అని మీద్వారా అడుగుతున్నాను. ఒక రోజు వారు ఇక్కడ నిలబడి సోనియాగాంధీ గారి దయ వల్లనే, సోనియాగాంధీ గారి ఉక్కు సంకల్పం వల్లనే ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిందని చెప్పిన విషయాన్ని మీరు అనుమతిస్తే ఇక్కడ టి.వి. పెట్టి మీద్వారా తెలంగాణ ప్రజలకు నేను చూపించదలచుకున్నాను.

4.50 సా. అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు బాగా వినాలి. 18 జులై 1996 ఒక చర్చ సందర్భంగా, ఈ చర్చా జీ.ఓ.610 మీద తెలంగాణ సమస్యల మీద చర్చ జరిగినప్పుడు ఒక గొప్ప నాయకుడు, చాలా గొప్ప నాయకుడిని అని చెప్పుకునే వారు ఏం మాట్లాడారో నేను చెప్పదల్చుకున్నాను. ఇది అసెంబ్లీ రికార్డులల్లో ఉంటుంది, కావాలంటే వాళ్లు కూడా చూసుకోవచ్చు. లేదంటే నేను సంబంధిత కాపీని నేను మీకు పంపిస్తాను, మీ ద్వారా వారికి ఇవ్వవచ్చు. " ఉద్యోగులకు సంబంధించి ఆరు సూత్రాల పథకం, జోనల్ సిస్టం వంటివి దెబ్బ తిన్నాయి. సర్ప్లస్ స్టాఫ్‌ను రాష్ట్రంలో ఏ మూలనైనా వాడుకునేలా వీలుండాలి. కానీ ఆ విధానం లేదు. మనకు మనం విధించుకున్న ఆటంకం ఆరు సూత్రాల జోనల్ విధానం. సిబ్బందిని వినియోగించుకోలేక పని లేకపోయినా కోట్ల లక్షల రూపాయలు నిరర్థకంగా పెట్టుకొని ఖర్చు చేస్తూ వృధా చేస్తున్నాం, ఈ విధానంలో మార్పులు చేయాలి, డైనమిక్‌గా మూవ్ కావాలి, ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులతో, ఉద్యోగసంఘాలతో సంప్రదింపులు జరిపి జోనల్ విధానాన్ని తొలగించడానికి ప్రయత్నం చేయాలి".

ఆనాడు 1969 తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిటారుగ నిలబడి సాధించుకున్న జోనల్ విధానాన్ని, జోనల్ విధానం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో తెలంగాణ వాటాను, కోటాను నిర్ణయించి, నిర్ణయం చేసి జోనల్ విధానం తీసుకువస్తే 18 జులై 1996నాడు ఆనాడు మంత్రిగా ఉన్న గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి ప్రసంగంలోని పాఠం. ఇది వారికి తెలంగాణ ప్రజల పట్ల, తెలంగాణ విధానాల పట్ల ఉన్న నిబద్ధత. ఈ రోజు వారు ఇక్కడికి వచ్చి వారి వారసులం మేము, మా అంత ప్రబుద్ధులే లేరు, మా అంత గొప్ప ఉద్యమకారులే లేరు, తెలంగాణ అంటే మేము, మేమంటే తెలంగాణ అని గొప్పలు చెప్పుకునే వారు, ఇదే సభలో ఇక్కడే నిలబడి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు మాట్లాడిన ప్రసంగం ఇది. ఈ విధంగా మాట్లాడినందుకు వారి తరపున ఇక్కడ మాట్లాడిన వారు మొదట తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి, జోనల్ విధానాన్ని, ఆరు సూత్రాల విధానాన్ని వ్యతిరేకించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పి తరువాత మాట్లాడితే బాగుంటుంది. చరిత్ర వెనక్కి వెళ్లి తవ్వడం మొదలు పెడితే ఆ సమాధులలో మీరు కూరుకుపోతారు, మళ్లీ బయటకు కూడా రారు. కాబట్టి పదే పదే గతాన్ని తవ్వడం, ఎత్తిపోయడం అంటూ మొదలు పెడితే, ఈ పక్క నుండి మేము ఎత్తిపోయడం మొదలు పెడితే మీరు తట్టుకోలేరు. అందుకే 2 జూన్ 2014 నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత జరిగిన పరిణామాల మీద మొదటి తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం మీరు

పరిపాలన అందించారు. రాబోయే పది సంవత్సరాలు మేము పరిపాలన అందించబోతున్నాము. ఇందులో సహేతుకమైన సూచనలను, సలహాలను మీరు ఇవ్వడానికి ముందుకు రావాలని నేను వారికి గుర్తు చేస్తున్నాను.

అదేవిధంగా ఈ రోజు ఈ తెలంగాణ రాష్ట్రంలో మనం నిర్ధారించుకున్న విధానాలు అత్యంత క్లిష్టమైనవి, బాధ్యతాయుతమైనవి. ఈ ఆరు గ్యారంటీలు మేమే గుర్తు చేసుకున్నామని కాదు, ఈరోజు వారు కూడా బైబిల్‌లాగా, భగవద్గీత, ఖురాన్‌లాగా పవిత్రంగా చేతిలో పట్టుకొని తిరగవల్సిందే. ఈ ఆరు గ్యారంటీల నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు. ప్రతిరోజు శ్రీరామ జపం చదివినట్లు, ఖురాన్ పఠించినట్లు, బైబిల్‌ను చదివినట్లు ప్రతిరోజు మేము ఇచ్చిన ఆరు గ్యారంటీలను వాళ్లచేత ఈ సభలో వల్లెవేయించే బాధ్యత నాది అధ్యక్షా. ప్రతిరోజు వాళ్లతో మాట్లాడిస్తా. ఎందుకంటే వారికి కూడా పథకాలలో ఉన్న గొప్పతనం అర్థం కావాలి, అర్థం చేయాలి. అందుకే మిమ్మల్ని నిజ్జస్తి చేస్తున్నాను. వారికి అవసరమైనప్పుడు మైక్ ఇచ్చి వాళ్లను ఎప్పటికప్పుడు మాట్లాడించాల్సిందిగా నేను కోరుతున్నాను.

గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలాగనే ఉందని అంటున్నారు. మరి పెద్దలు చాలా అనుభవజ్ఞులు కడియం శ్రీహరి గారు వారి పట్ల నాకు చాలా గౌరవం ఉన్నది. వారు కొంత కాలం మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. మా ప్రభుత్వం యొక్క ప్రణాళిక, మా విధి విధానాలు, మా భవిష్యత్తు ఏదైతే ప్రణాళిక ఉన్నదో ఆ భవిష్యత్తు ప్రణాళికలనే మేము కేబినేట్‌లో చర్చించి, మేం భవిష్యత్తులో ప్రజలకు ఏవిధంగా మేలు చేయబోతున్నామో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగు కోసం, అభ్యున్నతి కోసం, మేము చేపట్టబోయే చర్యలు ఏమున్నాయో గవర్నరు ద్వారా ప్రజలకు వివరించదల్చుకున్నాము. గవర్నరు ప్రసంగం అంటే కేబినేట్ ఆమోదం పొందిన ప్రసంగం. కాబట్టి గవర్నరు ప్రసంగం yes, బల్ల గుద్ది చెబుతున్నాము. మా కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోనే గవర్నరుగారి ప్రసంగంలో పెట్టాము. అది మా బాధ్యత, అది అల్లాటప్పాగా తయారు చేసింది కాదు, నిబద్ధతతో, నిక్కచ్చిగా, మేమందరం కూర్చొని, ఎవరో ఒక్కరు ఎక్కడో కూర్చొని, ఏదో రాసి, ఏదో ఇచ్చి, ఏదో చదివించే విధానం కాంగ్రెస్‌లో లేదు. సమిష్టి నాయకత్వం, సమిష్టి నిర్ణయాలు, సమిష్టిగా పరిపాలన, సామాజిక న్యాయం, జరుగుతుంది. అందుకే కాంగ్రెస్‌పార్టీ స్పష్టంగా చెప్పింది, ఆరు గ్యారంటీలతో బాటు ఏడవ గ్యారంటీ కూడా ఇస్తున్నాము. ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు అందిస్తాము. ప్రజలకు స్వేచ్ఛనిస్తాము, ప్రజలకు సామాజిక న్యాయాన్ని అందిస్తాము. సమానమైన అభివృద్ధి అందిస్తామని మేము ప్రజలకు మాట ఇచ్చాము.

2004 నుండి 2014 వరకు తీసుకు వచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ఈ రోజున హైదరాబాదు నగరంలో ఉన్నాయంటే ఔటర్ రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం వాళ్లు కట్టారా, మెట్రోరైలు వాళ్లు కట్టారా, హైదరాబాద్‌కు కృష్ణా నదీ జలాన్ని వారు తీసుకు వచ్చారా, హైదరాబాదుకు గోదావరి జలాలు వాళ్లు తీసుకు వచ్చారా? హైదరాబాదులో తీగల వంతెన మీద ఫోటోలు దిగుతున్న వాళ్లు ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన ప్రణాళికనే అన్న సంగతి అప్పుడే మర్చిపోయారా? ఈ రోజు వారు నెత్తి మీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన .. గోదావరీ తాగునీటి జలాలకు ప్రణాళిక పెట్టిందెవరు, ప్రారంభించిందెవరు, పనులు ముందుకు తీసుకొచ్చిందెవరు? ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఆనాడు దేవేందర్ గౌడ్ గారు పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కావాలంటే ఒక తెలంగాణ బిడ్డగా, దేవేందర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ కాకపోయినా ఆనాటి కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టు ద్వారా 14లక్షల ఎకరాలకు 38,400 కోట్ల రూపాయలతో నీళ్లు ఇవ్వాలని ఉక్కు సంకల్పంతో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించారు. పెద్దలు వెంకటస్వామి గారి సూచనలతో ఆ పేరును పెట్టి , పనులు ప్రారంభించి చేవెళ్లలో అర్థాంతరంగా ఆగిపోయిన ఆ పనులకు ఎవరు

బాధ్యత తీసుకుంటారని నేను అడుగుతున్నాను. ఆ రోజు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు చిన్నారెడ్డి లాంటి వాళ్లు మాట్లాడినప్పుడల్లా పాలమూరు, రంగారెడ్డి ప్రాంతాలకు ప్రాజెక్టు నిర్మించి తాగునీరు, సాగునీరు ఇవ్వాలని, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 2013సంవత్సరంలోనే మంజూరు ఇచ్చి పనులు సర్వే చేయమని, ఆదేశాలిచ్చి దానికి పునాది రాయి వేసింది కాంగ్రెస్‌పార్టీ కాదా అని నేను అడుగుతున్నాను? ఉమ్మడి రాష్ట్రంలో చివరి జీవో నెంబరు 69 నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎనిమిదన్నర టీఎంసీలతో 1500కోట్ల రూపాయలతో ఒక లక్ష ఏడువేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించాలని ప్రాజెక్టు ఆమోదిస్తే, నికర జలాల కేటాయింపుతో ఆనాడు గవర్నరు గారు జీవో ఇస్తే ఆ జీవోను ఈనాటి వరకు తుంగలో తొక్కిపెట్టి నారాయణపేట కొడంగల్ ప్రాంతాన్ని ఎడారిగా మార్చింది వారు కాదా? ఈ విషక్ష నీళ్లు చేసింది కాదా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా. ఇదేనా ఈ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వారు ముఖ్యమంత్రులుగా ఉండి, తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలిస్తున్నప్పుడు ఎందుకు మా ప్రాంతాలు విషక్షకు గురి అయినాయి? మా ప్రాంతాలు ఇప్పటివరకు కూడా వలస ప్రాంతాలుగా ఎందుకు ఉన్నాయి, ఈ వలసలకు, ఈ చావులకు వీళ్లు కారణం కాదా అని నేను అడుగుతున్నాను.

5.00 సా. అదే విధంగా నేను ఈ రోజు మాట్లాడదలచుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారి లేకుండే, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలో డ్రగ్స్ గురించి చర్చ లేకుండే, గంజాయి మత్తు లేకుండే, లిక్కర్ కూడా అతి తక్కువగా ఉండే. కానీ ఇవ్వాళ ఏ పేపర్ చూసినా, ఏ టివి చూసినా గంజాయి మత్తులో దాడులు జరుగుతున్నాయని రిపోర్టు అవుతోంది. సింగరేణి కాలనీలో ఆరు సంవత్సరాల పసికూనను గంజాయి మత్తులో రేప్, మర్డర్ చేస్తే ఈ ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న కారణాలకు ఈ రోజు దొరుకుతున్న డ్రగ్స్‌కి ఈ ప్రభుత్వం వైఫల్యం కారణం కాదా? ఈ ప్రభుత్వం డ్రగ్స్‌కి సంబంధించి విచారణ కోసం సిట్‌ను వేసి ఆ సిట్‌లో ఉన్న అధికారిని అర్థాంతరంగా ఎందుకు బదిలీ చేసిండ్రు? అతను ఎక్కడికి పోయిండు, ఆ సిట్ ఎక్కడికి పోయింది, ఆ విచారణ ఎక్కడిపోయిందని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విచారణలో లోపాలను దాచిపెట్టడానికి చేస్తున్న ప్రయత్నంలో నేను స్వయంగా ఆనాడు 2017 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి హైకోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ వేసి, ఈ విచారణ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, DRI, నార్కోటిక్స్ డిపార్టుమెంట్ అన్నిటినీ కలిపి ఒకసిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టులో కేసు వేస్తే 2021 సంవత్సరం వరకు నేను కొట్లాడితే, ఈడీకి మొత్తం సమాచారంను, చేసిన విచారణను బదిలీ చేయమని తెలంగాణ హైకోర్టు ఆదేశాలిచ్చినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ వివరాలను దాచిపెట్టింది. ఆనాడు డ్రగ్స్‌లో ఏవైతే టెలిఫోన్లు కానీ, కంప్యూటర్లు కానీ, లాప్‌టాప్‌లు కానీ, ఇతర సీజ్ చేసిన ఎక్విప్‌మెంట్, ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్ ఏదీ కూడా ఆ రోజు వాళ్లు ఫోరెన్సిక్ లాబ్‌కు పంపించలేదు, వాటిమీద సరైన విచారణ జరగలేదు. ఆ వివరాలన్నీ ఈడీ అడిగితే ఇవ్వకుంటే ఈడీ డిపార్టుమెంటు తెలంగాణ ప్రభుత్వం మీద contempt of court కేసు ఫైల్ చేసింది. నేను అడుగుతున్నా మీ ద్వారా ప్రతిపక్షాన్ని. పంజాబ్ రాష్ట్రాన్ని మీరు చూశారు. ఈ రోజు పంజాబ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ మహమ్మారి పట్టి పీడించడంతో ఈ రోజు గ్రామాలల్లో పేద మహిళలు ధనవంతులు, శ్రీమంతులు కాదు, పేదలు, భార్య, తల్లి కూలికిపోయి సంపాదించి, సంపాదించిన డబ్బులో భర్తలను, సోదరులను ఇవ్వాళ డ్రగ్స్‌కు అలవాటు పడి బాధపడుతుంటే, సంపాదించిన కొంత డబ్బుపెట్టి వాళ్లకు డ్రగ్స్ కొనిచ్చే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితి పంజాబ్ రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసింది. పంజాబ్‌లో యంగ్ విడోస్ ఎక్కువ ఉన్నారు. చిన్న వయసులోనే, పిన్న వయసులోనే మహిళలు వితంతువులుగా మారుతుంటే డ్రగ్స్ బారినపడి ఈ రోజు చావులను మనం

కళ్ళారా చూస్తూంటే రాష్ట్రమే నిర్వీర్యం అవుతుంటే, యువత డ్రగ్స్ బారిన పడి చచ్చిపోతుంటే, తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా కూకటివేళ్లతో పెకిలించి వేయాల్సిన ఈ డ్రగ్స్ మహమ్మారి విషయంలో ఎందుకు విచారణలో ఈ ప్రభుత్వం ఆనాడు జాప్యం మోంచింది, ఎందుకు నిర్లక్ష్యం మోంచింది, ఎందుకు దీనిమీద చర్యలు తీసుకోడానికి నార్కోటిక్ డిపార్టుమెంటుకు, DRI డిపార్టుమెంటుకు, ఈడీ డిపార్టుమెంటుకు ఎందుకు సంపూర్ణమైన సమాచారాన్ని ఇవ్వలేదని నేను అడుగుతున్నాను. ఈ రోజు నేను టీఎస్ న్యాబ్‌లో ఒక అడిషనల్ డీజీ క్యాడర్ ఆఫీసరును పెట్టుకొని ఎంపవర్ చేసి ఇవ్వాళ ఈ రాష్ట్రంలో డ్రగ్స్ అనే పదం వినిపించొద్దు, ఈ రాష్ట్రం సరిహద్దుకు ఎవ్వడూ గంజాయితో రావద్దు, ఎవ్వడు వచ్చినా, ఎంత పెద్దవాడైనా, ఎంత గొప్ప వాడైనా, వాళ్ల వెనకాల ఎవ్వరు ఉన్నా ఊచలు లెక్కపెట్టాల్సిందే, లెక్క పెట్టియ్యాల్సిందేనని ఈ రోజు నా ప్రభుత్వం, మా మంత్రివర్గం సహచరులు తీసుకున్న నిర్ణయాన్ని ఈ ప్రతిపక్షాలు అభినందించాల్సిన అవసరం లేదా? మిగతా విషయాలల్లో భిన్నాభిప్రాయాలుండొచ్చు, భేదాభిప్రాయాలుండొచ్చు కానీ, డ్రగ్స్ మహమ్మారిని నిషేధించడానికి, నిర్వీర్యం అయిపోతున్న యువతను కాపాడడానికి, చిన్న చిన్న పాఠశాలల ఆడపిల్లలు బలైపోతున్న సందర్భంలో ఈ మహమ్మారిని నిషేధించడానికి మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందించడానికి ప్రతిపక్షానికి మనసు రాలేదా అని నేను అడుగుతున్నాను. అంటే ఈ రోజు ఈ సభలో మిగతావారిలో వారికి రాజకీయ కోణాలు ఉండొచ్చు కానీ, ఈ విషయంలో....

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దయచేసి రన్నింగ్ కామెంట్స్ చేయకండి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- తెలియక అట్లా అంటుండు కానీ తర్వాత ఆయనకు ఉండే బాధలు ఆయనకు ఉంటాయి. ఎందుకంటే ఎవరైతే ఈ అంశం మీద పూర్తి స్థాయిలో మాట్లాడారో వారు బాధ్యత తీసుకొని మిగతా విషయాలల్లో భిన్నాభిప్రాయాలున్నా డ్రగ్స్ నిర్మూలన విషయంలో, మత్తు పదార్థాలను నిషేధించడంలో, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఈ రాష్ట్ర సరిహద్దులు దాటి లోపలికి రానివ్వకుండా కంచెమేసి కాపాడతాము, కంచెమేసి కాపాడాల్సిన బాధ్యత ఈ 119 శాసన సభ్యుల మీద ఉన్నదని మనమందరం ఏకగ్రీవంగా ఈ విషయంలో ఒక అభిప్రాయానికి వచ్చి ఉంటే ఎంత మంచి సందేశం తెలంగాణ ప్రజలకు చేరి ఉండేది. కాళ్లు వణకాలి ఎవరైనా ఈ రాష్ట్రంలో ఈ పనులు చేయాలంటే. గంజాయి కానీ, కొకైన్ గానీ, హెరాయిన్ గానీ ఇట్లాంటివి రకరకాల ఎన్నో పేర్లు ఉన్నాయి ఆ పేర్లు పలకడానికి కూడా నాకు రాదు. వీటన్నింటిని నూటికి నూరు శాతం ఉక్కుపాదంతో అణచివేస్తాం, ఎంత వాళ్లు ఉన్నా బొక్కలో వేస్తామని, నిబద్ధతతో నా ప్రభుత్వం, మా ప్రభుత్వం పనిచేయబోతోంది. దీనికైనా వాళ్లు పూర్తి స్థాయిలో మద్దతు పలకాలని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నా. గవర్నర్ గారి ప్రసంగంలోనే ఈ అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించారు. వారు ఎంతసేపు మాట్లాడో మీరు సమయం తీయండి, మా సభ్యులు ఎంత సేపు మాట్లాడారు, బిఆర్ఎస్ సభ్యులకు ఎంతసేపు సమయం ఇచ్చారో రెండూ పోల్చి చూడండి. ఈ విషయంలో మనకు భిన్నాభిప్రాయాలు, భేదాభిప్రాయాలు ఉండాల్సిన అవసరం ఏముంది, ఏమైనా ఉందా.. ఇందులో నేనేమైనా ఎవరికైనా నష్టం జరిగే విధంగా, కష్టం జరిగే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా? ఇందులో కలిసిరావడానికి ఉన్న ఇబ్బంది ఏముందో నాకర్థం కాలేదు. అందుకే వారికి అవసరమైతే ఇప్పుడు అడగట్లేదు మైకు, ఒకవేళ నేను ఇంతసేపు మాట్లాడినా, మైక్ అడిగి ఉంటే, మీరు మైక్ ఇచ్చి ఉంటే, వారు మాట్లాడడానికి మైక్ తీసుకొని ముందుకొస్తే ఇవ్వండి. ఇది ఒక మంచి కాజ్ కదా.. ఈ ఒక్క మంచి కాజ్‌కు ముందుకు వచ్చినందుకు వారికి మైక్ ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ కె. తారక రామారావు :- స్పీకర్ సార్, ఆయనకు బ్రేక్ తీసుకోవాలని ఉంటే తీసుకోమనండి మాకేమీ అభ్యంతరం లేదు, మాట్లాడి మాట్లాడి అలసి పోయినట్లున్నారు, మాకేమీ అభ్యంతరం లేదు. కానీ అధ్యక్షా, డ్రగ్స్ విషయంలో వారేదో కొత్తగా చేసినట్లు గౌరవ పెద్దలు మాజీ ముఖ్యమంత్రిగారు,

మా పార్టీ అధ్యక్షులు ఈ రోజు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కెసిఆర్‌గారు.. వారు వార్తలు అనుసరిస్తారా లేదో నాకు తెలియదు కానీ సి.వి. అనంద్ గారు అనే అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను అపాయింట్ చేసి టిఎస్ న్యాబ్ అనేది ఏర్పాటు చేసిందే మా ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరోను ఏర్పాటు చేసిందే మా ప్రభుత్వం, ఏర్పాటు చేయడమే కాదు, సి.వి ఆనంద్ గారిని నియమించడమే కాకుండా దాదాపు తొమ్మిది నెలల కిందటే ఆ కార్యాచరణ ప్రారంభించి మొత్తం అన్ని జిల్లాల ఎస్పీలు, ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగారు చెప్పారు కదా ఒక్క పూచికపుల్ల కదలొద్దు, గంజాయి అనేది కనిపించొద్దు అనే మాట ఏదైతే వారు చెప్పారో పంజాబ్ గురించి కూడా గొప్పగా చెప్పారు, పంజాబ్‌లో నిన్నమొన్నటి వరకు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే మరిచిపోయినట్లు ఉన్నారు. పంజాబ్ ఇవ్వాళ మత్తులో మునిగిపోతోంది, యంగ్ విడోస్ అని ఏదైతే మాట్లాడారో అక్కడ ఉన్నది అంతా కాంగ్రెస్ ప్రభుత్వమే "ఉడ్తా పంజాబ్" అనే సినిమా వచ్చింది కూడా మీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అది కూడా తెలుసుకోండి. భిన్నాభిప్రాయం ఉంది అన్నారు, ఎక్కడ ఉంది భిన్నాభిప్రాయం? భిన్నాభిప్రాయం ఉంటే మా ప్రభుత్వమే తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరోను ఎందుకు పెడుతుంది, ఎందుకు సి.వి ఆనంద్ లాంటి కాంపిటెంట్ ఆఫీసరును పెడుతుంది, సరే మీరు తీసేసారు ఇవ్వాళ అది వేరు విషయం సి.వి ఆనంద్ లాంటి కాంపిటెంట్ ఆఫీసరును ఎందుకు పెడతాము? ఇంకోమాట ఇట్లాంటి విషయాల్లో ఈ రోజు కాదు, ఇట్లాంటి విషయాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాడు కెసిఆర్‌గారు మరి "షీ టీమ్స్" పెట్టినా, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ఏ అంశం పెట్టినా ఈ రోజు డ్రగ్స్ విషయంలో మీరు మాట్లాడినా ఒక్కవంద శాతం కాదు, వెయ్యి శాతం ఈ విషయంలో మా పార్టీ నుంచి పూర్తి సహకారం ఉంటుంది, వారికి కన్‌ఫ్యూజన్ అవసరం లేదు, ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే నేను చెబుతాను. భినాభిప్రాయాలు అన్నారు, మేము అభిప్రాయం చెబితే కదా అభిప్రాయం ఉండడానికి అది మేమే చెప్పినము, మా ప్రభుత్వమే ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన సంస్థ ఇవ్వాళ మీరు క్రెడిట్ తీసుకుంటామనుకోవచ్చు. మాట్లాడితే మేనేజ్‌మెంట్ కోటా అంటారు. ఢిల్లీని మేనేజ్‌మెంట్ చేసి ముఖ్యమంత్రి పదవి తెచ్చుకున్న వ్యక్తి, ఢిల్లీని మేనేజ్ చేసి పిసిసి పదవి తెచ్చుకున్న వ్యక్తి ఇవ్వాళ మేనేజ్‌మెంట్ కోటా గురించి మాట్లాడితే ఎట్లా? అది నేను అనలేదు, ఇది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు చెప్పారు, పేమెంట్‌కోటా అని చెప్పారు. కాబట్టి ఆయన కూడా మాట్లాడడం బాగా లేదు, వారిని సవరించుకోమని చెప్పండి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, సభ్యుడికి ఇట్లైనా పరివర్తన వస్తదేమోనని నేను అనుకున్నా. ఈ ఒక్క అంశానికి పరిమితమై స్పష్టంగా ముందుకు వచ్చి ఇతర అంశాల పట్ల చర్చ జరగకుండా దీనికి మద్దతిస్తారని నేను అంశించిన. కానీ నన్ను నిరాశపరిచింది. మళ్లీ same rhetoric political allegation చేసే ప్రయత్నం చేశారు, నాకేమీ ఇబ్బంది లేదు. టిఎస్ న్యాబ్ అని ఒక పేపర్ మీద సంస్థను తయారు చేశారు. ఆ తయారు చేసిన దానికి సి.వి. అనంద్ గారికి అడిషనల్ చార్జ్ మాత్రమే, హైదరాబాద్ కమిషనర్‌గా కొనసాగుతూ టిఎస్ న్యాబ్ డైరెక్టర్‌గా అడిషనల్ చార్జ్ వారు ఇచ్చారు.

(సభ్యులు శ్రీ కె.తారక రామారావు గారి నుంచి అభ్యంతరం)

ఒక్కనిమిషం, ఒక్కనిమిషం అక్కడికే వస్తున్నాను. మీరే ఏర్పాటు చేశారు, ఏర్పాటు చేసిన దాంట్లో ఏమేమీ లేకుండా చేశారో అవి కూడా చెబుతాను, ఎందుకంటే మీరు మొదలు పెట్టారు కాబట్టి మొత్తం చెప్పాలి కదా, అడిషనల్ చార్జ్ ఇవ్వడంతో ఆయన ఇక్కడా అక్కడా దృష్టి పెట్టలేకపోయారు. ఒకటి, వాళ్లు ఒక స్టాఫ్ పాట్రన్ వర్కౌట్ చేసిచ్చారు. 301 మంది సిబ్బంది, ఈ సిబ్బందిని మాకు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు, 10 శాతం సిబ్బందిని కూడా వాళ్లకు ఇవ్వలేదు, రూ.29 కోట్లు వాహనాల కొనుగోలుకు గానీ, ఇతర ఆఫీసుకు సంబంధించిన పోలీసులు ఏర్పరచుకోడానికి రూ.29 కోట్లు బడ్జెట్ కావాలని రాష్ట్రప్రభుత్వాన్ని అడిగారు. ఒక్కరూపాయి కూడా ఈ రోజు

వరకు ఇవ్వలేదు, టిఎస్ న్యాబ్ అనే ఒక పేపర్ సంస్థను ఏర్పాటు చేసి, దానికి ఆడిషనల్‌గా ఒక ఎడిజిగా సిటీ కమిషనర్‌గారిని పెట్టి ఆ సంస్థను నిర్వీర్యం చేశారు కాబట్టే నేను అవన్నీ విమర్శల జోలికి వెళ్లలేదు. కాకపోతే వారు చెప్పారు కాబట్టి నేను ఇవన్నీ చెప్పాల్సి వస్తోంది. అందుకే ఈ రోజు ఫుల్ టైం ఎడిజిని టిఎస్ న్యాబ్‌కు కేటాయించాను, ఇమీడియట్‌గా రూ.29 కోట్లు కాదు, అవసరమైతే మీరు రూ.50 కోట్లు తీసుకోండి, ఇది నా రాష్ట్ర భవిష్యత్తు, ఇది మన పిల్లల భవిష్యత్తు. ఇయ్యాల మన కుటుంబంలో ఏ విజయం సాధించినా, ఏ స్థాయికి ఎదిగినా తెలిసీ తెలియని వయసులో పిల్లలు ఇట్లాంటి వాటి బారిన పడితే మన కుటుంబాలన్నీ కూడా దుఃఖాన్ని లెక్కకూడా పెట్టలేము. ఈ రోజు ఎన్నో పాఠశాలల్లో ఇట్లాంటి ఫిర్యాదులు వస్తున్నాయి. నేను వాటన్నింటి గురించి ఎక్కువ ప్రస్తావించదలచుకోలేదు ఇక్కడ. ఎందుకని అంటే ఎంతో రెప్యుటేషన్, ఎంతో కష్టపడి సంపాదించుకున్నారు, ఎవ్వరిమీద, ఎక్కడ, ఏ పాఠశాలలో ఏమి ఇబ్బందులు ఉన్నాయో ఇక్కడ సభలో చెప్పదలచుకోలేదు. ఎందుకనంటే ఆ కుటుంబాలకు కానీ, ఆ పాఠశాలలకు కానీ, ఆ కాలేజీలకు కానీ రెప్యుటేషన్ దెబ్బతింటది. గత ప్రభుత్వం పేపర్ మీద తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరోను ప్రారంభించింది నిజం, దానికి ఒక hierarchy ని డిసైడ్ చేసింది నిజం, దానికి అడిషనల్ ఆఫీసరును నియమించి తూతూమంత్రంగా చేసింది నిజం, వాళ్లు రూ.29 కోట్లు అడిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వంది నిజం. వీటన్నింటినీ సమీక్షించి అందుకే నేనేమంటున్నానంటే, ఈ ఒక్క విషయంలో విమర్శల జోలికి వెళ్లకుండా ఈ తెలంగాణ సమాజాన్ని ఒక బలమైన సమాజంగా, ఈ తెలంగాణ సమాజం అంటే ఒక ఉద్యమాల గడ్డ, తరతరాలుగా మనం నిటారుగా నిలబడి కొట్లాడిన చరిత్ర ఉన్న గడ్డ.

5.10 సా. ఇవ్వాళ ఈ గడ్డ మీద గంజాయి మొక్కలు మొలుస్తుంటే, గంజాయి వనాలు పెరుగుతుంటే ఎక్కడెక్కడో ఇక్కడికి వచ్చి పక్క రాష్ట్రాలోడు, పక్క దేశాలోడు వివిధ రకాల మాదక ద్రవ్యాలను ఇక్కడికి తీసుకొచ్చి మన పిల్లలకు నేర్పి మన పిల్లలు, మన రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేస్తుంటే చూసుకుంటూ ఇక్కడ కూడా మనం రాజకీయాలు చర్చించుకుంటుంటే సమాజం మనల్ని క్షమించదు. కాబట్టి దయచేసి ఈ ఒక్క విషయంలో ఈ సభలో ఉన్న అన్ని పార్టీలకు అంటే అది బిజెపి కావచ్చు, ఎంఐఎం కావచ్చు, సిపిఐ కావచ్చు, సభలో ప్రాతినిధ్యం లేని రాజకీయ పార్టీలకు కూడా నేను ఈ వేదిక నుంచి విజ్ఞప్తి చేస్తున్నదేమంటే.. ఇది మన సమాజానికి పట్టిన పీడ, చీడ అయినందున దీనిని పూర్తిగా నిషేధించడంలో మీ అందరి మద్దతు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమున్నందున అవసరమైన సహకారాన్ని అందించాల్సిందిగా సభాపక్ష నాయకుడిగా మీకందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే కాకుండా ఇంకా చాలా రోజులు చాలా విషయాలు, చాలా అంశాల గురించి మాట్లాడుకోవాలి. నేను ప్రస్తావించదల్చుకున్నవి చాలా విషయాలు ఉన్నాయి.

మా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల విషయంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేయడంలో దళితులకు, గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాలకు, మైనారిటీలకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువకులకు, ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు నూటికి నూరు శాతం ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంది. ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను కల్పిస్తుంది. ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం చేస్తుంది. మా మంత్రివర్గ కూర్పు చూస్తేనే ఈరోజు సామాజిక న్యాయం ఎలా ఉంటుందనేది అర్థమై ఉండొచ్చు. ఇందిరమ్మ ఇంట్లో ఈరోజు వరకు ఉన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆనాటి నుంచి నేటివరకు ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన ఇంట్లోనే ఉంటూ ఈరోజు ఎమ్మెల్యేగా ఎన్నికై ఈ సభలో కాలు పెట్టారు. బలహీన వర్గాలకు చెందిన బీర్ల అయిలయ్య ఎమ్మెల్యేగా ఎన్నికై ఈ సభలో కాలుపెట్టారు. ఒక రజక కులానికి చెందిన ఈర్లపల్లి శంకరయ్య షాద్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఈ శాసనసభకు రావడం జరిగింది. ఈ

విధంగా చెప్పాలంటే అత్యంత నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారెవరైనా వాళ్లకు ప్రజలతో ఉన్న సంబంధాలు, అనుబంధాలతో ఎమ్మెల్యేగా ఎన్నికై ఈ సభలో అడుగుపెట్టారు. తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి మీతో ఉన్న మందుల సామేల్‌ను మీరు అనాధగా వదిలేస్తే అతని దగ్గర యాభై వేల రూపాయల నగదు లేకపోయినా యాభై రెండు వేల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ గారి నాయకత్వంలో వారిని ఎమ్మెల్యేను చేసి ఈ సభలోకి ఆ తెలంగాణ ఉద్యమకారుడిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది.

కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఈ దేశంలో ప్రజలు ఆలోచన చేయనప్పుడు ఈ దేశంలో ప్రజలకు స్వతంత్ర్యం కావాలని అందరికి అవగాహన లేనప్పుడే ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛనివ్వాలి, స్వతంత్ర్యాన్ని తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీని ప్రారంభించి ఆగస్టు 15,1947లో ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. నిజాం రజాకారుల పరిపాలనలో ఉన్న ఈ ప్రాంతానికి విముక్తి కలిగించాలని సాయుధ రైతాంగ పోరాటంలో ఈ ప్రాంతంలో నిటారుగా నిలబడి వేలాది మంది నేలకొరుగుతున్నప్పుడు ఈ నేల తల్లి తడిచి ముద్దై ,మా కమ్యూనిస్టు సోదరులు ఆనాటి కాంగ్రెస్ సోదరులందరు ఏకోన్ముఖులై రాజ్యం మీద, రాజు మీద వీరోచితంగా పోరాటం చేస్తున్నప్పుడు ఈ ప్రజలకు విముక్తి కలిగించాలి, ఈ ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కల్గించాలని చెప్పి ఆనాటి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ ఉమ్మడి హైదరాబాదుకు ఆరోజు విముక్తి కలిగించి భారతదేశంలో కలుపుకొని స్వతంత్ర్యాన్ని ఈ ప్రాంతానికి ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఈ కాంగ్రెస్ పార్టీ ఒక రామ్‌జీ గోండును, ఒక కొమరంభీంను, ఒక చాకలి ఐలమ్మను, ఒక దొడ్డి కొమరయ్యను, ఒక సర్దార్ సర్వాయి పాపన్న గౌడును ఆదర్శంగా తీసుకొని, ఒక సురవరం ప్రతాప్‌రెడ్డి గారు వేసిన దారులను దృష్టిలో పెట్టుకొని, ఒక ప్రొఫెసర్ జయశంకర్ గారు, ఒక కొండా లక్ష్మణ్ బాపూజీగారు నిర్ణయించిన ఎజెండాతోనే శ్రీమతి సోనియాగాంధీ గారు ఈ రాష్ట్రాన్ని ఇచ్చి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీకి తీరని నష్టం జరిగినా, కేంద్రంలో అధికారం కోల్పోయినా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొన్నా, ఇంటికొచ్చి కడుపులో తలకాయ పెట్టి, కాళ్లకు దండం పెట్టి నమ్మించి మోసం చేసినా ఒక్క మాట కూడా అనకుండా క్షమించగలిగిన క్షమాగుణం ఉన్న నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ గారు. ఎవరి కుటుంబాలు సపరివార సకుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ గారి కాళ్లకు దండం పెట్టి ఆ తరువాత వెన్నుపోటు పొడిచారనేది చరిత్ర పుటలలో శాశ్వతంగా ఉంటుంది. అయినా ఈరోజు వరకు శ్రీమతి సోనియాగాంధీ గారు ఏ ఒక్క రోజు కూడా ఒక్క మాట అనలేదు.

సోనియాగాంధీ గారు 2004లో కరీంనగర్ జిల్లా నుంచి ప్రజలకు ఒక గ్యారంటీ ఇచ్చారు, ఇచ్చిన ఆ గ్యారంటీని అమలు చేయడం జరిగింది. మళ్లీ సెప్టెంబర్ 17,2023నాడు రంగారెడ్డి జిల్లాలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో ఈ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలను ఇచ్చింది, ఏ కష్టమొచ్చినా, ఏ నష్టమొచ్చినా, ఎవరు అడ్డు పడినా, ఎవరు నిలవరించాలని చూసినా, ఎవరు అభ్యంతరపెట్టినా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని ఖచ్చితంగా అమలు చేస్తామని ఈరోజు ముఖ్యమంత్రిగా నా మంత్రివర్గ సహచరులందరి తరఫున తెలంగాణ ప్రజలకు మాట ఇస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులకు ఇప్పటికి కూడా విజ్ఞప్తి చేస్తున్నదేమంటే.. మేం విధానపరమైన నిర్ణయాలు చేసినప్పుడు ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా సలహాలు, సూచనలు ఇవ్వండి, సహేతుకమైన సలహాలు, సూచనలను తప్పనిసరిగా స్వాగతిస్తాం.

మా మిత్రుడు ఎంఐఎం పార్టీ లీడర్ కావచ్చు, మా కమ్యూనిస్టు సోదరుడు కావచ్చు, భారతీయ జనతా పార్టీ సోదరులు కావచ్చు ఈ రాష్ట్రాన్ని నిర్మించడంలో, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించడంలో, ఈ రాష్ట్రమే ప్రపంచంతో పోటీ పడే విధంగా ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంతోనే

పోటీ పడే విధమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో ముందుకు తీసుకెళ్లడానికి సహకరించే ప్రతి ఒక్కరికి అవకాశమిస్తాం. అదే విధంగా ఇవ్వాళ ప్రధాన ప్రతిపక్షసభ్యులు ఏదైతే మాట్లాడుతున్నారో ఆ విధంగా కాకుండా సభకు కొంచెం ప్రిపేరై, చదువుకొని రండి, అవగాహనతో రాండి, అంశాలను ప్రస్తావించండి. మా అధికారపక్షంలో కూడా దాదాపుగా 50మంది నూతన సభ్యులు మొదటిసారి ఎన్నికై ఈ సభలోకి వచ్చారు. వారందరు మనల్ని చూసి నేర్చుకోవాలి. ఎమ్మెల్యే పదవి అనేది తాత్కాలిక ఉద్యోగం కాదు, లేదంటే ఎమ్మెల్యే పదవి అనేది కొంత కాలం ఉండి పొయ్యేది కాదు, ప్రజా జీవితంలో ఎమ్మెల్యే అనేది ఒక బాధ్యత. మనం పాలకులం కాదు, మనం సేవకులం. పాలన చెయ్యడానికి, అధికారం చెలాయించడానికి, నిరంకుశత్వాన్ని అమలు చెయ్యడానికి మేము ఇక్కడికి రాలేదు. మేం పాలకులం కాదు, మేం సేవకులం, తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజలకు సేవ చెయ్యడానికే మేం ఇక్కడికి వచ్చాము. ప్రతిపక్షాలు ఎలాంటి న్యాయబద్ధమైన సలహాలు, సూచనలు ఇచ్చినా తప్పకుండా అనుమతిస్తాం, ఒకవేళ ఇక్కడ వారికి న్యాయం జరగలేదనుకుంటే వారు నిరసనలు చేయొచ్చు, ధర్నాలు చేయొచ్చు, ధర్నా చౌక్‌లో మా మిత్రులు ఆమరణ నిరాహార దీక్ష చేయొచ్చు, తప్పకుండా ధర్నా చౌక్‌ను తిరిగి వాళ్లు వినియోగించుకొని ధర్నా చౌక్‌లో మరలా ధర్నాలు చేయడానికి వారు మళ్లీ ముందుకు రావాలి. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా నిషేధితపు ఆలోచనలు గాని, లేదంటే ఫ్యూడల్ విధానాలు గాని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అమలు చెయ్యదు. నాకు మళ్లీ ఒకసారి మాట్లాడేందుకు అవకాశమిచ్చిన మీకు, ఒక మంచి సాంప్రదాయానికి తెరలేపిన గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

5.20 సా. **శ్రీ టి. హరీష్ రావు** :- అధ్యక్షా, వారు చాలా డెమోక్రటిక్ అని చెప్పుకున్నారు. వారు చెప్పుకున్నది మాటల్లో కాదు, చేతల్లో ఉండాలి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, వారిద్దరే కాదు. ఇంకా సభ్యులున్నారు. వారు పదే, పదే మాట్లాడుతున్నారు కదా అధ్యక్షా, మిగతా వారికి కూడా అవకాశం ఇవ్వండి. ఫ్లోర్ లీడర్‌కు ఇవ్వలేదు, ప్రసంగానికి కూడా ఇతరులకు ఇవ్వలేదు. అనుభవజ్ఞులైన కడియం శ్రీహరి గారు అవకాశం రాక ఇప్పటిదాకా చూసి, చూసి లేచి బయటకు వెళ్లిపోయినట్లున్నారు. రీజనబుల్‌గా ఏదైనా ఉంటే మిగతా సభ్యులకు కూడా అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులైన శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, శ్రీ కె.పి. వివేకానంద్, శ్రీ టి. హరీష్ రావు గార్లు.. స్పీకర్ సార్, స్పీకర్ సార్ మైక్ ఇవ్వండి.. అంటూ పోడియం వద్దకు వచ్చి నిరసనలు తెలియజేశారు)

మిస్టర్ స్పీకర్ :- ప్రతి పార్టీ సభ్యుడికి క్లారిఫికేషన్ కొరకు అవకాశం ఇవ్వడం జరిగింది. ప్రతి పార్టీ నుండి ఒక్కో సభ్యుడికి క్లారిఫికేషన్ కొరకు అవకాశం ఇవ్వడం జరుగుతున్నది. దయచేసి క్లారిఫికేషన్ మాత్రమే అడగండి. స్పీచ్‌లు ఇవ్వవద్దు, క్లారిఫికేషన్స్ కొరకు మాట్లాడవలసిన బాధ్యత శ్రీ కె. తారక రామారావుపై ఉన్నది. వారు మాట్లాడాలి.

శ్రీ కె. తారక రామారావు :- (మైకు లేకుండా) ఎవరు మాట్లాడుతామనేది మా ఇష్టం సార్.

శ్రీ టి. హరీష్ రావు :- (మైకు లేకుండా) భట్టి గారూ, మీరు మాట్లాడిన తరువాత శ్రీధర్ బాబు గారు మాట్లాడలేదా? గతంలో వారు ఐదుగురు ఉన్నా ఇద్దరికి అవకాశం ఇచ్చాం.

SRI D. SRIDHAR BABU :- Speaker Sir, general convention of the House.. ఎవరైతే ఈ ధన్యవాదం తెలిపే తీర్మానంపై మాట్లాడతారో వారికే క్లారిఫికేషన్స్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు. Its your discretion..... క్లారిఫికేషన్స్ పైన వారు సబ్జెక్ట్‌పై ఒక నిమిషం మాట్లాడితే మీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. If it goes

out of the context, please take a conscious decision.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యుడిని నేను కోరుతున్నాను. క్లారిఫికేషన్ పైననే మాట్లాడితే మాట్లాడండి. లేదంటే మైక్ ఇవ్వడం కుదరదు.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, మీరు అంటే మాకు చాలా గౌరవం. సభా రికార్డ్స్ ఒకసారి వెరిఫై చేయండి. Please verify the records of this House. ఆరోజు కాంగ్రెస్ పార్టీ తరఫున ఐదుగురు సభ్యులే ఇక్కడ ఉన్నా, భట్టి గారు గవర్నర్ ప్రసంగంపై మాట్లాడినా, మళ్లీ శ్రీధర్ బాబు గారు లేచి మైక్ అడిగితే పది నిమిషాలు శ్రీధర్‌బాబు గారికి ఇచ్చాం. నేను కూడా శాసనసభ వ్యవహారాల మంత్రిగా పనిచేశాను, వారు కూడా పని చేశారు. We are so democratic. ఐదుగురు సభ్యులున్నా భట్టిగారు గంటన్నర మాట్లాడారు. తరువాత శ్రీధర్‌బాబు గారు కూడా క్లారిఫికేషన్‌పై పది నిమిషాలు మాట్లాడితే కూడా సమయం ఇచ్చినటువంటి నేపథ్యం ఈ సభకు ఉన్నది.

అయితే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటిదాకా మాట్లాడుతూ, మేము చాలా ప్రజాస్వామ్యం, మేమేదో ఇనుప గోడలు పగులగొట్టాం, మేము ప్రతిపక్షాలకు ఎంతసమయమైనా ఇస్తామని మాట్లాడారు. ఇప్పుడు మాటలు కోటలు దాటుతున్నాయి గానీ, చేతలు గడప దాటని పరిస్థితి. ఇది మొదటి సభ, మొదటి గవర్నర్ ప్రసంగం. ఇప్పుడే మీరు మా గొంతు నొక్కితే, రేపు మాత్రం మీరు మాకు ఎట్ల న్యాయం చేస్తారని భావించాలి అధ్యక్షా?

గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు చాలా విషయాలలో స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. నేను మధ్యలో లేచి point of order లేవనెత్తాను. క్లారిఫికేషన్ అడిగే ప్రయత్నం చేశాను. మీరేమన్నారు, సభా నాయకుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మీకు క్లారిఫికేషన్స్‌కి ఎంత సమయమైనా ఇస్తామన్నారు. నేను అప్పుడే point of order లేవనెత్తితే కూడా కనీసం మావైపు చూడకుండా వారిది అయిపోయిన తరువాత ఇస్తామన్నారు. He made lot of sweeping remarks. So, I need to clarify, I need to set right the records. నేను వారిలాగా sweeping remarks చేయదలచుకోలేదు. వారికి హుందాతనం లేకపోయినా, సభా నాయకుడిగా వారు హుందాగా ఉండకపోయినా, ఒక సీనియర్ శాసనసభ్యుడిగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ సభలో ఉన్న ఒక సభ్యుడిగా నేను బాధ్యతగానే మాట్లాడుతాను. సభ యొక్క రికార్డ్స్‌ని సెట్‌రైట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను తప్ప, వారిలాగా నేను రిమార్క్స్ చేయదలచుకోలేదు. ఎందుకంటే వారు గంటన్నర సమయంలో మా పార్టీ మీద, మా పాలన మీద ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు గనుక కనీసం 15 నిమిషాల సమయం ఇవ్వాలని మిమ్మల్ని కోరుతూ, నేను ప్రారంభిస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, వారి ప్రసంగాన్ని నేను చాలా జాగ్రత్తగా కూర్చొని విన్నాను. వారు ఇంకా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని భావించడం లేదు. వారి ప్రసంగం తీరు గానీ, ఈ సభ వారు నడుపుతున్న తీరు చూస్తుంటే ఇంకా వారు ప్రతిపక్షంలో ఉన్నట్టు, వారు పిసిసి అధ్యక్షుడిగా ఉన్నట్టు స్వీపింగ్ రిమార్క్స్ చేస్తూ, ఎన్నికల ప్రసంగం తరహాలో వారు మాట్లాడుతున్నారు.

బాధ్యతాయుతంగా మాట్లాడుతారేమో, వారు మారుతారేమోనని నేను భావించాను. కానీ, వారి ప్రసంగం అంతా కూడా ప్రతిపక్షంలో ఆరోజు ఎట్లయితే గోబెల్స్ ప్రచారం చేస్తూ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందనే రీతిలో గతంలో ఎలాగైతే వ్యవహరించారో,

ఇవ్వాళ సభా నాయకుడిగా కూడా అదే తీరును వారు ప్రదర్శించడం దురదృష్టకరం. ఈ సభకు, ఆయనకు మంచిది కాదని హితవు పలుకుతున్నాను.

అధ్యక్షా, వారు కుటుంబ పాలన గురించి ప్రారంభించారు. వెనుకటికి ఎవరో గొంగడిలో కూర్చోని వెంట్రుకలు ఏరారంటా. ఇవాళ్ల వారి పరిస్థితి అట్లా ఉన్నది. అసలు వారి పార్టీ నెహ్రూ గారు, సోనియా గాంధీ గారు, రాజీవ్ గాంధీ గారు... రాజీవ్ గాంధీ గారు చనిపోతే ఒక ఎన్నారై ఇటలీ.....

(పాలక పక్షం సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ :- గౌరవ శాసనసభ్యులకు వినతి. క్లారిఫికేషన్స్‌పైనే మాట్లాడండి. చర్చకు అవకాశం కలిగించకండి. క్లారిఫికేషన్ అడగండి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులైన శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నిరసన తెలియజేశారు)

దయచేసి మీరు మీ సీట్లకు వెళ్లండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, క్లారిఫికేషన్ అంటే .. ధన్యవాదాలు చెప్పేటువంటి గౌరవ సభ్యులు, వారు తృప్తి పడకపోతే మళ్లీ వారు ఒకటి, రెండు ప్రశ్నలు అడిగితే మళ్లీ ఏవైనా సమాధానాలు చెప్పడానికి సభా నాయకుడికి ఆలోచన ఉంటుంది. మాట్లాడిందేమో కెటిఆర్ గారు, హరీష్ రావు గారు లేచి క్లారిఫికేషన్ అని అంటే ఎట్లా అధ్యక్షా? హరీష్ రావు గారు లేచి మళ్లీ మాట్లాడడమంటే ఇంకో ప్రశ్న కిందకు వస్తుంది తప్ప, అది క్లారిఫికేషన్ కిందకు రాదు. క్లారిఫికేషన్ అంటే కెటిఆర్ గారే మాట్లాడాలి. పోనీ సభా వ్యవహారాల మంత్రి గారు మాట్లాడుతూ, ఒకసారి హరీష్ రావు గారు మాట్లాడతారు అని అన్నప్పుడు వారు క్లారిఫికేషన్‌లోకి పోవాలి గానీ జవహర్‌లాల్ నెహ్రూ దగ్గరి నుండి చరిత్రలోకి వెళితే మేము చాలా విషయాలు మాట్లాడాల్సి ఉంటుంది. దయచేసి అది కరెక్ట్ కాదు. కాబట్టి, క్లారిఫికేషన్ ఏమైనా ఉంటే కెటిఆర్ గారు ఒకటి, రెండు అడిగి ముగించవలసిందిగా కోరుతున్నాను.

SRI T. HARISH RAO :- Bhatti garu, I have lot of respect for you. వారు ఇక్కడ కూర్చున్నప్పుడు కూడా, వారు ఐదుగురు సభ్యులుప్పటికీ, గంటన్నర మాట్లాడినా కూడా స్పీకర్ గారు బెల్ కొట్టలేదు. అంత డెమోక్రటిక్‌గా మేము ఉన్నాం. ఇక్కడ మీ మాటలేమో డెమోక్రసీ, చేతలేమో నిరంకుశత్వం. మీరు మా గొంతు ఎందుకు నొక్కుతున్నారు? ఎందుకు అంత భయపడుతున్నారు? నిజంగా మీదగ్గర సమాధానం ఉంటే, మేము మాట్లాడిన దానికి సమాధానం చెప్పండి. వారు మాట్లాడినప్పుడు మేము ఓపిగ్గా విన్నాం. మా మాట వినండి, సమాధానం చెప్పండి. వారు అన్నారు కదా, రాత్రి పన్నెండు దాకా కూర్చుందాం, తొందర ఏమున్నదని. Come on let us discuss. ఎందుకు భయపడుతున్నారు? గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు నా గొంతు ఎందుకు నొక్కుతున్నారు? మైకు ఎందుకు కట్ చేస్తున్నారు? please bear with us.

అధ్యక్షా, అసలు కుటుంబ నేపథ్యం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. వారు ఒకరి తరువాత ఒకరిని పెట్టుకొని వచ్చి, ఇవ్వాళ మమ్మల్ని పట్టుకొని.. మేము ప్రజల నుండి, ప్రజాస్వామికంగా ఎన్నికై వచ్చాం. ఈరోజు వారు మా గురించి ఈ రకంగా మాట్లాడటం అనేది కేవలం మామీద ఒక ఆరోపణ చేసే ఉద్దేశమే తప్ప, ఇందులో సదుద్దేశం ఏమీ లేదు. ముఖ్యంగా అధ్యక్షా, వారి చరిత్ర ఎవరికి తెలియదు? మన తెలంగాణ

ముద్దు బిడ్డ శ్రీ పి.వి. నర్సింహారావు గారు ఈ దేశ ప్రధానమంత్రిగా చనిపోతే కనీసం చూడడానికి కూడా పోనటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. వారి సోనియా గాంధీ గారు గానీ....

మిస్టర్ స్పీకర్ :- చర్చకు దారితీయకండి, క్లారిఫికేషన్ అడగండి. మీకు అవకాశం ఇచ్చింది క్లారిఫికేషన్ కోసం. దయచేసి మీరు క్లారిఫికేషన్ అడగండి.

5.30 సా. **శ్రీ టి. హరీష్ రావు** :- అధ్యక్షా, మా గొంతు కట్ చేయడానికి విప్‌గారు చిట్టీలు తెచ్చి మైక్ కట్ చేయమని చెపుతున్నారు. అర్థమవుతలేదా. సెక్రటరీగారు చెవులో చెపుతున్నారు, విప్‌గారు చిట్టీ తెస్తుండు. మా గొంతు కట్ చేయండి, మైక్ కట్ చేయండి. ఇది మీ ప్రజాస్వామ్యం. మీ ప్రజాస్వామ్యం ఏపాటిదో అర్థమయితలేదా ఏమి? అధ్యక్షా, ఆరోజు పి.వి నరసింహారావుగారు చనిపోతే కనీసం ఈ దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన మన తెలుగు బిడ్డకుంటెడు జాగ కూడా ఈయనటువంటి చరిత్ర మీకాంగ్రెస్ పార్టీది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ఇది మరీ అన్యాయం. వారు సీనియర్ సభ్యులని వారికి క్లారిఫికేషన్ కోసం మైక్ ఇస్తే, నాలుగుసార్లు విజ్ఞప్తి చేశాము, సభా వ్యవహారాల మంత్రి గారు కూడ విజ్ఞప్తి చేశారు. నేను చేశాను. క్లారిఫికేషన్ ఏదైన ఉంటే అడగండి అన్నాము. అదీ వదిలిపెట్టారు., రెండు సార్లు అవకాశం ఇస్తే రెండుసార్లు టాపిక్‌లో ఎక్కడికోపోయారు. మూడవసారి పి.వి. నరసింహారావు గారి దగ్గరకు పోయారు. ఇది కరెక్టు కాదు అధ్యక్షా. క్లారిఫికేషన్‌కు సంబంధించింది ఏమన్నా ఉంటే దాన్ని అడగండి, ఎక్కడికో పోకండి.

మిస్టర్ స్పీకర్ :- మీరు చాలా సీనియర్ సభ్యులు, క్లారిఫికేషన్‌కు రండి.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎక్కడ ప్రసంగం మొదలుపెట్టారో అక్కడ నుంచి ఓపిగ్గా ఆరు పేజీలు రాసుకున్నాను. ఆయన ఎక్కడ మొదలు పెట్టారో నేను అక్కడే మొదలు పెట్టాను. వన్ బై వన్ వారు చెప్పిన ప్రతి దానికీ నేను క్లారిఫికేషన్ ఇవ్వదలచుకున్నాను., క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను, క్లారిఫికేషన్ ఇవ్వదలచుకున్నాను. వారు మా మీద చేసిన ఆరోపణలకు మేము సమాధానం చెప్పాలి, వారు కొన్ని తప్పుడు విషయాలు చెప్పారు. దాన్ని సభ రికార్డులల్లో సెట్‌రైట్ చేయాలి. కొన్ని విషయాలలో వారిని స్పష్టత అడగాల్సిన అవసరం ఉంది. వారు మా మీద స్వీపింగ్ రిమార్కులతో మొదలు పెట్టారు కనుక నేను కూడా అక్కడ నుంచే మొదలు పెట్టాను అధ్యక్షా. దయచేసి ఒక 15 నిమిషాలు నా మైకు కట్ చేయకండి. వారికి ఓపిక ఉంది. ముఖ్యమంత్రిగారు చాలా గొప్పగా చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం, ఎంతసేపన్నా వారిని మాట్లాడనీయండి అన్నారు. వారిని ఇక్కడ నుంచి పోనీయ్య అన్నాడు, నేను కూడా ఆయన్ని ఇక్కడ నుంచి పోనీయదలచుకోలేదు. వారు కూడా నా మాట వినాల్సిందే, వారు కూడా ఈడ కూర్చోవాల్సిందే. వారి మాటల్లో నిజముంటే, నిజాయితీ ఉంటే నా మైకు కట్ చేయకుండా వినాలని కోరుతున్నాను. మైకు కట్ చేస్తే ప్రజలు గమనిస్తారు. వీళ్ళవి అన్నీ మాటలే, వీళ్ళవి చేతల్లో లేవు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో ఈ కాంగ్రెసు పార్టీ పాలన మాటల్లో నిజమంత ఉందని ప్రజలు అనుకునే అవకాశం ఉంది. అందువల్ల 15 నిమిషాలు నా మైకు కట్ చేయొద్దు. వాళ్లకి నిజాయితీ ఉంటే వారు చెప్పిన మాటల్లో నిజముంటే ఓపిగ్గా వినమని చెప్పండి. Let me start, don't interrupt me. మీ ముఖ్యమంత్రిగారు చెపితే

నేను రాసుకున్నాను. ఇదిగో ఎనిమిది పేజీలు రాసుకున్నాను. ఓపిగ్గా పెన్ను పెట్టి రాసుకున్నాను. మీరు రాసుకోండి. మళ్ళీ నాకు సమాధానం చెప్పండి. అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ చరిత్ర, కుటుంబ నేపధ్యం, ఈ రోజు పి.వి నరసింహారావుగారిని అవమాన పరచిన చరిత్ర ..

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- మీరు క్లారిఫికేషన్ అని పి.వి నరసింహారావుగారి దగ్గరకు పోతారు, లేకపోతే నెహ్రూ గారి దగ్గరకు పోతారు., ఎన్ని సంవత్సరాలు పోతారండీ ఎన్ని సంవత్సరాలు పోతారు. చెప్పీ చెప్పీ పది సంవత్సరాలు అయిపోయింది. చాలండీ..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీ మీద ఉన్న గౌరవంతోని మీరు సీనియర్ శాసన సభ్యులు కాబట్టి క్లారిఫికేషన్ అడుగుతారని మీకు మైకు ఇచ్చాను. ఎవరైతే మొదటనుంచీ క్లారిఫికేషన్లు అడుగుతున్నారో శ్రీ కె.టి.రామారావు గారికే నేను ఇవ్వాలి. కానీ మీరు అడిగారని మీకు ఇచ్చాను., మీరు సభను ..

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, సెక్రటరీ గారిని అడగండి. చరిత్రలో ఎప్పుడైనా ప్రధాన ప్రతిపక్షానికి గవర్నరు ప్రసంగం మీద ఇద్దరు సభ్యులకు అవకాశమివ్వడం ఈ సభయొక్కసాంప్రదాయం. ఫస్ట్ టైం మీరు ఈ సభలో ఒక్కరే మాట్లాడాలని కొత్త సాంప్రదాయాన్ని తెచ్చారు. గతంలో ఎప్పుడైనా, ప్రధాన ప్రతిపక్షం నుంచి ఐదుగురు సభ్యులున్న కాంగ్రెస్ పార్టీకి కూడా ఇద్దరికి మాట్లాడే అవకాశాన్ని మేము ఇచ్చాము. ఈరోజు 39 మంది శాసన సభ్యులున్న మాకు ఈ సభలో మేము అవకాశం ఇవ్వము అంటే మేము ప్రొటెస్టు చెపుతాం. మాట్లాడమంటే మాట్లాడుతాం, మాట్లాడటానికి మీకు మైకు ఇవ్వము, మీ గొంతు నొక్కుతాము అని కాంగ్రెసు పార్టీ మొదటిరోజే నిర్ణయించుకుంటే నాకు ప్రొటెస్టుకు అవకాశం ఇవ్వండి, let me protest and walkout from this House. మాట్లాడవంటారా? ప్రొటెస్టు చెప్పమంటారా. Protest is our right. You cannot deny that.

SRI D.SRIDHAR BABU :- I want to clarify and enlighten this House. Sir on 20th January, 2019 "Discussion on Motion of thanks on the Governor's Address" ఒక్కరే సార్ కొప్పుల ఈశ్వర్ గారు, వేముల ప్రశాంత్ రెడ్డి గారు మాట్లాడారు. అదేవిధంగా మా పార్టీ నుంచి వెంకటరమణారెడ్డి గారు మాట్లాడారు. ఇప్పుడు వారిదగ్గర ఉన్నారు. బిజెపి నుంచి రాజాసింగ్ గారు మాట్లాడారు., ఎంఐఎం నుంచి ఒకరు మాట్లాడారు. వాళ్ళ పార్టీ నుంచి ఆరోజు ట్రెజరీ బెంచెస్ నుంచి ఇద్దరు మాట్లాడితే అన్ని ప్రతిపక్ష పార్టీల నుంచి ఒక్కరే మాట్లాడారు. I just want to enlighten the House. నేను చాలా సీనియర్ సభ్యులు హరీష్‌రావు గారిని కోరుతున్నాను. ఇంతకు ముందు కూడా మనవి చేశాను. లీడర్ ఆఫ్ ద హౌస్ కౌన్సిల్‌లో కూడా రిప్లై ఇచ్చేది ఉంది. అందుకనే వారిని కోరుతున్నాను. ఎందుకంటే సభ sine die అవడం లేదు. రేపో ఎల్లుండో స్పీకరు గారు నిర్ణయం తీసుకున్న తరువాత, ఇప్పుడు సభ ముగిసిన తరువాత మళ్ళీ తిరిగి మీకు ఉన్న డౌట్లు గానీ ఇంకా ఏమన్న ఉన్నా కానీ చెప్పొచ్చు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పే విధంగా ఉంటుంది. థాంక్యు.

MR.SPEAKER :- There are no amendments to the Motion of thanks on the Governor's Address. The following Motion moved by Dr. T. Ram Mohan Reddy and Seconded by Sri Vivek Venkat Swamy is before

the House. That an Address be presented to the Governor as follows. The question is:

"That the Members of the Telangana Legislative Assembly assembled in this First Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of the 3rd Telangana Legislative Assembly on 15.12.2023".

Those who are for the Motion

Please say "Ayes"

Those who are against

Please say "No"

'Ayes have it, 'Ayes have it

The Motion was carried and the Address was presented to the Hon'ble Governor.

The House is adjourned to meet again at 11.00 A.M. on Wednesday, the 20th December, 2023.

(The House then adjourned at 5.37. P.M. to meet again at 11.00 A.M. on Wednesday, the 20th December, 2023.)

* * * * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."